ఈనాడు

కరీంనగర్ 14-6-2019 శుక్రవారం సిటీ సంపుటి 45 సంచిక 305

THE LARGEST CIRCULATED TELUGU DAILY

రూ. 6-50. పేజీలు 18+16 www.eenadu.net

Karimnagar, Visakhapatnam, Hyderabad, Vijayawada, Tirupati, Ananthapuramu, Rajamahendravaram, Suryapet, Guntur, Nellore, Srikakulam, Kurnool, Tadepalligudem, Warangal, Kadapa, Nizamabad, Khammam, Ongole, Mahaboobnagar, Chennai, Bengaluru, Mumbai, Delhi

AIIMS 2019 ఫలితాలలో ఆకాశ్ విద్యార్థులు అత్యద్భుత ప్రదర్శన కనబరిచారు

OUR STAR PERFORMERS IN TOP 10 RANKS

1 RANK — Bhavik Bansal, Classroom

2 RANK — Vishwa Vadodaria, Distance

3 RANK — Akshat Kaushik, Classroom

4 RANK — Chetanya Mittal, Distance

6 RANK — Arunangshu Bhattacharyya, Distance

10 RANK — Stuti Khandwala, Distance

674* Aakashians Qualified for AIIMS 2019

*Still Counting (565 Classroom + 109 Digital & Distance)

6 in Top 10 | 11 in Top 20 | 25 in Top 50 | 43 in Top 100

from General Category (Classroom + Digital & Distance)

Aakash - AIIMS కొరకు మీ గమ్య స్థానం

ప్రతి ఏడాది టాప్ ర్యాంకర్లను తీర్చిదిద్దుతోంది | అర్హులైన బోధనా సిబ్బంది | పోటీ వాతావరణం | సంక్షిప్తమైన స్టడీ మెటీరియల్

నేడే, మీకు దగ్గర్లో ఉండే ఆకాశ్ సెంటర్ వద్ద విజయం వైపుగా మీ ప్రయాణాన్ని ప్రారంభించండి

క్లాస్ రూమ్ కోర్సుల నమోదు చేసుకొనుట ప్రారంభమైనది

REGULAR COURSE
(Long Term / Repeater Course)
NEET & AIIMS
| JEE (Main) & Other Engg. Ent. Exams
For Class XII Passed Students

POWER STEP COURSE
(Long Term / Repeater Course)
JEE (Main & Advanced) & Other Engineering Entrance Exams
For Class XII Passed Students

1, 2, 3# & 4# YEAR INTEGRATED COURSES
NEET & AIIMS | JEE (Main & Advanced) & Other Engineering Entrance Exams
For Class IX, X, XI & XII Studying Students

ACST ADMISSION CUM SCHOLARSHIP TEST — 16th & 23rd June, 2019

For Digital Programs, Call on: 8800012995 / Website: www.digital.aakash.ac.in | For Distance Learning Programs, Call on: 7303489393

#For details & availability of 3 & 4 Year Courses, contact the nearest branch / centre of Aakash.

Though every care has been taken to publish the result correctly, yet the institute shall not be responsible for error, if any.

SCAN FOR NEAREST CENTRE & CONTACT DETAILS

TELANGANA BRANCHES: Karimnagar: 8800013007 Warangal: 8800013016 Hyderabad (Himayath Nagar): 8800013001 (S.R. Nagar): 8800013002 (Kukatpally): 8800013003 (Kothapet): 8800013004 (Shaikpet): 8800013006 Secunderabad (Trimulgherry): 8800013009 Khammam: 8800012963 **ANDHRA PRADESH BRANCHES:** Kurnool: 8800013008 Tirupati: 8800013010 Visakhapatnam (Dwarka Nagar): 8800013011 (Gajuwaka): 8800013012 Vijayawada (Benz Circle): 8800013015 Rajahmundry: 8800012983 Nellore: 8800012982

Aakash
Medical | IIT-JEE | Foundations
(Divisions of Aakash Educational Services Limited)

Registered Office: Aakash Tower, 8, Pusa Road, New Delhi-110005. Ph.: (011) 47623456 | E-mail: reach.us@aesl.in | SUNDAY OPEN

www.aakash.ac.in | instagram.com/aakasheducation | facebook.com/aakasheducation/ | twitter.com/AESL_Official | youtube.com/AakashEducation | aakash.ac.in/blog/ | Call: 7303489292 | TOLL-FREE: 1800-102-2727 | Missed Call: 8448280655

Disclaimer: "Aakash Educational Services Limited is proposing, subject to receipt of requisite approvals, market conditions and other considerations, to make an initial public offering of its equity shares and has filed a Draft Red Herring Prospectus ("DRHP") with the Securities and Exchange Board of India ("SEBI"). The DRHP is available on the websites of the SEBI, the BSE Limited and the National Stock Exchange of India Limited at www.sebi.gov.in, www.bseindia.com and www.nseindia.com, respectively, and the respective websites of the Book Running Lead Managers at http://www.investmentbank.kotak.com/offer-documents/, http://www.online.citibank.co.in/rhtm/citigroupglobalscreen1.htm and www.india.clsa.com

Investors should note that investment in equity shares involves a high degree of risk. For details, potential investors should refer to the Red Herring Prospectus/Prospectus which may be filed with the Registrar of Companies, National Capital Territory of Delhi and Haryana, located at New Delhi, in future including the section titled "Risk Factors". Potential investors should not rely on the DRHP in making any investment decision."

BFiT
GROUP OF INSTITUTIONS
SUDDHOWALA DEHRADUN

KINGSTON IMPERIAL | KiPS JHAJRA DEHRADUN | NIMS | LiBRA | Guru Nanak

www.bfitdoon.com

సెంట్రల్ గవర్నమెంట్ యునివర్సిటీ లో అడ్మిషన్ల కోసం ఎంట్రన్స్, జిడిపి మరియు మెరిట్ విద్యార్థులకు అతి తక్కువ ఫీజుతో అడ్మిషన్లు జరుగనున్నాయి. ఉచిత కౌన్సిలింగ్ మరియు సెమినార్ కొరకై ఈ నెంబర్ పై సంప్రదించగలరు.

Ranked Number 1 Multidisciplinary College in India.

Source- Katalyst Research

BE ONE OF US



SCHOLARSHIP – Apply AIBFEE/GD-PI/MERIT

95% or above aggregate marks - 60% of Tuition Fee Waiver ● 90% – 94.99% aggregate marks - 40% of Tuition Fee Waiver
80% – 89.99% aggregate marks - 30% of Tuition Fee Waiver ● 70% – 79.99% aggregate marks - 20% of Tuition Fee Waiver

Affiliations

Approved by AICTE (All India Council for Technical Education, Ministry of HRD, Govt of India) H.N.B. Garhwal Central University (Central Govt. University) UGC Approved University, Ministry of HRD, Govt of India NAAC 'A' Accredited University) Uttarakhand Technical University (State Govt. University) Uttarakhand Board of Technical Education (State Govt. Board), Pharmacy Council of India (PCI), Bar Council of India (BCI), National Council for Teacher Education (NCTE).

COURSES (Fee mentioned are - per year in INR)

SCHOOL OF POLYTECHNIC- SOP

Diploma in Engg. (Qualification -Class X Pass)

Course	Fee Per Year
Civil /Mechanical /Electronics /Electrical /Computer Sc.	₹ 25,000
Lateral Entry in all Diploma Courses (10+2 PCM/ITI)	₹ 25,000

SCHOOL OF LIFE & ALLIED SCIENCES- SLAS

Course	Fee Per Year	Course	Fee Per Year
B.Sc. BioTech./Micro Bio.	₹ 40,000	M.Sc. Micro Bio/Bio Tech	₹ 55,000
B.Sc. Geology	₹ 40,000	M.Sc. Bio Chem./Geology	₹ 49,500
B.Sc. Economics+WCBA (U.S)	₹ 31,000	M.Sc. Statistics+WCBA (U.S)	₹ 39,500
B.Sc. Statistics+WCBA (U.S)	₹ 31,000	M.Sc. Chem./Zoology	₹ 45,000
B.Sc. PCM/CBZ	₹ 28,000	M.Sc. Physics/Botany	₹ 40,000
B.Sc. Home Science	₹ 30,000	M.Sc. EVS/Math.	₹ 35,000

SCHOOL OF AGRICULTURE SCIENCES- SAS

Course	Fee Per Year	Course	Fee Per Year
B.Sc. Agriculture	₹ 59,500	M.Sc. Agri./Agronomy	₹ 59,500
B.Sc. Forestry /Horticulture	₹ 49,500	M.Sc. Ag./Seed Sc.& Tech.	₹ 59,500
		M.Sc. Horticulture /Forestry	₹ 50,000

SCHOOL OF TECHNOLOGY, INFORMATION & COMPUTER SCIENCE- STICS

Course	Fee Per Year
B.Sc. IT+WCBA(U.S)	₹ 31,000
B.C.A.+WCBA(U.S)	₹ 33,000
M.Sc. IT+WCBA(U.S)	₹ 35,000
MCA+WCBA(U.S)	₹ 65,000

SCHOOL OF ARTS & JOURNALISM- SAJ

Course	Fee Per Year
B.A. (Hons.) Mass Comm.	₹ 40,000
B.A. Economics /English	₹ 28,000
B.A. Socio./Pol. Sc./ Hindi	₹ 28,000
M.A. (Hons.) Mass Comm.	₹ 49,500
M.A. Math.	₹ 35,000
M.A./M.Sc. Geography	₹ 35,000
M.A. Eco./Eng./Pol. Sc./Edu	₹ 35,000

SCHOOL OF MANAGEMENT STUDIES- SMS

Course	Fee Per Year
B.B.A.+CMA/WCBA(U.S)	₹ 45,000
B.Com.+CMA(U.S)	
B.Com C.A.	₹ 35,000
M.Com	₹ 39,500

BUSINESS SCHOOL

MBA ₹ 97,500
+WCBA/Foreign Tour
APPROVED BY AICTE,
MINISTRY OF HRD GOVT. OF INDIA

SCHOOL OF FOOD TECHNOLOGY

Course	Fee Per Year
B.Sc Food Technology	₹ 49,500
M.Sc Food Technology	₹ 59,500

SCHOOL OF HOTEL MANAGEMENT- SHM

Course	Fee Per Year
1 Yr Certificate Diploma in Hotel Management AHLEI (USA)	₹ 30,000
BHM Bachelor Hotel Mgmt.	₹ 59,500

SCHOOL OF LAW- SOL (LiBRA DEHRADUN)

Course	Fee Per Year
B.A. LLB	₹ 50,000/-
LLB	₹ 50,000/-
LLM	₹ 80,000/-

SCHOOL OF PHARMACY- SOP (KiPS JHAJRA DEHRADUN)

Course	Fee Per Year
D.Pharma	₹ 45,000/-
B.Pharma	₹ 55,000/-
B.Pharma- Lateral Entry	₹ 55,000/-



HOSTEL FACILITY | CAMPUS PLACEMENT | CAMPUS EVENTS

Hostel Fee Per Year Starting From : ₹ 50,000 (Inclusive of fooding)

CAMPUS

BFIT GROUP OF INSTITUTIONS, DEHRADUN
Suddhowala, Chakrata Road, Dehradun, Uttarakhand-248007
Ph: 7300900900, 7300900909, 7300900919, 7300900929
Email : info@bfitdoon.com | admissionbfit@gmail.com
For Details Log on to : www.bfitdoon.com

ADMISSION OFFICE HYDERABAD 201, 2nd Floor, Konark Tower Above Konark Diagnostic centre Dilsukhnagar Call-7456000102

Eenadu epaper

గృహ, వాహన అమ్మకం లేదా కొనుగోలు కోసం...
www.eenaduclassifieds.com
ప్రకటన ఉచితం.. సేవలు తక్షణం.

ఈనాడు

THE LARGEST CIRCULATED TELUGU DAILY

కరీంనగర్ 14-6-2019 శుక్రవారం సిటీ సంపుటి 45 సంచిక 305

రూ. 6-50. పేజీలు 18+16

www.eenadu.net

Karimnagar, Visakhapatnam, Hyderabad, Vijayawada, Tirupati, Ananthapuramu, Rajamahendravaram, Suryapet, Guntur, Nellore, Srikakulam, Kurnool, Tadepalligudem, Warangal, Kadapa, Nizamabad, Khammam, Ongole, Mahaboobnagar, Chennai, Bengaluru, Mumbai, Delhi

ఎలాంటి టర్మ్ పాలసీ ఎంచుకోవాలి ?
తాజా బిజినెస్ వార్తలు, ప్రత్యేక కథనాలు, ఆర్థిక సందేహాల నివృత్తి, ఈ-బుక్స్‌కై మీ www.eenadusiri.net చూడండి.

అంతరిక్షంలో సొంత కేంద్రం

- ప్రణాళిక సిద్ధం చేస్తున్నాం
- చంద్రుడు, గ్రహశకలాలపైకి మానవసహిత యాత్రల్లో భాగస్వామ్యం
- 2-3 ఏళ్లలో శుక్రుడి వద్దకు వ్యోమనౌక
- ఇస్రో ఛైర్మన్ శివన్ వెల్లడి

దిల్లీ: వ్యోమగాములను రోదసిలోకి పంపేందుకు 'గగన్‌యాన్' ప్రాజెక్టును ప్రకటించిన భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) మరో కీలక మైలురాయి దిశగా ప్రణాళికలు రచిస్తోంది. భూ కక్ష్యలో సొంతంగా అంతరిక్ష కేంద్రాన్ని ఏర్పాటు చేసుకోవాలని భావిస్తున్నట్లు సంస్థ ఛైర్మన్ కె.శివన్ తెలిపారు. 2022లో గగన్‌యాన్ ప్రాజెక్టును చేపట్టాక దీనిపై ప్రతిపాదనలను ప్రభుత్వ ఆమోదం కోసం పంపనున్నట్లు వివరించారు. అమెరికా, రష్యా తదితర దేశాల ఆధ్వర్యంలో సాగుతున్న అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం (ఐఎస్ఎస్) ప్రాజెక్టులో భారత్ భాగస్వామి కాబోదని చెప్పారు. ...మిగతా 2లో

అధినేత అమిత్ షానే!

భాజపా అధ్యక్షుడిగా ఆయనే కొనసాగింపు

నాలుగు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలే కారణం 11 లో

ఎర్రమంజిల్‌లో కొత్త శాసనసభ?

స్థలాన్ని పరిశీలించిన అధికారులు 3 లో

ఔషధ వినియోగం లెక్క ఇక పక్కా 6 లో

దిల్లీలో మనకు మిత్రుల్లేరు.. శత్రువులూ లేరు

- రాష్ట్ర ప్రయోజనాలే మన లక్ష్యం
- సమయస్ఫూర్తితో వ్యవహరిద్దాం
- భాజపాకు ఇప్పుడు ఎవరి అవసరం లేదు
- ఇతర పార్టీలను చిన్నచూపు చూడొచ్చు
- అవసరాన్ని బట్టి పక్క రాష్ట్రాల మద్దతు తీసుకుందాం
- గత అయిదేళ్లు కేంద్రం అన్యాయమే చేసింది
- ఈసారైనా న్యాయం కోసం ఒత్తిడి చేద్దాం
- తెరాస పార్లమెంటరీ పార్టీ సమావేశంలో కేసీఆర్

ఈనాడు - హైదరాబాద్

రాష్ట్ర ప్రయోజనాలే లక్ష్యంగా ఎంపీలు పనిచేయాలని, కేంద్ర ప్రభుత్వంతో సమయస్ఫూర్తితో వ్యవహరించాలని, అంశాలవారీగా నిర్ణయాలు తీసుకోవాలని ముఖ్యమంత్రి, తెరాస అధ్యక్షుడు కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు అన్నారు. దిల్లీలో తమకు ఎవరితోనూ స్నేహం లేదని, శత్రువులు కూడా ఎవరూ లేరని ఆయన పేర్కొన్నారు. గత అయిదేళ్లలోనూ కేంద్రం రాష్ట్రానికి అన్యాయం చేసిందని.. వాటాలు మినహాయించి రాష్ట్రానికి రావాల్సిన నిధులేమీ రాలేదని అన్నారు. భారీ మెజారిటీతో గెలిచినందున భాజపాకు ఇతర పార్టీల మద్దతు అవసరంలేదని.. దీంతో వాటిని చిన్నచూపు చూసే అవకాశం ఉందని పేర్కొన్నారు. గురువారం ప్రగతిభవన్‌లో జరిగిన తెరాస పార్లమెంటరీ పార్టీ సమావేశానికి ఆయన అధ్యక్షత వహించారు. పార్లమెంటరీ పార్టీ నేత కె. కేశవరావు, రాజ్యసభ సభ్యులు లక్ష్మీకాంతరావు, సంతోష్‌కుమార్, బడుగుల లింగయ్య, బండా ప్రకాశ్, లోక్‌సభ సభ్యులు నామా నాగేశ్వరరావు, కొత్త ప్రభాకర్‌రెడ్డి, బీబీ పాటిల్, పసునూరి దయాకర్, మాలోతు కవిత, నేతకాని వెంకటేశ్, పి.రాములు, మన్నె శ్రీనివాస్‌రెడ్డి, రంజిత్‌రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎస్‌కే జోషిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేసీఆర్ వారితో మాట్లాడారు. "తెలంగాణ స్వయం సమృద్ధిని సాధిస్తూ ప్రగతి పథంలో నడుస్తోంది. కేంద్రం నుంచి రాష్ట్రానికి వన్నుల వాటా నిధులు తప్ప అదనంగా ఒక్క రూపాయి రాలేదు. విభజన హామీల్లో ఒక్కటీ నెరవేరలేదు. బయ్యారం ఉక్కు కర్మాగారం, కాజీపేట రైలు బోగీల కర్మాగారం రాలేదు. ప్రాజెక్టుల నిర్మాణానికి నిధులు కోరినా స్పందించలేదు. పూర్తిగా రాష్ట్ర నిధులతోనే కాళేశ్వరం ప్రాజెక్టును నిర్మించాం. రాష్ట్రంలో రైతుబంధు, బీమా ఇతరత్రా పథకాలు, ఇంటింటికీ రక్షిత నీరు అందించే మిషన్ భగీరథ వంటి వాటికి భారీగా ఖర్చవుతోంది. ...మిగతా 2లో

కె.కేశవరావు నామా ప్రభాకర్‌రెడ్డి

తెరాస లోక్‌సభాపక్ష నేతగా నామా నాగేశ్వరరావు

- ఉప నేతగా కొత్త ప్రభాకర్‌రెడ్డి
- పార్లమెంటరీ పక్ష నేతగా రాజ్యసభ సభ్యుడు కె.కేశవరావు

2లో

జలంలేని జలాశయాలు

- కృష్ణా, గోదావరి బేసిన్లలోని రిజర్వాయర్లన్నీ ఖాళీ
- వర్షాభావంతో ప్రవాహాలు శూన్యం
- రుతుపవనాల ఆలస్యంతో ఖరీఫ్ పంటలపై ప్రభావం 2 లో

ఖరీఫ్ సీజన్ ప్రారంభమై రెండు వారాలైంది. కానీ కృష్ణా, గోదావరి బేసిన్లలోని ఏ రిజర్వాయర్‌లోకీ కూడా ఇప్పటివరకు చుక్కనీరు రాలేదు. వర్షాభావంతో అరుతడి పంటలు సాగు చేసే రైతుల పరిస్థితి ఆందోళనకరంగా ఉండగా, రిజర్వాయర్ల పరిస్థితి మరింత దయనీయంగా మారింది. గత ఏడాది, అంతకు ముందు సంవత్సరం కృష్ణాబేసిన్‌లో పూర్తి స్థాయి నీటి లభ్యత లేదు. గోదావరి బేసిన్‌లో కూడా సాధారణంగా వస్తే దానికంటే తక్కువగా ఉంది. ఈ ఏడాది రుతుపవనాలు ఇంకా రాకపోవడంతో రిజర్వాయర్లలోకి ప్రవాహాలు ఆలస్యమయ్యే అవకాశం ఉంది.

డొల్ల కంపెనీలతో కొల్లగొడుతున్నారు

- జీఎస్టీని హడలెత్తిస్తున్న నకిలీ ఇన్‌వాయిస్‌ల కుంభకోణం
- పైసా కూడా చెల్లించకుండానే కోట్లు కాజేస్తున్నారు
- వెలుగులోకి వస్తున్న అక్రమ ఐటీసీ నిర్వాకం

5 లో

నేడు ముంబయికి కేసీఆర్

- మహారాష్ట్ర సీఎంతో భేటీ
- కాళేశ్వరం ప్రాజెక్టు ప్రారంభోత్సవానికి ఆహ్వానం
- మేడిగడ్డ పంపుహౌస్ వద్ద 21న ప్రారంభించనున్న కేసీఆర్

5 లో

అన్ని కోర్సులూ ఒకే చోట

- ఒక్కో విద్యకు ఒక్కో వర్సిటీ వద్దు
- భారీగా తగ్గనున్న విశ్వవిద్యాలయాలు
- 2020 నుంచి కొత్తగా అనుబంధ కళాశాలలకు అనుమతివ్వరు
- జాతీయ నూతన విద్యా విధానంపై కస్తూరిరంగన్ కమిటీ ప్రతిపాదన

7 లో

లీకైన డీజిల్ కోసం కుస్తీలు

హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారిపై డీజిల్ ట్యాంకర్ బోల్తాపడగా.. వాల్వ్ మూతల నుంచి కారిపోతున్న డీజిల్‌ను పట్టుకునేందుకు స్థానికులు ఎగబడ్డారు. కోదాడ సమీపంలోని గుడిబండ నుంచి 25 వేల లీటర్ల సామర్థ్యం గల డీజిల్ ట్యాంకర్ గురువారం హైదరాబాద్‌కు బయల్దేరింది. సూర్యాపేట జిల్లా చివ్వెంల మండలం దురాజ్‌పల్లి వద్ద వెనక నుంచి వస్తున్న మరో వాహనం ట్యాంకర్‌ను దాటిపోయే క్రమంలో మీదకు రావడంతో తప్పించబోగా అదుపుతప్పి బోల్తా పడినట్లు డ్రైవర్ తెలిపారు. ట్యాంకర్‌లో ఐదు అరలుండగా.. ఒక్కోదాంట్లో ఐదు వేల లీటర్ల డీజిల్ ఉంది. బోల్తాపడిన అనంతరం ఒక అర మూత, వాల్వులకు లీకేజీ ఏర్పడటంతో డీజిల్ కారిపోయింది. స్థానికులు క్యాన్లు, డబ్బాల్లో పట్టుకొన్నారు. పోలీసులు అక్కడికి చేరుకొని స్థానికులను పంపించారు. మంటలు లేవకుండా అగ్నిమాపక సిబ్బంది అక్కడ ఫోమ్ చల్లారు. – న్యూస్‌టుడే, చివ్వెంల

ఈఎస్ఐ చందా తగ్గింపు

6.5% నుంచి 4 శాతానికి

జులై ఒకటి నుంచి అమలు

కేంద్ర కార్మిక శాఖ ఉత్తర్వులు

దిల్లీ: ఆరోగ్య బీమా పథకం కోసం ఉద్యోగుల రాజ్య బీమా సంస్థ (ఈఎస్ఐసీ)కు చెల్లిస్తున్న చందా మొత్తాన్ని తగ్గిస్తూ గురువారం కేంద్ర కార్మిక శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. ప్రస్తుతం జీతాల్లో 6.5 శాతం చందా కింద చెల్లిస్తుండగా, దాన్ని 4 శాతానికి తగ్గించింది. ఇది జులై ఒకటో తేదీ నుంచి అమల్లోకి వస్తుంది. ఈ కారణంగా 3.6 కోట్ల మంది ఉద్యోగులు, 12.85 లక్షల మంది యజమానులకు లబ్ధి కలుగుతుంది. దీనివల్ల సంస్థలకు రూ. 5,000 కోట్ల మేర ఆదా అవుతుంది. 2018-19లో చందాల రూపంలో ...మిగతా 2లో

రైతన్న వాటా నెలకు రూ.100

- ప్రధానమంత్రి కిసాన్ పింఛను పథకంపై కేంద్రం వెల్లడి
- తమవంతుగా అంతేమొత్తం జమ చేస్తామని ప్రకటన
- 'పీఎం కిసాన్ సమ్మాన్' అర్హులను త్వరగా గుర్తించాలని రాష్ట్రాలకు పిలుపు

దిల్లీ: ప్రధానమంత్రి కిసాన్ పింఛను పథకం ద్వారా లబ్ధి పొందేందుకు రైతన్నలు తమవంతుగా నెలనెలా రూ.100 చెల్లించాల్సి ఉంటుందని కేంద్రప్రభుత్వం తెలిపింది. అన్నదాతల పేరిట అంతే మొత్తాన్ని తాము కూడా పింఛను నిధికి జమ చేస్తామని వెల్లడించింది. రాష్ట్రాల వ్యవసాయ మంత్రులతో గురువారం నిర్వహించిన దూరదృశ్య సమావేశంలో కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి నరేంద్ర సింగ్ తోమర్ పింఛను పథకం గురించి చర్చించారు. వీలైనంత త్వరగా దాన్ని అమల్లోకి తీసుకురావాలని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలను కోరారు. పథకంపై ప్రజల్లో అవగాహన పెంచాలని సూచించారు. పింఛను పథకంలో చేరేందుకు అర్హులైన రైతుల(18-40 ఏళ్ల మధ్య వయసున్నవారు) వివరాలు నమోదు చేయాలని కోరారు. ఈ పథకంలో చేరే అన్నదాతలు నెలనెలా రూ.100 చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు. ఈ ప్రీమియం వయసులవారీగా మారుతుంది. పీఎం కిసాన్ సమ్మాన్ పథకం ద్వారా అందే సొమ్ము నుంచి రైతులు నేరుగా పింఛను వాటా చెల్లించుకునే వెసులుబాటు కల్పిస్తున్నట్లు వెల్లడించారు. పారదర్శకత కోసం ఆన్‌లైన్ వివాద పరిష్కార వ్యవస్థను ఏర్పాటుచేస్తామని చెప్పారు.

కేంద్రంలో రెండోసారి అధికారం చేపట్టిన అనంతరం మోదీ ప్రభుత్వం తొలి కేబినెట్ సమావేశంలో ప్రధానమంత్రి కిసాన్ పింఛను పథకాన్ని ప్రవేశపెట్టింది. వృద్ధాప్యంలో రైతన్నలకు బాసటగా నిలవడం దాని ఉద్దేశం. ఈ పథకంలో చేరే రైతులకు 60 ఏళ్ల వయసు నుంచి నెలనెలా కనీసం రూ.3,000 పింఛను అందజేస్తారు. పీఎం కిసాన్ పింఛను నిధి నిర్వహణ, పింఛను చెల్లింపు బాధ్యతలను ఎల్‌ఐసీ చూసుకుంటుంది. ...మిగతా 2లో

జలంలేని జలాశయాలు

ఈనాడు - హైదరాబాద్

ఓ వైపు వర్షాభావ పరిస్థితులు.. మరోవైపు రాష్ట్రంలోని రిజర్వాయర్లు అడుగంటడంతో ఖరీఫ్ సాగు ముందుకు సాగడం లేదు. అన్నదాతలు వర్షాల కోసం ఎదురుచూస్తుండగా.. కృష్ణా, గోదావరి బేసిన్‌లలోని ఎగువ రాష్ట్రాల్లోని ప్రాజెక్టుల్లోకి ప్రవాహాలు మొదలై అవి నిండి దిగువకు విడుదల చేయడానికి చాలా సమయం పట్టే అవకాశాలు కనిపిస్తున్నాయి. కృష్ణాపై ఎగువన ఉన్న కర్ణాటకలోని ప్రాజెక్టులు, దిగువన తెలుగురాష్ట్రాల్లో ఉన్న ప్రధాన ప్రాజెక్టులు, గోదావరిపై మహారాష్ట్ర, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న ప్రధాన ప్రాజెక్టులు నిండటానికి సుమారు 700 టీఎంసీలకు పైగా అవసరమవుతాయి. కృష్ణా బేసిన్‌లో ప్రధాన కృష్ణానదిపై ఎగువన ఉన్న ఆలమట్టి, తుంగభద్రనదిపై ఉన్న తుంగభద్ర ప్రాజెక్టు నిండితేనే దిగువన ఉన్న జూరాల, శ్రీశైలంలోకి నీళ్లొస్తాయి.

శ్రీరామసాగర్‌లో ప్రస్తుత నీటి మట్టం

ఆలమట్టిలో..

కృష్ణా బేసిన్‌లో అన్ని ప్రాజెక్టుల్లోనూ కనీస నీటిమట్టాలకంటే దిగువనే నిల్వలున్నాయి. ఆలమట్టి ప్రాజెక్టు నీటినిల్వ సామర్థ్యం 129.72 టీఎంసీలు కాగా 22.69 టీఎంసీల నిల్వ ఉంది. గత ఏడాది ఇదే సమయానికి ఇంతే మొత్తంలో నిల్వ ఉంది. దిగువన ఉన్న నారాయణపూర్‌లో 37.64 టీఎంసీలకు గాను 18.58 టీఎంసీలు ఉంది. గత ఏడాది కంటే ఆరు టీఎంసీలు తక్కువగా ఉంది. ఆలమట్టిలోకి కనీసం 100 నుంచి 120 టీఎంసీలు వస్తే గానీ కర్ణాటక దిగువకు నీటిని విడుదల చేయలేదు. కొంత నీరు వస్తే నారాయణపూర్ ద్వారా ఆయకట్టుకు వినియోగించుకుంటుంది. గత ఏడాది జూన్ 20న ఆలమట్టిలోకి ప్రవాహం మొదలుకాగా జులై 17న దిగువకు నీటిని విడుదల చేశారు. ఈ సంవత్సరం కొంత జాప్యమయ్యే అవకాశం ఉంది.

తుంగభద్రలో..

కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లోని ఆయకట్టుకు నీరందించే తుంగభద్ర ప్రాజెక్టు నిల్వ సామర్థ్యం 100.86 టీఎంసీలు కాగా ప్రస్తుతం 2.27 టీఎంసీలు మాత్రమే ఉంది. గత ఏడాది ఇదే సమయానికి 5.3 టీఎంసీలు ఉంది. ప్రవాహం ఆలస్యమైతే ఈ ప్రాజెక్టు కింద తాగునీటికి కూడా తీవ్ర ఇబ్బందులు పడాల్సి ఉంటుంది. వంద టీఎంసీలు వస్తే గానీ తుంగభద్ర నుంచి దిగువన ఉన్న శ్రీశైలానికి నీటి విడుదల జరగదు.

కనీస నీటిమట్టానికి దిగువన శ్రీశైలం

శ్రీశైలం ప్రాజెక్టు కనీస నీటిమట్టం 834 అడుగులు కాగా ప్రస్తుతం 806.80 అడుగులు ఉంది. 215 టీఎంసీలకు గాను 32 టీఎంసీల నిల్వ ఉంది. గత ఏడాది ఇదే సమయానికి 29 టీఎంసీలు ఉంది. ఆలమట్టి నుంచి నీటి విడుదల ప్రారంభమై జూరాల నిండిన తర్వాత శ్రీశైలం ప్రాజెక్టుకు విడుదల చేస్తారు. జూరాలలో 9.66 టీఎంసీలకు గాను 2.27 టీఎంసీలు ఉంది. తాగు నీటి అవసరాలకు తెలంగాణ ప్రభుత్వం విజ్ఞప్తి మేరకు కర్ణాటక జూరాలకు రెండు టీఎంసీల నీటిని విడుదల చేసింది. గత ఏడాది ఇదే సమయానికి జూరాలలో 5 టీఎంసీలు ఉంది. ఆలమట్టి, తుంగభద్ర నుంచి రెండువందల టీఎంసీలు వస్తే గానీ శ్రీశైలం నిండదు. కనీసం 850 అడుగుల మట్టం దాటితే గానీ నీటి విడుదల ప్రారంభం కాదు. ఎత్తిపోతల పథకాలకు దిగువ నుంచే వాడుకోవడానికి అవకాశం ఉంది.

నాగార్జునసాగర్

కృష్ణాబేసిన్‌లో అత్యధిక ఆయకట్టు ఉన్న ప్రాజెక్టు నాగార్జునసాగర్. ఈ ప్రాజెక్టు కనీస నీటిమట్టం 510 అడుగులు కాగా ప్రస్తుతం 508.4 అడుగుల మట్టం ఉంది. ప్రాజెక్టు నిండటానికి 183 టీఎంసీలు అవసరం. కనీసం 400 టీఎంసీలు వస్తే గానీ శ్రీశైలం, నాగార్జునసాగర్ నిండవు. దీనికి దిగువన ఉన్న పులిచింతలలో 45.77 టీఎంసీలకు గాను కేవలం అర టీఎంసీ ఉంది. డెడ్‌స్టోరేజి నుంచి కూడా వాడేశారు.

గోదావరి బేసిన్‌లో..

గోదావరి బేసిన్‌లోని ప్రాజెక్టులన్నీ పూర్తిగా అడుగంటాయి. మంజీరా నదిపై ఉన్న సింగూరు ప్రాజెక్టులో 29.91 టీఎంసీలకు గాను 0.38 టీఎంసీ మాత్రమే ఉంది. ఈప్రాజెక్టు నుంచి ఏ అవసరానికీ నీటిని తీసుకోవడానికి అవకాశం లేకుండా పోయింది. గత ఏడాది ఇదే సమయానికి సింగూరులో 7.65 టీఎంసీలు ఉంది. నిజాంసాగర్ పరిస్థితి మరీ దయనీయం. 17.80 టీఎంసీలకు గాను ఈ ప్రాజెక్టులో కేవలం 0.03 టీఎంసీ ఉంది. అంటే ఏమీ లేనట్టే. గత ఏడాది నిజాంసాగర్‌లో ఈ సమయానికి 2.41 టీఎంసీలు ఉంది. గోదావరిలో ఎగువన మహారాష్ట్రలోని జైక్వాడి ప్రాజెక్టులో 102.73 టీఎంసీలకు గాను 20 టీఎంసీల నీరుంది. గత ఏడాది ఈ సమయానికి 43 టీఎంసీల నీళ్లు ఉన్నాయి. జైక్వాడి ప్రాజెక్టు నిండటానికి 80 టీఎంసీలకు పైగా అవసరం. దీనికి దిగువన ఉన్న తెలంగాణలో ముఖ్యమైన శ్రీరామసాగర్ ప్రాజెక్టులో 90 టీఎంసీలకు గాను 5.73 టీఎంసీలు మాత్రమేఉంది. గత ఏడాది ఇదే సమయానికి ఎనిమిదిన్నర టీఎంసీలు ఉంది. శ్రీరామసాగర్ నుంచి మిషన్‌భగీరథ నీటిని తీసుకోవడానికి కూడా సంబంధిత ఇంజినీర్లు అదనపు పనులు చేపట్టాల్సి వచ్చింది. దీనికి దిగువన ఉన్న ఎల్లంపల్లిలో 20 టీఎంసీలకుగాను 5 టీఎంసీల నీళ్లు ఉన్నాయి. గోదావరికి భారీ వరద వస్తే గానీ ఎస్సారెస్పీ, ఎల్లంపల్లి తదితర ప్రాజెక్టుల్లో నీటి నిల్వలు పెరిగే అవకాశం లేదు. మేడిగడ్డ ద్వారా ఎంత నీటిని ఈ సీజన్‌లో ఎల్లంపల్లికి మళ్లిస్తారో చూడాల్సి ఉంది.

రైతన్న వాటా నెలకు రూ.100

(మొదటి పేజీ తరువాయి)

తొలి మూడేళ్లలో దేశవ్యాప్తంగా 5 కోట్ల మంది రైతన్నలకు పింఛన్లు అందించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఇందుకు ఏటా రూ.10,774.5 కోట్లు ఖర్చవుతాయని అంచనా.

100 రోజుల్లో కోటిమందిని చేర్పించండి

పీఎం కిసాన్ సమ్మాన్ పథకానికి అర్హులైన రైతుల నమోదు ప్రక్రియను వేగవంతం చేయాల్సిందిగా రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలను కేంద్ర వ్యవసాయ మంత్రి నరేంద్ర సింగ్ తోమర్ కోరారు. తద్వారా అన్నదాతలకు ఈ ఏడాది ఏప్రిల్-జులై కాలానికి అందాల్సిన నగదును నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లోకి జమ చేయవచ్చునని తెలిపారు. అర్హులైన రైతులందరికీ పీఎం కిసాన్ పథకం ద్వారా కేంద్రప్రభుత్వం ఏటా రూ.6 వేల(మూడు సమాన విడతల్లో) ఆర్థిక సహాయం అందిస్తుంది. మరోవైపు, కిసాన్ క్రెడిట్ కార్డు పథకంపై గ్రామాల్లో విస్తృత ప్రచారం కల్పించాలని రాష్ట్రాలను తోమర్ కోరారు. రానున్న 100 రోజుల్లో ఈ పథకం కింద కొత్తగా కోటిమందిని చేర్పించాలని పిలుపునిచ్చారు.

ఈఎస్ఐ చందా తగ్గింపు

(మొదటి పేజీ తరువాయి)

రూ.22,279 కోట్లు వసూలవడం గమనార్హం. ప్రస్తుతం చెల్లిస్తున్న 6.5 శాతం చందాలో యజమానుల వాటా 4.75 శాతం, ఉద్యోగుల వాటా 1.75 శాతంగా ఉంది. దానిని 4 శాతానికి తగ్గించడంతో యజమానుల వాటా 3.25 శాతం, ఉద్యోగుల వాటా 0.75 శాతంగా మారిందని కార్మిక శాఖ ఒక ప్రకటనలో తెలిపింది. చందా మొత్తాన్ని తగ్గించడం వల్ల మరింత మంది ఈఎస్‌లో చేరే అవకాశం ఉందని, దీనివల్ల వారు కూడా సంఘటిత రంగ కార్మికులుగా మారుతారని పేర్కొంది. సులభతర వాణిజ్యాన్ని ప్రోత్సహించాలన్న లక్ష్యంలో భాగంగా యాజమాన్యాలపై భారం తగ్గించాలని భావించి ఈ నిర్ణయం తీసుకున్నట్టు వివరించింది. నెలకు రూ.21వేల లోపు జీతం ఉన్నవారు ఈఎస్‌లో చేరితే వారికి అనారోగ్య సమయంలో వైద్యసేవలతో పాటు, సందర్భాన్నిబట్టి నగదు సాయం కూడా లభిస్తుంది. ఇందుకు ప్రతినెలా యజమానులతో పాటు, ఉద్యోగులు కూడా చందాను చెల్లించాల్సి ఉంటుంది.

మహిళల అదృశ్యంపై విచారణ చేపట్టండి

- హోం మంత్రిని కోరిన భాజపా మహిళా మోర్చా నేతలు

బంజారాహిల్స్, న్యూస్‌టుడే: తెలంగాణలో ఇటీవల మహిళల అదృశ్యాలు పెరిగిపోయాయని, ఈ సమస్యపై ప్రభుత్వం సమగ్ర విచారణ చేపట్టాలని భాజపా మహిళా మోర్చా డిమాండ్ చేసింది. ఈ మేరకు గురువారం మోర్చా నాయకురాళ్లు బంజారాహిల్స్‌లోని మంత్రుల నివాస సముదాయంలో హోంమంత్రి మహమూద్ అలీని కలిసి వినతిపత్రం సమర్పించారు. భాజపా మహిళా మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి కొల్లి మాధవి, నగర అధ్యక్షురాలు బండారి రాధిక మాట్లాడుతూ.. రాష్ట్రంలో 9 రోజుల్లో 545 మంది అదృశ్యం కావడం శాంతిభద్రతల పరిస్థితికి అద్దం పడుతోందని విమర్శించారు. ఈ ఘటనలు, పోలీసుల దర్యాప్తు అంశాలపై ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

తెరాస లోక్‌సభాపక్ష నేతగా నామా

ఈనాడు, హైదరాబాద్: తెలంగాణ రాష్ట్రసమితి పార్టీ లోక్‌సభాపక్ష నేతగా ఖమ్మం ఎంపీ నామా నాగేశ్వరరావు ఎన్నికయ్యారు. పార్టీ ఉపనేతగా మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి ఎంపికయ్యారు. పార్టీ పార్లమెంటరీ పక్ష నేతగా రాజ్యసభ సభ్యుడు కె.కేశవరావు కొనసాగనున్నారు. పార్టీ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు అధ్యక్షతన గురువారం ప్రగతిభవన్‌లో జరిగిన తెరాస పార్లమెంటరీ పార్టీ సమావేశంలో ఈ మేరకు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. లోక్‌సభాపక్ష నేత ఎంపికపై కేసీఆర్ సమావేశంలో చర్చించారు. మొత్తం తొమ్మిది మంది లోక్‌సభ సభ్యులుండగా... రాజకీయ అనుభవంతోపాటు గతంలో తెలుగుదేశం పార్టీ లోక్‌సభాపక్షనేతగా పనిచేసినందున సీఎం నామా వైపు మొగ్గు చూపారు. ఆది నుంచి పార్టీలో ఉన్న సీనియర్ నేత, మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డికి లోక్‌సభాపక్ష ఉపనేతగా అవకాశం ఇస్తారు. జహీరాబాద్ ఎంపీ బీబీ పాటిల్‌ను విప్‌గా ఎన్నుకున్నారు. మరోవైపు తెరాస రాజ్యసభ పక్ష ఉపనాయకుడిగా బండా ప్రకాశ్‌ను, విప్‌గా జోగినిపల్లి సంతోష్‌కుమార్‌ను ఎన్నుకున్నారు.

నామాకు కలిసొచ్చిన అదృష్టం

ఉత్కంఠ పరిణామాల మధ్య లోక్‌సభ ఎన్నికల ముందు తెరాసలో చేరిన నామా నాగేశ్వరరావుకు అదృష్టం కలిసొచ్చి లోక్‌సభాపక్ష నేత అయ్యారు. మిగిలిన ఎనిమిది మంది సభ్యుల కంటే సీనియర్ కావడంతోపాటు ఆంగ్ల, హిందీ భాషలపై పట్టు, వాగ్ధాటి వంటివి ఆయనకు అనుకూలించాయి. 2009లో ఖమ్మం లోక్‌సభాస్థానం నుంచి ఆయన తెదేపా ఎంపీగా గెలిచారు. దాదాపు అయిదేళ్ల పాటు లోక్‌సభాపక్ష నేతగా పనిచేశారు. 1957 మార్చి 15న ఖమ్మం జిల్లా బలపాలలో జన్మించిన ఆయన ఇంటర్మీడియట్ వరకు చదివారు. వ్యాపారంలో స్థిరపడి మధుకాన్ నిర్మాణ సంస్థను ఏర్పాటు చేశారు. తెలుగుదేశం పార్టీలో చేరిన ఆయన 2004 ఎన్నికల్లో ఖమ్మం ఎంపీ స్థానానికి పోటీ చేసి ఓడిపోయారు. 2009లో అదే స్థానం నుంచి విజయం సాధించారు. 2014లో పోటీ చేయగా పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి చేతిలో ఓటమి ఎదురయింది. 2018లో ఖమ్మం ఎమ్మెల్యే స్థానానికి పోటీ చేసి ఓటమి పాలయ్యారు. ఆ తర్వాత ఆయన తెరాసలో చేరారు. లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి రేణుకాచౌదరిని 1,68,062 ఓట్ల మెజారిటీతో ఓడించారు.

కొత్త ప్రభాకర్‌రెడ్డికి...

దుబ్బాక మండలం పోతారం గ్రామంలో 1966 జూన్ ఆరో తేదీన జన్మించిన కొత్త ప్రభాకర్‌రెడ్డి పట్టభద్రుడు. ఆది నుంచి తెరాసలో ఉన్నారు. 2015లో కేసీఆర్ రాజీనామా తర్వాత మెదక్ లోక్‌సభ నియోజకవర్గానికి జరిగిన ఉప ఎన్నికలో ప్రభాకర్‌రెడ్డికి పోటీ చేసే అవకాశం వచ్చింది. అందులో ఆయన 3.61 లక్షల ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు. 2019 లోక్‌సభ ఎన్నికల్లో ఆయన 3,05,691 ఓట్ల మెజారిటీతో గెలిచారు. వివాదరహితుడు కావడం, విధేయత వంటి అంశాల ప్రాతిపదికన కొత్త ప్రభాకర్‌రెడ్డిని పార్టీ లోక్‌సభాపక్ష ఉపనేతగా ఎంపిక చేశారు.

రాజ్యసభాపక్ష ఉపనేతగా బండా ప్రకాశ్...

బండా ప్రకాశ్

బండా ప్రకాశ్ ముదిరాజ్ వయసు 64 సంవత్సరాలు. విద్యార్హత ఎంఏ, పీహెచ్‌డీ. వరంగల్ హంటర్ రోడ్డులోని నందిహిల్స్‌కు చెందిన ఈయన తెలంగాణలోని పలు సామాజిక, స్వచ్ఛంద సంఘాలకు అధ్యక్షునిగా, కార్యదర్శిగా ఉన్నారు. వరంగల్ పురపాలక సంఘం ఉపాధ్యక్షునిగా, కౌన్సిలర్‌గా పనిచేశారు. ప్రస్తుతం ఆయన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా కొనసాగుతున్నారు. 2018 మార్చిలో జరిగిన రాజ్యసభ ఎన్నికల్లో గెలిచారు. ఆ తర్వాత శాసనసభ, పార్లమెంటు ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల విజయానికి కృషి చేశారు. వీరితో పాటు సంతోష్‌కుమార్, బీబీ పాటిల్‌లకు రాజ్యసభ, లోక్‌సభ విప్‌లుగా అవకాశం కల్పించారు. సంతోష్ సీఎం వ్యక్తిగత వ్యవహారాలు, రాజకీయ అంశాలను ఆయన పర్యవేక్షిస్తూ సమన్వయ బాధ్యతలను నిర్వహిస్తున్నారు. ఎంపీ అయిన తర్వాత కేసీఆర్ వ్యూహాల అమలులో కీలకపాత్ర పోషిస్తున్నారు. ఆయన పార్టీ ప్రధాన కార్యదర్శిగానూ కొనసాగుతున్నారు. బీబీ పాటిల్ రెండోసారి జహీరాబాద్ నుంచి ఎంపీగా గెలిచారు. హిందీ భాషపై పట్టు, విధేయత ఇతర అంశాలను పరిగణనలోకి తీసుకొని ఆయనను విప్‌గా ఎంపిక చేసినట్టు తెలుస్తోంది.

ముఖ్యమంత్రి కేసీఆర్‌కు కృతజ్ఞతలు

తమను కీలక పదవులకు ఎంపిక చేయడంపై నామా నాగేశ్వరరావు, కొత్త ప్రభాకర్‌రెడ్డి, బండా ప్రకాశ్, సంతోష్‌కుమార్, బీబీ పాటిల్‌లు ఈ సందర్భంగా కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. కేసీఆర్ చూపిన బాటలో నడుస్తానని, తెలంగాణ అభ్యున్నతికి కృషి చేస్తానని కొత్త ప్రభాకర్‌రెడ్డి చెప్పారు. బలహీనవర్గాలకు చెందిన తనకు అవకాశం ఇవ్వడం కేసీఆర్ ఉదారత, మానవతా హృదయానికి నిదర్శనమని ప్రకాశ్ అన్నారు.

సమస్యలపై గళమెత్తుతాం

- 'ఈనాడు'తో తెరాస లోక్‌సభాపక్ష నేత నామా నాగేశ్వరరావు

ఈనాడు, హైదరాబాద్: తెలంగాణ రాష్ట్రసమితి అధ్యక్షుడిగా ఖమ్మం స్థానం నుంచి పోటీ చేసే అవకాశం కల్పించి, గెలిపించడంతోపాటు ఇప్పుడు ఎంతో ముఖ్యమైన పదవిని ముఖ్యమంత్రి కేసీఆర్ తనకు ఇవ్వడం అదృష్టంగా భావిస్తున్నానని, ఆయన నమ్మకాన్ని వమ్ము చేయకుండా పనిచేస్తానని తెరాస లోక్‌సభాపక్ష కొత్త నేత నామా నాగేశ్వరరావు తెలిపారు. తెలంగాణ సమస్యలపై లోక్‌సభలో గళమెత్తుతామని, రాష్ట్ర హక్కులను సాధించుకునేందుకు అన్ని విధాలా కృషి చేస్తామని చెప్పారు. లోక్‌సభాపక్ష నేతగా ఎన్నికైన తర్వాత ఆయన 'ఈనాడు'తో మాట్లాడుతూ.. తనకు ఊహించని విధంగా పదవి వచ్చిందని చెప్పారు. సీఎం కేసీఆర్ తనకు గురుతర బాధ్యతలు అప్పగించారన్నారు. 15వ లోక్‌సభలో తాను తెదేపా లోక్‌సభాపక్ష నేతగా ఉన్నప్పుడు తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు బిల్లు కోసం మొదటి ఓటును వేశానని చెప్పారు. రాష్ట్ర అంశాలపై తనకు స్పష్టమైన అవగాహన ఉందని, కేసీఆర్ మార్గనిర్దేశంలో జాతీయ స్థాయిలో తెరాస ఖ్యాతిని పెంచేందుకు శాయశక్తులా కృషి చేస్తానన్నారు.

తెరాస పార్లమెంటరీ పార్టీ సమావేశంలో మాట్లాడుతున్న సీఎం కేసీఆర్. పక్కన ఎంపీలు పసునూరి దయాకర్, మాలోతు కవిత, ఐడుగుల లింగయ్య, బండా ప్రకాశ్, కె.కేశవరావు, కొత్త ప్రభాకర్‌రెడ్డి, రాములు నాయక్, కెప్టెన్ లక్ష్మీకాంతరావుతో పాటు సీఎస్ ఎస్‌కే జోషి

దిల్లీలో మనకు మిత్రుల్లేరు.. శత్రువులూ లేరు

(మొదటి పేజీ తరువాయి)

భగీరథ ప్రారంభోత్సవానికి ప్రధాని వచ్చినప్పుడు పరిస్థితులను వివరించినా ఆయన స్పందించలేదు. ఇప్పుడు కాళేశ్వరం ప్రారంభానికి సిద్ధమైంది. దేశంలోనే ఆధునిక ప్రాజెక్టుల్లో ఇది ఒకటి. ఇరుగు, పొరుగు రాష్ట్రాలతో సఖ్యత కారణంగా ఎలాంటి ఆటంకాలు లేకుండా దీనిని పూర్తి చేశాం.

ప్రతి అంశాన్నీ లేవనెత్తాలి

రాష్ట్రానికి సంబంధించిన డిమాండ్లు, ఇతర అంశాలను సభ్యులు అధ్యయనం చేయాలి. రావలసిన నిధులు, ప్రాజెక్టుల వివరాలను అందరికీ అందజేస్తున్నాం. గిరిజన, ముస్లిం రిజర్వేషన్ల పెంపు అంశంపై కదలిక లేదు. తెలంగాణ సచివాలయానికి, స్క్రైవేల నిర్మాణానికి బైనన్ పోలీ, రక్షణ శాఖకు చెందిన భూములను అడిగితే స్పందన లేదు. వీటన్నింటినీ సభ్యులు సభలో లేవనెత్తాలి. అవసరాలకు అనుగుణంగా పక్క రాష్ట్రాల మద్దతు తీసుకుందాం. మనకు పన్నుల రూపేణా వచ్చే నిధులు సరిపోవు. అదనంగా నిధులను రాబట్టాలి. భాజపా తమ పాలిత రాష్ట్రాలకు ఎక్కువ నిధులు కేటాయించుకుంటుంది. ఇలాంటి వాటిని ఎత్తిచూపుతూ, మన హక్కులను సాధించుకోవాలి.

ఎంపీలు బాగా పనిచేయాలి

ఎంపీల పనితీరు బాగుండాలి. తెలంగాణకు గుర్తింపు, గౌరవం తేవాలి. విషయ పరిజ్ఞానం ఉండాలి. చర్చల సమయంలో కేంద్రంతో ఓపికగా వ్యవహరించాలి. అవసరమైనప్పుడు ఆందోళనలకు సిద్ధం కావాలి. కొత్త ఎంపీలు పార్లమెంట్ వ్యవహారాలపై అవగాహన పెంచుకోవాలి" అని సీఎం సూచించారు.

శాసనసభ్యుల కోసం హైదరాబాద్‌లోని హైదర్‌గూడలో నూతనంగా నిర్మించిన గృహసముదాయం

ఎమ్మెల్యే క్వార్టర్ల ప్రారంభానికి ముహూర్తం ఖరారు

- ముఖ్యమంత్రి చేతుల మీదుగా సోమవారం ప్రారంభోత్సవం

ఈనాడు, హైదరాబాద్: రాష్ట్రంలో శాసనసభ్యుల గృహ సముదాయం ప్రారంభోత్సవానికి ముహూర్తం కుదిరింది. ఏడేళ్లుగా సాగుతున్న నిర్మాణాలు ఎట్టకేలకు పూర్తి అయ్యాయి. 120 మంది ఎమ్మెల్యేల కోసం రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లో తొమ్మిది ఎకరాల విస్తీర్ణంలో అయిదు బ్లాకులుగా ఇళ్ల నిర్మాణాన్ని చేపట్టారు. ఆ సముదాయాన్ని సోమవారం (ఈ నెల 17న) ఉదయం 11 గంటలకు ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు ప్రారంభించనున్నారు. అదర్శనగర్‌లో ఉన్న ఎమ్మెల్యే క్వార్టర్లు పాతవి కావటంతో నూతన నిర్మాణాలు చేపట్టాలని 2012లో అప్పటి ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు హైదర్‌గూడలో స్థలాన్ని ఎంపిక చేసి అపార్టుమెంట్ల నిర్మాణాన్ని చేపట్టింది. ఒక్కో ఫ్లాట్ 2,400 చదరపు అడుగుల విస్తీర్ణంలో మూడు పడకలతో నిర్మించారు. సుమారు రూ.166 కోట్ల వ్యయంతో 2012 ఆగస్టులో నిర్మాణానికి శ్రీకారం చుట్టి 18 నెలల్లో పూర్తి చేయాలని అప్పట్లో గుత్తేదారుకు లక్ష్యాన్ని నిర్దేశించారు. నిర్మాణాలను ప్రతిపాదించిన సమయంలో అంచనా వ్యయం రూ.127 కోట్లుగా అధికారులు చెబుతున్నారు. నిర్మాణంలో జాప్యం జరుగుతున్న కొద్దీ అంచనా వ్యయం పెరుగుతూ వచ్చింది. సకాలంలో నిర్మాణాలు పూర్తి చేయకపోవటంతో గుత్తేదారుకు మూడు దఫాలు గడువు పొడిగించారు. నిర్మాణ పనులను స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి ఇటీవల సందర్శించి అధికారులతో సమీక్షించారు. నిర్మాణ పనులు పూర్తి అయినట్టు అధికారులు స్పష్టం చేయటంతో ఆయన ముఖ్యమంత్రి కేసీఆర్‌తో మాట్లాడి ముహూర్తాన్ని ఖరారు చేశారు.

సెల్లార్‌లో పార్కింగ్: సుమారు 240 వాహనాల కోసం సెల్లార్‌లో మూడు అంతస్తుల్లో పార్కింగ్ సదుపాయం కల్పించారు. ఎమ్మెల్యేలను కలిసేందుకు వచ్చే సందర్శకుల కోసం గ్రౌండ్ ఫ్లోర్‌లో ప్రత్యేకంగా 23 గదులను నిర్మించారు. క్లబ్ హౌస్, వ్యాయామశాల, సూపర్‌మార్కెట్ తదితర సదుపాయాలను కూడా కల్పించారు. హైదరాబాద్‌లో సిద్ధమైన క్వార్టర్లకు అదనంగా ఎమ్మెల్యేల కోసం ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో నివాసం, కార్యాలయాల కోసం ప్రభుత్వం భవనాలను నిర్మిస్తున్న విషయం తెలిసిందే. ఇందులో సింహభాగం నిర్మాణాలు ఇప్పటికే పూర్తయ్యాయి.

ఈనాడు 1869 - 2019 బహుముఖి 150వ అరుదైన వేడుకలు

ద్వేషం విరుగుడు కాదు!

ద్వేషానికి ద్వేషం విరుగుడు కానేకాదు. విద్వేష భావాలను మనం కేవలం ప్రేమతోనే అధిగమించగలం! నా హృదయంలో ద్వేష బీజాలకు గానీ, శత్రు భావాలకుగానీ తావిచ్చే కంటే సమర్థతలో మునిగిపోయేందుకు ఇష్టపడతా!

- మహాత్మా గాంధీ

గ్రహం అనుగ్రహం

14-6-2019 శుక్రవారం

శ్రీ విశ్వావసు నామ సంవత్సరం॥ ఉత్తరాయణం
గ్రీష్మ రుతువు; జ్యేష్ఠ మాసం; శుక్ల పక్షం
ద్వాదశి: మ. 3.55 తదుపరి త్రయోదశి
స్వాతి నక్షత్రం: ఉ. 11.09 తదుపరి విశాఖ
అమృత ఘడియలు: రా. 2.00 నుంచి 3.34 వరకు
వర్జ్యం: సా. 4.37 నుంచి 6.11 వరకు
దుర్ముహూర్తం: ఉ. 8.05 నుంచి 8.57 తిరిగి మ. 12.38 నుంచి 1.29 వరకు
రాహుకాలం: ఉ. 10.30 నుంచి 12.00 వరకు
సూర్యోదయం: ఉ.5-29, సూర్యాస్తమయం: సా.6.29

ఎండాకాలం

ప్రాంతం	గరిష్ఠ	కనిష్ఠ
రాజమహేంద్రవరం	43.0	29.5
విజయవాడ	41.5	30.8
నెల్లూరు	41.4	31.8
రామగుండం	41.4	30.6
ఒంగోలు	41.3	32.2
సూర్యాపేట	41.0	29.0
తిరుపతి	40.7	30.9
అదిలాబాద్	40.3	29.2
గుంటూరు	40.1	29.4
నిజామాబాద్	40.0	27.7
నల్గొండ	40.0	25.4
కర్నూలు	36.8	27.5
మహబూబ్‌నగర్	36.5	26.0
హైదరాబాద్	35.8	26.2
విశాఖపట్నం	35.2	29.4

అంతరిక్షంలో సొంత కేంద్రం

(మొదటి పేజీ తరువాయి)

భవిష్యత్‌లో చేపట్టబోయే కీలక అంతరిక్ష ప్రాజెక్టుల వివరాలనూ ఆయన గురువారం ఇక్కడ వెల్లడించారు. ప్రతిపాదిత భారత అంతరిక్ష కేంద్రం చాలా చిన్నగా ఉంటుందని శివన్ వివరించారు. దాని బరువు 20 టన్నులు ఉండొచ్చన్నారు. సూక్ష్మ గురుత్వాకర్షణ వాతావరణంలో ప్రయోగాలకు దాన్ని ఉపయోగిస్తామన్నారు. ఈ కేంద్రం వల్ల మరింత ఎక్కువ మందిని రోదసిలోకి పంపేందుకు వీలు కలుగుతుందని చెప్పారు. గగన్‌యాన్ ప్రాజెక్టుకు ఇది కొనసాగింపు అవుతుందని పేర్కొన్నారు. దీని అమలుకు 5-7 ఏళ్ల సమయం పట్టొచ్చని చెప్పారు. 'చంద్రుడు, గ్రహశకలాలపైకి అంతర్జాతీయ సమాజం చేపట్టే మానవహిత అంతరిక్ష యాత్రల్లో మేం కూడా పాలుపంచుకుంటాం. రోదసి కార్యక్రమానికి సంబంధించి మా వద్ద విస్పష్ట ప్రణాళిక ఉంది" అని పేర్కొన్నారు. అయితే అంతరిక్ష కేంద్రం నిర్మాణ వ్యయం గురించి ఆయన వివరించలేదు. సూర్యుడిపై పరిశోధనలకు ఉద్దేశించిన 'ఆదిత్య ఎల్1' ఉపగ్రహాన్ని వచ్చే ఏడాది మొదటి అర్ధభాగంలో ప్రయోగించనున్నట్లు శివన్ తెలిపారు. అది భూమి నుంచి 15 లక్షల కిలోమీటర్ల దూరంలోని ప్రాంతానికి వెళుతుందని వివరించారు. ఆ వ్యోమనౌక నిత్యం సూర్యుడిపై దృష్టి పెడుతుందని చెప్పారు. ప్రచండ భానుడి బాహ్య వలయమైన 'కరోనా'పై విశ్లేషణలు అందిస్తుందని తెలిపారు. వాతావరణ మార్పులపై అధ్యయనానికి అవి కీలకమవుతాయని పేర్కొన్నారు. 2-3 ఏళ్లలో శుక్ర గ్రహం వద్దకు ఒక వ్యోమనౌకను పంపనున్నట్లు తెలిపారు. "తీవ్ర స్థాయి ఉష్ణోగ్రతలతో ఆ గ్రహం మండిపోతోంది. అక్కడికి పంపిన అనేక వ్యోమనౌకలు విఫలమయ్యాయి. మేం మాత్రం విజయం సాధించాలని దృఢ నిశ్చయంతో ఉన్నాం. అక్కడి వాతావరణంపై పరిశోధనలు సాగించాలనుకుంటున్నాం" అని వివరించారు. గగన్‌యాన్ ప్రాజెక్టు అమలుకోసం ఇస్రో మాజీ ఛైర్మన్ కె.కస్తూరిరంగన్, శాస్త్ర, సాంకేతిక వ్యవహారాల శాఖ కార్యదర్శి ఆశుతోష్ శర్మ, ప్రధాన మంత్రి ముఖ్య సలహాదారు కె.విజయ్ రాఘవన్, డీఆర్‌డీవో ఛైర్మన్ జి.సతీశ్ రెడ్డి, మాజీ వ్యోమగామి రాకేశ్ శర్మలతో జాతీయ సలహా మండలిని ప్రభుత్వం ఏర్పాటు చేసినట్లు వివరించారు.

వ్యోమగాముల ఎంపిక: కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ మాట్లాడుతూ గగన్‌యాన్ కోసం వ్యోమగాముల ఎంపిక ఆరు నెలల్లో పూర్తిచేస్తామన్నారు. ముగ్గురి ఎంపిక కోసం భారత వైమానిక దళంతో అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నామని శివన్ చెప్పారు. తొలుత వారికి భార

వినిపిస్తోంది.. భూ'వాణి'

- రెవెన్యూ సమస్యలకు క్షేత్రస్థాయిలో పరిష్కారం
- కొత్త కార్యక్రమానికి 'సంగారెడ్డి'లో శ్రీకారం

తప్పులు సరిదిద్దామంటూ రైతుకు పాసుపుస్తకం చూపుతున్న సంగారెడ్డి జిల్లాకలెక్టర్ హనుమంతరావు

ఈనాడు, సంగారెడ్డి: భూ దస్త్రాల ప్రక్షాళనను రాష్ట్రప్రభుత్వం చేపట్టినా, పనులు కాక ఇంకా అనేకమంది రైతులు కార్యాలయాల చుట్టూ తిరుగుతూనే ఉన్నారు. జిల్లాకేంద్రాల్లో నిర్వహించే ప్రజావాణికి వస్తున్న వినతుల్లో అత్యధికం భూమి సంబంధమైనవే. ఇప్పటివరకు వరుస ఎన్నికల కారణంగా, వాటిపై దృష్టి సారించినవారే కరవయ్యారు. పాసుపుస్తకాలు రాక, రైతుబంధు సాయం అందక, రుణాలు పొందలేక అన్నదాతలు ఇప్పటికీ నానాపాట్లు పడుతున్నారు. కొన్ని చోట్ల క్షేత్రస్థాయి సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుండటంతో, పరిస్థితి మరింత జటిలంగా తయారైంది. ఇలాంటివాటికి పరిష్కారం చూపేలా సంగారెడ్డి జిల్లా కలెక్టర్ హనుమంతరావు నూతనంగా 'భూ వాణి' కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఇందులో భాగంగా, ప్రతి మండల కేంద్రంలోనూ నిర్దేశించిన రోజున కలెక్టర్ నుంచి క్షేత్రస్థాయి ఉద్యోగుల వరకు అందరూ అందుబాటులో ఉంటున్నారు. ఏ రోజు ఏ మండలంలో సదస్సు ఉంటుందన్నది ముందుగానే ప్రకటిస్తున్నారు. గ్రామాల్లోనూ టాంటాం ద్వారా ఆయా తేదీలపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. సమస్యలకు పరిష్కారం వీలైనంతవరకు అప్పుటికప్పుడే జరిగేలా ముందస్తుగా తహసీల్దార్లు కసరత్తు చేస్తున్నారు. పాసుపుస్తకాలు ఇవ్వడం మొదలు రెవెన్యూ రికార్డుల్లో దొర్లిన తప్పుల సవరణ వరకు అనేక పనులు చేపడుతున్నారు. సదస్సుకు వచ్చే ప్రతి రైతు సమస్యనూ అధికారులు ఓపికగా వింటున్నారు. మధ్యాహ్నం భోజన వసతినీ ఏర్పాటుచేస్తున్నారు. భూవాణి ప్రక్రియను ఉన్నతాధికారులు ప్రతిరోజూ పర్యవేక్షిస్తున్నారు. మొత్తం ఎన్ని వినతులు వచ్చాయి, రోజువారీగా ఎన్నింటిని పరిష్కరిస్తున్నారనే అంశాలను ఆనుక్షణం చేస్తున్నారు. పనులు నిర్ణీత వ్యవధిలోగా పూర్తిచేయకున్నా, రైతులను ఇబ్బందులకు గురిచేసినా సంబంధిత ఉద్యోగులపై కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ ఇప్పటికే హెచ్చరించారు. కార్యక్రమానికి సంబంధించి, ఈ నెల 29తో ముగిసేలా ఏకంగా 14 మండలాలకు సంబంధించిన కాలపట్టికను కలెక్టర్ ప్రకటించారు. భూవాణి పూర్తయిన మరుసటి రోజునుంచే, సమస్యలున్న ఇతర గ్రామాలకూ సిబ్బంది వెళుతున్నారు. ఆయా పంచాయతీల కార్యాలయాల వద్ద అన్ని వివరాలనూ రైతులకు తెలియజేస్తున్నారు.

భద్రాచలం తెలంగాణదే

మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి స్పష్టీకరణ

తిరుమలేశుని దర్శించుకుని వస్తున్న దేవాదాయ శాఖ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి దంపతులు

తిరుమల, న్యూస్‌టుడే: ప్రసిద్ధ భద్రాచలం పట్టణం ఎన్నటికీ తెలంగాణదేనని, ఇందులో ఎవరికీ ఎలాంటి సందేహమూ అవసరం లేదని తెలంగాణ రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి స్పష్టంచేశారు. తిరుమల శ్రీవారిని కుటుంబసభ్యులతో కలిసి గురువారం దర్శించుకున్న ఆయన.. ఆలయం ఎదుట విలేకరులతో మాట్లాడుతూ, భద్రాచలాన్ని ఆంధ్రప్రదేశ్‌కు ఇవ్వాలన్న ప్రతిపాదనే లేదన్నారు. గత నాలుగేళ్లుగా భద్రాద్రి రాముడికి తెలంగాణ రాష్ట్రప్రభుత్వమే పట్టువస్త్రాలు సమర్పిస్తోందని గుర్తుచేశారు. రెండు తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులూ కలిసి పనిచేస్తున్నారన్నారు.

మొరాయించిన ఐఆర్‌సీటీసీ వెబ్‌సైట్

టికెట్ల బుకింగ్‌కు ప్రయాణికుల ఇక్కట్లు

ఈనాడు, హైదరాబాద్: ఐఆర్‌సీటీసీ వెబ్‌సైట్ మొరాయించడంతో రైలు ప్రయాణికులు గురువారం వ్యయప్రయాసలకు గురయ్యారు. టికెట్ల బుకింగ్‌కు గంటల తరబడి ప్రయత్నం చేయాల్సి రావడంతో అసహనానికి లోనయ్యారు. వ్యక్తిగత ఖాతా ద్వారా టికెట్లు తీసుకునేందుకు ప్రయత్నిస్తే సాంకేతిక కారణాలతో వెబ్‌సైట్ మొరాయించింది. పలువురు ప్రయాణికులు అతికష్టంమీద లాగిన్ అయి.. డబ్బులు చెల్లించిన తర్వాత సాంకేతిక కారణాలతో రిజర్వేషన్ ఖరారు కాలేదు. గురువారం ఉదయం 10 గంటల నుంచి ఐఆర్‌సీటీసీ సర్వర్ నెమ్మదించింది. దీంతో ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు.

ఎర్రమంజిల్‌లో కొత్త శాసనసభ!

- స్థల పరిశీలన చేసిన అధికారులు

ఈనాడు, హైదరాబాద్: తెలంగాణ శాసనసభకు కొత్త భవన నిర్మాణం కోసం ఎర్రమంజిల్‌లో ఉన్న రోడ్డు, భవనాల శాఖ కార్యాలయ స్థలాన్ని రాష్ట్ర ప్రభుత్వం పరిశీలిస్తున్నట్లు తెలిసింది. గురువారం అధికారుల బృందం దీనిని పరిశీలించినట్లు సమాచారం. ప్రస్తుతం ఉన్న సచివాలయం, శాసనసభ భవనాల స్థానంలో కొత్తవి నిర్మించాలని నిర్ణయించిన ప్రభుత్వం వాటి కోసం కొంతకాలంగా స్థల పరిశీలన జరుపుతున్న విషయం తెలిసిందే. కొత్త సచివాలయానికి బైసన్ పోలో మైదానం లభించని పక్షంలో ప్రస్తుత సచివాలయ స్థలంలోనే నిర్మించాలనే ప్రతిపాదనను పరిశీలిస్తోంది. అలాగే శాసనసభ భవన సముదాయం కోసం ఎర్రమంజిల్‌లోని స్థలంపై దృష్టి సారించింది. స్థలాలు ఖరారు అయ్యాక శంకుస్థాపన జరపనున్నట్లు తెలిసింది. ఈనెల 27 వరకు మంచి ముహూర్తాలు ఉండటంతో వాటి గురించి ప్రచారం జరుగుతోంది. ముఖ్యమంత్రి దీనిపై తుది నిర్ణయం తీసుకొని ప్రకటించాల్సి ఉంది.

కాళేశ్వరం వద్ద హోమాలు

కాళేశ్వరం ప్రాజెక్టు ప్రారంభోత్సవం సందర్భంగా మేడిగడ్డ బ్యారేజి, కన్నెపల్లి పంపు హౌస్‌ల వద్ద సీఎం కేసీఆర్ హోమాలు నిర్వహించనున్నారు.

'అదృశ్యం' వదంతుల వ్యాప్తి.. ముగ్గురు యువకుల అరెస్టు

ఈనాడు, హైదరాబాద్: హైదరాబాద్ నగరంలో యువతులు, మహిళలను అపహరిస్తున్నారని, ఇందుకోసం ప్రత్యేకంగా కొన్ని మురాలు వచ్చాయని సామాజిక మాధ్యమాల్లో వదంతులు వ్యాప్తిచేస్తున్న వెంకట్ గురిజాల, క్రాంతి కిరణ్ నాయుడు, బాలరాజు అనే యువకులను హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు గురువారం అరెస్ట్ చేశారు. రెండురోజులుగా వీళ్లు ఫేస్‌బుక్, యూట్యూబ్‌లలో అసత్య కథనాలు పోస్ట్ చేస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని సంయుక్త కమిషనర్ (నేర పరిశోధన) అవినాష్ మహంతి తెలిపారు. మోతీనగర్‌లో ఉంటున్న వెంకట్ 'తెలంగాణ యువ సైన్యం' పేరుతో ఓ వెబ్‌సైట్‌ను నిర్వహిస్తున్నాడు. కొత్తగూడెం నివాసి క్రాంతికిరణ్ డిజైనర్‌గా, మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన బాలరాజు కంటెంట్ రైటర్‌గా పనిచేస్తున్నారు. హైదరాబాద్‌లో రోజురోజుకూ అదృశ్యం కేసులు పెరుగుతున్నాయని, 24 గంటల్లో తెలంగాణవ్యాప్తంగా 82 మంది అదృశ్యమయ్యారంటూ రెండు రోజుల క్రితం ప్రత్యేక కథనాన్ని పోస్ట్ చేశారు. దీంతో పోలీసులు వారిని అరెస్టు చేశారు.

సత్యసాయి ట్రస్టు సేవలు అమోఘం : రాష్ట్రపతి

- త్వరలో పుట్టపర్తి వస్తానని వెల్లడి

పుట్టపర్తి, న్యూస్‌టుడే: సత్యసాయి ట్రస్టు చేపడుతున్న సామాజిక సేవా కార్యక్రమాలు అమోఘమని రాష్ట్రపతి రామ్‌నాథ్‌కోవింద్ పేర్కొన్నారు. గురువారం ఢిల్లీలోని రాష్ట్రపతి భవన్‌లో రాష్ట్రపతిని సత్యసాయి ట్రస్టు సభ్యులు ఆర్.జె.రత్నాకర్, చక్రవర్తి, నాగానంద, ఏపీ మిత్రా మర్యాద పూర్వకంగా కలిసి.. ట్రస్టు చేపడుతున్న సామాజిక సేవా కార్యక్రమాలను వివరించారు. ఈ సందర్భంగా రాష్ట్రపతి మరిన్ని సామాజిక సేవ కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. త్వరలో పుట్టపర్తి వస్తానని రాష్ట్రపతి వారికి తెలియజేశారు.

'మల్టీ లెవెల్' వ్యాపార సంస్థలపై ఈడీ కన్ను

ఈనాడు, హైదరాబాద్: మల్టీలెవల్ మార్కెటింగ్ పేరుతో ప్రజలను బురిడీ కొట్టించిన రెండు సంస్థలపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) దృష్టి సారించింది. నిధులు మళ్లించారనే కోణంలో దర్యాప్తు జరుపుతోంది. ఫ్యూచర్ మేకర్ లైఫ్‌కేర్ ప్రైవేట్ లిమిటెడ్ (ఎఫ్‌ఎంఎల్‌సీ), ఈ బిజ్ సంస్థలు మల్టీ లెవల్ మార్కెటింగ్ పేరుతో వ్యాపారం నిర్వహిస్తున్నాయి. ఈ రెండు సంస్థలపై సైబరాబాద్ పోలీసులు గత ఏడాది కేసులు నమోదు చేసిన సంగతి తెలిసిందే. మధ్యప్రదేశ్ కేంద్రంగా ఏర్పాటు చేసిన ఎఫ్‌ఎంఎల్‌సీ 'విషంలేని వ్యవసాయం, జబ్బులు లేని జీవితం' అంటూ సేంద్రియ ఉత్పత్తుల అమ్మకాలు మొదలుపెట్టింది. ముందుగా తమ సంస్థలో సభ్యత్వం తీసుకున్న వారికి ఈ ఉత్పత్తులు అంటగట్టేది. ఆ సభ్యులు మరికొందర్ని చేర్పించి వారి ద్వారా ఉత్పత్తులు అమ్మించేవారు. ఒక సభ్యుడు మరో సభ్యుడ్ని చేర్పిస్తే కొంత కమిషన్ ముట్టజెప్పేవారు. అమ్మిన ఉత్పత్తులపై లాభం కూడా ఇచ్చేవారు. అయితే ఈ ఉత్పత్తులన్నీ నాసిరకమైనవని పోలీసుల దర్యాప్తులో తేలింది. ఈ తరహా వ్యాపారం ద్వారా దేశవ్యాప్తంగా రూ.మూడువేల కోట్లు వసూలు చేసినట్లు సైబరాబాద్ పోలీసులు గుర్తించారు. బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు సైబరాబాద్ కమిషనరేట్‌లోని ఆర్థిక నేరాల విభాగం కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తోంది. నోయిడా కేంద్రంగా కార్యకలాపాలు నిర్వహిస్తున్న ఈ బిజ్ సంస్థ ఏడు లక్షల మంది సభ్యులను చేర్చుకుని, వారిద్వారా రూ.వెయ్యి కోట్లు వసూలు చేసిందని, ఇది చట్టవిరుద్ధమని సైబరాబాద్ పోలీసులు గుర్తించారు. సేకరించిన రూ.కోట్లకొద్దీ డబ్బును ఈ సంస్థలు ఇతర ఖాతాల్లోకి మళ్లించినట్లు, వాటి ద్వారా ఆస్తులు సమకూర్చుకున్నట్లు అధికారులు అనుమానిస్తున్నారు. పైగా ఈ రెండు సంస్థలు దేశవ్యాప్తంగా ఈ వ్యాపారం నిర్వహిస్తున్నాయి. దాంతో డబ్బును ఎలా మళ్లించారు? ఎక్కడెక్కడ ఆస్తులు సమకూర్చుకున్నారు? తదితర విషయాలను తెలుసుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. నిధుల మళ్లింపు జరిగినట్లు తేలితే వాటిని స్వాధీనం చేసుకుంటారు.

నిజాం చక్కెర మిల్లులపై ప్రభుత్వానికి నివేదిక

హోథన్, న్యూస్‌టుడే: నిజాం చక్కెర మిల్లులను విక్రయించాలంటూ జాతీయ కంపెనీ లా ట్రైబ్యునల్ ఇచ్చిన తీర్పు వివరాలను ఒక నివేదిక రూపంలో సంబంధిత పరిశ్రమల అధికారులు గురువారం రాష్ట్రప్రభుత్వానికి పంపారు. తెలంగాణ పరిశ్రమల శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ జయేష్ రంజన్ పేరిట నివేదించారు. శక్కర్‌నగర్, మెదక్, మెట్‌పల్లి యూనిట్లను విక్రయించాలని గతంలోనే ఆదేశాలు వెలువడటం విదితమే. పరిస్థితి అంతవరకు వెళ్లకుండా చూస్తామని అప్పట్లో సర్కారు పేర్కొంది. తాజాగా ట్రైబ్యునల్ ఉత్తర్వులు వెలువడిన దరిమిలా, పూర్తిస్థాయి సమాచారాన్ని మిల్లుల యాజమాన్యం పొందుపరచింది. మరోవైపు కార్మికులు తీవ్ర ఆందోళన వ్యక్తంచేశారు. మిల్లులు పునరుద్ధరిస్తారని ఆశిస్తుంటే, విక్రయించే దిశగా ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం దిష్టిబొమ్మను దహనం చేశారు. సర్కారు ఇప్పటికైనా స్పందించాలని మజ్దూర్ సభ యూనియన్ ప్రధాన కార్యదర్శి రవిశంకర్‌గౌడ్, ఇతర నాయకులు డిమాండ్ చేశారు.

పాక్ మహిళకు భారత పౌరసత్వం

ఇందూరు సిటీ, న్యూస్‌టుడే: ఏళ్లతరబడి నిజామాబాద్‌లోని హైమద్‌పూరా కాలనీలో నివాసం ఉంటున్న పాకిస్థాన్‌కు చెందిన ఓ మహిళకు ..భారత పౌరసత్వ పత్రాలను గురువారం అందజేశారు. తొలుత తాత్కాలిక వీసాపై వచ్చిన ఆమె 1988లో ఇక్కడి వ్యక్తిని వివాహం చేసుకున్నారు. తనకు భారతీయ పౌరసత్వం కల్పించాలంటూ కేంద్రప్రభుత్వానికి దరఖాస్తు చేసుకున్నారు. అప్పటినుంచి వీసాను క్రమబద్ధీకరించుకుంటున్నారు. దీంతో 31 సంవత్సరాల అనంతరం ఇప్పుడు ఆమెకు పౌరసత్వం కల్పిస్తూ కేంద్ర హోంమంత్రిత్వ శాఖ పత్రాలు పంపింది. వాటి ఆధారంగా రెవెన్యూ అధికారులు గుర్తింపు కార్డు ఇచ్చారు.

ఛార్జింగ్ పెడుతుండగా పేలిన స్మార్ట్‌ఫోన్

మణుగూరు, న్యూస్‌టుడే: ఛార్జింగ్ పెట్టే సమయంలో ఓ స్మార్ట్‌ఫోన్ పేలిన సంఘటన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరులో చోటుచేసుకుంది. మణుగూరు మండలం సమితి సింగారానికి చెందిన మట్టా శివకృష్ణ బుధవారం రాత్రి ఇంట్లో మొబైల్‌కు ఛార్జింగ్ పిన్ పెట్టిన వెంటనే దాన్నుంచి పొగలు వచ్చాయి. దీంతో చేతిలో ఉన్న మొబైల్‌ను నేలపైకి విసిరేశాడు. వెంటనే అది బారీ శబ్దంతో పేలింది.



ఈనాడు

ఆందోళన పథంలో హాంకాంగ్

స్వేచ్ఛను శ్వాసించి, శాంతిని ప్రేమించి, అభివృద్ధిని కాంక్షించే హాంకాంగ్ ప్రపంచ మానవాభివృద్ధి సూచీల్లో ఏడో స్థానంలో సగర్వంగా శిరసెత్తుకు నిలుస్తోంది. నూట యాభై ఏళ్లపాటు బ్రిటన్ అజమాయిషీలో ఉన్న హాంకాంగ్ 1997లో జనచైనా ఆధిపత్యం కిందకు వచ్చాక- దాని ప్రత్యేక ప్రతిపత్తిని 2047దాకా మన్నిస్తామని 'బేసిక్ లా' పూర్వకంగా బీజింగ్ వాగ్దానం చేసింది. దాన్ని ఉల్లంఘించేలా హాంకాంగ్ వ్యవహారాల్లో చైనా మేర మీరిన జోక్యం 75 లక్షలమంది హాంకాంగ్ వాసుల్లో భవిష్యత్తుపట్ల భయాందోళనల్ని పెంచుతోంది. తాజాగా నేరగాళ్ల అప్పగింత చట్టానికి హాంకాంగ్ పాలకులు తలపెట్టిన సవరణలు ప్రజానీకంలో తీవ్ర అలజడి సృష్టించాయి. 'చైనాకు అప్పగింత వద్దు; ప్రభుత్వమా... సిగ్గు సిగ్గు' అన్న ప్లకార్డులు చేతపట్టి పదిలక్షలమంది యువజనం వీధుల్లోకి పోటెత్తడం, వారిని నిలువరించడానికి పోలీసులు బాష్పవాయు ప్రయోగాలకు పాల్పడటంతో హాంకాంగ్ అట్టుడికిపోయింది. నేర గాళ్ల అప్పగింతపై చట్ట సవరణల్ని బిన్న కోణాల్లో చర్చించి కాదనుకొంటే తిరస్కరించగల వీలున్నా ప్రజలు ఇలా వీధులకెక్కడం బేసబబు అంటూ హాంకాంగ్ పాలనాధికారిణి కన్నీటి పర్యంతమైనా- జనంలో గూడుకట్టుకొన్న ఆందోళన మరింత లోతైనది! హాంకాంగ్ మహా నేరగాళ్లకు ఆశ్రయంగా మారకుండా చూడటానికే ఈ సవరణలని దాని సమర్థకులు అంటున్నారు. ఈ చట్టాన్ని ఉపయోగించుకొని రాజకీయ ప్రత్యర్థుల్ని, ఇతరుల్ని చైనాకు రప్పించి, చట్టబద్ధ రక్షణలకు దిక్కులేకుండా చేసి శిక్షించడమే బీజింగ్ వ్యూహమని ప్రజలు భయపడుతున్నారు. మరో 28 ఏళ్లు స్వేచ్ఛా స్వాతంత్ర్యాలతో తమ బతుకు తాము బతకగల వీలున్నా గుత్త పెత్తందారీ ధోరణులతో బీజింగ్ ఇప్పుడే తమను పంజరంలో బంధించాలను కొంటోందన్న హాంకాంగ్ వాసుల భయ సందేహాలు హేతుబద్ధమైనవే. 1997నాటి బ్రిటన్-చైనాల సంయుక్త ప్రకటనకు భంగకరంగా చట్టం కూర్పు ఉండరాదన్న బ్రిటన్ ప్రధాని హితోక్తి- చైనా పాలక శ్రేణి చెవికెక్కుతుందా, అంటే సందేహమే!

'మన సామాజిక వ్యవస్థను, సిద్ధాంతాల్ని ఇతరులపై రుద్దబోము... ఇతర దేశాలు అలా చేయాలనుకొన్నా సమ్మతించబో'మని 1997లో డెంగ్ జియావో పింగ్ పదవీ వారసత్వ బాధ్యతలు స్వీకరిస్తూ చైనా అధ్యక్షుడిగా జియాంగ్ జెమిన్ స్పష్టీకరించారు. ఆ సంవత్సరమే హాంకాంగ్ చేతులు మారింది. 'ఒకే దేశం- రెండు వ్యవస్థలు'గా హాంకాంగ్ ప్రత్యేక ప్రతిపత్తిని సమాదరిస్తామని చైనా నేతాగణం తొలినాళ్లలో ప్రకటించినా, 2003లో హాంకాంగ్‌లో ప్రవేశపెట్టిన ఒక బిల్లు- చైనాలో అసమ్మతివాదులను శిక్షించే దానికి నకలుగా ఉండటంతో తొలిసారిగా నిరసనలు పెల్లుబికాయి. జనాగ్రహానికి వెరచి నాడు ప్రభుత్వాలు వెనక్కి తగ్గాయి. హాంకాంగ్ పాలనాస్మృతి ప్రకారం అక్కడ పూర్తిస్థాయి ప్రజాస్వామ్యం పరిఢవిల్లాలన్నది లక్ష్యమైనా- 2017 దాకా పాలనాధికారి (లీఫ్ ఎగ్జిక్యూటివ్) ఎన్నికకు సార్వత్రిక ఓటింగ్ పద్ధతి అనుసరించరాదని 2007లో చైనా నిర్ణయించింది. 2017లో తమ నేతను హాంకాంగ్ వాసులు ఎన్నుకోవచ్చుగాని, ఆయా అభ్యర్థుల్ని తాము తప్పనిసరిగా ఆమోదించాల్సి ఉంటుందని 2014లో షరతు విధించింది. 'కొరగాని ప్రజాస్వామ్యం' అంటూ ప్రజలు పదివారాలపాటు తీవ్రాందోళనకు దిగడంతో ఆ సంస్కరణలు అటకెక్కాయి. అయితేనేం, హాంకాంగ్ చట్టసభలోని 70 మందిలో 43 మంది చైనా అనుకూలురినే ప్రతిష్ఠించిన బీజింగ్- తమ ప్రజాస్వామ్య కాంక్షలను స్వేచ్ఛా స్వాతంత్ర్యాలను అడ్డగోలుగా కాలరాస్తోందని జనవాహిని గట్టిగా విశ్వసిస్తోంది. 2014నాటి ఆందోళనల్లో పాల్పంచుకొన్నవారి అభ్యర్థిత్వాల్ని తోసిపుచ్చడం మొదలు చైనా నిరంకుశ పోకడలు క్రుతిమించుతున్న నేపథ్యంలో- వ్యక్తి స్వేచ్ఛ, పౌర హక్కుల్ని పణం పెట్టలేమంటూ హాంకాంగ్ యువత నినదిస్తున్న తీరు, 1989నాటి తియనన్మెన్ స్క్వేర్ ఆందోళనల్ని స్ఫురణకు తెస్తోంది!

నవ చైనా నిర్మాతగా వాసికెక్కిన డెంగ్ జియావో పింగ్- 1989లో ప్రజాతంత్ర స్వేచ్ఛకోసం పరితపించిన వేలమంది యువజనాన్ని తియనన్మెన్ స్క్వేర్‌లో యుద్ధ ట్యాంకులతో తొక్కించిన భయానక ఘట్టం చైనా చరిత్రలో పెను చీకటి అధ్యాయం. దానికి సంబంధించిన వాస్తవాలేవీ బయటకు పొక్కకుండా చైనా పాలకులు ఎన్ని జాగ్రత్తలు తీసుకొన్నా నాటి దారుణం తాలూకు చిత్రప్రదర్శన హాంకాంగ్‌లో కొనసాగుతుండటం- షి జిన్‌పింగ్ ప్రభుతకు కంటగింపుగా మారిందన్నది వాస్తవం. మొన్న నాలుగో తేదీన తియనన్మెన్ స్క్వేర్ ఘటనకు మూడు దశాబ్దాలైన సందర్భాన్ని సంస్మరించుకొన్న హాంకాంగ్ తమ భవిష్యత్తరాలకూ అదే గతి పడుతుందేమోనని బీతిల్లుతోంది. చైనా ఆధిపత్యాన్ని తగ్గించేలా విదేశీ శక్తుల ప్రాపకంలో జరిగే ఆందోళనలకు హాంకాంగ్ వేదికైతే సహించేది లేదని షి జిన్‌పింగ్ రెండేళ్లనాడు హెచ్చరించడం గమనార్హం. బీజింగ్‌పట్ల విమర్శనాత్మకంగా ఉన్న పుస్తకాల్ని ప్రచురించి విక్రయించిన నేరానికి అయిదుగుర్ని చైనాకు తీసుకెళ్ళి నిర్బంధించడం- పరిస్థితులు చేయి దాటుతున్నాయన్న జనం భయాలకు ఆజ్యం పోసిందన్నది నిజం. హాంకాంగ్ 'స్వేచ్ఛనూ' తనదైన రీతిలో అదుపు చెయ్యకపోతే మరో తియనన్మెన్ స్క్వేర్ ప్రమాదం తప్పదేమోనన్నది బీజింగ్ బెదురు. స్వేచ్ఛాప్రియత్వ జాతి లక్షణాన్ని కాపాడుకోలేకపోతే భవిష్యత్తే అగమ్యగోచరమైపోతుందన్నది హాంకాంగ్‌వాసుల గోడు! మూడు దశాబ్దాలనాటి అణచివేతను చైనా పునరావృతం చేసే పరిస్థితులు నేడు లేకున్నా, బీజింగ్ కరకు ఊచల పంజరంనుంచి హాంకాంగ్ తప్పించుకోగలదా అన్నదే సందేహం. మానవ హక్కుల హననాలు, మరణ శిక్షలతో స్వేచ్ఛా పిపాసులను అదుపు చేయలేమన్న ప్రాస్తకాలజ్ఞత చైనాలో రహిస్తేనే- హాంకాంగ్ ఆందోళన చల్లారుతుందన్నది నిర్ద్వంద్వం!

పునర్విభజనతో పరిష్కారం!

కె.రామకోటేశ్వరరావు

జమ్ము-కశ్మీర్‌లో కొనసాగుతున్న ప్రాంతీయ విభేదాలు, ముఖ్యంగా జమ్ము, లడఖ్ ప్రాంతాలపై కొనసాగుతున్న కశ్మీరీలోయ ఆధిపత్యం ఇటీవల కాలంలో చర్చనీయాంశంగా మారాయి. సార్వత్రిక ఎన్నికల సందర్భంగా ప్రధాని మోదీ ఈ విషయాన్ని సూచనప్రాయంగా ప్రస్తావించారు. కశ్మీర్‌లోని యాభై కుటుంబాలు మొత్తం అధికారాన్ని తమ గుప్పెట్లో పెట్టుకొన్నాయని ఆయన ఆరోపించారు. ఇటీవల అమిత్ షా కేంద్ర హోంమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తరవాత ఆ రాష్ట్రంలో నియోజక వర్గాల పునర్విభజనకు కసరత్తు జరగబోతున్నట్లు జాతీయ మాధ్యమాల్లో పెద్దయెత్తున ప్రచారం జరిగింది. అయితే అటువంటిదేమీ లేదని హోంమంత్రి అమిత్‌షా, రాష్ట్ర గవర్నర్ సత్యపాల్ మాలిక్ పేర్కొనడం గమనార్హం.

షేక్ అబ్దుల్లా కుటిల నీతి

కశ్మీర్ సమస్యకు సంబంధించిన మూలాలు చాలా పురాతనమైనవి. 1948లో జమ్ము-కశ్మీర్‌ను మహారాజా హరిసింగ్ భారత్‌లో విలీనం చేసిన తరవాత షేక్ అబ్దుల్లా నాయకత్వాన ప్రభుత్వం ఏర్పడింది. అబ్దుల్లా ఒత్తిడితో నెహ్రూ ఒప్పందం చేసుకోవడంతోపాటు ఆ తరవాత కశ్మీర్‌కి ప్రత్యేక రాజ్యాంగాన్ని ఆమోదించారు. రాష్ట్ర అసెంబ్లీకి నియోజకవర్గాలను విభజించేటప్పుడు షేక్ అబ్దుల్లా కుటిలనీతితో వ్యవహరించారు. కశ్మీర్‌లోయకి పెద్దపీట వేసి జమ్ముకి అన్యాయం చేశారు. విస్తీర్ణం రీత్యా చూస్తే రాష్ట్రంలో కశ్మీర్ లోయ 16, జమ్ము ప్రాంతం 26 శాతంగా ఉంది. అయినా అసెంబ్లీ స్థానాల దగ్గరకు వచ్చేటప్పటికీ కశ్మీర్‌లోయకు 43, జమ్ముకి కేవలం 30 స్థానాలే కేటాయించారు. విస్తీర్ణంలో దాదాపు 58 శాతానికి పైగా ఉన్న లద్దాఖ్ ప్రాంతంలో జనాభా తక్కువని రెండు శాసనసభ స్థానాలు మాత్రమే కేటాయించారు. మిగతా 25 స్థానాలు పాకిస్తాన్ ఆక్రమిత కశ్మీర్ కోసం ఖాళీగా అట్టిపెట్టారు. జనాభా ప్రాతిపదికన చూస్తే జమ్ముకశ్మీర్‌లకు చెరిసమానంగా సీట్లు కేటాయించాల్సి ఉంది. అప్పట్నుంచీ జమ్ముకి జరిగిన అన్యాయంపై ఆ ప్రాంత ప్రజలు పోరాడుతూనే ఉన్నారు. లద్దాఖ్ ప్రాంతానికి మొదటి మంత్రివర్గంలో స్థానమే లేదు. ఆ ప్రాంతంలోని లేహ్ జిల్లాలో బౌద్ధులు అధికంగా ఉన్నారు. కార్గిల్ జిల్లాలో షియా ముస్లిములు అధికం. ఈ ప్రాంత సంస్కృతిని దెబ్బతీసే ప్రయత్నం షేక్ అబ్దుల్లా కాలం నుంచీ కొనసాగింది. ఉర్దూను బలవంతంగా వాళ్లపై రుద్దే ప్రయత్నం చేశారు. లద్దాఖ్ ప్రాంతం కశ్మీర్ డివిజన్‌లో భాగంగా ఉండేది. లద్దాఖ్ ప్రాంతవాసుల సంస్కృతీ, ప్రత్యేకతలు కాపాడటంలో కశ్మీర్ ప్రభుత్వాలు విఫలమయ్యాయి. అందుకే లడఖ్ వాసులు తమ ప్రాంతాన్ని కేంద్రపాలిత ప్రాంతంగా చేయమని ఆందోళన చేశారు. ఇదీ 'ప్రాంతీయ విభేదాలకు మూలం. 35 ఏ అధికరణ తొలగిస్తే తమ ప్రత్యేక సంస్కృతి దెబ్బతింటుందని ఆందోళన చేసేవారు, రాష్ట్రంలో లద్దాఖ్ సంస్కృతిని దెబ్బతీయడానికి మాత్రం వెనకాడక పోవడం గమనార్హం.

అధికారం తమదగ్గరే ఉండాలంటే అసెంబ్లీలో మెజారిటీ స్థానాలు తమ ప్రాంతానికే ఉండాలనేది కశ్మీరీలోయ ప్రాంత ప్రజల కోరిక. వారు అందుకు అనువుగా పావులు కదుపుతూనే ఉన్నారు. దేశంలో చివరిసారి 2002లో నియోజకవర్గాల పునర్విభజన జరిగింది. జమ్ము-కశ్మీర్‌లో మాత్రం ఒక్కసారే కె.కె. గుప్తా కమిషన్ 1995లో నియోజక వర్గాలను పునర్విభజించింది. ఇది కశ్మీర్ లోయకు 43, జమ్ముకి 37, లద్దాఖ్‌కి నాలుగు స్థానాలు కేటాయించింది. ఈ కమిషన్ కూడా జమ్ము ప్రాంతానికి జనాభా ప్రాతిపదికన న్యాయం చేయలేదు. కశ్మీర్‌కి ప్రత్యేక రాజ్యాంగం ఉండటంతో దేశవ్యాప్త నియోజకవర్గాల పునర్విభజన చట్టం దీనికి వర్తించదు. దీన్ని అవకాశంగా తీసుకుని కశ్మీర్ లాబీ జమ్ము ప్రాంతానికి అన్యాయం చేస్తుందనేది పరిశీలకుల భావన. 1995 తరవాత కాంగ్రెస్-పీడీపీ ప్రభుత్వం శాసనసభ స్థానాలు పెంచడానికి బిల్లు పెట్టింది. నేషనల్ కాన్ఫరెన్స్ మద్దతు లేకపోవడం వలన అది ఆమోదానికి నోచుకోలేదు. మరోపక్క 2026 వరకు నియోజకవర్గాల పునర్విభజన లేకుండా 2002లో ఫరూక్ అబ్దుల్లా రాజ్యాంగ సవరణ చేశారు. దీనితో కశ్మీర్ అధిపత్యానికి డోకా లేకుండా పోయింది. జమ్ముకి న్యాయబద్ధంగా రావాల్సిన స్థానాలకు శాశ్వతంగా అడ్డుకట్ట

కశ్మీర్‌పై కేంద్రం కసరత్తు

వేసే ప్రయత్నం చేశారు. అసెంబ్లీలో కశ్మీర్ లాబీ మెజారిటీతో జమ్ముకి, లద్దాఖ్‌కి రావాల్సిన నిధులలో ఎప్పుడూ దుర్విచక్షణ కొనసాగుతూనే ఉంది.

మోదీ మొదటి దశలో జమ్ముకు అన్యాయాన్ని సరిదిద్దడానికి ప్రయత్నం చేశారు. 2016లో దీనిపై అధ్యయనం చేయడానికి భాజపా-పీడీపీ సంకీర్ణ ప్రభుత్వం ఉన్నతాధికార కమిటీ నియమించింది. అయితే ముఖ్యమంత్రి మెహబూబా ముఫ్తీ దాన్ని పనిచేయనివ్వలేదు. దీనితో నియోజకవర్గాల పునర్విభజన కమిషన్‌ని వేయాలనే డిమాండ్ జమ్ము ప్రాంతంలో ఉపందుకుంది. దీనికి బలమైన కారణాలే ఉన్నాయి. 1991లో జమ్ము-కశ్మీర్‌లోని సంచారజాతులైన గుజ్జర్లు, బకార్వాలాలు, గిద్దీలు, సిప్పీలను షెడ్యూల్డ్‌ట్రైబులుగా గుర్తించారు. వీరు జనాభాలో దాదాపు 12 శాతం ఉంటారు. మతపరంగా చూస్తే వీళ్ళందరూ ముస్లిములే. వీళ్ళు ఆరు నెలలు కశ్మీర్ లోయలో, మిగతా ఆరు నెలలు జమ్ము ప్రాంతంలో ఉంటారు. 1991లో వీరిని ఎస్టీలుగా గుర్తించినా ఇంతవరకూ వారికి రిజర్వుడు నియోజక వర్గాలు కేటాయించలేదు. ఈ విషయంలోనూ కశ్మీరీ లాబీ అడ్డుపడుతోంది. జమ్ము ప్రాంతంలో ఎస్సీ రిజర్వుడు నియోజక వర్గాలు ఏడున్నాయి. ఇవి ఎప్పట్నుంచో 'రొటేషన్'కు నోచుకోలేదు. ఇదీ రాజ్యాంగ విరుద్ధమే. అతి ముఖ్యమైనది జనాభా లెక్కలు. 2011 జనాభా లెక్కల ప్రకారం కశ్మీర్ లోయకు, జమ్ముకు మధ్య వ్యత్యాసం 15 లక్షలు మాత్రమే. ఇక్కడా జమ్ముకి కావాలనే అన్యాయం చేశారు. రాష్ట్రంలో సంచార జాతుల జనాభా సుమారు 15 లక్షలు. వీరిని కశ్మీర్ లోయ జనాభా కింద పరిగణించారు. సంచార జాతుల జనాభా తీసేస్తే కశ్మీర్ లోయ, జమ్ము జనాభా సరి సమానమే. ప్రస్తుత నియోజక వర్గాలు పరిశీలిస్తే కశ్మీర్‌లో సగటున నియోజక వర్గానికి 81 వేల మంది ఓటర్లు ఉండగా, జమ్ములో 91 వేలమంది ఉన్నారు. రాష్ట్రంలో లక్షిణైన జనాభా గల నియోజక వర్గాలు 14 ఉండగా, అందులో 10 జమ్ము ప్రాంతంలోనే ఉన్నాయి. 1990 దశకం చివరలో రాష్ట్రంలో దాడుల కారణంగా రెండు లక్షల మందికి పైగా కశ్మీరీ పండిట్లు వలసవెళ్లారు. వీరిని కశ్మీరీ లోయవాసులుగా లెక్కగట్టారు. వాస్తవానికి వాళ్ళెవ్వరూ అక్కడలేరు. అందులో రెండొంతులమంది జమ్ములో, మిగతావాళ్ళు దిల్లీ చుట్టుపక్కల తలదాచుకుంటున్నారు. ఆశ్చర్యమేమంటే వీళ్లను బయటికి తరిమిన వాళ్లే అసెంబ్లీలో కశ్మీరీ వాటా పెరగడానికి వాళ్ళను తమ ప్రాంత వాసులుగానే లెక్కించడానికి అభ్యంతరం చెప్పడంలేదు. విభజన సమయంలో పశ్చిమ పాకిస్తాన్ నుంచి వలసవచ్చిన శరణార్థులు కశ్మీరులో ఓటర్లు కాదు. వాళ్ళందరూ ప్రస్తుతం జమ్ములో తలదాచుకుంటున్నారు. వారు పాకిస్తాన్ ఆక్రమిత కశ్మీర్‌కి చెందిన వారు. వీరికి బాగా ఉన్న 24 సీట్లలో కొన్ని కేటాయించమని బీజేపీ కోరుతోంది. అమిత్ షా హోంమంత్రి కావడంతో కశ్మీర్ సమస్యకు పరిష్కారం దొరుకుతుందని పరిశీలకులు భావిస్తున్నారు.

మతవాదం సరికాదు

అయితే సమస్య పరిష్కారం అంత తేలికకాదు. అబ్దుల్లా కుటుంబం కశ్మీర్‌పై మొదటినుంచీ పట్టు బిగించింది. ఫరూక్ అబ్దుల్లా హయాములో నియోజక వర్గాల పునర్విభజన చేయకుండా రాజ్యాంగ సవరణ చేశారు. ప్రజాప్రాతినిధ్య చట్టంలోనూ మార్పులు చేశారు. ఆ చట్టాలు మార్చకుండా సమస్యకు పరిష్కారం దొరకదు. దీనిపై 2010లో సుప్రీంకోర్టు రాజ్యాంగ సవరణను సమర్థిస్తూ తీర్పునిచ్చింది. ఇది మార్చాలంటే ఒక్కటే మార్గం. ప్రస్తుతం అసెంబ్లీ లేదు కాబట్టి పార్లమెంటు ద్వారా కశ్మీర్ రాజ్యాంగానికి సవరణ చేయొచ్చు. ఇందుకు రాజ్యసభలో కాంగ్రెస్ మద్దతు కావాలి. జమ్ముకి జరిగిన అన్యాయంలో కాంగ్రెస్ గొంతు కలిపే అవకాశాలు లేకపోలేదు. అదే జరిగితే కశ్మీర్ సమస్యకు కొంతమేర పరోక్షంగా పరిష్కారం దొరికినట్లే. ఇందులో కొంతమంది మతాన్ని దొప్పెంచడానికి ప్రయత్నం చేస్తున్నారు. ఈ వాదన సరికాదు. జమ్ములో ముప్పాలు ఒకవంతు ముస్లిములున్నారు. లద్దాఖ్‌లో దాదాపు సగం జనాభా ముస్లిములే. మొత్తం జమ్ము-కశ్మీర్‌లో ముస్లిములు 68 శాతానికి పైగా ఉన్నారు. హిందువులు 28 శాతం మాత్రమే. అందువల్ల దీనిని ప్రాంతీయ అసమానతలు తొలగించడానికి సంబంధించిన ప్రయత్నంగానే చూడాలి తప్ప మతకోణంలో విశ్లేషించరాదు. ప్రస్తుతం అక్కడ అసెంబ్లీకి ఎన్నికలు జరగాల్సి ఉంది. జులై ఒకటినుంచి అమరనాథ్ యాత్ర మొదలవుతుంది. చట్ట సవరణలు, అమరనాథ్ యాత్ర తరవాత నియోజక వర్గాల పునర్విభజన చేసి ఎన్నికలకు వెళతారని పరిశీలకులు భావిస్తున్నారు. మొత్తం మీద త్వరలో కశ్మీర్ సమస్యకు కొత్త కోణంలో పరిష్కారం లభించే అవకాశం లేకపోలేదు!

(రచయిత- సామాజిక, రాజకీయ విశ్లేషకులు)

అసమానతల తొలగింపు ప్రయత్నాలు

గవర్నర్ సత్యపాల్ మాలిక్

కేంద్రంలో మోదీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరవాత ప్రాంతీయ అసమానతలు తొలగించడానికి ప్రయత్నాలు జరిగాయి. ఈ ఏడాది ఫిబ్రవరిలో ప్రజల కోరిక మేరకు లద్దాఖ్ ప్రాంతాన్ని కశ్మీర్ డివిజన్ నుంచి విడదీసి ప్రత్యేక పాలన డివిజన్‌గా, రెవిన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేశారు. ఇందుకు గవర్నర్ పాలన ఉపయోగపడింది. ఇప్పటి గవర్నర్ సత్యపాల్ మాలిక్ నిర్ణయాలు తీసుకోవడంలో వినూత్నంగా ఆలోచిస్తారని పరిశీలకుల అభిప్రాయం. మాలిక్ మొదట్లో లోహియా వాది. ఇటీవల భాజపాలో చేరారు. మోదీ ఏరికోరి ఆయన్ని గవర్నర్‌గా ఎంపిక చేశారు. తన హయాములో కశ్మీర్ సమస్యను పరిష్కరించాలని ఆయన ప్రయత్నం చేస్తున్నారు. లద్దాఖ్‌ని ప్రత్యేక డివిజన్ చేయడం ఈ ప్రయత్నంలో భాగమే. లద్దాఖ్ ప్రజల కోర్కెను అసెంబ్లీ లేని తరుణంలో గవర్నర్ ద్వారా నెరవేర్చడం రాజనీతిగా పేర్కొనవచ్చు. ఎందుకంటే కశ్మీరీ లాబీ మెజారిటీగా ఉన్న అసెంబ్లీలో ఆ ప్రతిపాదనకు ఆమోదం సాధ్యమయ్యే పని కాదు.

బిడ్డల ఆరోగ్యానికి ఏదీ భరోసా?

దేశంలో పసిబిడ్డల ఆరోగ్యానికి హామీలేని వాతావరణం నెలకొంది. నెలలు నిండకముందే పుట్టడం, ప్రసవ సమయ సమస్యలు, రక్తంలో లోపాలవంటి కారణాలతోపాటు అపరిశుభ్రత, అరక్షిత తాగునీరు వంటి కారణాలవల్ల ఏటా వేల సంఖ్యలో చిన్నారులు మరణిస్తున్నట్లు ప్రఖ్యాత వైద్య పత్రిక 'ద లాన్సెట్' అధ్యయన నివేదిక ఇటీవల కుండ బద్దలుకొట్టింది. ఏటా వేర్వేరు అనారోగ్య కారణాలవల్ల అయిదేళ్లలోపు పసిమొగ్గలు 12 లక్షలమంది ప్రాణాలు కోల్పోతున్నారన్న వాస్తవంతోపాటు మరెన్నో భీతిగొలిపే చేదు నిజాల్ని 'ద లాన్సెట్' నివేదిక బహిర్గతం చేసింది. పిల్లల వికాసంపట్ల పెద్దలందరూ బాధ్యతయుతంగా వ్యవహరిస్తే అనేక అనారోగ్య సమస్యలను నివారించవచ్చు.

భారత్‌లో 2000-2015 మధ్యకాలంలో పుట్టిన పిల్లలలో నవజాత (నెలరోజుల్లోపు) శిశు మరణాలు, తొలి ఏడాది నుంచి అయిదేళ్లలోపు చిన్నారుల మరణాలపై 'ద లాన్సెట్' నిపుణుల బృందం అధ్యయనం చేసింది. 2015లో మనదేశంలో 2.51 కోట్ల మంది శిశువులు జన్మించారు. వారిలో 12.01 లక్షల పసిమొగ్గలు అయిదేళ్ల వయసు నిండకముందే వివిధ కారణాలతో మరణించారు. ప్రతి వెయ్యి ప్రసవాలకు అయిదేళ్లలోపు చిన్నారులు సగటున 47.81 మంది కన్నుమూస్తున్నట్లు తేలింది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లోనూ అయిదేళ్లలోపు శిశు మరణాల సంఖ్య ప్రతి వెయ్యి జననాలకు 39.68 నమోదైంది. గోవాలో ప్రతి వెయ్యి మందికి శిశు మరణాల రేటు 9.7 కాగా, ఆసోంలో అది 73. ప్రపంచ దేశాలతో పోలిస్తే భారత్‌లో ప్రాణనష్టం రెండున్నర రెట్లు అధికంగా ఉంది. 2015-2030 మధ్య ప్రపంచవ్యాప్తంగా ఏడు కోట్ల మంది పసిపిల్లలు మృతి చెందే సంభావ్యత ఉండగా వారిలో 18 శాతం మంది భారత్‌లోనే ఉంటారని అంచనా. మనదేశంలో ప్రతి రెండు నిమిషాలకు ముగ్గురు శిశువులు మృతి చెందుతున్నారు. తెలుగు రాష్ట్రాల్లో నవజాత శిశువుల్లో 22.2 శాతం మంది నెలలు నిండకముందే పుట్టడం మూలాన చనిపోతున్నారు. అలాగే ప్రసవ సమయంలో ఎదురయ్యే సమస్యలు 14 శాతం; మెదడువాపు, రక్తంలో ఇన్ఫెక్షన్ 9.9 శాతం; పుట్టుకతోనే సంభవిస్తున్న అనర్థాలు 9.4 శాతం; నిమోనియా, దనుర్వాతం, దయేరియా 3.7 శాతం మరణాలకు కారణమవుతున్నాయి. సహాలంలో పౌష్టికాహారం, టీకాలు, వ్యాధులు, లోపాలను నియంత్రించే చికిత్స, సేవలు అందితే మాతా శిశు మరణాలలో సింహభాగం అదుపులోకొస్తాయి. అందుకోసం చిన్న పెద్ద తేడా లేకుండా ప్రతిఒక్కరూ ఆరోగ్య క్రమశిక్షణను జీవన విధానంగా మలచుకోవాలి. భారత్‌లో ఆ తరహా పరిస్థితులు ఇప్పటికీ సుదూర స్వప్నమే!

మూఢనమ్మకాలు, శాస్త్రీయ అవగాహన లోపం, పేదరికం ప్రభావానికి తలొగ్గి మనదేశంలో లక్షలమంది అనారోగ్యాన్ని కర్మఫలంగా అంగీకరిస్తున్నారే తప్ప తగిన జాగ్రత్తలు పాటించడానికి సిద్ధపడటం లేదు. గ్రామీణ ప్రాంతాలలో, ప్రత్యేకించి మారుమూల కుగ్రామాలలో ఈ దోరణి స్పష్టంగా కనిపిస్తోంది. మనదేశంలో టీకాలు అందని చిన్నారులెందరో ఉన్నారు. చాలా మంది, ముఖ్యంగా గ్రామీణులు టీకాల ప్రాముఖ్యం తెలియక, ఎప్పుడు ఏ టీకాలు ఇప్పించాలో అవగాహన లేక, ప్రభుత్వ వైద్యసేవల ద్వారా అన్ని టీకాలు లభ్యం కాకపోవడంతో, ప్రైవేటు వైద్యశాలలు డిమాండ్ చేసే భారీ రుసుమును చెల్లించలేక పిల్లలకు టీకాలు ఇప్పించకుండానే వదిలేస్తున్నారు. ప్రజారోగ్యంలో కీలక పాత్ర పోషించే ప్రభుత్వ వైద్యశాలలు, ప్రాథమిక ఆరోగ్యకేంద్రాల పనితీరుపట్ల ప్రజలకు విశ్వాసం సన్నగిల్లి దశాబ్దాలైంది. కొరవడిన పరిశుభ్రత, అందుబాటులో లేని, పనిచేయని రోగనిర్ధారణ యంత్ర సామగ్రి, మందుల కొరత, వైద్య సిబ్బంది తగినంత మంది లేకపోవడం వంటివి శిశువులు, పెద్దలు అనే తేడా లేకుండా మొత్తం ప్రజారోగ్యంపట్ల ప్రభుత్వ చిత్తశుద్ధినే ప్రశ్నార్థకంగా మారుస్తున్నాయి. ఇలాంటి సమస్యల చక్రబంధంలో చిక్కుకున్న కారణంగా చిన్నారుల ఆరోగ్య పరిరక్షణ భారత్‌లో ఒక సవాలుగా పరిణమించింది. దేశంలోనూ, తెలుగు రాష్ట్రాల్లోనూ 2005నుంచీ అయిదేళ్లలోపు చిన్నారుల మరణాలు తగ్గుముఖం పడుతుండటం కొంతలో కొంత ఊరట కలిగించే అంశం. ప్రభుత్వాల కొరవడినే ఈ పురోగతి సాధ్యమవుతోందన్నది కాదనలేని వాస్తవం. 2030నాటికి ప్రతి వెయ్యి ప్రసవాలకు అయిదేళ్లకన్నా తక్కువ వయసున్న చిన్నారుల మరణాలు 25 లోపు, నవజాత శిశు మరణాలు 12లోపునకు తీసుకురావాలని భారత్ లక్ష్యంగా నిర్దేశించుకొంది. ఈ లక్ష్యాన్ని చేరుకోవడానికి ప్రభుత్వాలు చిత్తశుద్ధితో పనిచేయాలి. ప్రభుత్వ వైద్య సేవల వ్యవస్థను పటిష్ఠపరచడంతోనే అది సాధ్యపడుతుంది. వైద్య రంగంలో ప్రజలందరికీ అడుగాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని అందుబాటులోకి తేవడం తప్పనిసరి. అంతకన్నా ముందు అన్ని ప్రభుత్వ వైద్యశాలలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో కనీస వసతులను సమకూర్చాలి. దీనితోపాటు ఖాళీగా ఉన్న వైద్యుల పోస్టులను ప్రభుత్వాలు సాకులు చూపించకుండా తక్షణమే భర్తీ చేయాలి. ఆరోగ్యం విషయంలో ప్రజలు మూడనమ్మకాలను అధిగమించి శాస్త్రీయ దృక్పథంతో వ్యవహరించేలా చేయడం ప్రభుత్వాల ముందున్న పెద్ద సవాలు. శిశువుల భావిజీవితం చిన్నాభిన్నం కాకుండా కాపాడే అన్ని టీకా మందులను ప్రభుత్వ వైద్యశాలలో అందుబాటులో ఉంచడం ప్రభుత్వాల దృష్టి సారించాల్సిన ఇంకొక ప్రధాన అంశం. అనారోగ్య దుష్ప్రభావాల చక్రబంధంలో చిక్కుకున్న అభాగ్యులకు పునరావాస, పరిహార పథకాలపై పెట్టే శ్రద్ధను ప్రభుత్వాలు నివారణ చర్యలపై చూపిస్తే ఆరోగ్యవంతమైన మానవ వనరులు, సమర్థవంతమైన భావితరం మనకు దక్కుతాయి.

సరైన వైద్యం అందక రాలిపోతున్న చిన్నారులు

– వంగీపురం శ్రీనివాసాచారి

(రచయిత – జీవన నైపుణ్యాల నిపుణులు, విశ్లేషకులు)

ఈనాడు లేఖలు

వసతుల లేమితో వెతలు

వేసవి సెలవుల అనంతరం తెలుగు రాష్ట్రాల్లో పాఠశాలలు ప్రారంభమయ్యాయి. పుస్తకాలు చేతపట్టి చిన్నారులు బడిబాట పట్టారు. కానీ క్షేత్రస్థాయిలో పరిస్థితులు నిరాశ కలిగించే విధంగా ఉన్నాయి. పాఠశాలల్లో మౌలిక వసతుల లోపం స్పష్టంగా కనపడుతోంది. దెబ్బతిన్న భవనాలు, క్రీడా మైదానాలు, తగినంత మంది ఉపాధ్యాయుల లేమి వంటి సమస్యలు ఎదురవుతున్నాయి. దాలాదోట్ల పాఠశాలల భవనాలు దెబ్బతిని వర్షం పడితే సెలవు ప్రకటించాల్సిన దుస్థితి నెలకొంది. వేసవి సెలవుల్లో వీటి మరమ్మతుల గురించి పట్టించుకోలేదు. కొన్ని పాఠశాలలు ఇప్పటికీ అద్దె భవనాల్లో కొనసాగుతున్నాయి. వీటిల్లో సౌకర్యాలు నామమాత్రం. మరికొన్ని పాఠశాలల్లో విద్యార్థులు ఆడుకునేందుకు క్రీడా మైదానాలు లేవు. ఉపాధ్యాయుల కొరత షరా మాములే! పాఠశాల విద్యను బలోపేతం చేస్తామని ఏటా పాలకులు ప్రకటించడం తప్ప చర్యలు తీసుకోవడం లేదు. ఇప్పటికైనా ఆ దిశగా అడుగులు వేయడం అవసరం.

- ఆర్.బాస్కరరావు, మదీనాగూడ, హైదరాబాద్

పల్లెల ప్రగతికి బాటలు

పంచాయతీరాజ్ సంస్థల ఎన్నికలు ఇటీవల ముగిశాయి. కొత్

డొల్ల కంపెనీలతో కొల్లగొడుతున్నారు

- జీఎస్టీని హడలెత్తిస్తున్న నకిలీ ఇన్‌వాయిస్‌ల కుంభకోణం
- తప్పుడు రిటర్న్‌లతో బ్యాంకులను బురిడీ కొట్టిస్తున్నారు
- ఉక్కు తుక్కు పేరుతో భారీగా అక్రమాలు
- టన్నుల కొద్దీ స్క్రాప్‌ను స్కూటర్లపై తరలించినట్లు మాయ
- అక్రమార్కులు చిక్కుతున్నది అడపా దడపానే

ఈనాడు - హైదరాబాద్

సంస్థ ఉండదు.. సరకు ఉండదు.. వ్యాపారం మాత్రం వందల కోట్లలో జరిగినట్లు లెక్కలు ఉంటాయి.. చెల్లించని పన్నుకు ఇన్‌పుట్ టాక్స్ క్రెడిట్ (ఐటీసీ) రూపంలో భారీగా సొమ్ము కొల్లగొడుతున్న నకిలీలల గుట్టు రట్టవుతోంది. ఒక్క రూపాయి కూడా పన్ను చెల్లించకుండానే కోట్ల రూపాయలను మెక్కేసిన వ్యవహారంలో తవ్విన కొద్దీ అక్రమాలు వెలుగు చూస్తున్నాయి. దేశవ్యాప్తంగా దాదాపు 20,000 కోట్ల రూపాయలకు పైగా కుంభకోణం జరిగినట్లు అంచనా వేస్తుండగా.. ఇందులో తెలుగు రాష్ట్రాల భాగస్వామ్యం కూడా భారీగానే ఉన్నట్లు తెలుస్తోంది. హైదరాబాద్‌తో పాటు ఏపీలోని కొన్ని నగరాలు, ఇతర రాష్ట్రాల్లోని కొన్ని నగరాల అనుసంధానంగా సాగిన ఈ అక్రమాల వ్యవహారాలపై కేంద్ర జీఎస్టీ ఇంటిలిజెన్స్ విభాగంతో పాటు కేంద్ర జీఎస్టీ అధికారులు ప్రత్యేక దృష్టి సారించారు. ఇప్పటికే ఐటీసీ రూపంలో భారీ మొత్తంలో తీసుకున్న డబ్బుకు పైగా సంస్థలపై కేసులు నమోదు చేయగా పలువురు బాధ్యులను అరెస్టు చేశారు. వీరి వద్ద నుంచి కొంతమేర తిరిగి వసూలు కూడా చేశారు. స్వాహా చేసిన మొత్తంతో పోలిస్తే నామమాత్రంగానే వసూలు చేయగలిగామని అధికారులు అంగీకరిస్తున్నారు. ఇప్పటి వరకూ రాష్ట్రంలో వెలుగు చూసిన అక్రమాల్లోనే వివిధ సంస్థలు రూ. 250 కోట్లకు పైగా సొమ్మును నకిలీ ఇన్‌వాయిస్‌లతో ఐటీసీ తీసుకున్నట్లు వెల్లడైంది. గత కొన్నేళ్లుగా ఐటీసీ కుంభకోణాలు జరుగుతున్నాయి. జీఎస్టీ చట్టంలోని వెసులుబాటును ఉపయోగించుకుని అక్రమాల వ్యవహారాన్ని నడిపిస్తున్నారు.

ఇదీ ఐటీసీ అక్రమాల వ్యవహారం

రెండేళ్ల క్రితం అమల్లోకి వచ్చిన వస్తు, సేవల పన్ను (జీఎస్టీ) పూర్తిగా ఆన్‌లైన్‌లోనే అమలవుతోంది. కొందరు ఇందులోని లొసుగుల్ని ఆసరాగా చేసుకుని అక్రమాలకు తెరతీశారు. ఏవైనా వస్తువులకు జీఎస్టీతో సహా అన్నీ చెల్లించిన వ్యాపారి నుంచి మరో వ్యాపారి వాటిని కొంటే.. రెండో వ్యాపారి తన లాభంపై మాత్రమే జీఎస్టీ చెల్లిస్తే సరిపోతుంది. అలాకాకుండా మొత్తం విలువపై పన్ను చెల్లిస్తే కనుక అదనంగా చెల్లించిన పన్నును ఇన్‌పుట్ టాక్స్ క్రెడిట్ (ఐటీసీ) రూపంలో వెనక్కు తీసుకునేందుకు చట్టం వెసులుబాటు కల్పిస్తోంది. ఇదే అక్రమార్కులకు వరంగా మారింది. డొల్ల కంపెనీలను తెరుస్తున్నారు. వాటి ద్వారా కోట్ల రూపాయల మేర వ్యాపారం చేసినట్లు కాగితాలపై చూపిస్తున్నారు. ఇనుము, వెండి, రాగి లాంటి లోహాల తుక్కు (స్క్రాప్) సరఫరా చేసినట్లు బిల్లులు సృష్టిస్తున్నారు. వాటిని జీఎస్టీ వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేస్తారు. అప్‌లోడ్ చేసిన బిల్లుల్లో పొందుపరిచిన వివరాలను ఆ వ్యాపారి కొనుగోలు చేసినట్లు చెబుతున్న సంస్థ ఇన్‌వాయిస్‌లతో సరిపోలిస్తే వాస్తవాలు వెలుగులోకి వస్తాయి. దీనిని ఎప్పటికప్పుడు సరిపోల్చే విధానం ఇంకా అందుబాటులోకి రాకపోవడం అక్రమార్కులు చెలరేగిపోతున్నారు. డొల్ల కంపెనీలు అందచేసిన వివరాల ఆధారంగా జీఎస్టీ పన్ను రాయితీ తీసుకునే వెసులుబాటు ఉండటంతో కోట్లు స్వాహా చేస్తున్నారు. హైదరాబాద్ కేంద్రంగా జరిగిన వివిధ అక్రమాలను జీఎస్టీ అధికారులు బట్టబయలు చేశారు.

బ్యాంకులకు భారీ టోకరా

ఒకవైపు కోట్ల రూపాయల ఐటీసీని తీసుకుంటున్న బోగస్ సంస్థలు.. వందల కోట్ల మేర వ్యాపారాలు చేస్తున్నట్లు చూపి బ్యాంకుల నుంచి కోట్ల రూపాయలను రుణంగా తీసుకుని ఎగవేస్తున్నాయి. జీఎస్టీ నకిలీ రిటర్న్‌ల ఆధారంగా బ్యాంకులను మాయలో పడేస్తున్నాయి. ఒకటి రెండు వాయిదాలను చెల్లించి తర్వాత పత్తాలేకుండా పోతున్నాయి.

దొరుకుతోంది ఇలా

- నాలుగైదు సంస్థలకు ఒకే చిరునామా, ఒకే ఈమెయిల్, ఒకే ఫోన్ నంబరు ఉన్నప్పుడు అధికారులు అనుమానంతో తనిఖీచేస్తే కొన్ని పట్టుబడుతున్నాయి. జీఎస్టీ ఇంటిలిజెన్స్ విభాగం వ్యాపార లావాదేవీల ఆధారంగా అనుమానం ఉన్న సంస్థలను గుర్తించి రాష్ట్ర జీఎస్టీ విభాగాల ద్వారా పరిశీలించి అక్రమ వ్యవహారాలను గుర్తిస్తోంది. అనుమానిత సంస్థలపై అధికారులు దాడులు చేసి అక్రమాలను వెలుగులోకి తీసుకువస్తున్నారు.
- లేదంటే ఒకేసారి టర్నోవర్‌ను భారీగా పెంచడం, ఇన్‌వాయిస్‌లను నెలనెలా కాకుండా కొన్ని నెలల తర్వాత అప్‌లోడ్ చేస్తుడడం, తక్కువకు తెచ్చి భారీ లాభాలతో అమ్మినట్లు చూపడం, కొన్న రేటుకే అమ్మినట్లు చూపడం, కొన్న సంస్థకే అమ్మినట్లు చూపడం వంటి వాటి ఆధారంగా సూట్‌కేస్ కంపెనీలు, సరకు రవాణా చేయకుండా చేసినట్లు చూపి ఐటీసీ తీసుకుంటున్న కంపెనీలను గుర్తిస్తున్నారు.
- సరకు రవాణాకు వినియోగించిన వాహనాల పరిశీలనలో కూడా ఎన్నో అక్రమాలు బయటకు వస్తున్నట్లు చెబుతున్నారు. సరకు రవాణాకు వినియోగించినట్లు చూపుతున్న వాహనాల రిజిస్ట్రేషన్ నంబర్లను పరిశీలిస్తే నివ్వెరపోయే నిజాలు వెలుగు చూస్తున్నాయి. స్క్రూటర్లపై వందల టన్నుల మేర ఇనుము, స్క్రాప్ తరలించినట్లు చూపుతుండడం విశేషం.
- ఏడో ఒక నెంబరు వేసి సరకు రవాణా చేసినట్లు చూపుతున్నారు. ఒక పరిశీలనలో 90 శాతం ప్యాసింజర్ వాహనాల నెంబర్లు ఉండటం గమనార్హం.

పట్టుబడినవి మచ్చుకు కొన్ని

- ఒకే చిరునామాతో 8సూట్‌కేసు కంపెనీలు ఏర్పాటు చేసి వాటితో రూ.1,445 కోట్ల తుక్కు వ్యాపారం చేసినట్లు చూపి చెల్లించని పన్నుకు రూ. 250 కోట్ల మేర ఐటీసీ రాయితీని అక్రమంగా పొందారు. దీన్ని గుర్తించిన కేంద్ర జీఎస్టీ అధికారులు కేసులు నమోదు చేసి కొందర్ని ఇప్పటికే అరెస్టు చేశారు.
- హైదరాబాద్ నగరానికి చెందిన రెండు కంపెనీలు రూ. 110 కోట్ల వ్యాపారం చేసినట్లు చూపి అక్రమంగా రూ. 20 కోట్ల రూపాయల ఐటీసీ తీసుకున్న వ్యవహారాన్ని సీజీఎస్టీ ఇంటలిజెన్స్ విభాగం గుట్టురట్టు చేసింది.
- కూకట్‌పల్లి పారిశ్రామికవాడలో 5 బోగస్ కంపెనీలు రూ. 131 కోట్ల మేర ఇనుము, రాగి, అల్యూమినియం స్క్రాప్ వ్యాపారం చేసినట్లు చూపి రూ. 22.64 కోట్ల మొత్తాన్ని అక్రమంగా తీసుకున్నారు.
- రాజేంద్రనగర్ కేంద్రంగా ఎలాంటి వ్యాపారం చేయకుండా డొంగ బిల్లులు సృష్టించి పైసా పన్ను కట్టకుండా ఖజానా నుంచి కోట్లు కొల్లగొడుతున్నారు.

గట్టు భీముడి కుటుంబాన్ని పరామర్శిస్తున్న కేటీఆర్. చిత్రంలో మంత్రులు నిరంజనరెడ్డి, శ్రీనివాస్‌గౌడ్ తదితరులు

గట్టు భీముడి సేవలు మరువలేనివి

తెరాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్

గట్టు, న్యూస్‌టుడే: తెలంగాణ ఉద్యమంలో గట్టు భీముడు చురుకైన పాత్ర పోషించారని, ఆయన సేవలను తెరాస ఎప్పటికీ మరువదని పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ పేర్కొన్నారు. నిమ్స్‌లో చికిత్స పొందుతూ గద్వాల మాజీ ఎమ్మెల్యే గట్టు భీముడు బుధవారం కన్నుమూయగా గురువారం జోగులాంబ గద్వాల జిల్లా గట్టు మండలంలోని స్వగ్రామం జల్లేరలో అంత్యక్రియలు నిర్వహించారు. కేటీఆర్.. రాష్ట్ర మంత్రులు నిరంజన్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, మాజీ మంత్రి లక్ష్మారెడ్డితో కలిసి జల్లేరకు వచ్చారు. గట్టు భీముడి భౌతికకాయాన్ని సందర్శించి నివాళి అర్పించారు. ఆయన కుటుంబ సభ్యులను ఓదార్చారు. భీముడి మరణం గద్వాల నియోజకవర్గంలో పార్టీకి తీరని లోటని విచారం వ్యక్తం చేశారు. కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని భీముడి భార్య ఉపనేశ్వరమ్మకు హామీ ఇచ్చారు. గట్టు భీముడు సోదరుడు, రాష్ట్ర సహకార వినియోగదారుల సమాఖ్య వైర్మన్ గట్టు తిమ్మప్పతో మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపీ రాములు, మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు, మాజీ ఎంపీ మంద జగన్నాథం, ఎమ్మెల్యేలు కృష్ణమోహన్‌రెడ్డి, వెంకటేశ్వర్‌రెడ్డి, అబ్రహాం, జోగులాంబ గద్వాల జడ్పీ చైర్‌పర్సన్ సరిత, తెరాస నేతలు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీల బహిష్కరణ వ్యాజ్యంపై ముగిసిన వాదనలు

తీర్పు వాయిదా వేసిన హైకోర్టు

ఈనాడు, హైదరాబాద్: ఎమ్మెల్సీ పదవులపై అనర్హత వేటు వేస్తూ మండలి వైర్మన్ జనవరి 16న జారీ చేసిన ఉత్తర్వులను సవాలు చేస్తూ కె. యాదవ్‌రెడ్డి, భూపతిరెడ్డి, రాములునాయక్‌లు దాఖలు చేసిన వ్యాజ్యంపై గురువారం హైకోర్టు తీర్పును వాయిదా వేసింది. వీరి పిటిషన్‌పై తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఆర్.ఎస్.చౌహాన్, జస్టిస్ షమీమ్ అక్తర్‌లతో కూడిన ధర్మాసనం విచారణ చేపట్టింది. అన్ని పక్షాల నుంచి సుదీర్ఘ వాదనలను విన్న ధర్మాసనం తీర్పును వాయిదా వేసింది. తాము కాంగ్రెస్‌లో పార్టీలో చేరలేదని వారి తరఫు న్యాయవాదులు తెలిపారు. అనర్హత వేటు వేసే ముందు కనీసం తమకు వివరణ ఇచ్చే అవకాశం ఇవ్వకుండా మండలి వైర్మన్ ఏకపక్షంగా నిర్ణయం తీసుకున్నారన్నారు. అంతేకాకుండా కేవలం పత్రికల్లో వచ్చిన కథనాల ఆధారంగా నిర్ణయం తీసుకున్నారన్నారు. తాము కాంగ్రెస్ పార్టీలో చేరినట్లుగానీ, సభ్యత్వం తీసుకున్నట్లుగానీ ఎలాంటి ఆధారాలు లేవన్నారు. మండలి తరఫున అదనపు అడ్వొకేట్ జనరల్ వాదనలు వినిపిస్తూ వారు పార్టీలు మారారనడానికి అన్ని ఆధారాలున్నాయని చెప్పారు. పార్టీ కండువాలు కప్పుకోవడంతోపాటు పార్టీలో చేరారనడానికి తగిన ఆధారాలున్నాయన్నారు. పత్రికా కథనాలతోపాటు ఎలక్ట్రానిక్ మీడియాలో వచ్చిన క్లిప్పింగ్‌లను కోర్టుకు సమర్పించారు. నిబంధనల ప్రకారమే అనర్హత వేటు వేస్తూ మండలి వైర్మన్ నిర్ణయం తీసుకున్నారన్నారు. సుదీర్ఘ వాదనలను విన్న ధర్మాసనం అన్ని పిటిషన్‌లపై తీర్పును వాయిదా వేసింది.

మంత్రి మల్లారెడ్డిపై అసత్య కథనాలు.. పోలీసులకు ఫిర్యాదు

ఈనాడు, హైదరాబాద్: మంత్రి సీహెచ్ మల్లారెడ్డిపై సామాజిక మాధ్యమాల్లో గుర్తు తెలియని వ్యక్తులు అసత్య కథనాలు ప్రసారం చేస్తున్నారంటూ ఆయన ఓఎస్‌డీ సుధాకర్‌రెడ్డి హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కొద్దిరోజుల నుంచి మంత్రికి వ్యతిరేకంగా తప్పుడు కథనాలు పోస్ట్ చేస్తున్నట్లు ఆయన వేపీకి వస్తున్న వారిలో కొందరు ఓఎస్‌డీ దృష్టికి తీసుకొచ్చారు. వాటిని పరిశీలించిన సుధాకర్‌రెడ్డి ఆ కథనాలు, వీడియోలు అభ్యంతరకరంగా ఉన్నాయని గుర్తించి, పోలీస్ ఉన్నతాధికారులతో మాట్లాడారు. వారి సూచనల మేరకు సైబర్ క్రైం పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీస్ అధికారులు ఐపీ చిరునామాలను సేకరించారు. మరిన్ని ఆధారాల కోసం పరిశోధిస్తున్నారు.

ప్రజాస్వామ్యంపై మాట్లాడే హక్కు కాంగ్రెస్‌కు లేదు

తెరాస నేతలు బాల్కసుమన్, శ్రీనివాస్‌రెడ్డి, గట్టు, గెల్లుల ధ్వజం

ఈనాడు, హైదరాబాద్: తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ పతనావస్థకు చేరిందని, పార్టీ ఖాళీ అవుతుండనే భయంతో భట్టి విక్రమార్క తదితరులు ఇష్టారాజ్యంగా మాట్లాడుతున్నారని తెరాస నేతలు ధ్వజమెత్తారు. ప్రజాస్వామ్యాన్ని కాలరాసిన చరిత్ర ఉన్న ఆ పార్టీకి ఇప్పుడు ప్రజాస్వామ్యం గురించి మాట్లాడే హక్కు ఏమాత్రం లేదని పేర్కొనారు. గురువారం తెలంగాణభవన్‌లో ఎమ్మెల్యే బాల్క సుమన్, ఎమ్మెల్సీ ఎం.శ్రీనివాస్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి గట్టు రాంచందర్‌రావు, తెరాస విద్యార్థి విభాగం అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ యాదవ్‌ల విలేకరులతో మాట్లాడారు. "ప్రజాస్వామ్యం గురించి భట్టి మాట్లాడటం హాస్యాస్పదం. ఎన్నికైన ప్రభుత్వాలను రద్దు చేసిన చరిత్ర ఆ పార్టీది. ఉద్యమ పార్టీ అయిన తెరాసను విచ్ఛిన్నం చేయాలని, ఉద్యమాన్ని అణచివేయాలని ప్రయత్నించింది. కాంగ్రెస్‌కి భవిష్యత్తు లేదని ఎమ్మెల్యేలు ఏఎల్పీని తెరాసలో విలీనం చేయించారు. రాజ్యాంగ బద్ధంగానే ఇది జరిగింది. అంతర్గత ఆధిపత్య పోరులో భాగంగానే భట్టి దీక్ష చేశారు. ప్రజలు తెరాస వెంటే ఉన్నారు. మండల, జడ్పీ ఎన్నికల్లో ప్రజలు స్పష్టమైన తీర్పు ఇచ్చారు. భట్టి నియోజకవర్గంలోనూ కాంగ్రెస్ చిత్తయింది. దమ్ముంటే భట్టి రాజీనామా చేసి మధిరలో మళ్లీగెలవాలి ఇక్కడెనా నాటకాలు ఆపాలి" అని సుమన్ ఇతర నేతలు సూచించారు.

EDUCATION
★ADMISSIONS: Ag. B.Sc (ICAR), BAMS & B.V.Sc only 6 Seats. Contact Kurnool.
✆ 62813 31501, TPT ✆ 62813 65351

నేడు ముంబయికి కేసీఆర్

ఈనాడు, హైదరాబాద్: కాళేశ్వరం ప్రాజెక్టు ప్రారంభోత్సవ కార్యక్రమానికి మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడణవీస్‌ను ఆహ్వానించేందుకు ముఖ్యమంత్రి కేసీఆర్ శుక్రవారం ముంబయి వెళ్లనున్నారు. ఉదయం 10.20గంటలకు హైదరాబాద్ నుంచి బయలుదేరి ముంబయిలోని రాజ్ భవన్‌కు చేరుకుంటారు. మధ్యాహ్నం రెండు గంటలకు మహారాష్ట్ర సీఎం అధికార నివాసమైన వర్షకు చేరుకుంటారు. ఈ నెల 21న జరిగే కాళేశ్వరం ప్రాజెక్టు ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరు కావాల్సిందిగా దేవేంద్ర ఫడణవీస్‌ను కేసీఆర్ స్వయంగా ఆహ్వానిస్తారు. అనంతరం కేసీఆర్ అక్కడి నుంచి హైదరాబాద్‌కు వస్తారని తెలిసింది. ప్రాజెక్టు ప్రారంభోత్సవానికి ఏపీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ఆహ్వానించాలని ఆయన నిర్ణయించారు. ఏపీకి ఎప్పుడు వెళ్లేది శుక్రవారం ఖరారు చేస్తారు. ఈ నెల 17న అమరావతికి వెళ్లే అవకాశం ఉంది.

దిల్లీ పర్యటన ఎప్పుడో?

ముఖ్యమంత్రి కేసీఆర్ ఈ నెల 15న నీతి ఆయోగ్ సమావేశంలో పాల్గొనేందుకు దిల్లీకి వెళ్లాలి. గురువారం వరకు ఈ పర్యటన ఖరారు కాలేదు. ముంబయి పర్యటన అనంతరం ఆయన నిర్ణయం తీసుకుంటారని తెలిసింది. నీతి ఆయోగ్ సమావేశానికి హాజరు కాని పక్షంలో ఆయన మరోరోజు దిల్లీకి వెళ్లే వీలుంది. కాళేశ్వరం ప్రాజెక్టు ప్రారంభోత్సవానికి ప్రధానిని ఆహ్వానించాలని సీఎం భావించారు. దీనికి మరో వారం రోజులే ఉన్నందున ప్రధాని పాల్గొనే అవకాశాలు తక్కువగా ఉన్నాయి.

సర్పంచులకు చెక్ పవర్ ఇవ్వాలి

మంత్రి ఎర్రబెల్లిని కోరిన ఆర్.కృష్ణయ్య

బషీర్‌బాగ్, న్యూస్‌టుడే: రాష్ట్రంలోని సర్పంచులకు తక్షణమే చెక్ పవర్ ఇవ్వాలని.. దీనికి గానూ ఆర్డినెన్స్ జారీ చేయాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావుతో గురువారం సమావేశమై సర్పంచుల సమస్యలపై చర్చించినట్లు ఒక ప్రకటనలో తెలిపారు. గ్రామ పంచాయతీ ఎన్నికలు జరిగి ఐదు నెలలు గడుస్తున్నప్పటికీ గ్రామాభివృద్ధి, ఇతర కార్యక్రమాలు చేపట్టేందుకు సర్పంచులకు చెక్ పవర్ ఇవ్వలేదని పేర్కొన్నారు. ఈ కారణంగా గ్రామాల్లో పారిశుధ్య పనులు, వీధి దీపాలు, తదితర అభివృద్ధి పనులు ఆగిపోయాయని పేర్కొన్నారు. అదే విధంగా ఏడు నెలలుగా గ్రామ పంచాయితీ సిబ్బందికి జీతాలు ఇవ్వడం లేదని గుర్తు చేశారు. వారం రోజుల్లో సమస్యను పరిష్కరిస్తామని మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు హామీ ఇచ్చినట్లు కృష్ణయ్య పేర్కొన్నారు.

'కాళేశ్వరం' ప్రారంభోత్సవానికి ఏర్పాట్లు షురూ

- మేడిగడ్డ పంపుహౌస్ వద్ద 21న మోటార్లు స్విచాన్ చేయనున్న కేసీఆర్

ఈనాడు, హైదరాబాద్, మహదేవ్‌పూర్, కాళేశ్వరం న్యూస్‌టుడే: కాళేశ్వరం ఎత్తిపోతల పథకం ప్రారంభానికి ముహూర్తం ఖరారు కావడంతో అధికార యంత్రాంగం ఏర్పాట్లను ముమ్మరం చేసింది. పటిష్ఠ బందోబస్తు ఏర్పాట్లు చేస్తుంది. ఈ నెల 21న మేడిగడ్డ పంపుహౌస్ వద్ద ముఖ్యమంత్రి కేసీఆర్ మోటార్లను స్విచాన్ చేయడం ద్వారా కాళేశ్వరం ఎత్తిపోతల పథకాన్ని ప్రారంభించి నీటిని విడుదల చేయనున్నారు. ఇప్పుడు నీటిని విడుదల చేయడంతోపాటు బ్యారేజీ వద్ద గేట్లను ఎత్తే కార్యక్రమం కూడా ఉన్నట్లు నీటిపారుదల శాఖ వర్గాలు తెలిపాయి. దీంతో మేడిగడ్డ బ్యారేజీ, పంపుహౌస్‌లను ప్రారంభించడం ద్వారా శంకుస్థాపన చేసిన మూడేళ్లలో కాళేశ్వరం ఎత్తిపోతల పథకాన్ని పూర్తి చేసి ప్రారంభించినట్లవుతుంది. ప్రారంభోత్సవానికి ముఖ్యమంత్రి కేసీఆర్‌తోపాటు ఏపీ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి, మహారాష్ట్ర సీఎం ఫడణవీస్ హాజరవుతారని భావిస్తున్నారు. తెలంగాణ, మహారాష్ట్ర గవర్నర్లు నరసింహన్, విద్యాసాగర్‌రావు కూడా హాజరయ్యే అవకాశం ఉంది. ప్రధాని మోదీని కూడా ఆహ్వానించనున్న విషయం విదితమే. ఈ నేపథ్యంలో గురువారం హైదరాబాద్ నుంచి నీటిపారుదల శాఖకు చెందిన ముగ్గురు ఈఎన్‌సీలు మురళీధర్‌రావు, హరిరాం, నల్ల వెంకటేశ్వర్లు, సీఎం కార్యాలయ ఉన్నతాధికారులు జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలంలో చేపట్టిన ప్రాజెక్టు నిర్మాణాలను పరిశీలించారు. మేడిగడ్డ బ్యారేజీ, కన్నెపల్లి పంపుహౌస్ ప్రాంతాల్లో పర్యటించారు. కాళేశ్వరం ప్రాజెక్టు ప్రారంభోత్సవ కార్యక్రమం ఏ విధంగా ఉండాలి? కార్యక్రమాల నిర్వహణ ఎలా సాగాలి? ప్రత్యేక పూజలు, హోమం, పైలాన్ ఆవిష్కరణ, గేట్లను ఎలా ప్రారంభించాలి అనే అంశాలపై చర్చించారు. ముఖ్యమంత్రి కార్యాలయ అధికారులు స్థలాల ఎంపికపై తుది నిర్ణయం తీసుకోనున్నారు. వీరి వెంట సీఎం కార్యాలయ అధికారి పరమేశ్వరన్, జయశంకర్ భూపాలపల్లి జిల్లా పాలనాధికారి వాసం వెంకటేశ్వర్లు, ఎస్పీ ఆర్.భాస్కరన్, నిర్మాణ సంస్థ ప్రతినిధులు ఉన్నారు.

కన్నెపల్లి పంప్‌హౌజ్ వద్ద సూచనలు చేస్తున్న నీటిపారుదలశాఖ ఇంజినీర్ ఇన్ చీఫ్ మురళీధర్‌రావు. చిత్రంలో కాళేశ్వరం ప్రాజెక్టు ఇంజినీర్ ఇన్ చీఫ్ హరిరాం తదితరులు

రంగంలోకి నాలుగు వేల మందికిపైగా పోలీసులు

కాళేశ్వరం ప్రాజెక్టు ప్రారంభోత్సవం సందర్భంగా పరిసర ప్రాంతాల్లో అప్రమత్తత పై అలర్ట్ నెలకొంది. భారీస్థాయిలో బందోబస్తు ఏర్పాట్లు చేస్తున్నారు. ఇందుకోసం నాలుగు వేల మందికిపైగా బలగాలను ఉపయోగించనున్నారు. మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్ సరిహద్దులో నిఘా పెంచారు. వరంగల్ రేంజ్ ఐజీ నాగిరెడ్డి ఆధ్వర్యంలో పక్షంరోజుల్లో బందోబస్తు ఏర్పాట్లు చేస్తున్నారు. మావోయిస్టు పార్టీ తెలంగాణ రాష్ట్ర కమిటీ కార్యదర్శి యాప నారాయణ అలియాస్ హరిభూషన్ నేతృత్వంలో బృందం తెలంగాణలోకి ప్రవేశించినట్లు వార్తలు వస్తున్న నేపథ్యంలో ప్రముఖుల భద్రతకు పోలీసులు పూర్తిస్థాయి కసరత్తు చేస్తున్నారు. ప్రాజెక్టు పరిసరాలను 3 వలయాలుగా విభజించి గ్రేహౌండ్స్‌బలగాలతో కూంబింగ్ నిర్వహిస్తున్నారు. డీజీపీ కార్యాలయం నుంచే భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు.

ఫిరాయింపులపై చర్చకు సిద్ధమేనా?

- ముఖ్యమంత్రికి కాంగ్రెస్ శాసనసభాపక్ష నేత భట్టి ప్రశ్న
- తెరాసలో చేరిన ఎమ్మెల్యేల రాజీనామాకు డిమాండ్

గన్‌పౌండ్రి, న్యూస్‌టుడే: రాష్ట్రంలో ప్రజాస్వామ్య పరిరక్షణకు పోరాటం కొనసాగిస్తామని కాంగ్రెస్ శాసనసభాపక్ష నేత మల్లు భట్టివిక్రమార్క ప్రకటించారు. దీనిపై త్వరలోనే రాజ్యాంగ నిపుణులు, ఇతర మేధావులతో విస్తృతస్థాయి సదస్సు నిర్వహిస్తామని గురువారం సీఎల్పీ కార్యాలయంలో విలేకరులకు తెలిపారు. తెలంగాణలో జనస్వామ్యాన్ని ఖూనీ చేసేందుకే సీఎం కేసీఆర్ ప్రయత్నిస్తున్నారని, అటువంటి కుట్రలను భగ్నం చేసేందుకు అందరూ ముందుకు రావాలని ఆయన కోరారు. తెరాస పాల్పడుతున్న పార్టీ ఫిరాయింపు వ్యవహారాలపై బహిరంగ చర్చకు ముఖ్యమంత్రి సిద్ధమేనా. అని నిలదీశారు. ప్రలోభాలకు లొంగి పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలతో సీఎం.. తమపై పనిగట్టుకొని విమర్శలు చేయిస్తున్నారని తీవ్రంగా నిరసించారు. ఆ శాసన సభ్యులందరూ రాజీనామా చేసి, తిరిగి ఎన్నికలకు సిద్ధపడాలని ఆయన డిమాండ్ చేశారు. ఫిరాయింపు ఎమ్మెల్యేలు మొదటి కేసీఆర్‌తో అన్నీ 'చర్చించి' ఒకే తీరులో ఉన్న లేఖలపై సంతకాలు చేసి ప్రగతి భవన్ నుంచి మీడియాకు విడుదల చేయడం వాస్తవం కాదా అని ప్రశ్నించారు. 'నియోజకవర్గ అభివృద్ధి కోసమే తెరాసలో చేరామని వారు అంటున్నారు. అధికార పార్టీ ఎమ్మెల్యేలు గల ప్రాంతాలే తెలంగాణ రాష్ట్రమా, మిగతా నియోజకవర్గాలేవీ ఇందులో అంతర్భాగం కాదా' అని వ్యాఖ్యానించారు. పోరుబాటలో భాగంగా తాను చేపట్టిన నిరశన దీక్ష కేవలం ఓ ఆరంభం మాత్రమేనన్నారు. 'దీక్ష ఓ ప్రమాణ' అని తెరాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ వ్యాఖ్యానించడం సరికాదని తెలిపారు. పూటకో మాట మార్చడం వారి కుటుంబానికే చెందుతుందన్నారు. ఫిరాయింపులకు కాంగ్రెస్‌పార్టీలో నాయకత్వ లేమి కారణమని చెబుతున్నారని, అటువంటప్పుడు నాడు పీసీసీ అధ్యక్షుల వద్దకు వచ్చి బి-ఫారాలు ఎందుకు తీసుకున్నారని కూడా భట్టివిక్రమార్క ప్రశ్నించారు. అటువంటి ఎమ్మెల్యేలే ఇప్పుడు 'గొర్రెలమా, బర్రెలమా' అని మాట్లాడటం వింతగా ఉందని పీసీసీ ఉపాధ్యక్షుడు మల్లు రవి అన్నారు.

వికారాబాద్ అధ్యక్షుడి నియామకం

వికారాబాద్ డీసీసీకి ఇన్‌ఛార్జి అధ్యక్షుడిగా మాజీ ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డిని నియమించారు. ఈ సమాచారాన్ని టీపీసీసీ అధ్యక్షుడు ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి గురువారం ప్రకటనలో పేర్కొన్నారు.

తెలంగాణలో భాజపాను బలోపేతం చేయాలి

- ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు అమిత్‌షా
- త్వరలో భాజపాలోకి తెదేపా నేతలు

ఈనాడు-హైదరాబాద్: తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో నిరాశాజనక ఫలితాలు వచ్చినప్పటికీ.. లోక్‌సభ ఎన్నికల్లో నాలుగు చోట్ల విజయం సాధించడం మంచి పరిణామమని, ఇదే ఉత్సాహంతో రాష్ట్రంలో పార్టీని బలోపేతం చేయాలని భాజపా జాతీయ అధ్యక్షుడు అమిత్‌షా పేర్కొన్నారు. జాతీయ పదాధికారులు, రాష్ట్రాల అధ్యక్షులతో దిల్లీలో గురువారం నిర్వహించిన సమావేశంలో అమిత్‌షా ప్రసంగిస్తూ.. తెలంగాణలో, పశ్చిమబెంగాల్‌లో పార్టీ గెలుపొందిన ఎంపీ సీట్లను ప్రత్యేకంగా ప్రస్తావించారు. పార్టీ వర్గాల సమాచారం ప్రకారం.. తెలంగాణలో భాజపా 4 ఎంపీ సీట్లను గెలుచుకోవడంపై అమిత్‌షా సంతోషం వ్యక్తంచేశారు. ప్రధాని నరేంద్రమోదీ హవాతోపాటు తెరాస ప్రభుత్వ వైఫల్యాలు పార్టీకి కలిసి వచ్చాయని కమలదళపతి విశ్లేషించారు. తెలంగాణలో భాజపాకు మంచి భవిష్యత్తు ఉందని అభిప్రాయపడ్డారు. రాష్ట్రంలో యువ ఓటర్లపై ప్రత్యేకదృష్టి పెట్టాలని.. పార్టీ సభ్యత్వ నమోదులో అన్ని సామాజిక వర్గాల సమతుల్యత ఉండేలా చూడాలని రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మణ్‌కు సూచించారు. వేదికపై ఉన్న అమిత్‌షాకు, పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి(సంస్థాగత వ్యవహారాలు) రాంలాల్‌కు పశ్చిమబెంగాల్, తెలంగాణ రాష్ట్రాల భాజపా అధ్యక్షులు పుష్పగుచ్ఛాలు అందించారు. లోక్‌సభ ఎన్నికల్లో మంచి ఫలితాలు సాధించినందుకు ఈ రెండు రాష్ట్రాల అధ్యక్షులకు ఈ అవకాశం కల్పించారని భాజపా నేత ఒకరు తెలిపారు.

విషతుల్యం.. భూగర్భ జలం!

- పదేళ్ల కాలంలో నీటిలో పెరిగిన ఫ్లోరైడ్
- రాష్ట్రంలో 12 శాతం భూభాగంలో 5.2 ఎంజీ స్థాయికి చేరిక
- ప్రత్యామ్నాయ నీటి సరఫరా మేలని సూచన
- నీటి వ్యాపార కేంద్రాలతో ముంచుకొస్తున్న ముప్పు
- భూగర్భ జలవనరుల శాఖ అధ్యయన నివేదిక

2007 నుంచి 2017 మధ్య రాష్ట్రంలో భూగర్భ జలాలపై రాష్ట్ర భూగర్భ జలవనరుల శాఖ, కేంద్ర జలవనరుల మంత్రిత్వ శాఖలు సంయుక్తంగా అధ్యయనం చేపట్టాయి. ఈ పదేళ్ల కాలంలో నీటి మట్టం మరింత లోతుకు పడిపోయినట్లు గుర్తించారు. ఫ్లోరైడ్, నైట్రేట్ శాతాలు పెరిగినట్లు తేలింది. దీంతో పలు అంశాలకు సంబంధించి సూచనలు చేశారు.

తాగే నీటిలో లీటర్‌కి 1.5 మిల్లీగ్రాముల ఫ్లోరైడ్ ఉండాలి. అంతకు మించితే మానవ శరీరానికి ప్రమాదకరం. ఫ్లోరైడ్ నీళ్లు తాగితే ఎముకలు బలహీన పడటంతోపాటు ఇతర అనారోగ్యాలు దరిచేరుతాయి. అలాంటిది రాష్ట్రంలో 12 శాతం భూభాగంలోని భూగర్భ జలాల్లో లీటర్‌కు 5.2 మిల్లీ గ్రాముల (వర్షాకాలం ముందు పరీక్షిస్తే) ఫ్లోరైడ్ ఉన్నట్లు తేలింది. వర్షాకాలం తర్వాత చేసిన పరీక్షల్లో 10 శాతం భూభాగంలో 6.22 మిల్లీ గ్రాములు ఉన్నట్లు గుర్తించారు.

ఈనాడు - హైదరాబాద్

రాష్ట్రంలో భూగర్భ జలాల వినియోగం భవిష్యత్తుకు ముప్పుగా మారుతోంది. ప్రధానంగా గ్రామీణ ప్రాంతాల్లో భూగర్భ జలాలే తాగునీటి వనరులుగా ఉంటూ వస్తున్నాయి. పట్టణ ప్రాంతాల్లో కొన్ని చోట్ల రిజర్వాయర్ల నుంచి ఉపరితల నీటిని సరఫరా చేస్తున్నా ప్రజలు మాత్రం భూగర్భ జలాన్ని వినియోగిస్తున్నారు. భూగర్భ జలాలను తోడి శుద్ధి చేసి విక్రయిస్తున్న ప్రైవేటు ఆర్‌ఓ కేంద్రాల డబ్బా నీటిపై ఆధారపడుతున్నారు. దీంతో అనేక సమస్యలు ఏర్పడుతున్నా గుర్తించలేకపోతున్నారు.

ఆ ఎనిమిది జిల్లాల్లో

ఫ్లోరైడ్ శాతం పరిమితికి మించి భూగర్భ జలం ఉన్న జిల్లాల్లో నల్గొండ, సంగారెడ్డి, కామారెడ్డి, వరంగల్, కరీంనగర్, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి జిల్లాలు ముందు వరుసలో ఉన్నాయి. ఈ జిల్లాల్లో వర్షాకాలం ముందు లోతులోకి నీళ్లు వెళ్తున్నాయి. ఆ సమయంలో తక్కువ నీటిలో ఎక్కువ మొత్తంలో ఫ్లోరైడ్ కలిసి నీటి గాఢత పెరుగుతున్నట్లు గుర్తించారు. వర్షాలు కూడా తగ్గిపోవడంతో ఏటికేడు ఈ జిల్లాల్లో భూగర్భ జల మట్టం సైతం పడిపోతూ వస్తోంది. జనాభా పెరుగుతుండటం కూడా నీటి వినియోగం పెరగడానికి కారణమవుతోంది.

ఊరికో డబ్బా నీళ్ల కేంద్రం

2007-2017 మధ్య కాలంలో భూగర్భ జలం వాణిజ్య వస్తువుగా మారింది. రాష్ట్రంలో దాదాపు అన్ని ప్రధాన గ్రామాల్లో ప్రైవేటు నీటి శుద్ధి కేంద్రాలు కోకొల్లలుగా ఏర్పడ్డాయి. వెయ్యి లీటర్ల నీటిని ఆర్‌ఓ (రివర్స్ ఆస్మోసిస్ పద్ధతి) కేంద్రంలో శుద్ధి చేస్తే 500 లీటర్ల నీళ్లు తాగడానికి పనికొస్తాయి. ఇలా ఒక్కో కేంద్రం రోజులో వేలాది లీటర్ల నీటిని భూమి నుంచి తోడిపోస్తోంది. గ్రామాలు, అర్బన్ ప్రాంతాల్లో డబ్బా నీళ్లుగా వ్యవహరించే ఈ శుద్ధ నీటికి ప్రజలు ప్రాధాన్యమిస్తున్నారు. ప్రభుత్వం, స్థానిక సంస్థలు క్లోరినేషన్ ద్వారా నీటిని సరఫరా చేస్తున్నా పట్టించుకోకుండా గృహ అవసరాలకే వినియోగిస్తున్నారు.

- పడిపోతున్న భూగర్భాన్ని కాపాడుకునేందుకు రాష్ట్ర భూగర్భ జలవనరుల శాఖ ప్రభుత్వానికి చేసిన పలు సూచనలు

సమస్య	పరిస్థితి	ప్రత్యామ్నాయం
ఫ్లోరైడ్(ఎఫ్)	12 శాతం భూభాగంలో తాగునీరు కలుషితం. చాలా జిల్లాల్లో ఫ్లోరైడ్ ప్రభావం	మిషన్ భగీరథ లేదా ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా నీటి సరఫరా
నైట్రేట్(లీటర్‌కు 1100 మిల్లీగ్రాముల ఎన్‌ఓ3 నమోదు)	నీళ్లు తక్కువలోతులో ఉన్న జయశంకర్ భూపాలపల్లి జిల్లా లాంటి చోట ప్రభావం	మిషన్ భగీరథ లేదా ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా నీటి సరఫరా
వర్షాలు కురిసే రోజులు తగ్గడం	వర్షపాతంపై ప్రభావం	హరితహారం అమలు చేయడం
భూగర్భ జలం వాణిజ్య పరం	పెద్ద గ్రామాల్లో నీటి శుద్ధి కేంద్రాలు ఏర్పడటం	పైపుల ఆధారిత నీటిసరఫరా చేయాలి
2007-17 మధ్య 20 మీటర్లను దాటి లోతుకు జలం	వర్షాకాలం ముందు 10 శాతం భూభాగంలో మరింత లోతుకు వర్షాల తర్వాత 2 శాతం భూభాగంలోనూ ఈ పరిస్థితి	సూక్ష్మ సేద్యం, వాల్టా చట్టం అమలు, బోర్ల కింద పరిపంట సాగును తగ్గించడం

ప్రమాదపుటంచుల్లో...

భూగర్భంలోని నీరు ఖాళీ అవుతోంది. పరిధికి మించి తోడటంతో జలమట్టం ప్రమాదపుటంచులను చేరుకుంటోంది. రాజధాని హైదరాబాద్‌లోనైతే వినియోగం విపరీతంగా ఉంది. రాష్ట్రవ్యాప్తంగా వాడకమే తప్ప సంరక్షణ చర్యలు లేకపోవడంతో ఏటికేడు ప్రమాద ఘంటికలు మోగుతున్నాయి. నేలలోకి ఇంకుతున్న నీటి శాతానికి, తోడుతున్న నీటికి అంతరం భారీగా పెరిగిపోయి భూమి పొరలు ఎండిపోతున్నాయి. దీంతో రాష్ట్రంలో కొన్ని ప్రాంతాల్లో వెయ్యి అడుగుల లోతులో బోరు వేసినా నీటి చుక్క కానరావడం లేదు. 2016-17 సంవత్సరానికి సంబంధించి రాష్ట్ర భూగర్భ జలవనరుల శాఖ, కేంద్ర జలవనరుల మంత్రిత్వ శాఖ సంయుక్తంగా చేపట్టిన అధ్యయన నివేదికను ఇటీవల విడుదల చేశారు. అందులోని అంశాలు తక్షణం అప్రమత్తం కావాల్సిన అవసరాన్ని నొక్కిచెబుతున్నాయి.

రాష్ట్రంలో ఇప్పటికే 23.19 లక్షల వ్యవసాయ బోర్లు ఉన్నాయి. ఏటా కొత్తగా తవ్వుతున్నవి 1.52 లక్షలకుపైగానే ఉన్నాయి. వీటి కిందే ప్రధానంగా పంటలు సాగవుతున్నాయి. దాదాపు 28 లక్షల బోర్లు (ప్రభుత్వ, గృహాల్లోని కలిపి) తాగునీటి కోసం వినియోగిస్తున్నట్లు అంచనాలున్నాయి.

ఆందోళనకరంగా హైదరాబాద్ పరిస్థితి..

హైదరాబాద్ జిల్లాలో భూగర్భ జలం కనుమరుగవుతోంది. రాష్ట్రంలోనే అత్యధికంగా 341 శాతం భూగర్భ జలాన్ని ఈ జిల్లా వినియోగిస్తుండటం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది. అడుగడుగునా బోర్లు.. బహుళ అంతస్థుల నిర్మాణంతో నీటిని పెద్దఎత్తున తోడుతున్నారు. జనసాంద్రత ఎక్కువగా ఉండటంతో వినియోగమూ ఎక్కువగానే ఉంటోంది. అదేసమయంలో కాంక్రీట్ జంగిల్‌లో నీరు ఇంకే పరిస్థితి లేకపోవడం ప్రతికూలంగా మారింది.

ఆసిఫాబాద్‌లో తక్కువ వినియోగం..

నివేదిక తయారీలో భాగంగా 31 జిల్లాల జల వినియోగాన్ని లెక్కగట్టారు. హైదరాబాద్ జిల్లా తర్వాత రెండో స్థానంలో 94 శాతం వినియోగంతో మేడ్చల్ మల్కాజిగిరి, సిద్దిపేట జిల్లాలు ఉన్నాయి. అతి తక్కువగా ఆసిఫాబాద్ జిల్లా 23 శాతం భూగర్భ జలాల్ని వినియోగిస్తోంది. ఈ జిల్లాల్లో జన సాంద్రత తక్కువగా ఉండటం, అడవుల విస్తీర్ణం ఉండటం కూడా ఇందుకు ఓ కారణంగా కనిపిస్తోంది

మరో 6.15 లక్షల హెక్టార్ల సాగుకే నీళ్లు!

వ్యవసాయ బోరు బావుల కింద సాగు ఎక్కువగా ఉన్న జిల్లాల్లో భూగర్భ జలమట్టం లోలోతుకు వెళ్లింది. రాష్ట్రంలో కృష్ణా-గోదావరి పరీవాహకాలు, పరీవాహకంలో లేని ప్రాంతాలు కలిపి మొత్తం 437 టీఎంసీల భూగర్భ జలాలు అందుబాటులో ఉన్నట్లు గుర్తించారు. వీటిలో 285 టీఎంసీలను తాగు, సాగునీటి అవసరాలకు వినియోగిస్తున్నారు. మరో 152 టీఎంసీల జలం మాత్రమే భవిష్యత్తు అవసరాలకు మిగిలి ఉంది. ఈ నీటితో రాష్ట్రంలో 6.15 లక్షల హెక్టార్లలో మాత్రమే పంటలు సాగుచేసుకోవడానికి వీలుందని నివేదిక తెలిపింది.

ధాన్యం సేకరణ విధానం ప్రశంసనీయం

ఐరాస ఆహార, వ్యవసాయ సంస్థ ప్రతినిధి టోని సంగనిరా

ఈనాడు, హైదరాబాద్: తెలంగాణ ప్రభుత్వం ధాన్యం సేకరణకు సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తున్న తీరు ప్రశంసనీయమని ఐక్యరాజ్య సమితి ఆహార, వ్యవసాయ సంస్థ ప్రతినిధి టోని సంగనిరా అన్నారు. హైదరాబాద్ వచ్చిన ఆయన గురువారం పౌరసరఫరాల శాఖ కమిషనర్ అకున్ సబర్వాల్‌తో సమావేశమయ్యారు. ధాన్యం సేకరణ విధానంలో అమలు చేస్తున్న సాంకేతిక పరిజ్ఞానం, రైతులకు కలుగుతున్న ప్రయోజనాలను ఆయన అడిగి తెలుసుకున్నారు. ఆన్‌లైన్ ప్రొక్యూర్‌మెంట్ మేనేజ్‌మెంట్ సిస్టం ద్వారా రైతులను అప్రమత్తం చేయటం, చెల్లింపులు, లోడింగ్, అన్‌లోడింగ్ తదితర అంశాలు బాగున్నాయన్నారు.

బంగ్లాదేశ్ బృందం అధ్యయనం: రాష్ట్రంలో పౌరసరఫరాల శాఖ అమలు చేస్తున్న విధానాలను బంగ్లాదేశ్‌కు చెందిన అడ్మినిస్ట్రేటివ్ సర్వీస్ అధికారుల బృందం అధ్యయనం చేసింది. గురువారం రాష్ట్రానికి వచ్చిన ఆ బృందం పౌరసరఫరాల శాఖ కార్యాలయాన్ని సందర్శించింది.

జులై 15 వరకు సిఫార్సు లేఖలు స్వీకరించం

స్పష్టం చేసిన తితిదే

తిరుమల, న్యూస్‌టుడే: తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామివారి వీఐపీ బ్రేక్ దర్శనార్థం జులై 15 వరకు వారాంతంలో సిఫార్సు లేఖలు స్వీకరించబోమని తితిదే స్పష్టం చేసింది. ఈ మేరకు ఇప్పటికే ప్రకటించినా ఐటీ వల సిఫార్సు లేఖల తాకిడి పెరిగింది. దీంతో గురువారం మరోసారి ప్రకటన జారీ చేసింది. శ్రీవారికి శుక్రవారాభిషేకం నేపథ్యంలో ఏడాది పొడవునా శుక్రవారం వీఐపీ బ్రేక్ దర్శనాన్ని ప్రొటోకాల్ పరిధిలోని ప్రముఖులకే పరిమితం చేసిన విషయాన్ని గుర్తు చేసింది. భక్తుల రద్దీ కొనసాగుతున్నందున శని, ఆదివారాల్లోనూ సిఫార్సు లేఖలు స్వీకరించబోమని ఇందుకు భక్తులు సహకరించాలని విజ్ఞప్తి చేసింది.

అనుభవముంటే ఆచార్యుడే

- 'సూపర్ స్పెషాలిటీ' ధ్రువపత్రం లేకున్నా ఫర్వాలేదు
- ఎంసీఐ తాజా ఉత్తర్వులు

ఈనాడు, హైదరాబాద్: ఒక నెఫ్రాలజిస్టు కావాలంటే దానికి సంబంధించిన సూపర్ స్పెషాలిటీ ప్రవేశ పరీక్ష రాసి, ప్రతిభ ఆధారంగా సీటు పొంది, మూడేళ్లు సంబంధిత విద్యను అభ్యసించి ఉత్తీర్ణుడు కావాలి. అప్పుడే నెఫ్రాలజీ విభాగంలో సహాయ ఆచార్యుడిగా పనిచేయడానికి అర్హత లభిస్తుంది. నెఫ్రాలజీయే కాదు. అన్ని సూపర్ స్పెషాలిటీ విభాగాల్లో ప్రస్తుతం కొనసాగుతున్న విధానమిది. ఈ విధానాన్ని మార్చుతూ భారతీయ వైద్యమండలి (ఎంసీఐ) గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. సూపర్ స్పెషాలిటీ వైద్య అర్హత లేకున్నా, సంబంధిత విభాగంలో మూడేళ్లు పనిచేస్తే చాలు.. ఆ విభాగంలో సహాయ ఆచార్యుడిగా అర్హులవుతారని ఉత్తర్వుల్లో పేర్కొంది. బోధనాసుపత్రుల్లో అధ్యాపకుల కొరతను దృష్టిలో పెట్టుకుని తాజాగా ఎంసీఐ సవరణ చేసింది. ఈ సవరణ వల్ల ఏ విభాగానికి చెందిన పీజీ వైద్యుడైనా సూపర్‌స్పెషాలిటీ కోర్సులో అర్హత సాధించకపోయినా అందులో ఆచార్యుడిగా కొనసాగేందుకు అవకాశం ఏర్పడింది. అయితే ఎంసీఐ తాజా ఉత్తర్వుల వల్ల కొందరు వైద్యుల్లో వ్యతిరేకత వ్యక్తమవుతోంది. సూపర్ స్పెషాలిటీ కోర్సుల్లో ప్రవేశపరీక్ష, కోర్సు ముగిసిన తరువాత పరీక్ష రాసి, ఉత్తీర్ణులు కాకున్నా సూపర్‌స్పెషాలిటీ వైద్యుడిగా గుర్తింపు పొందడం ఎంత వరకు సమంజసమనే విమర్శలు వినిపిస్తున్నాయి.

ఆసుపత్రుల్లో బయోమెట్రిక్ హాజరు

అన్ని స్థాయిల్లోనూ అమలుకు వైద్యఆరోగ్యశాఖ నిర్ణయం

ఈనాడు, హైదరాబాద్: ఇప్పటికే కొన్ని బోధనాసుపత్రుల్లో వేలిముద్రల హాజరు(బయోమెట్రిక్) విధానం అమలవుతుండగా.. ఇక నుంచి అన్ని స్థాయిల ఆసుపత్రుల్లోనూ ఈ విధానాన్ని పక్కాగా అమలు చేయాలని వైద్యఆరోగ్యశాఖ నిర్ణయించింది. గురువారం ఆ శాఖ ముఖ్యకార్యదర్శి శాంతికుమారి ఉన్నతాధికారులతో నిర్వహించిన సమీక్షలో పలు అంశాలపై చర్చించారు. బోధనాసుపత్రుల్లో వేలిముద్రల హాజరు విధానం అమల్లో ఉన్నా.. అది ఆచరణలో వంద శాతం ఫలవంతం కావడం లేదని, చాలాచోట్ల ఉద్దేశపూర్వకంగానే వీటికి సంబంధించిన పరికరాలను పాడు చేస్తున్నారనే అభిప్రాయం వ్యక్తమైంది. కేవలం పరికరాలను ఏర్పాటు చేయడమే కాకుండా వాటి నిర్వహణ, భద్రత కూడా ముఖ్యమన్నారు. ప్రభుత్వ(ప్రైవేటు) భాగస్వామ్యంతో స్వతంత్ర సంస్థకు నిర్వహణ బాధ్యతలను అప్పగించడం ద్వారా అవి సక్రమంగా కొనసాగే అవకాశాలున్నాయనే అభిప్రాయం వ్యక్తమైంది. అన్ని స్థాయిల ఆసుపత్రుల్లోనూ సీసీ కెమెరాలను ఏర్పాటు చేయనున్నారు. జిల్లా వైద్య ఆరోగ్య అధికారుల కార్యాలయాలు, రాష్ట్ర స్థాయిలో వైద్యశాఖ ఉన్నతాధికారుల కార్యాలయాల్లోనూ ఈ విధానాన్ని తక్షణమే అమల్లోకి తీసుకురావాలని ముఖ్యకార్యదర్శి శాంతికుమారి ఆదేశించారు. అన్ని ఆసుపత్రుల హాజరు సమాచారాన్ని రాష్ట్ర స్థాయిలో పరిశీలించేందుకు వీలుగా ప్రత్యేక ఆన్‌లైన్ వ్యవస్థను తీర్చిదిద్దనున్నారు. వేలిముద్రల పరికరాలు, సీసీ కెమెరాల ఏర్పాటుకు ఎంత ఖర్చవుతుందో ప్రాథమికంగా అంచనా రూపొందించాలని, ప్రభుత్వ అనుమతితో సాధ్యమైనంత త్వరలో ఈ విధానాన్ని అమల్లోకి తీసుకురావాలని నిర్ణయించారు. వైద్యసిబ్బంది సమయపాలనపై విభాగాధిపతులు సక్రమంగా దృష్టి పెట్టడం లేదని ఒక సందర్భంలో ముఖ్యకార్యదర్శి ఆగ్రహం వెలిబుచ్చినట్లుగా తెలిసింది.

ఔషధ జాబితాపై కసరత్తు

ప్రభుత్వ ఆసుపత్రులకు సరఫరా చేసే ఔషధ జాబితాపైనా వైద్యఆరోగ్యశాఖ ఉన్నతాధికారులు సమావేశంలో కసరత్తు చేశారు. ప్రస్తుతం 923 వరకు అన్ని రకాల ఔషధాలతో కూడిన జాబితా ఉండగా.. వీటిలో పునఃప్రవేశమైన వాటిని తొలగించి అవసరమైన మేరకు తాజా జాబితా రూపొందించనున్నారు. తప్పనిసరి సాధారణ ఔషధ జాబితాలో 398 రకాలు, అత్యవసర ఔషధాల్లో 360 రకాల మందులను ప్రాథమికంగా ఎంపిక చేశారు. ఈ వారాంతంలోగా మరో రెండు సమావేశాలు నిర్వహించి తుది ఔషధ జాబితాను ఖరారు చేయనున్నారు. అనంతరం ఆ జాబితాను ప్రభుత్వ ఆమోదానికి పంపిస్తారు.

పాఠశాల భవనం పైనుంచి పడి విద్యార్థిని దుర్మరణం

- యాజమాన్యం నిర్లక్ష్యమే ఉసురు తీసిందన్న తల్లిదండ్రులు
- బడిని మూసివేసిన అధికార యంత్రాంగం

శ్రీ నాగార్జున పాఠశాల భవనం, అంతర్‌చిత్రంలో మృతి చెందిన వివిక

ఈనాడు, హైదరాబాద్, న్యూస్‌టుడే, నాగోలు: కొత్త విద్యాసంవత్సరం మొదలైన రెండోరోజే రాజధాని నగరంలోని ఓ ప్రైవేటు పాఠశాలలో విషాదం చోటుచేసుకుంది. పదోతరగతి విద్యార్థిని వివిక పాఠశాల భవనంలో అయిదో అంతస్తు నుంచి కింద పడింది. తీవ్రగాయాలతో ఆస్పత్రిలో చికిత్సపొందుతూ మృతిచెందింది. నాగోలులోని శ్రీ నాగార్జున పాఠశాలలో గురువారం ఉదయం ఈ సంఘటన చోటుచేసుకుంది. విద్యార్థిని బడికి వచ్చిన నిముషాల వ్యవధిలోనే ఈ ఘోరం జరిగింది. సమాచారం అందుకున్న పాఠశాల యాజమాన్యం వెంటనే బాలికను కామినేని ఆస్పత్రికి తరలించింది. అక్కడ చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచింది. పాఠశాల యాజమాన్యం నిర్లక్ష్యం వల్లే తమ కుమార్తె మరణించిందంటూ వివిక తల్లిదండ్రులు నర్సింగరావు, అనురాధ ఆవేదన వ్యక్తం చేశారు. మెట్లదారిలో, 'నడవ'లో ఏ మాత్రం రక్షణ లేదని, అసంపూర్తి నిర్మాణాల కారణంగానే వివిక దుర్మరణం చెందిందని ఆరోపించారు. నర్సింగరావు ఫిర్యాదు మేరకు ఎల్బీనగర్ రాజా పోలీసులు అనుమానాస్పద మృతి కింద కేసు నమోదుచేశారు. శ్రీ నాగార్జున పాఠశాలలో సరైన భద్రతా ఏర్పాట్లు లేవంటూ మేడ్చల్ జిల్లా విద్యాధికారిణి విజయకుమారి ఇచ్చిన నోటీసుల ఆధారంగా సదరు పాఠశాలను ఉప్పల్ మండల విద్యాధికారి మదనాచారి, మండల రెవెన్యూ అధికారి రోజా సమక్షంలో సీజ్ చేశారు. తదుపరి ఉత్తర్వులు వచ్చేంత వరకూ తరగతులు నిర్వహించకూడదని పాఠశాల ప్రతినిధులకు తెలిపారు. వివిక ఎలా చనిపోయిందన్న అంశాలపై పరిశోధన చేస్తున్నామని, సీసీ కెమెరాలు రెండో అంతస్తు వరకే పనిచేస్తున్నాయని పదో తరగతి గదిలో కెమెరాలు ఉన్నా అవి పని చేయడంలేదని పోలీసులు తెలిపారు. వివికకు మూర్ఛ వ్యాధి ఉందని, ఈ క్రమంలోనే ఆమె పడిపోయుండొచ్చని శ్రీ నాగార్జున పాఠశాల యజమాని వెంకటేశ్వర రెడ్డి పోలీసులకు తెలిపారు.

కలకలం.. ఆందోళనలు

వివిక మరణం హైదరాబాద్‌లో కలకలం సృష్టించింది. స్థానిక ప్రజలు, కాలనీల వాసులు వందల సంఖ్యలో సంఘటన స్థలానికి చేరుకున్నారు. ఏఐఎస్ఎఫ్, పీడీఎస్‌యూ, ఎమ్మార్పీఎస్ అనుబంధ విద్యార్థి సంఘాలు పాఠశాల ముందు బైఠాయించి ధర్నా నిర్వహించాయి. పాఠశాల అనుమతిని రద్దుచేయాలని, పరిహారంగా రూ. 25 లక్షలు బాలిక కుటుంబానికి అందజేయాలని డిమాండ్ చేశాయి. ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మరణించిన బాలిక మృతదేహాన్ని తండ్రి రాకుండానే పోస్టుమార్టం కోసం ఉస్మానియా మార్చురీకి తరలించేందుకు పోలీసులు ప్రయత్నించగా, కుటుంబసభ్యులు ఆగ్రహంతో ఆందోళన చేశారు. దీంతో సగం వరకు తీసుకువెళ్లిన మృతదేహాన్ని తిరిగి కామినేని ఆస్పత్రికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా పోలీసులకు కుటుంబసభ్యుల మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుంది.

ఔషధ వినియోగం లెక్క ఇక పక్కా

- 1 నుంచి ఈ-ఔషధి అమలు
- వైద్యారోగ్యశాఖ కీలక నిర్ణయాలు

ఈనాడు, హైదరాబాద్: ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు మొదలుకొని బోధనాసుపత్రుల దాకా అన్ని స్థాయిల ఆసుపత్రుల్లోనూ ఔషధాల వినియోగాన్ని క్రమబద్ధీకరించనున్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఔషధ కొనుగోళ్లలో జరుగుతున్న అవకతవకలకు తెరదించేందుకు తక్షణ కార్యాచరణకు వైద్యారోగ్యశాఖ సిద్ధపడింది. వచ్చే నెల 1 నుంచే ఈ-ఔషధి విధానాన్ని అమలు చేయాలని నిర్ణయించింది. ఔషధ ప్రతిపాదనల దగ్గర్నుంచి మందులు రోగులకు చేరే వరకు అన్ని స్థాయిల్లోనూ ఆన్‌లైన్ వ్యవస్థను అమలు చేయనుంది. వైద్యారోగ్యశాఖ ముఖ్యకార్యదర్శి శాంతికుమారి గురువారం నిర్వహించిన సమావేశంలో ఆరోగ్య కుటుంబ సంక్షేమశాఖ కమిషనర్ యోగితారాణా, ఆరోగ్యశ్రీ ముఖ్యకార్యనిర్వహణాధికారి మాణిక్‌రాజ్, ఆయుష్ కమిషనర్ అలుగు వర్షిణి, వైద్యవిద్య సంచాలకులు రమేశ్‌రెడ్డి, ప్రజారోగ్య సంచాలకులు శ్రీనివాసరావు, రాష్ట్ర వైద్యసేవలు మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ ఎండీ చంద్రశేఖరరెడ్డి పాల్గొన్నారు. ఇందులో పలు కీలక నిర్ణయాలను తీసుకున్నారు.

రోగి ప్రవేశం నుంచి..

- ఔషధ కొనుగోళ్లలో తొలి అడుగు నుంచి చివరి వినియోగం దాకా ప్రతి దశనుఆన్‌లైన్‌లో పొందుపర్చనున్నారు. వినియోగమవుతున్న ఔషధాల సమాచారాన్ని ఎప్పటికప్పుడు ఆసుపత్రిలో ఫార్మసిస్టు ఆన్‌లైన్‌లో పొందుపర్చాల్సి ఉంటుంది.
- ఓపీలో నమోదు నుంచి ఆన్‌లైన్ విధానం అమలవుతుంది. ఆస్పత్రిలో అడ్మిట్ ప్రాతిపదికన రోగి సమాచారాన్ని స్వీకరిస్తారు.
- ఓపీలో వైద్యుడి సంప్రదింపుల్లో చీటి పత్రాలను రెండు కాపీలుగా ఇస్తారు.
- వాటిని తీసుకొని ఆసుపత్రిలోని ఉచిత ఔషధ దుకాణానికి వెళ్తే.. ఫార్మాసిస్టు అసలు చీటిని రోగికి తిరిగిచ్చి, రెండో నమూనా చీటిని తన వద్దే భద్రపరుస్తారు.
- ఓపీ సేవల తర్వాత ఫార్మాసిస్టు ఆ సమాచారాన్ని ఆన్‌లైన్‌లో భద్రపరుస్తారు. దీనివల్ల ఏ రోగికి ఏ ఔషధాలనుఇచ్చారనే సమాచారం నమోదవుతుంది.
- ఈ తరహా విధానం రాజస్థాన్‌లో అమలవుతుందని సమావేశంలో చర్చకొచ్చింది.
- రోగి, రోగ, ఔషధ, నిర్ధారణ పరీక్షల సమాచారాన్ని ఆసుపత్రి స్థాయిలో పొందుపర్చడం వల్ల ఈ-ఔషధి విధానం అమలు సులువవుతుందని భావిస్తున్నారు.
- ఒకసారి ఈ-ఔషధి పరిధిలోకి రోగి సమాచారాన్ని పొందుపర్చితే.. తర్వాత మళ్లీ ఎప్పుడు, ఏ ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లినా ఆ సమాచారం ఆధారంగా ఔషధాలు ఇస్తారు.
- ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఓపీ గరిష్ఠంగా రోజుకు 100-150కు మించదు కాబట్టి.. ఒక్క ఫార్మాసిస్టుతో అక్కడ నమోదు చేయడం సులువవుతుంది, అదే సామాజిక ఆరోగ్య కేంద్రాలు, ప్రాంతీయ, జిల్లా ఆసుపత్రుల్లో రోగుల సంఖ్య అధికంగా ఉంటుంది కాబట్టి.. అందుకనుగుణంగా మానవ వనరులను పెంచుకోవాలని నిర్ణయించారు.

ఐఎఫ్ఏడీ కన్సల్టెంటుగా షేక్ ఎన్.మీరా

ఈనాడు, హైదరాబాద్: ఐక్యరాజ్యసమితి పరిధిలో రైతుల జీవనోపాధి మెరుగుపరిచేందుకు పనిచేస్తున్న ప్రత్యేక సంస్థ ఇంటర్నేషనల్ ఫండ్ ఫర్ అగ్రికల్చర్ డెవలప్‌మెంట్(ఐఎఫ్ఏడీ) కన్సల్టెంటుగా హైదరాబాద్‌కు చెందిన శాస్త్రవేత్త డాక్టర్ షేక్ ఎన్.మీరా ఎంపికయ్యారు. ఆయన ప్రస్తుతం ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ రైస్ రీసెర్చ్‌లో ప్రధాన శాస్త్రవేత్తగా పనిచేస్తున్నారు. మార్కెటింగ్ సంబంధాలు, చిన్నరైతుల ఆదాయం పెంపొందించేందుకు అనుసరించాల్సిన అధునాతన వ్యూహాలపై సలహాలిచ్చేందుకు ఆయన ఈజిప్టు సందర్శించనున్నారు.

JAWAHARLAL NEHRU TECHNOLOGICAL UNIVERSITY HYDERABAD
Kukatpally, Hyderabad - 500 085, Telangana State, India
CONVENTIONAL TENDER BOX NOTICE

Sl. No.	NIT No. & Date	Details of Lease
1.	JNTUH/ED/MBD/2456/2019-20 Dt: 14.06.2019.	(1) Running of Hostel mess for Boys Hostel (2) Running of Hostel mess for Girls Hostel at JNTUH, College of Engineering, Sulthanpur (V), Pulkal (M), Sangareddy, District.

Further details available on www.jntuhces.ac.in or www.jntuh.ac.in Sd/- REGISTRAR

తిరుమల తిరుపతి దేవస్థానములు, తిరుపతి
టెండరు ప్రకటన
బి.టి.ఇ. హియరింగ్ ఎయిడ్స్ సేకరణ నిమిత్తం
Roc.No: TTD-106027(31)/4/2019.Dy.E.O. (Spl.Edn).Sec. తేది: 13-06-2019
డెప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ (Spl.Edn), తిరిచే, తిరుపతి వారిచే, BTE హియరింగ్ ఎయిడ్స్ (61 జతలు) సేకరణ నిమిత్తం బహిరంగ (ఆఫ్-లైన్) సీల్డు టెండర్లు కోరబడుతున్నవి. సదరు టెండరు షెడ్యూలును ది డెప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ (Spl.Edn), తిరిచే, తిరుపతి వారి కార్యాలయం నందు అన్ని పనిరోజులలో కార్యాలయపు పనివేళల్లో వాపసుకాబడిన రూ॥లు 600/- (ఆరువందల రూపాయలు మాత్రమే) లను టెండరు షెడ్యూలు నిమిత్తం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, తిరిచే, తిరుపతి వారి పేరున పడేసే జాతీయ బ్యాంకు నుంచి తిరుపతి వద్ద చెల్లుబాటగునట్లు తీసిన డిమాండ్ డ్రాఫ్టు రూపములో తీసి తేది. 15-06-2019 నుంచి 28-06-2019 లోగా సమర్పించి పొందవచ్చును.
Roc.No:PR4/13907/Adv.No.113/PRO/2019, Dt: 13-06-2019 కార్యనిర్వహణాధికారి

తెలంగాణ స్టేట్ టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్
(తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ యాజమాన్యము)
"టూరిజం హౌస్", # 3-5-83శ, హిమాయత్‌నగర్, హైదరాబాద్-500029.
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు నోటీసు నం.02/SE/TSTDC/2019-20, తేది: 12-6-2019

క్రమ సంఖ్య	పని పేరు	అంచనా వ్యయం (రూ. లక్షల్లో)
1	ములుగు జిల్లా, లక్నవరంలో బ్రిడ్జికి ఇరుప్రైపులా వాచ్ టవర్లతో బలాంచ్-2 నుండి 3 మధ్య కన్జెక్టివిటీ బ్రిడ్జిని నిర్మించుట.	180.00

అర్హులైన కాంట్రాక్టర్ల నుండి ఇ-ప్రొక్యూర్‌మెంట్ పోర్టల్‌పాలు బిడ్స్ కోరబడుతున్నవి. కాంట్రాక్టు సమాచారాన్ని ప్రధానంగా ZIP ఫార్మాట్‌లో అప్‌లోడ్ చేయవల్సిందిగా విజ్ఞప్తి. డౌన్‌లోడింగ్ ప్రారంభ తేది 18.06.2019 నుండి. తదుపరి వివరాలను www.tender.telangana.gov.in వద్ద ఇ-ప్రొక్యూర్‌మెంట్ మార్కెట్ ప్లేస్ నందు చూడవచ్చును.
సం/- సూపరింటెండింగ్ ఇంజనీర్, TSTDC లిమిటెడ్, హైదరాబాద్

GREATER VISAKHAPATNAM MUNICIPAL CORPORATION
ap e-Procurement - Tender Notice
1) RFP No :07/2019-20/SE(W-III)/EE-IV(B)/DB/RFP/Dt.12-06-2019
Planning, design, erecting and commissioning of power operated Mechanical Escalators screens with stainless steel SS 304 material and mechanism for lifting the garbage in to a truck and its operational maintenance for two years including all necessary civil works at selected locations in GVMC . - (4 Nos Works)
◆ Last date of

భావి వైద్యులకు స్వాగతం

- అఖిల భారత కోటా ప్రవేశాలకు అంతా సిద్ధం
- 19 నుంచి 24 వరకూ తొలి విడత దరఖాస్తులు
- తొలి ప్రవేశాలకు తుది గడువు వచ్చేనెల 3
- మిగిలిన సీట్లను రాష్ట్రానికి చేరవేసేది 23న
- తొలి విడతలో చేరకపోయినా మలి విడతకు అర్హులే
- మార్గదర్శకాలు జారీ

ఈనాడు - హైదరాబాద్

అఖిల భారత వైద్యవిద్య సీట్ల కోటాకు ప్రవేశ ప్రక్రియకు అంతా సిద్ధమైంది. ఈనెల 19 నుంచి 24 వరకూ ఆన్‌లైన్‌లో దరఖాస్తులు స్వీకరిస్తారు. తొలి విడత ప్రవేశాల్లో ఎంబీబీఎస్, బీడీఎస్ కోర్సుల్లో సీట్లు పొందిన విద్యార్థులు ఈనెల 28 నుంచి వచ్చే నెల 3 లోగా కేటాయించిన కళాశాలల్లో చేరాల్సి ఉంటుంది. తొలివిడత ప్రవేశాలు ముగిసిన రెండురోజుల అనంతరం వచ్చేనెల 6న మలివిడత ప్రవేశాలు ప్రారంభం కానున్నాయి. 8 వరకూ దరఖాస్తుల స్వీకరణ అనంతరం జులై 13 నుంచి 22 వరకు కళాశాలల్లో విద్యార్థులు చేరాలి. అఖిల భారత వైద్యవిద్య కోటాలో ప్రభుత్వ వైద్యకళాశాలల్లో చేరడానికి ఈ రెండువిడతల్లోనే ప్రవేశాలుంటాయి. తుదిగడువు తర్వాత మిగిలిన వైద్యవిద్య సీట్లను జులై 23న రాష్ట్రాలకు అందజేస్తారు. అఖిల భారత కోటాలో భర్తీ చేసే రాష్ట్ర ప్రభుత్వ వైద్య కళాశాలల్లోని సీట్లకు మాప్‌అప్ రౌండ్ ఉండదు. అయితే ఇదే కోటాలో భర్తీ చేసే కేంద్ర వైద్య సంస్థలు, డీమ్డ్ విశ్వవిద్యాలయాలు, ఈఎస్ఐ వైద్యకళాశాలలకు మాత్రం ఆఖరి విడతగా మాప్ రౌండ్ ఉంటుంది. ఈ తరహా వైద్య సంస్థలకు ఆగస్టు 13 నుంచి 15 వరకూ మూడు రోజుల పాటు మాప్ రౌండ్‌ను నిర్వహిస్తారు. ఈ రౌండ్‌లో సీటు పొందిన విద్యార్థులు కళాశాలల్లో చేరడానికి ఆగస్టు 20 నుంచి 26 వరకూ గడువుగా పేర్కొన్నారు. మాప్‌రౌండ్ అనంతరం కూడా సీట్లు మిగిలితే వాటిని సీట్ రాంకుల ప్రాతిపదికనే సొంతంగా భర్తీ చేసుకోవడానికి వీలుగా ఆయా వైద్యసంస్థలకు ఆగస్టు 27న అందజేస్తారు. అఖిల భారత వైద్యవిద్య కూటమి సీట్లలో ప్రవేశాలపై 'మెడికల్ కౌన్సెలింగ్ కమిటీ (ఎంసీసీ)' స్పష్టమైన మార్గదర్శకాలను విడుదల చేసింది.

15 శాతం సీట్లతోనే..

కశ్మీర్ మినహా మిగిలిన అన్ని రాష్ట్రాల్లోని ప్రభుత్వ వైద్యకళాశాలల్లో ఉన్న మొత్తం సీట్లలో 15 శాతం సీట్లను అఖిల భారత వైద్యవిద్య కూటమిగా కేంద్ర ప్రభుత్వం ఏర్పాటుచేసింది. తద్వారా తెలంగాణ నుంచి సుమారు 225 ఎంబీబీఎస్ సీట్లను అఖిల భారత కోటాలోకి అందజేయడం ద్వారా రాష్ట్ర విద్యార్థులు అఖిల భారత స్థాయిలో దాదాపు 8,000కు పైగా ఎంబీబీఎస్ సీట్లకు పోటీపడే అవకాశాలున్నాయి. అఖిల భారత కోటా సహా రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో నిర్వహించే కన్వీనర్, యాజమాన్య, ప్రవాస భారతీయ కోటాలు కూడా సీట్ రాంకుల ప్రాతిపదికనే భర్తీ చేస్తారు. సీట్ల ప్రవేశాలకు సంబంధించి సాధారణంగా ఎదురయ్యే సందేహాలపై ఎంసీసీ విడుదల చేసిన మార్గదర్శకాల్లో కొన్ని ముఖ్యమైనవి..

మార్గదర్శకాలివీ..

- సీట్‌లో రాంకుల సాధించిన అభ్యర్థులందరూ దరఖాస్తుకు అర్హులే.
- విద్యార్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసేటప్పుడు ఎన్ని ఛాయిస్‌లైనా ఎంచుకోవచ్చు. దేశవ్యాప్తంగా అందుబాటులో ఉన్న కళాశాలలను ప్రాధాన్యక్రమంలో ఎంపిక చేసుకోవచ్చు.
- అఖిల భారత కోటా ప్రవేశాల్లో తొలివిడతలో సీటు వచ్చి కళాశాలలో చేరినా, చేరకపోయినా రెండోవిడత ప్రవేశాలకు ఎటువంటి ఇబ్బంది ఉండదు.
- తొలివిడతలో మిగిలిన సీట్లతో రెండోవిడత ప్రవేశాలను నిర్వహిస్తారు.
- తొలివిడతలో దరఖాస్తు చేసిన అభ్యర్థులు రెండోవిడతకు మళ్లీ దరఖాస్తు చేయనక్కర్లేదు.
- రెండోవిడత దరఖాస్తుకు ఇప్పటికే నమోదు చేసుకున్న అభ్యర్థులను, కొత్తగా నమోదు చేసుకునే అభ్యర్థులను కూడా పరిగణనలోకి తీసుకుంటారు.
- మలివిడతలో సీటు వచ్చిన తర్వాత కళాశాలలో చేరకపోతే పరవాలేదు కానీ.. చేరిన తర్వాత సీటును వదులుకుంటే మాత్రం ఇక్కట్లే.
- ఆలా సీటు వదులుకున్న అభ్యర్థికి తర్వాత ప్రవేశాల్లో అర్హత ఉండదు. రాష్ట్ర ప్రవేశాల్లోనూ ఆ అభ్యర్థి అనర్హుడే.
- ఎందుకంటే రెండోవిడత ప్రవేశాలు పూర్తయిన తర్వాత మిగిలిన సీట్లను రాష్ట్రాలకు అందిస్తారు కాబట్టి.. ఇక అఖిల భారత కోటాలో ప్రవేశ ప్రక్రియ నిర్వహించరు. అభ్యర్థి కళాశాలలో చేరిన తర్వాత సీటును వదిలేస్తే ఆ సీటు ఇటు రాష్ట్రానికీ కేటాయించకుండా.. అటు అఖిల భారత స్థాయిలో మరో విద్యార్థికీ దక్కకుండాపోతుంది. అందువల్ల ఈ కఠిన నిబంధనను తెచ్చారు.
- ఈఎస్ఐ కోటాలో చేరాలనుకునే విద్యార్థులు కచ్చితంగా ఈఎస్ఐ పరిధిలోకి వచ్చిన కుటుంబ సభ్యులై ఉండాలి. వీరి ధ్రువపత్రాల పరిశీలనను ఈఎస్ఐ అధికారులే నిర్వహిస్తారు.
- అఖిల భారత కోటాలో ప్రవేశాలకు దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు https://mcc.nic.in/UGCounselling వెబ్‌సైట్‌లో పరిశీలన జరపడం ద్వారా దేశవ్యాప్తంగా అందుబాటులో ఉన్న కళాశాలల సమాచారం, తరచూ కలిగే సందేహాలను నివృత్తి చేసుకోవచ్చు.

నేడు జేఈఈ అడ్వాన్స్‌డ్ ర్యాంకులు

ఈనాడు, హైదరాబాద్: ఐఐటీల్లో ప్రవేశానికి చివరి మెట్టు అయిన జేఈఈ అడ్వాన్స్‌డ్ సంబంధించి, అడ్వాన్స్‌డ్ ర్యాంకులు శుక్రవారం వెల్లడి కానున్నాయి. పరీక్ష తుది 'కీ'ని ఐఐటీ రూర్కీ గురువారం రాత్రి ప్రకటించింది. ఈసారి మొదటి 10 ర్యాంకుల్లోనూ ఏపీ, తెలంగాణ నుంచి మూడు ర్యాంకులు ఉండవచ్చని; ఉభయ రాష్ట్రాల నుంచి గరిష్ఠంగా 351 మార్కులు రావచ్చని అంచనా వేస్తున్నారు.

నైపర్ జేఈఈలో గౌతమ్‌కు మొదటి ర్యాంకు

బోరబండ, న్యూస్‌టుడే: అఖిల భారత నైపర్ జేఈఈ - 2019 పరీక్షల్లో తెలంగాణకు చెందిన గౌతమ్ విజయ్‌వర్గీ మొదటిర్యాంకు సాధించాడు. నగరంలోని సెయింట్ పాల్స్ కాలేజ్ ఆఫ్ ఫార్మసీలో చదివిన గౌతమ్ ఈనెల 12న విడుదల చేసిన ఫలితాల్లో అత్యుత్తమ ర్యాంకు సాధించాడు. జీప్యాట్ 2019లోనూ అఖిల భారత స్థాయిలో 7వ ర్యాంకు సాధించినట్లు కళాశాల ఒక ప్రకటనలో తెలిపింది.

ఎయిమ్స్ ఫలితాల్లో నారాయణ హవా

ఈనాడు, హైదరాబాద్: ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్(ఎయిమ్స్) ఎంట్రన్స్ ఫలితాల్లో 'నారాయణ' విద్యార్థులు సంచలన విజయాలు సాధించినట్లు ఆ విద్యాసంస్థల డైరెక్టర్లు డా.పి.సిందూర, పి. శరణి ఓ ప్రకటనలో తెలిపారు. అఖిల భారత స్థాయిలో 4వ ర్యాంకుతో పాటు 13, 30, 42, 63, 73, 80, 90, 93, 100 ర్యాంకులు, వందలోపు అన్ని కేటగిరీ ర్యాంకులతో ఆధిక్యతను ప్రదర్శించినట్లు వెల్లడించారు.

ఐదేళ్లలో 10,446 ఉద్యోగాలు కల్పించాం: సింగరేణి

ఈనాడు,హైదరాబాద్: తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిన తర్వాత ఐదేళ్లలో భారీ సంఖ్యలో నియామకాలు జరిపి.. 10,446 ఉద్యోగాలను కల్పించినట్లు సింగరేణి సంస్థ సీఎండీ ఎన్.శ్రీధర్ తెలిపారు. నేరుగా నియామకాల కింద 3,025 ఉద్యోగాలు, డిపెండెంట్ల కింద 7,421 ఉద్యోగాలను సింగరేణి కాలరీస్ కంపెనీ భర్తీ చేసింది. సంస్థలో గత మూడు దశాబ్దాల్లో కొత్త ఉద్యోగ నియామకాలు భారీఎత్తున జరిగిన దాఖలాలేవని, ఐదేళ్లలో పెద్ద ఎత్తున జరిగాయని సంస్థ సీఎండీ పేర్కొన్నారు. గతంలో ముఖ్యమంత్రి కేసీఆర్ శ్రీరాంపూర్‌లో జరిగిన సింగరేణి కార్మికుల ఆత్మీయ సమ్మేళనంలో.. అనారోగ్య కారణాలతో పనిచేయలేని వారి స్థానంలో.. వారి సూచించిన వారసులకు ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చారు. 2018 ఏప్రిల్ నుంచి కారుణ్య నియామక ప్రక్రియను సంస్థ చేగవంతం చేసింది. సీఎం ఆదేశాలతో మైనింగ్, ఎలక్ట్రికల్, సివిల్, అకౌంట్స్ తదితర విభాగాల్లో అధికారులు, కార్మికుల నియామకాలు జరిపినట్లు సీఎండీ శ్రీధర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. వివిధ కారణాల వల్ల చనిపోయిన, అన్‌ఫిట్ అయిన కార్మికుల స్థానంలో వారి వారసుల(డిపెండెంట్లు)ను నెలకు 150-200 మంది చొప్పున సింగరేణి సంస్థ నియమిస్తూ వచ్చినట్లు వివరించారు.

సింగరేణిలో యువరక్తం

పది వేల పైచిలుకు కొత్త ఉద్యోగులు చేరడంతో సింగరేణిలో యువకుల సంఖ్య పెరిగింది. ఉద్యోగుల్లో యువకుల సంఖ్య పెరగడంతో మరింత వృద్ధి సాధించే అవకాశం ఉందన్న అభిప్రాయాన్ని సంస్థ వ్యక్తం చేసింది.

ప్రగతి భవన్‌ను ముట్టడించిన టీఆర్టీ అభ్యర్థులు

- అరెస్టు చేసి గోషామహల్ స్టేడియానికి తరలించిన పోలీసులు
- అక్కడ అభ్యర్థుల అర్ధనగ్న ప్రదర్శన
- మద్దతుగా ముట్టడిలో పాల్గొన్న బీసీ సంక్షేమ సంఘం, నిరుద్యోగ జేఏసీ

ప్రగతిభవన్ వద్ద టీఆర్‌టీ అభ్యర్థులను అరెస్టు చేసి తరలిస్తున్న పోలీసులు

సోమాజిగూడ, అబిడ్స్, న్యూస్‌టుడే: ఉపాధ్యాయ నియామక పరీక్ష(టీఆర్‌టీ) ద్వారా ఎంపికైన అభ్యర్థులు వెంటనే తమకు ఉపాధ్యాయ నియామక పత్రాలివ్వాలని డిమాండ్ చేస్తూ హైదరాబాద్‌లోని ప్రగతి భవన్‌ను గురువారం ముట్టడించారు. నినాదాలు చేస్తూ వందమందికిపైగా అభ్యర్థులు తరలిరాగా.. పోలీసులు వారిని అడ్డుకొని, అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా ప్రగతిభవన్ పరిసర ప్రాంతాల్లో కొద్దిసేపు ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. అదుపులోకి తీసుకున్న అభ్యర్థులను గోషామహల్ స్టేడియానికి తరలించగా.. అక్కడ వారు అర్ధనగ్నంగా నిరసనకు దిగారు. తమకు నియామక పత్రాలు ఇవ్వడంలో జాప్యం తగదని, వెంటనే పోస్టింగ్ ఇవ్వాలని టీఆర్‌టీలో ఎంపికైన వారు ఇటీవలే రెండు రోజులపాటు దీక్ష చేపట్టారు. ఆ సందర్భంగా ఉద్యోగాల్లో నియమిస్తామంటూ హామీ ఇచ్చి, మళ్లీ విద్యా వలంటీర్లను తీసుకున్నారని ఆరోపిస్తూ గురువారం ముట్టడికి దిగారు.

స్పందించకుంటే కుటుంబ సభ్యులతో దీక్ష

ప్రగతి భవన్ ముట్టడి సందర్భంగా టీఆర్‌టీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కె.లక్ష్మణ్ మాట్లాడుతూ 8,792 ఉపాధ్యాయ పోస్టులకు టీఆర్టీ 2017 ద్వారా ఎంపికైన 7,417 మంది అభ్యర్థులు ఉండగా.. విద్యా వలంటీర్లను కొనసాగించడమేమిటని ప్రశ్నించారు. ప్రభుత్వ నిర్ణయాన్ని ఖండించారు. వెంటనే కౌన్సెలింగ్ చేపట్టి తమను ఈ విద్యాసంవత్సరంలో నియమించాలని డిమాండ్ చేశారు. పెండింగ్‌లో ఉన్న దివ్యాంగులు, పీఈటీ, స్కూల్ అసిస్టెంట్, భాషా పండితుల ఎంపిక జాబితానూ వెంటనే ప్రకటించాలని, కోర్టు కేసుల్ని పరిష్కరించే చర్యలు తీసుకోవాలని కోరారు. నాలుగైదు రోజుల్లో స్పందించని పక్షంలో తమ కుటుంబ సభ్యులతో సహా నిరాహార దీక్షకు దిగుతామని హెచ్చరించారు. టీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య, జాతీయ ఉపాధ్యక్షుడు గుజ్జ కృష్ణ, తెలంగాణ నిరుద్యోగ జేఏసీ కన్వీనర్ నీల వెంకటేష్, పీఆర్‌టీయూ తెలంగాణ వ్యవస్థాపక అధ్యక్షుడు హర్షవర్ధన్‌రెడ్డి, విద్యార్థి సంఘం కన్వీనర్ వేముల రామకృష్ణ అభ్యర్థులు చేపట్టిన కార్యక్రమాల్లో పాల్గొని, సంఘీభావం తెలిపారు. ప్రభుత్వం ఇదే తీరును కొనసాగిస్తే అభ్యర్థులతో కలిసి ఆందోళన చేపడతామని హెచ్చరించారు.

అన్ని కోర్సులూ ఒకే చోట

- ఒక్కో విద్యకు ఒక్కో వర్సిటీ వద్దు
- జాతీయ నూతన విద్యా విధానంపై కస్తూరిరంగన్ కమిటీ ప్రతిపాదన

ఈనాడు, హైదరాబాద్: 'ఒకే రకమైన ప్రత్యేక కోర్సును బోధించే విద్యాసంస్థలను ఇక కొనసాగించరాదు. ప్రస్తుతం వైద్య, న్యాయ, వ్యవసాయ, సాంకేతిక తదితర కోర్సుల్లో ఏదో ఒకదాన్నే అందించే ప్రత్యేక విశ్వవిద్యాలయం లేదా కళాశాల ఉన్నాయి. వాటిని బహుళ కోర్సులు అందించే సంస్థలుగా మార్చాలి. వృత్తి విద్యతోపాటూ ఇక అన్ని రకాల కోర్సులూ ఒకేచోట ఉండాలి' అని జాతీయ నూతన విద్యావిధానంపై కస్తూరిరంగన్ చైర్మన్‌గా నియమించిన కమిటీ ప్రతిపాదించింది. ప్రస్తుతం అమెరికాతోపాటు పలు పాశ్చాత్య దేశాల్లో ఒకే వర్సిటీ లేదా కళాశాలలో పలు రకాల కోర్సులను అందిస్తున్నారు. అదే విధానాన్ని ఇక్కడా తీసుకురావాలని కమిటీ భావిస్తోంది. దీనివల్ల రెండు మూడు కోర్సుల విద్యార్థులు కలిసి పరిశోధన చేయడం వీలవుతుందని పేర్కొంది. ప్రపంచ స్థాయి విద్యాసంస్థలను సృష్టించాలంటే భారీ, సమగ్ర వనరులున్న, బహుళ కోర్సులను అందించే సంస్థలను తయారు చేసుకోవాలని కమిటీ భావిస్తోంది. దీనివల్ల ప్రస్తుతం దేశంలోని 800 విశ్వవిద్యాలయాలు, 40 వేల కళాశాలలను కలిపి, సుమారు 15 వేల నాణ్యమైన విద్యాసంస్థలుగా మార్చుకోవాలన్నది కమిటీ ప్రతిపాదన. అంటే ఇప్పుడున్న విద్యాసంస్థల్లో 60 శాతానికిపైగా తగ్గుతాయి. దీనివల్ల చిన్న విద్యాసంస్థలు దాదాపు కనుమరుగవుతాయని కొందరు విద్యావేత్తలు అంచనా వేస్తున్నారు. ప్రస్తుతం 20% కళాశాలల్లో 100 మంది కంటే తక్కువ మంది విద్యార్థులున్నారు. దానివల్ల పూర్తిస్థాయిలో వనరులు సమకూర్చుకోలేకపోతున్నారు. ఫలితంగా నాణ్యమైన విద్య అందందులేదని కమిటీ చెబుతోంది 'ప్రస్తుతం ఒక్కో ప్రత్యేక కోర్సుకు ఒక్కో నియంత్రణ సంస్థ ఉంది. ఆయా సంస్థల నిబంధనలు భిన్నంగా ఉన్నాయి. దీంతో ఒకే నియంత్రణ సంస్థను తీసుకురావాలని కమిటీ ప్రతిపాదించింది. ఇక బహుళ కోర్సులతో కూడిన విద్యాసంస్థలు ఉంటే మంచిదే. ప్రస్తుతం ప్రపంచం అదే దిశగా కదులుతోంది. ఇప్పటికే ఐఐటీ ఖరగ్‌పూర్ నైతం వైద్య విద్యను ప్రారంభించింది' అని హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం బిజినెస్ మేనేజ్‌మెంట్ ఆచార్యుడు రాజశేఖర్ అభిప్రాయపడ్డారు.

ప్రతిపాదనల్లో ముఖ్యాంశాలివీ..

- మూడు రకాల విద్యాసంస్థలుంటాయి. పరిశోధన విశ్వవిద్యాలయాలను టైప్-1, బోధనా వర్సిటీలను టైప్-2, బోధనా కళాశాలలను టైప్-3గా వర్గీకరిస్తారు. పరిశోధన, బోధనా వర్సిటీల్లో విద్యార్థుల సంఖ్య 5 వేల నుంచి 25 వేల వరకు ఉంటుంది. బోధనా కళాశాలలు డిగ్రీ కోర్సులపై దృష్టి కేంద్రీకరిస్తాయి. ఆ కళాశాలలు స్వయంప్రతిపత్తి హోదా దక్కించుకోవాల్సి ఉంటుంది.
- అనుబంధ కళాశాలలు ఇక ఉండవు. వర్సిటీలు లేదా డిగ్రీ పట్టాలిచ్చే కళాశాలలే ఉంటాయి. 2020 నుంచి కొత్తగా అనుబంధ కళాశాలలకు అనుమతి వ్వరు.
- ఇంటర్ విద్యార్హతతో నాలుగేళ్ల ఇంటిగ్రేటెడ్ బీఈడీ కోర్సు ప్రవేశపెట్టినా, రెండేళ్ల డిగ్రీ 2030 వరకు కొనసాగిస్తారు.
- భవిష్యత్తు న్యాయమూర్తులు, న్యాయవాదులను దృష్టిలో ఉంచుకొని న్యాయ విద్యను రెండు భాషల్లో అందించాలి. దీనివల్ల అనువాద సమస్యలు రావు.
- ఎంఫిల్ కోర్సును రద్దు చేస్తారు.

రానున్న 3 రోజుల్లో వడగాడ్పులు..

కొన్నిచోట్ల ఒక మోస్తరు వర్షాలు

ఈనాడు, హైదరాబాద్: రాష్ట్రంలో రానున్న మూడు రోజుల్లో పలుచోట్ల వడగాడ్పులు వీచే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. కొన్నిచోట్ల అక్కడక్కడా ఒకమోస్తరు వర్షాలు కురుస్తాయని ప్రకటనలో పేర్కొంది. సాధారణం కంటే ఎక్కువ ఉష్ణోగ్రతలు గురువారం నమోదయ్యాయని; ఖమ్మంలో అది అత్యధికంగా 42.4 డిగ్రీలు కాగా, రామగుండం 41.4, భద్రాచలం 41.2, మెదక్ 40.6, హన్మకొండ 40.5, ఆదిలాబాద్ 40.3, నిజామాబాద్, నల్గొండలలో 40 డిగ్రీలు నమోదయ్యాయని వివరించింది.

సార్వత్రిక 'పది' పరీక్షల్లో 34.58 శాతం ఉత్తీర్ణత

ఈనాడు, హైదరాబాద్: తెలంగాణ సార్వత్రిక విద్యా పీఠం(టాస్)కు సంబంధించి, పదో తరగతి పరీక్షల్లో 34.58 శాతం ఉత్తీర్ణులయ్యారు. రెగ్యులర్, సప్లిమెంటరీల్లో విద్యార్థులు మొత్తం 47,986 మంది పరీక్షలు రాయగా 16,595 మంది పాసయ్యారు. ఫలితాలను విద్యాశాఖ కార్యదర్శి డాక్టర్ జనార్దన్‌రెడ్డి, పాఠశాల విద్యాశాఖ కమిషనర్ విజయకుమార్, సార్వత్రిక విద్యాపీఠం సంచాలకుడు వెంకటేశ్వరశర్మ గురువారం సాయంత్రం విడుదల చేశారు.

18 నుంచి నట్టల నివారణ మందుల పంపిణీ

ఈనాడు, హైదరాబాద్ : రాష్ట్రంలోని 3.25 కోట్ల గొర్రెలు, మేకలకు ఈ నెల 18 నుంచి 25వ తేదీ వరకు మొదటి విడతగా నట్టల నివారణ మందుల పంపిణీ నిర్వహిస్తామని పశుసంవర్థక శాఖ మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ తెలిపారు. ఆయన గురువారం సచివాలయం నుంచి అన్ని జిల్లాల పశువైద్యాధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఇందులో ఆ శాఖ కార్యదర్శి సందీప్ సుల్తానియా పాల్గొన్నారు. రూ. 22 కోట్లతో నట్టల నివారణ మందులు అందజేస్తామని మంత్రి చెప్పారు.

నీట్ 'కీ'లో తప్పులపై వ్యాజ్యం

నేడు సుప్రీంకోర్టులో విచారణ

దిల్లీ: వైద్య విద్య ప్రవేశపరీక్ష 'నీట్ (యూజీ)-2019'కు సంబంధించి 5 ప్రశ్నలకు జవాబు 'కీ'లో తప్పులున్నాయని.. వేసవిసెలవు రద్దు చేయాలని కోరుతూ దాఖలైన వ్యాజ్యంపై శుక్రవారం విచారణ చేపట్టేందుకు సుప్రీంకోర్టు అంగీకరించింది. హైదరాబాద్‌కు చెందిన కె.మోహన్‌రెడ్డి మరో ముగ్గురు విద్యార్థులు న్యాయవాది ద్వారా ఈ పిటిషన్ దాఖలు చేశారు. పరీక్ష నిర్వహించిన నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టీఏ) కొన్ని ప్రశ్నలకు తప్పు జవాబులతో కీ విడుదల చేయడంతో పరీక్ష రాసిన తాము నష్టపోయే ప్రమాదం ఉందని పిటిషన్‌లో పేర్కొన్నారు.

విద్యార్థులకు క్రమ'శిక్ష'ణ!

- తొలిరోజు రాలేదని ఎస్సీ, ఎస్టీ గురుకులాల్లో విద్యార్థుల నిలిపివేత
- నిబంధనల అమలు పేరిట సాయంత్రందాకా గేటు బయటే నిరీక్షణ

ఈనాడు - హైదరాబాద్; మక్తల్ గ్రామీణం - న్యూస్‌టుడే: రాష్ట్రవ్యాప్తంగా ఎస్సీ, ఎస్టీ గురుకులాల్లో పాఠశాలలు ప్రారంభమైన తొలిరోజు రాకుండా మరుసటి రోజు వచ్చిన విద్యార్థులను లోపలికి అనుమతించలేదు. వేసవి సెలవుల అనంతరం ఈనెల 12న పాఠశాలలు పునఃప్రారంభమైన విషయం తెలిసిందే. గురుకుల పాఠశాలల విద్యార్థులంతా తొలిరోజు కచ్చితంగా హాజరుకావాలని తీసుకొచ్చిన నిబంధనను నిక్కచ్చిగా అమలు చేయడంతో విద్యార్థులు, తల్లిదండ్రులు ఎండలో నిరీక్షిస్తూ ఇబ్బందిపడ్డారు. రెండు సొసైటీల్లోని దాదాపు లక్ష మంది కిపైగా విద్యార్థులు సకాలంలో పాఠశాలలకు రావాలని, వారి తల్లిదండ్రులకు ప్రిన్సిపల్స్ సమాచారం అందించారు. కొందరు వ్యక్తిగత కారణాలు, ఇబ్బందులతో ఒకట్రెండు రోజుల్లో వచ్చి విద్యార్థులను వదిలివెళ్తామని తెలిపారు. మరోవైపు తొలిరోజు హాజరుకాని విద్యార్థుల్ని అనుమతించకూడదని ఎస్సీ, ఎస్టీ గురుకుల సొసైటీలు కచ్చితమైన ఆదేశాలు జారీచేశాయి. ఆయా విద్యార్థులు ప్రాంతీయ సమన్వయకర్తల(ఆర్‌సీ) నుంచి అనుమతి తీసుకురావాల్సిందేనని సూచించాయి. గురువారం ఉదయాన్నే వచ్చిన 6,7,8, తరగతుల విద్యార్థినీ, విద్యార్థులను గురుకుల పాఠశాలల సంరక్షకులు బయటే నిలబెట్టారు. ఆర్‌సీల నుంచి అనుమతి తీసుకురావాలని సూచించారు. ఈ కార్యాలయాలు దూరంగా ఉన్నాయి.

సమయపాలన కోసమే నిబంధన

తొలిరోజు హాజరుకాని విద్యార్థులు ఆర్‌సీల నుంచి అనుమతి తీసుకోవాలని ఆదేశించాం. విద్యార్థులు కచ్చితమైన సమయపాలన పాటించేలా అలవాటు చేసేందుకు ఈ నిర్ణయం తీసుకున్నాం. విద్యార్థులను ఇబ్బందులు పెట్టాలనే ఉద్దేశం కాదు. అందరినీ పాఠశాలల్లోకి అనుమతిస్తాం. ఆర్‌సీల నుంచి ప్రిన్సిపల్స్‌కు అనుమతి ఆదేశాల అధికారాన్ని బదిలీ చేస్తాం. విద్యార్థులు, తల్లిదండ్రులు ప్రిన్సిపల్స్‌కు సంజాయిషీ పత్రాలు ఇచ్చి, అనుమతులు తీసుకుని తరగతులకు హాజరుకావాలి.

- ప్రవీణ్‌కుమార్, ఎస్సీ, ఎస్టీ గురుకుల సొసైటీల కార్యదర్శి

నారాయణపేట జిల్లా మక్తల్ ప్రాంతంలోని సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల విద్యార్థులు గురువారం ఉదయం రాగా లోపలికి అనుమతించలేదు. ప్రిన్సిపల్ మాధవిని 'న్యూస్‌టుడే' వివరణ కోరగా.. తొలిరోజు రాని వారిని పాఠశాలకు అనుమతించకూడదన్న ఆదేశాల మేరకే అలా చేశామన్నారు. తర్వాత ఉన్నతాధికారుల సూచనతో విద్యార్థులను లోపలికి అనుమతించామని చెప్పారు

ఉద్యోగ అవకాశాలు

URGENT REQUIREMENT FOR CLIENT INTERVIEW ON 19th,20th MAY. 2019, VIJAYAWADA
Company: CHALLENGER TRADING KUWAIT
✧HELPERS (80 Posts) Negotiable
INTERVIEWS FOR CAVSHORT LISTED CANDIDATES ONLY

✧GENERAL HELPERS	120KD	✧BIKE DRIVERS (India Licence Accepted)	160KD to 180KD
✧ELECTRICIANS	140KD to 180KD	✧SECURITY GAURDS & STORE KEEPERS	150KD to 200KD
✧PLUMBERS	140KD to 180KD	✧LIFT MECHANICS & DIESEL MECHANICS	140KD to 250KD
✧A/C TECHNICIANS	150KD to 180KD	✧DRIVERS(GCC Licence only)	140KD to 300KD
✧CARPENTERS	130KD to 160KD	✧PAINTERS/STEEL FIXERS	130KD to 160KD
✧MASONS	130KD to 160KD	✧WAITERS & COOKS	140KD to 180KD
✧SUPERVISORS- (4 Posts)	220KD		

AGE 22-43 Only
VACANCIES LARGE NUMBERS
Food Allowance Accommodation+Medical+Transportation+Ethic Duty + OT, CV, Experience Certificate, Academics Original Passport, Passport size Photos Lic:B-0254/MUM/PS/01/00+/5/5/15/2001
VENUE: DHISA CAREERS
31-231/1, 2nd Floor, Beside BSNL Office, Opp; Bharath Petrol Bunk, Eluru Road, Vijayawada
Cell: 9030 133 133, 7386 490 496, 79953, 96778, 90105 92989

VIDYA NIKETAN HIGH SCHOOL & JUNIOR COLLEGE
(English Medium) RESIDENTIAL & DAY SCHOOL
Patha Rajampet, Kamareddy Dist, 6300722544 - 9010023500
WALK-IN-INTERVIEW FOR RESIDENT TEACHERS
PGTs to teach Mathematics, Physics, Chemistry, Botany, Zoology, History, Economics, Commerce, Civics & English for class VIII to Inter-II year. SALARY : Upto 35,000/-
TGTs to teach English, Science, Social & Maths for classes I to VII. SALARY : Upto 25,000/-
Montessori Trained Teachers to teach Kindergarten children SALARY : Upto 25,000/-
Free food and accommodation provided. All teachers will have boarding responsibilities.
Candidates must be fluent in English. B.Tech & M.Tech candidates can also apply.
Walk in Interview to the above given address on 16-06-2019 (Sunday) between 11am and 5pm

WANTED Reputed Bulk Drug Manufacturing Industry with Also 9001-2015 and Having US FDA Facility, WHo GMP Certification Near Sadasivapet, Sanga Reddy Dist. Requires
1. MANAGER : B.SC / M.Sc.Chemistry or B.Tech. Chemical Eng. / Post Graduate 10-12 Yrs of Experience in Reputed Chemical & Pharmaceuticals with API Facility is Preferable for Quality Control Department at Factory.
2. DEPUTY MANAGER/ ASST.MANAGER : B.SC / M.SC B.Tech. Chemical Engg. 5-10 years of Experience in a Reputed Chemical & Pharmaceuticals with API facility is Preferable for Quality Control Department at Factory.
3. MANAGER (Finance) : CA/ICWA and 10 years of experience in any Manufacturing industry
4. DEPUTY MANAGER/ASST. MANAGER (FINANCE) : M.Com / CA/ ICWA (Inter) with a Minimum of 5 Years Experience in any Manufacturing Industry.
5. SYSTEM NETWORKING ADMINISTRATOR : DCA/ BCA and Having knowledge in MCSE and CCNA with 1-2 years of Experience.
6. MARKETING EXECUTIVES: B.Sc/M.Sc / B.Tech with 3-5 years of Experience in any Pharma API Industries and Excellent Communication skills.
Freshers Can also Apply for No. 5 & 6 Posts and Postings will be at our Corporate Office Hyderabad. from Sl.No' 3 to 6 Posts Salary will be Commensurate with Experience and Qualification Please Forward Resumes to the Following mail: e.hr@everestorganicsltd.com, eolhr1994@gmail.com Ph: 040- 40040783

RAMOJI FILM CITY
Ramoji Film City is one of the largest and magnificent film production centers in the world with comprehensive infrastructure to facilitate Film and TV production of any magnitude. It is also a comprehensive holiday and leisure destination offering wide range of entertainment and family holidays. It is a hub of corporate conferences, school excursions, adventure camps, birthday parties, thematic carnivals, high-profile weddings and honeymoons attracting millions of tourists every year.
To cater to our growing requirement, we are looking for the following professionals;
MANAGEMENT TRAINEES-HR
Applicants should be with MHRM/MBA - HR qualification from a reputed university / institute and in the age group of 22– 26 years with good interpersonal and communication skills. Working knowledge of MS Office is essential.
Selected candidates will be imparted intensive on-the-job training in all HR functions which include manpower planning, recruitment, identification of KRA/ KPI's, competency mapping & assessment, performance management system, talent management, salary administration, ensuring statutory compliance with labour laws and implementing other core HRD practices etc.
The duration of training period is one year; during which a monthly stipend of ₹18,000/- will be paid. On successful completion of training, the candidate will be absorbed in regular employment. Selected candidates should be willing to execute a bond for three years including the training period of one year.
Interested candidates may email their resumes to; recruitmentcell@ramojifilmcity.com or send their resumes with details of qualifications, experience, if any, along with a recent passport size photograph within 10 days to the address given below.
THE ASST. GENERAL MANAGER - HR, USHAKIRON MOVIES PRIVATE LIMITED, Ramoji Film City, Hyderabad - 501 512
www.ramojifilmcity.com



A for Appointments
ప్రత్యేక ధరకే 'ఈనాడు'లో ఉద్యోగ ప్రకటనలు
ఈనాడు
అలుగునూర్, కరీంనగర్
Cell:90001 80623

సెన్సెక్స్	నిఫ్టీ	డోజోన్స్	నాస్‌డాక్	రూపాయి	ముడి చమురు
▼ 15	▲ 08	▲ 72	▲ 38	▼ 16 పైసలు (ఒక అమెరికా డాలరుకు)	▲ 61.17 (బ్రెంట్ ధర డాలర్లలో)
39741	11914	26076	7831	69.50	

అమెరికా కాలమానం ప్రకారం గురువారం మధ్యాహ్నం 1.00కు (భారత కాలమానం ప్రకారం రాత్రి 11:30 గంటలకు).

ఘనం (+)

నిఫ్టీ	13న	మార్పు%
INDIABULLS HSG FIN	694.30	11.79
ZEE ENTER ENT	352.60	2.84
BPCL	388.80	2.05
GRASIM IND	904.60	1.83
POWER GRID CORP	193.85	1.41
M&M	641.05	1.40
KOTAK MAHI BANK	1504.00	1.38

గ్రహణం (-)

నిఫ్టీ	13న	మార్పు%
YES BANK	117.10	-13.10
INDUSIND BANK	1488.85	-5.16
UPL	1005.00	-1.54
INFOSYS	742.65	-1.48
IOCL	160.70	-1.14
ONGC	168.95	-1.11
TATA MOTORS	167.40	-0.98

విదేశీ మారకపు రేట్లు

(థామస్ కుక్) (రూ.లలో)

కరెన్సీ	కొనుగోలు	అమ్మకం			
అమెరికా డాలరు	63.09	73.15	ఐస్రాయిల్ షీనార్	170.50	195.38
పౌండ్ స్టెర్లింగ్	80.08	92.86	కువైట్ దీనార్	188.84	234.76
యూరో	71.24	82.64	ఒమన్ రియాల్	166.67	191.42
జపనీస్ యెన్/100	58.24	67.54	సౌదీ రియాల్	16.73	19.88
ఆస్ట్రేలియా డాలరు	43.59	50.44	యూఏఈ దిర్హమ్	17.13	20.07
సింగపూర్ డాలరు	46.16	54.67	మలేషియా రింగిట్	14.84	18.25
థాయ్ బాత్/100	201.97	241.48	చైనీస్ యువాన్	7.09	11.5

ఇండియాబుల్స్ హౌసింగ్‌పై పిటిషన్ ఉపసంహరణ

ముంబయి: ఇండియాబుల్స్ హౌసింగ్ ఫైనాన్స్‌కు ఉపశమనం లభించింది. సంస్థ యాజమాన్యం ప్రజా నిధులను దుర్వినియోగం చేసిందంటూ సుప్రీం కోర్టులో దాఖలైన పిటిషన్‌ను పిటిషనర్ ఉపసంహరించుకున్నారని ఇండియాబుల్స్ హౌసింగ్ ఫైనాన్స్ తెలిపింది. పాలు విక్రయించే అభయ్ యాదవ్ అనే వ్యక్తి మరో ఇద్దరితో కలిసి ఈ పిటిషన్ దాఖలు చేశారు. ఈ ఏడాది మే 9 నాటికి ఆయన చేతిలో కేవలం నాలుగు కంపెనీ షేర్లు మాత్రమే ఉన్నాయి. రూ.98000 కోట్ల ప్రజల సొమ్ము కంపెనీ దుర్వినియోగం చేసిందని ఆయన ఆరోపించారు. పిటిషన్ దాఖలు చేసిన యాదవ్, వికాస్ శేఖర్, కిన్స్‌లే పాండేలను గత శనివారం అరెస్ట్ చేశారని, వీరిపై పాత కేసులు ఉన్నట్లు కంపెనీ వెల్లడించింది. ఇండియాబుల్స్ రిజిస్ట్రార్ కార్వీ ప్రకారం.. యాదవ్‌కు 4, శేఖర్‌కు రెండు చొప్పున షేర్లు ఉన్నాయి. పాండే, ఆయన కుటుంబంపై పలు దిల్లీ కోర్టుల్లో డజనుకు పైగా క్రిమినల్ కేసులు ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. బ్లాక్ మెయిలింగ్ ఆరోపణలను దిల్లీ పోలీసులు వీళ్లను అరెస్ట్ చేశారు.

సుప్రీం కోర్టులో దాఖలైన పిటిషన్‌ను ఉపసంహరించుకోవడంతో ఇండియాబుల్స్ హౌసింగ్ ఫైనాన్స్ షేరు 11.78 శాతం లాభంతో రూ.694.30 వద్ద ముగిసింది.

రేటింగ్ ఏజెన్సీలపై మరింత బాధ్యత

- వెల్లడి నిబంధనలు కఠినం
- సెబీ మార్గదర్శకాల జారీ

దిల్లీ: క్రెడిట్ రేటింగ్ ఏజెన్సీలకు వెల్లడి నిబంధనల వ్యవస్థను కఠినతరం చేస్తూ సెబీ గురువారం నిర్ణయం తీసుకుంది. వివిధ రేటింగ్ ఉన్న బాండ్లు, ఇష్యూలు ఎగవేతకు గురయ్యే అవకాశాలను సైతం ఇవి ప్రకటించాల్సి ఉంటుంది. రుణ ఎగవేతలు పెరుగుతున్న ఈ సమయంలో క్రెడిట్ రేటింగ్ ఏజెన్సీల పాత్రపై అందోళన వ్యక్తమవుతున్నందున మార్కెట్ నియంత్రణాధికార సంస్థ ఈ నిర్ణయం తీసుకోవడం గమనార్హం. ఐఎల్ అండ్ ఎఫ్‌ఎస్ కేసుల నేపథ్యంలో క్రెడిట్ రేటింగ్‌లపైనా దృష్టి సారించాల్సి వచ్చింది. కాగా, గురువారం సెబీ జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం..

- ప్రతీ రేటింగ్ విభాగంలో ప్రామాణీకరించిన, ఎగవేతకు అవకాశాలున్న సూచీలను సీఆర్ఎలు(క్రెడిట్ రేటింగ్ ఏజెన్సీలు) తమ వెబ్‌సైట్లలో వెల్లడించాలి. దీనికి ముందు సెబీతో చర్చలు చేపట్టాలి.
- ఒక ఏడాది, రెండేళ్లు, మూడేళ్లకు ఎగవేత అవకాశాలను చెప్పాల్సిఉంటుంది. అటు స్వల్పకాలానికి.. ఇటు దీర్ఘకాలానికీ ఇవ్వాలి. డిసెంబరు 31, 2019 కల్లా అన్ని ఫైనాన్షియల్ ఇన్‌స్ట్రుమెంట్లకు(బాండ్లు, షేర్లు, ఇష్యూలు..) ఏకీకృత పద్ధతిన వీటిని వెల్లడించాలి.
- ఎగవేత అవకాశాలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ.. సమయానికి గుర్తించడం కోసం ఒక ఏకరూప ప్రమాణాల నిర్వహణ ప్రక్రియ(ఎస్ఓపీ)ను సీఆర్ఏలు కలిగి ఉండాలి.
- అదే సమయంలో మీడియాకిచ్చే ప్రకటనల్లో రేటింగ్ మార్పుల విషయంలో సరళమైన భాషను ఉపయోగించడం తప్పనిసరి చేసింది.
- ద్రవ్యలభ్యత పరిస్థితుల వెల్లడి విషయంలోనూ బలంగా ఉన్నాయని.. లేదంటే సరిపోయేలా ఉన్నాయని.. తక్కువగా ఉన్నాయని సరళంగా చెబుతూనే సరైన కారణాలను పేర్కొంటే తుది వినియోగదారుడికి మెరుగ్గా అర్థం అవుతుంది.

ఇది సానుకూల చర్య

'ఇటీవలి రుణ ఎగవేతల నేపథ్యంలో సెబీ తాజా మార్గదర్శకాలు వెలువరచడం సానుకూలతలను తీసుకువస్తుంది. పారదర్శకత, బాధ్యత పెరుగుతుంది. మదుపర్లు పెట్టుబడులపై నిర్ణయాలు తీసుకునే విషయంలో ఇవి ఉపయోగపడతాయ'ని మార్నింగ్‌స్టార్ ఇండియాకు చెందిన సీనియర్ విశ్లేషకులు నేహల్ మేత్రమ్ అంటున్నారు. 'కొత్త మార్గదర్శకాలల వల్ల ప్రజలకు కంపెనీలు వెల్లడించే సమాచార పద్ధతులు; రేటింగ్ అంశాలు క్రమబద్ధమవుతాయి. కంపెనీల ఆర్థిక పరిస్థితులపై వచ్చే సమాచారంలో అవకతవకలు చోటు చేసుకోకుండా ఉంటాయ'ని వివరించారు.

ఫోర్బ్స్ జాబితాలో 57 భారత కంపెనీలు

- హెచ్‌డీఎఫ్‌సీకి అరుదైన గుర్తింపు
- టాప్-10 అంతర్జాతీయ ఆర్థిక కంపెనీల్లో చోటు

దిల్లీ: ప్రపంచంలోని 2000 అతిపెద్ద సంస్థల జాబితాలో భారత్‌కు చెందిన 57 కంపెనీలు చోటు దక్కించుకున్నట్లు ఫోర్బ్స్ వెల్లడించింది. అదే సమయంలో అంతర్జాతీయంగా అగ్రగామి 10 వినియోగదారు ఆర్థిక సంస్థల్లో హెచ్‌డీఎఫ్‌సీ కూడా ఉండడం విశేషం.

- మొత్తం జాబితాలో ఇండస్ట్రియల్ అండ్ కమర్షియల్ బ్యాంక్ ఆఫ్ చైనా(ఐసీబీసీ) వరుసగా ఏడో ఏడాది అగ్రస్థానంలో నిలిచింది.
- భారత సంస్థల్లో తొలి ర్యాంకులో ఉన్న రిలయన్స్ ఇండస్ట్రీస్ అంతర్జాతీయంగా 71వ స్థానంలో నిలిచింది. చమురు రంగంలో రిలయన్స్ ఇండస్ట్రీస్‌కు అంతర్జాతీయంగా 11వ స్థానం లభించగా.. రాయల్ డచ్ షెల్ మొదటి స్థానాన్ని దక్కించుకుంది.

- వినియోగదారు ఆర్థిక రంగంలో అమెరికన్ ఎక్స్‌ప్రెస్ తొలి స్థానంలో ఉండగా.. హెచ్‌డీఎఫ్‌సీ ఏడో ర్యాంకులో నిలిచింది. మొత్తం జాబితాలో హెచ్‌డీఎఫ్‌సీది 332వ స్థానం కావడం విశేషం.
- మొత్తం జాబితాలో తొలి పది స్థానాల్లో ఐసీబీసీ, జేపీ మోర్గాన్, చైనా కన్‌స్ట్రక్షన్ బ్యాంక్, అగ్రికల్చరల్ బ్యాంక్ ఆఫ్ చైనా, బ్యాంక్ ఆఫ్ అమెరికా, యాపిల్, పింగ్ యాన్ ఇన్సూరెన్స్ గ్రూప్, బ్యాంక్ ఆఫ్ చైనా, రాయల్ డచ్ షెల్, వెల్స్ ఫార్గోలున్నాయి.
- భారత్ నుంచి కేవలం రిలయన్స్ ఇండస్ట్రీస్ మాత్రమే టాప్-200 జాబితాలో ఉంది. హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్(209), ఓఎన్‌జీసీ(220), ఇండియన్ ఆయిల్(288), హెచ్‌డీఎఫ్‌సీ(332)లు కూడా మెరుగైన ర్యాంకులనే దక్కించుకున్నాయి.
- టాప్-500 సంస్థల్లో భారత్‌కు చెందిన టీసీఎస్, ఐసీసీఐ బ్యాంక్, ఎల్ అండ్ టీ, ఎస్‌బీఐ, ఎన్‌టీపీసీ, టాటా స్టీల్, కోల్ ఇండియా, కోటక్ మహీంద్రా బ్యాంక్, టీవీఎస్ఎల్, ఇన్ఫోసిస్, యాక్సిస్ బ్యాంక్, టాటా మోటార్స్, ఐటీసీ, భారతీ ఎయిర్‌టెల్, విప్రో ఉన్నాయి.

ఎస్‌బీఐ సీజీఎంగా మిశ్రా బాధ్యతలు

ఈనాడు, హైదరాబాద్: స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బీఐ) హైదరాబాద్ సర్కిల్ చీఫ్ జనరల్ (సీజీఎం)గా ఓం ప్రకాశ్ మిశ్రా గురువారం బాధ్యతలను స్వీకరించారు. గతంలో ఇక్కడ సీజీఎంగా బాధ్యతలు నిర్వహించిన జె.స్వామినాథన్ పదోన్నతిపై బదిలీ కావడంతో ఆయన స్థానంలో ఓం ప్రకాశ్ మిశ్రా నియమితులైనట్లు ఎస్‌బీఐ ఒక ప్రకటనలో తెలిపింది.

బైలదిల్లాలో గనుల తవ్వకం పునఃప్రారంభం: ఎన్ఎండీసీ

ఈనాడు, హైదరాబాద్: గిరిజనుల ఆందోళనలతో గత కొద్ది రోజులుగా గనుల తవ్వకం పనులు నిలిచిపోయిన చత్తీస్‌గడ్ లోని బైలదిల్లాలో మళ్లీ తవ్వకం పనులు ప్రారంభించినట్లు ఎన్ఎండీసీ లిమిటెడ్ వెల్లడించింది. బైలదిల్లాలోని కిరణ్‌దుల్, బచేలి క్షేత్రాల్లో గురువారం నుంచి గనుల తవ్వకం చేపట్టినట్లు పేర్కొంది. అంతకు ముందు చత్తీస్‌గడ్ ముఖ్యమంత్రి భూపేష్ బఘేల్‌ను కలిసి ఎన్ఎండీసీ సీఎండీ ఎన్.బైజేంద్ర కుమార్ పరిస్థితులను వివరించారు. స్థానికంగా బైలదిల్లా, దాని చుట్టుపక్కల ప్రాంతాల్లో ఎన్ఎండీసీ చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలను ఆయన వారికి వివరించారు. విద్య, వైద్యం, నైపుణ్యాల అభివృద్ధి, సమగ్ర గ్రామీణాభివృద్ధి దిశగా ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. చత్తీస్‌గడ్ ప్రభుత్వ యంత్రాంగం సహకారంతో గనుల తవ్వకం పనులకు ఎదురైన అవరోధాలను అధిగమించినట్లు ఈ సందర్భంగా ఎన్ఎండీసీ పేర్కొంది. గత కొద్దికాలంగా జరిగిన ఉత్పత్తి నష్టాన్ని పూడ్చుకొని ఈ ఏడాదికి నిర్దేశించుకున్న లక్ష్యం మేరకు ఉత్పత్తి నమోదు చేయటానికి చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా సీఎండీ బైజేంద్ర కుమార్ వెల్లడించారు.

వ్యాపార ప్రకటనల ఖర్చు రూ.69,700 కోట్లు

- ఈ ఏడాదిపై డీఏఎన్ నివేదిక

కోలకతా: భారత్‌లో ఈ ఏడాది వ్యాపార ప్రకటనల వ్యయాలు 11.4 శాతం పెరిగి రూ.69,700 కోట్లకు చేరొచ్చని అంచనా. ప్రస్తుత ప్రపంచ క్రికెట్ కప్‌తో పాటు ఇటీవలి సాధారణ ఎన్నికలు ఇందుకు దోహదం చేయొచ్చని డెన్సు ఏజీస్ నెట్‌వర్క్(డీఏఎన్) తన నివేదికలో వెల్లడించింది. ఈ ఏడాది వ్యయాల వృద్ధిని 2018లో 10.8 శాతం; 2019 జనవరిలో 10.6% మేర అంచనాలు వేయగా.. ఇపుడు 11.4 శాతం వృద్ధికి పెంచినట్లు ఆ నివేదిక తెలిపింది. కాగా, ఈ ఏడాదిలో డిజిటల్ మీడియా వ్యయాలు 32.7 శాతం పెరిగి రూ.14,410 కోట్లకు పెరిగి మొత్తం వ్యాపార ప్రకటనల వ్యయంలో 21 శాతానికి చేరనుందని ఆ ఏజెన్సీ లెక్కగట్టింది. టెలివిజన్ తన హవాను కొనసాగిస్తూ మొత్తం ప్రకటనల వ్యయంలో 39 శాతాన్ని ఆక్రమించుకోగలదని తెలిపింది. ఈ విభాగంలో 9.5 శాతం వృద్ధితో రూ.27,140 కోట్లకు వ్యాపార ప్రకటనల వ్యయాలు చేరొచ్చని అంచనా కట్టింది.

నొకాదళానికి టోర్పెడోలను సరఫరా చేయనున్న బీడీఎల్

ఈనాడు, హైదరాబాద్: భారత్ డైనమిక్ లిమిటెడ్ (బీడీఎల్) రూ.1,187.82 కోట్ల భారీ ఆర్డరును చేజిక్కించుకుంది. భారత నొకాదళానికి అధిక బరువు ఉన్న టోర్పెడోలను సరఫరా చేసేందుకు కుదిరిన ఒప్పందంలో భాగంగా ఇది లభించింది. 42 నెలల్లో వీటిని సరఫరా చేయనున్నట్లు బీడీఎల్ వీఎస్ఈకి ఇచ్చిన సమాచారంలో వెల్లడించింది. ఈ టోర్పెడోలను బీడీఎల్ విశాఖపట్నం యూనిట్‌లో డీఆర్‌డీఓ భాగస్వామ్యంతో అభివృద్ధి చేయనున్నట్లు వెల్లడించింది. వరుణాస్త్రగా పిలిచే అధునాతన రిమోట్ కంట్రోల్ గైడెన్స్ సిస్టమ్‌తో కూడిన ఈ ఆయుధం విద్యుత్‌శక్తితో ముందుకు వెళ్తుంది. సముద్రం అడుగున లక్ష్యాన్ని గుర్తించేందుకు స్వీయ మేధను ఉపయోగించి, లక్ష్యాన్ని చేదిస్తుంది.

నష్టాలను తగ్గించుకుని..

- మిశ్రమంగా ముగిసిన సూచీలు
- ఆద్యంతం తీవ్ర హెచ్చుతగ్గులు

సమీక్ష

రోజంతా తీవ్ర హెచ్చుతగ్గులు ఎదుర్కొన్న సూచీలు.. చివరకు మిశ్రమంగా ముగిశాయి. అయితే ఆరంభ నష్టాల నుంచి కోలుకోగలిగాయి. కీలక పరిణామాలు లేకపోవడంతో మదుపర్లు ఆచితూచి వ్యవహరించారు. బలహీన అంతర్జాతీయ సంకేతాలు ప్రభావం చూపాయి. పారిశ్రామికోత్పత్తి గణాంకాలు మెరుగ్గా నమోదుకావడం మాత్రం కలిసొచ్చింది. డాలర్‌తో పోలిస్తే రూపాయి 16 పైసలు తగ్గి 69.51 వద్ద ముగిసింది. ఆసియా మార్కెట్లలో హాంగ్ సెంగ్ మినహా అన్నీ స్వల్పంగా రాణించగా, హాంగ్‌సెంగ్, నిక్కీ, కోస్పి డీలాపడ్డాయి. యూరోపియన్ సూచీలు మెరుగ్గా ట్రేడయ్యాయి.

సెన్సెక్స్ ఉదయం 39,679.35 పాయింట్ల వద్ద నష్టాల్లో ప్రారంభమైంది. ఆనంతరం అదే దోరణి కొనసాగించిన సూచీ. ఇంట్రాడేలో 39,461.27 పాయింట్ల వద్ద కనిష్ఠాన్ని తాకింది. అయితే మధ్యాహ్నం తర్వాత కోలుకున్న సూచీ లాభాల్లోకి వచ్చింది. ఒకానొకదశలో 39,800.81 పాయింట్ల వద్ద గరిష్ఠాన్ని తాకిన సెన్సెక్స్.. చివరకు 15.45 పాయింట్ల నష్టంతో 39,741.36 పాయింట్ల వద్ద ముగిసింది. ఇక నిఫ్టీ 7.85 పాయింట్లు పెరిగి 11,914.05 దగ్గర స్థిరపడింది. ఇంట్రాడేలో ఈ సూచీ 11,817.05- 11,931.35 పాయింట్ల మధ్య కదలాడింది.

- రూ.98,000 కోట్ల నిధులు దుర్వినియోగం చేసిందన్న ఆరోపణలతో సుప్రీం కోర్టులో దాఖలైన పిటిషన్‌ను ఉపసంహరించుకోవడంతో ఇండియాబుల్స్ హౌసింగ్ ఫైనాన్స్ షేరు రాణించింది. ఇంట్రాడేలో 12.64 శాతం పెరిగిన షేరు రూ.699.70 వద్ద గరిష్ఠాన్ని తాకింది. చివరకు 11.78 శాతం లాభంతో రూ.694.30 వద్ద ముగిసింది.

సెన్సెక్స్ 30 షేర్లలో 17 నష్టాలు చవిచూశాయి. యెస్ బ్యాంక్ 12.96%, ఇండస్ఇండ్ బ్యాంక్ 4.96%, ఇన్ఫోసిస్ 1.49%, మారుతీ సుజుకీ 1.03%, వేదాంతా 1.03%, టాటా మోటార్స్ 0.95%, హీరో మోటోకార్ప్ 0.92%, ఓఎన్‌జీసీ 0.88% చొప్పున డీలాపడ్డాయి. కోటక్ మహీంద్రా బ్యాంక్ 1.53%, పవర్‌గ్రిడ్ 1.44%, ఎం అండ్ ఎం 1.33%, భారతీ ఎయిర్‌టెల్ 0.96%, బజాజ్ ఫైనాన్స్ 0.93%, యాక్సిస్ బ్యాంక్ 0.90% రాణించిన వాటిలో ఉన్నాయి. రంగాల వారీ సూచీల్లో టెక్, వాహన, ఇంధన, ఆరోగ్య సంరక్షణ 0.57 శాతం వరకు నష్టాలు నమోదు చేశాయి. స్థిరాస్తి, విద్యుత్, ఫైనాన్స్, మన్నికైన వినిమయ వస్తువులు, యుటిలిటీస్ 0.62 శాతం వరకు పెరిగాయి. బీఎస్ఈలో 1625 స్క్రిప్‌లు ప్రతికూలంగా, 920 షేర్లు సానుకూలంగాను ముగిశాయి. 143 షేర్లలో ఎటువంటి మార్పు లేదు.

ఆదాయ వృద్ధి.. ప్చ్

- జనవరి-మార్చిలో 6 త్రైమాసికాల కనిష్ఠం
- భారత కంపెనీలపై ఇక్రా విశ్లేషణ

ముంబయి: భారత కంపెనీల ఆదాయాల వృద్ధి ఆరు త్రైమాసికాల కనిష్ఠానికి పడిపోయిందని ఓ నివేదిక వెల్లడించింది. వినియోగదారు విశ్వాసం సన్నగిల్లడం, కమొడిటీ ధరలు తగ్గడం ఇందుకు ప్రధాన కారణాలుగా పేర్కొంది. 2018-19 ఆర్థిక సంవత్సరం నాలుగో త్రైమాసికంలో భారత కంపెనీల ఆదాయం కేవలం 10 శాతం పెరిగిందని ఇక్రా రూపొందించిన నివేదిక వెల్లడించింది. ఇది ఆరు త్రైమాసికాల కనిష్ఠ స్థాయి. నాలుగో త్రైమాసికంలో వినియోగ ఆధారిత కంపెనీల ఆదాయాల్లో 3.8 శాతం మాత్రమే వృద్ధి ఉందని పేర్కొంది. మూడో త్రైమాసికంలో నమోదైన 27.9 శాతంతో పోలిస్తే ఆదాయ వృద్ధి గణనీయంగా తగ్గడం గమనార్హం. కమొడిటీ ఆధారిత రంగాల వృద్ధి కూడా మూడో త్రైమాసికంలో నమోదైన 51.4 శాతంతో తగ్గి 12.4 శాతానికి పరిమితమైంది. '2018-19 రెండో అర్థభాగం నుంచి ప్రయాణికుల వాహనాలు, ద్విచక్ర వాహనాలు, వినియోగ వస్తువులు, ఎఫ్ఎమ్‌సీజీ లాంటి చాలా వినియోగ ఆధారిత రంగాల ఆదాయాల్లో బలహీనత ప్రస్ఫుటంగా కనిపించింది. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో వినియోగదారు సెంటిమెంటు తగ్గిన విషయం స్పష్టంగా కనిపించిందని ఇక్రా వైస్ ప్రెసిడెంట్ (కార్పొరేట్ రంగ రేటింగ్స్) శంషేర్ దేవాన్ తెలిపారు. కంపెనీల ఎబిటా మార్జిన్ వార్షిక ప్రాతిపదికన 44 బేసిస్ పాయింట్లు, త్రైమాసిక ప్రాతిపదికన 23 బేసిస్ పాయింట్లు మేర తగ్గి 16.6 శాతానికి పరిమితమైందని ఇక్రా తెలిపింది. విమాన, సిమెంటు, ఆహార, వస్త్ర వినియోగ రంగాలు లాంటి కొన్ని రంగాల మార్జిన్లు త్రైమాసిక ప్రాతిపదికన మెరుగయ్యాయని పేర్కొంది. ధరల పెంపు, దిగుమతుల వ్యయాలు తగ్గడం, కమొడిటీ ధరలు తగ్గడం లాంటివి ఇందుకు దోహదం చేశాయని తెలిపింది. బలహీన సెంటిమెంటు కారణంగా వాహన రంగంలో గిరాకీ పరిస్థితులు స్వల్పంగానే ఉండొచ్చని రేటింగ్ ఏజెన్సీ అంచనా వేసింది. గ్రామీణ పరిస్థితుల్లో గిరాకీ నెమ్మదించడం, రుణ లభ్యతకు కఠిన పరిస్థితులు నెలకొనడం కూడా ఇందుకు కారణంగా పేర్కొంది. 2019-20 రెండో అర్థభాగం నుంచి వాహన రంగంలో వృద్ధి పుంజుకోవచ్చని అంచనా వేసింది. వచ్చే ఏడాది ఏప్రిల్ నుంచి బీఎస్-6 నిబంధన అమలుకానున్న నేపథ్యంలో ముందస్తు కొనుగోళ్లు పెరగొచ్చని పేర్కొంది. 2019-20లో సిమెంటు అమ్మకాల్లో 8 శాతం వృద్ధి నమోదయ్యే అవకాశం ఉందని తెలిపింది. దేశీయంగా ఉక్కు రంగ వృద్ధి 7 శాతంగా ఉండొచ్చని పేర్కొంది.

మార్కెట్ కబుర్లు

- ఆస్ట్రేలియాలో కార్మికులే బొగ్గు గని కార్యకలాపాలు ప్రారంభానికి తుది అనుమతి లభించినట్లు **అదానీ** తెలిపింది. సంస్థ భూగర్భనీటి నిర్వహణ ప్రణాళికకు క్వీన్స్‌లాండ్ ప్రభుత్వ వర్గాలు ఆమోదం తెలిపాయి.
- ఎటువంటి రుణ బకాయిలు చెల్లించడంలోనూ తాము విఫలం కాలేదని **జైన్ ఇరిగేషన్** ప్రకటించింది. కార్పొరేట్ ప్రణాళిక ద్వారా రుణ భారాన్ని రూ.2000 కోట్లకు తగ్గించుకుంటామని ఛీమా వ్యక్తం చేసింది.
- తమ బాతాలపై ప్రైవేటర్ హౌస్ అండ్ కో చార్టర్డ్ అకౌంటెంట్స్ లేవనెత్తిన అభ్యంతరాలు పూర్తిగా నిరాధారం, అన్యాయమైనవని అనిల్ అంబానీ నేతృత్వంలోని **రిలయన్స్ కేపిటల్** స్పష్టం చేసింది.
- **జెట్ ఎయిర్‌వేస్** దివాలా ప్రక్రియ విచారణను ఈ నెల 20కు జాతీయ కంపెనీ లా ట్రైబ్యూనల్ (ఎన్‌సీఎల్‌టీ) వాయిదా వేసింది. జెట్ బకాయిలు చెల్లించకపోవడంతో షామన్ వీల్స్, గగ్గర్ ఎంటర్‌ప్రైజెస్‌లు ఎన్‌సీఎల్‌టీని ఆశ్రయించాయి.
- మహారాష్ట్ర ఔరంగాబాద్‌లోని బయోఈక్వివాలెన్స్ కేంద్రాన్ని తనిఖీ చేసిన అనంతరం అమెరికా ఔషధ నియంత్రణ సంస్థ యూఎస్ఎఫ్‌డీఏ ఎటువంటి అభ్యంతరాలు తెలపలేదని **పేర్డ్** వెల్లడించింది.

13న ఫారంగేటు అమ్మకం ధరలు (నెక్)

(100కు రూపాయలలో)

కోడిగుడ్లు			
	హైదరాబాద్	375	వరంగల్	378
	చిల్లర(ఒక గుడ్డు)	4.35	విశాఖపట్నం	405
	బెంగళూరు	405	చెన్నై	440
	14వ తేదీకి		చిత్తూరు	433
	విజయవాడ/గోదావరి	380	నమక్కల్	420

ఎన్ఎస్ఈ

గురువారం ముగింపు, క్రితం ముగింపు, ట్రేడింగ్ పరిమాణం (వరుసగా)

నిఫ్టీ 50

ADANI PORT & 424.95 (424.95) 2925612
ASIAN PAINTS 1429.45 (1425.45) 1572720
AXIS BANK LT 820.15 (813.55) 9056584
BAJAJ AUTO L 2922.65 (2944.50) 224615
BAJAJ FINANC 3544.50 (3505.85) 880318
BAJAJ FINSER 8292.35 (8245.60) 115153
BHARTI AIRTE 363.75 (359.90) 3766622
BHARTI INFRA 271.35 (273.25) 1588110
BPCL 388.80 (381.00) 6913721
BRITANNIA 2984.55 (2996.90) 213532
CIPLA 564.60 (561.60) 1594956
COAL INDIA L 255.60 (257.00) 3433631
DR. REDDYS 2588.25 (2589.70) 368693
EICHER MOTOR 20162.05 (20105.95) 59765
GAIL 308.10 (310.10) 4076787
GRASIM IND 904.60 (888.30) 1516431
HCL TECH 1100.90 (1108.10) 1975925
HDFC 2197.50 (2181.95) 2691171
HDFC BANK 2444.70 (2427.05) 2776987
HERO MOTOCOR 2705.10 (2728.05) 480205
HINDALCO IND 199.65 (199.30) 4654391
HINDUSTAN UN 1845.50 (1847.10) 697830
ICICI BANK 419.60 (418.00) 12164077
INDIABULLS H 694.30 (621.05) 48502247
INDIAN OIL 160.70 (162.55) 7870399
INDUSINDBANK 1488.85 (1569.85) 10175722
INFOSYS LTD 742.65 (753.80) 4808577
ITC 280.60 (279.95) 7198584
JSW STEEL LT 274.35 (271.25) 5646873
KOTAK MAHIND 1504.00 (1483.50) 2303315
LARSEN & TOU 1517.55 (1509.25) 1828211
M&M 641.05 (632.20) 2141936
MARUTI SUZIK 6784.70 (6852.00) 561159
NTPC LTD 134.90 (134.40) 5113806
ONGC 168.95 (170.85) 6678516
POWER GRID C 193.85 (191.15) 6210929
RELIANCE IND 1327.25 (1332.15) 7171189
SBI 346.50 (344.00) 15509948
SUN PHARMA 389.75 (391.40) 4090663
TATA CONSULT 2254.10 (2260.90) 3320916
TATA MOTORS 167.40 (169.05) 15144315
TATA STEEL L 502.55 (505.85) 7224857
TECH MAHINDR 744.10 (747.95) 2385606
TITAN IND 1295.45 (1288.85) 1734153
ULTRATECH 4570.20 (4569.10) 265302
UPL LIMITED 1005.00 (1020.75) 2542549
VEDANTA LIMI 168.45 (170.10) 6506549
WIPRO 298.40 (298.00) 5002281
YES BANK LTD 117.10 (134.75) 197154833
ZEE ENTERTAI 352.60 (342.85) 7058722

నిఫ్టీ నెక్స్ 50

ABB 1508.85 (1506.55) 221283
ACC 1583.15 (1579.05) 482531
AMBUJA CEMEN 220.45 (220.55) 1941299
ASHOK LEYLAN 88.10 (89.25) 14582200
AUROBIND PHA 637.10 (641.55) 1907504
AVENUE SUPER 1305.00 (1310.50) 275410
BAJAJ HOLDIN 3665.95 (3742.80) 16157
BANDHAN BANK 546.55 (554.90) 422970
BANK OFBAROD 121.05 (121.30) 21427393
BHEL 68.70 (68.20) 9467662
BIOCON LTD 257.00 (257.90) 4247264
BOSCH LTD 17012.45 (16901.20) 9519
CADILA HEALT 245.80 (246.20) 1509325
COLGATE PALM 1179.10 (1174.20) 253445
CONTAINER 534.95 (541.40) 382238
DABUR INDIA 409.05 (409.00) 1347458
DIVIS LAB 1546.55 (1534.55) 597842
DLF LIMITED 184.95 (184.55) 8810333
GENERAL INS 215.80 (218.80) 36945
GODREJ CONSU 679.60 (680.95) 613271
HAVELLS INDI 783.50 (781.90) 762234
HDFC AMC LIM 1895.55 (1861.60) 207667
HDFC STAND L 452.00 (440.95) 1796357
HINDUSTAN ZI 239.85 (241.85) 438434
HPCL 309.65 (302.15) 8062043
ICICI LOMBAR 1153.30 (1128.05) 410908
ICICI PRU LI 361.15 (370.80) 1451727
IDEA CELLULR 12.90 (12.85) 32447299
INTERGLOBE A 1676.15 (1650.95) 1966191
L&TFIN HOLD 122.00 (121.80) 6950043
LUPIN 720.80 (726.30) 1483612
MARICO LIMIT 377.05 (375.85) 888567
MCDOWELL 566.20 (575.55) 1138787
MOTHERSON 124.80 (122.35) 16710378
MRF 54770.95 (55709.50) 6714
NHPC LTD 24.60 (24.85) 1779171
NMDC LTD 105.80 (107.50) 11544654
ORACLE FIN S 3267.25 (3313.55) 16570
P&G HYG&HEAL 11041.85 (11099.05) 3450
PAGE INDUSTR 20471.80 (20328.15) 37717
PETRONET LNG 237.20 (239.35) 1597161
PIDILITE IND 1250.90 (1279.85) 866196
PIRAMAL ENTE 2077.15 (2131.20) 565204
SAIL 51.45 (50.35) 34964464
SBI LIFE INS 699.35 (699.95) 437375
SHREE CEMENT 20760.25 (20546.05) 30731
SHRIRAM TRAN 1083.85 (1068.20) 1864074
SIEMENS 1271.00 (1259.85) 197839
THE NEW INDI 154.15 (159.50) 49740
UNITED BREWE 1351.20 (1357.55) 206206

బీఎస్ఈలో రాష్ట్ర కంపెనీలు

ADITYA SPIN 3.80 (3.80) 40
AISHWARYA TE 2.56 (2.69) 775
ALPHAGEO 441.25 (451.45) 373
AMAR RAJA BA 620.50 (625.45) 51975
ANDHRA BANK 24 (24.15) 29524
ANDHRA CEMEN 4.14 (4.19) 5663
ANDHRA PAPER 421.80 (424.90) 504
ANDHRA PETRO 56.65 (56.75) 27238
ANDHRA SUGAR 336.85 (342.05) 1268
ANJANI PORTL 166 (167.15) 769
ASTRA MICROW 91 (90.80) 1934
AUROBINDO PH 636.65 (641.65) 59144
AVANTEL SOFT 257.50 (259.10) 30
AVANTI FEEDS 355.45

ఈనాడు - హైదరాబాద్

నిన్న మొన్నటిదాకా దేశంలో ద్విచక్ర వాహన తయారీ పరిశ్రమకు బీఎస్-6 (భారత్ స్టేజ్-6) కాలుష్య నిబంధనలను అందుకోవటం ఎలా...? అనేదే పెద్ద సమస్య. కానీ ఇప్పుడు మరో కొత్త సవాలు ఎదురు కాబోతోంది. అదే.. ఎలక్ట్రిక్ వాహనాల తయారీపై ప్రభుత్వం దృష్టి సారించడం. ఇంకా బీఎస్-6 ప్రమాణాలు అమల్లోకి రాకముందే ఈ వాహనాలపై ప్రభుత్వం కసరత్తు చేపట్టటం పరిశ్రమ వర్గాలకు మింగుడు పడటం లేదు.

2,11,81,390 — 2018-19లో అమ్ముడుపోయిన ద్విచక్ర వాహనాలు

2,02,00,117 — 2017-18లో ద్విచక్ర వాహన విక్రయాలు

4.86% — ఏడాది క్రితంతో పోలిస్తే 2018-19లో విక్రయాల వృద్ధి

ఎలక్ట్రిక్ షాక్!

- ద్విచక్ర వాహన కంపెనీలకు సరికొత్త సవాలు
- ప్రస్తుతం బీఎస్-6 సన్నాహాల్లో తలమునకలు
- పెట్టుబడుల భారం తడిసిమోపెడు

ప్రపంచవ్యాప్తంగా వాహన కాలుష్యం పెద్ద సమస్యగా మారిన విషయం తెలిసిందే. దీంతో ఆయా దేశాలు వాహనాలకు కఠిన కాలుష్య ప్రమాణాలను అమలు చేస్తున్నాయి. ఈ దిశగా బీఎస్-6 నిబంధనలు తీసుకురావాలని కేంద్ర ప్రభుత్వం 2016లోనే నిర్ణయించింది. వెంటనే సాధ్యం కాదు కాబట్టి అందుకు అవసరమైన సన్నాహాల కోసం 2020 ఏప్రిల్ 1వ తేదీ వరకు గడువిచ్చింది. దీనికి ఇంకా 9 నెలల సమయం మాత్రమే ఉంది. ఇందుకు దేశీయ ద్విచక్ర వాహన కంపెనీలు పూర్తిస్థాయిలో సన్నాహాలు చేస్తున్నాయి. నూతన కాలుష్య నిబంధనలకు అనుగుణంగా ఇంజిన్‌ను తీర్చిదిద్దటం ఎంతో ఖర్చుతో కూడుకున్న వ్యవహారం. అందుకు ఆయా కంపెనీలు పెద్దఎత్తున పెట్టుబడులు పెట్టాల్సి వచ్చింది. అందువల్ల వచ్చే ఏడాది ఏప్రిల్ తర్వాత విక్రయించే స్కూటర్లు, మోటార్ సైకిళ్ల ధర కూడా పెరిగే అవకాశం ఉన్నట్లు పరిశ్రమ వర్గాలు చెబుతున్నాయి. దానివల్ల తొలి దశలో అమ్మకాలు తగ్గవచ్చు. వినియోగదారు ఆచితూచి కొనుగోళ్లు చేస్తారు. ఇది పరిశ్రమ మీద కొంత వ్యతిరేక ప్రభావం చూపుతుందనే అభిప్రాయం ఉంది.

విద్యుత్ వైపు అడుగులు

దేశీయంగా పూర్తిగా ఎలక్ట్రిక్ వాహనాలను మాత్రమే అనుమతించే అంశంపై కేంద్ర ప్రభుత్వం దృష్టి సారించటం అనేది ఆసక్తికరమైన మలుపు. వాస్తవానికి ప్రపంచమంతా ఎలక్ట్రిక్ వాహనాల దిశగా శరవేగంగా దూసుకుపోతుంటే మనదేశం మాత్రం ఇంకా పెట్రోలు, డీజిల్ యుగంలోనే ఉంది. దీన్ని గుర్తించిన కేంద్ర ప్రభుత్వం ఇటీవల కాలంలో ఎలక్ట్రిక్ వాహనాలపై దృష్టి సారించింది. తొలుత 2030 నాటికి దేశంలో పూర్తిగా ఎలక్ట్రిక్ వాహనాల తయారీ మాత్రమే ఉండేవిధంగా చర్యలు తీసుకోవాలని నిర్దేశించుకుంది. కానీ ఆ తర్వాత ఇంకా ముందుగానే... 2026 నాటికే వీటిని తీసుకురావాలని భావిస్తోంది. ఈ విషయంలో 'నీతి ఆయోగ్' కొన్ని అధ్యయన పత్రాలు కూడా తీసుకువచ్చింది. అంతేగాకుండా 150 సీసీ లోపు ఇంజిన్ల ఉపయోగాన్ని నిలిపివేసి ఆ స్థానంలో బ్యాటరీతో పనిచేసే ఎలక్ట్రిక్ ఇంజిన్ల వాడకాన్ని అనుమతించాలని నీతి ఆయోగ్ ప్రతిపాదిస్తోంది. ఈ ప్రతిపాదన కార్యరూపం దాలిస్తే ద్విచక్ర వాహనాలు, మూడు చక్రాల ఆటోలు పూర్తిగా ఎలక్ట్రిక్ వాహనాలుగా మారిపోవల్సిందే. అదే జరిగితే ద్విచక్ర వాహన కంపెనీలకు పెను సవాలే అవుతుంది. ప్రస్తుతం ద్విచక్ర వాహన రంగంలో అగ్రగామిగా ఉన్న కంపెనీలకు ఇబ్బందులు తప్పకపోవచ్చు. దీనికి ప్రధాన కారణం ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహనాల తయారీలో ఎన్నో చిన్న సంస్థలు క్రియాశీలకంగా పనిచేస్తున్నాయి కానీ పెద్ద కంపెనీలు ఆ వైపు అడుగులు వేయలేదు. అందుకే ఆయా కంపెనీల ప్రతినిధులు తమకు సమయం సరిపోదని చెబుతున్నారు. ఓవైపు బీఎస్-6 నిబంధనలకు అనుగుణంగా పెట్టుబడులు పెట్టి సన్నాహాలు చేస్తుంటే, మళ్లీ ఇంతలోనే ఎలక్ట్రిక్ వాహనాల తయారీ వైపు వెళ్లటం ఎలా సాధ్యమనే ప్రశ్న లేవనెత్తుతున్నారు. సంబంధిత అన్ని వర్గాలతో పూర్తి స్థాయిలో సంప్రదింపులు చేపట్టకుండా ఈ విషయంలో ముందుకు వెళ్లరాదని భారత పరిశ్రమల సమాఖ్య (సీఐఐ) ఇప్పటికే అభిప్రాయపడింది. ఈ అంశంపై ఇటీవల నీతి ఆయోగ్ సమక్షంలో నిర్వహించిన సమావేశంలో ద్విచక్ర వాహన తయారీ కంపెనీల ప్రతినిధులు తమ ఆందోళన వ్యక్తం చేశారు కూడా.

చైనా చకచకా...

ఏ పనైనా పెద్దగా ఆలోచించి మదమ తిప్పకుండా ముందుకు వెళ్లాలంటే చైనా తర్వాతే. ఆకాశం నుంచి నేల మీదకు చూస్తే సన్నని గీతలా కనిపించే చైనా గోడను ఎన్నో వందల ఏళ్ల క్రితమే నిర్మించిన ఆ దేశం మౌలిక సదుపాయాలు, ఎలక్ట్రానిక్, సౌర విద్యుత్తు రంగాల్లో విశేషమైన ప్రగతి సాధించింది. అదే జోరులో వాహన రంగాన్ని పెట్రోలు, డీజిల్‌కు బదులు పూర్తిగా ఎలక్ట్రిక్ వైపు మళ్లించింది. ముఖ్యంగా ఎలక్ట్రిక్ వాహనాల్లో ఎంతో సంక్లిష్టమైన బ్యాటరీ తయారీ పరిజ్ఞానంపై ఆ దేశం పట్టు సాధించింది. దీంతో చిన్న వాహనాల నుంచి బస్సులు, ట్రక్కులు వంటి భారీ వాహనాలు సైతం ఆ దేశంలో ఎలక్ట్రిక్ వాహనాలుగా మారిపోయాయి. తద్వారా వాహన కాలుష్యాన్ని ఎంతగానో అదుపులోకి తెచ్చింది.. ఆ స్ఫూర్తితోనైనా మనదేశంలో ఎలక్ట్రిక్ వాహనాలను తీసుకువచ్చే ప్రయత్నాలు ముమ్మరం చేయాలని నిపుణులు, పర్యావరణ వేత్తలు చెబుతున్నారు.

2 కోట్లు — దేశంలో విక్రయమవుతున్న ద్విచక్ర వాహనాలు

ఇవీ సవాళ్లు...

- పూర్తిగా ఎలక్ట్రిక్ వాహనాల వైపు అడుగులు వేసే దిశగా ఎన్నో సవాళ్లు ఉన్నాయి. వీటినే ద్విచక్ర వాహన తయారీ కంపెనీలు ప్రస్తావిస్తున్నాయి.
- తయారీ పరిజ్ఞానం, ముఖ్యంగా బ్యాటరీ టెక్నాలజీపై పెద్దఎత్తున పెట్టుబడులు పెట్టాల్సి వస్తుంది. అందుకు ఎంతో సమయం కావాలని, ఇప్పటికిప్పుడు భారీ పెట్టుబడులు సాధ్యం కాకపోవచ్చని పేర్కొంటున్నాయి.
- ఒకసారి ఛార్జింగ్ చేస్తే, ఆగకుండా ఎక్కువ దూరం ప్రయాణించగలిగే బ్యాటరీలు ఇంకా అందుబాటులోకి రాలేదు. దీన్నొక పరిమితిగా చెబుతున్నారు.
- మనదేశంలో ఛార్జింగ్ సదుపాయాలు లేవు. పూర్తి స్థాయిలో ఛార్జింగ్ స్టేషన్లను ఏర్పాటు చేయటానికి సమయం పడుతుంది.
- ఇప్పటికిప్పుడు అంటే ఎలక్ట్రిక్ ఇంజిన్ విడిభాగాలు, బ్యాటరీలను దిగుమతి చేసుకోవలసి వస్తుంది. వాటిని పూర్తిగా దేశీయంగా తయారు చేసుకోవడానికి ఎంతో సమయం పడుతుంది.

ఎలక్ట్రిక్ లాంబ్రెట్టా...!

1950-60 దశకాల్లో స్కూటర్ల మార్కెట్‌ను శాసించిన బ్రాండ్లలో లాంబ్రెట్టా ఒకటి. పొడవుగా, దర్జాగా ఉండే ఈ ఇటాలియన్ బ్రాండ్ స్కూటర్ అప్పట్లో మన దేశంలో ఎంతోమంది యువతీ, యువకుల మనసును కొల్లగొట్టింది. కానీ ఆ తర్వాత స్కూటర్ల డిజైన్‌లో, ఇంజిన్ టెక్నాలజీలో మార్పులకు తట్టుకోలేక కనుమరుగైంది. అప్పటి నుంచి బజాజ్ ఏకఛత్రాధిపత్యంగా మార్కెట్‌ను ఏలిన విషయం విదితమే. మధ్యలో ఎల్ఎంఎల్ వెస్పా నుంచి కొంత పోటీ వచ్చినప్పటికీ బజాజ్ స్కూటర్‌కు ఎదురే లేని పరిస్థితి. మళ్లీ ఇప్పుడు హోండా, టీవీఎస్, సుజుకీ... తదితర స్కూటర్లకు ఆదరణ లభిస్తోంది. ఈ నేపథ్యంలో మళ్లీ దేశీయ స్కూటర్ల మార్కెట్‌లో అడుగుపెట్టాలని నిర్ణయించుకున్న లాంబ్రెట్టా, అందుకు వినూత్న మార్గాన్ని ఎంచుకుంది. సంప్రదాయ పెట్రోలు స్కూటర్ కాకుండా, పూర్తిగా ఎలక్ట్రిక్ స్కూటర్‌తో రావాలని సన్నాహాలు చేస్తోంది. వచ్చే ఏడాది దిల్లీలో జరిగే ఆటో ఎక్స్‌పోలో లాంబ్రెట్టా ఎలక్ట్రిక్ స్కూటర్‌ను ఆవిష్కరించటానికి సన్నాహాలు చేస్తున్నారు. అదే జరిగితే నాలుగైదు దశాబ్దాల తర్వాత కొత్త రూపం, కొత్త సాంకేతిక పరిజ్ఞానంతో లాంబ్రెట్టా మళ్లీ మనదేశంలో అడుగుపెట్టినట్లు అవుతుంది.

2018-19 లో దేశంలోని ద్విచక్ర వాహన సంస్థల విక్రయాలు

కంపెనీ	వాహనాల సంఖ్య
హీరో మోటోకార్ప్	76,12,775
హోండా మోటార్‌సైకిల్	55,20,617
టీవీఎస్ మోటార్స్	31,36,532
బజాజ్ ఆటో	25,41,320
రాయల్ ఎన్‌ఫీల్డ్	8,05,273
యమహా ఇండియా	8,04,682
సుజుకీ మోటార్‌సైకిల్	6,68,787
పియాజియో	77,775
ఇతర సంస్థలు	13,629

ఫేమ్-2 పథకం

ఎలక్ట్రిక్ వాహనాల వినియోగాన్ని అధికం చేయాలనే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే ఫేమ్-2 (ఫాస్టర్ అడాప్షన్ అప్ మాన్యుఫ్యాక్చర్ ఆఫ్ హైబ్రిడ్ అండ్ ఎలక్ట్రిక్ వెహికల్స్) పథకాన్ని ప్రకటించింది. ఇందులో భాగంగా ఛార్జింగ్ సదుపాయాలు నెలకొల్పటానికి రూ. 10,000 కోట్లు ప్రతిపాదించారు. అంతేగాకుండా ఎలక్ట్రిక్ వాహన తయారీదార్లకు సబ్సిడీలు, రాయితీలు ఉన్నాయి. ఇప్పటికే ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహనాల తయారీలో నిమగ్నమై ఉన్న సంస్థలకు ఈ పథకం ఊతంగా నిలుస్తుందని, ఇతర సంస్థలు సైతం ఈ విభాగంలో అడుగుపెట్టటానికి ముందుకు వస్తాయని ప్రభుత్వం భావిస్తోంది.

ఫిక్స్‌డ్ డిపాజిట్ల వడ్డీపై పన్ను మినహాయించాలి

ఆర్థిక మంత్రిని కోరిన ఏఐబీఈఏ

దిల్లీ: ఫిక్స్‌డ్ డిపాజిట్ల వచ్చే వడ్డీని ఆదాయపు పన్ను నుంచి మినహాయింపు ఇవ్వాలని నిర్మలా సీతారామన్‌ను అఖిల భారత బ్యాంక్ ఉద్యోగుల సంఘం (ఏఐబీఈఏ) కోరింది. బ్యాంకింగ్ రంగం నుంచి సలహాలు, ప్రతిపాదనలను ఏఐబీఈఏ జనరల్ సెక్రటరీ సీహెచ్ వెంకటాచలం లేఖలో పంపించారు. అందరికీ బ్యాంకింగ్ హక్కుగా మారాలని, సేవింగ్స్ బ్యాంక్ డిపాజిట్లపై వడ్డీ రేటును కనీసం 2 బేసిస్ పాయింట్లు పెంచాలని కోరారు. వ్యవసాయ రుణాలను ఏడాదికి 2 శాతం చొప్పున బ్యాంకులు పెంచుకుంటూ పోవాలని వెంకటాచలం అన్నారు. వెనుకబడిన వర్గాలకు వచ్చే విద్యా రుణాలపై వడ్డీ మినహాయింపు పొడిగించాలని తెలిపారు. ప్రైవేటు బ్యాంకులను ప్రభుత్వ రంగం కిందకు తీసుకురావాలని వెల్లడించారు. ప్రభుత్వ రంగ బ్యాంకుల్లో ప్రభుత్వం 100 శాతం ఈక్విటీని ఉంచుకోవాలని, ఎటువంటి పెట్టుబడుల ఉపసంహరణ చేయకూడదని కోరారు. ఉద్దేశపూర్వకంగా బ్యాంకు రుణాలను ఎగవేస్తే.. క్రిమినల్ చర్యలు చేపట్టాలని సూచించారు. మరిన్ని రుణ రికవరీ ట్రైబ్యూనళ్లు, ఫాస్ట్ ట్రాక్ కోర్టులు ఏర్పాటు చేయాలని కోరారు. ఉద్యోగుల ఆదాయపు పన్ను పరిమితిని రూ.7.5 లక్షలకు పెంచాలని అన్నారు.

ముందస్తు బడ్జెట్ చర్చలు

ఎన్‌బీఎఫ్‌సీలకోసం ప్రత్యేక విభాగం ఏర్పాటు చేయాలి

ఆర్థిక రంగం, స్టాక్ మార్కెట్ ప్రతినిధులతో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ మూడో దపా ముందస్తు బడ్జెట్ చర్చలు జరిపారు. స్టాక్ మార్కెట్లు, ఆర్థిక రంగం, బ్యాంకింగేతర ఆర్థిక సంస్థలు (ఎన్‌బీఎఫ్‌సీలు), ప్రత్యామ్నాయ పెట్టుబడి నిధులు (ఏఐఎఫ్‌లు)కు సంబంధించిన సమస్యలను సమావేశంలో చర్చించారు. సమావేశంలో ఆర్థిక శాఖ సహాయ మంత్రి అనురాగ్ ఠాకూర్, ఆర్థిక కార్యదర్శి సుభాష్ గార్గ్, వ్యయాల కార్యదర్శి గిరిష్ చంద్ర ముర్ము, రెవెన్యూ కార్యదర్శి అజయ్ నారాయణ పాండే, పలువురు అధికారులు పాల్గొన్నారు. ఆర్‌బీఐ డిప్యూటీ గవర్నర్ ఎన్ఎస్ విశ్వనాథన్, ఎస్‌బీఐ ఛైర్మన్ రజనీశ్ కుమార్, పీఎన్‌బీ, ఇండియన్ బ్యాంక్స్ అసోసియేషన్ ఛైర్మన్ సునీల్ మెహతా, ఎల్ఐసీ ఎండీ సుశీల్ కుమార్‌లు ఆర్థిక రంగం తరపున పాల్గొన్న వారిలో ఉన్నారు.

ఈ సందర్భంగా పరిశ్రమ ప్రతినిధులు అందించిన పలు సలహాలు, సూచనలు ఇలా..

- ప్రాంతీయ గ్రామీణ బ్యాంకుల్లో మూలధనం చొప్పించాలి.
- ఎన్‌బీఎఫ్‌సీ రంగంలో ఫైనాన్షియల్ సెక్టర్ డెవలప్‌మెంట్ కౌన్సిల్ క్రియాశీల పాత్ర పోషించాలి.
- ఎన్‌బీఎఫ్‌సీ రంగంలో నగదు లభ్యతకు ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేయాలి. ప్రభుత్వ చిన్న పొదుపు పథకాలపై ఇచ్చే వడ్డీ రేట్లపై ఎప్పటికప్పుడు సమీక్ష చేయాలి.
- ప్రత్యేక కమిటీ ద్వారా బ్యాంకుల మొండి బకాయిల కేటాయింపులపై సమీక్షించాలి. ఆర్థిక అక్షరాస్యత కార్యక్రమాలు ప్రోత్సాహించడంతో పాటు నిధులు కేటాయించాలి. వ్యవసాయ మార్కెటింగ్‌కు ప్రోత్సాహకాలు ఇవ్వాలి.
- ఎంఎస్ఎంఈ రంగంలో వాణిజ్య లైసెన్సు ఆన్‌లైన్‌లో తీసుకునే సదుపాయం కల్పించాలి. దివాలా చట్టం వల్ల ఎదురవుతున్న నగదు లభ్యత ఇబ్బందులను తగ్గించాలి.
- స్టాక్ మార్కెట్‌లో సెక్యూరిటీ లావాదేవీ పన్ను (ఎస్‌టీటీ) వంటి పన్నులను హేతుబద్ధీకరించాలి. ప్రత్యేక బాండు ఎక్స్ఛేంజీని ఏర్పాటు చేయాలి. ఇన్విస్టర్లలో పెట్టుబడి పెట్టేందుకు బ్యాంకులను అనుమతించాలి.
- జీఎస్‌టీ విధానాన్ని సరళీకరించాలి. పన్ను రేట్లను హేతుబద్ధీకరించాలి.

బీమాలో ఎఫ్‌డీఐ పరిమితిని పెంచాలి: ఫిక్కీ

బీమా రంగంలో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడి (ఎఫ్‌డీఐ) పరిమితిని 49 శాతం నుంచి 74 శాతానికి పెంచాలని పరిశ్రమ సంఘం ఫిక్కీ ప్రభుత్వాన్ని కోరింది. ఆహార రిటైల్‌లో 100 శాతం ఎఫ్‌డీఐ మాదిరిగానే, మల్టీ బ్రాండ్ రిటైల్ ఉత్పత్తులను పూర్తిగా భారత్‌లోనే తయారు చేయాలని సూచించింది. రీఇన్సూరెన్స్ రంగంలో ఎఫ్‌డీఐలను 49 శాతానికి పరిమితం చేయొచ్చని తెలిపింది.

దిల్లీలో ముందస్తు బడ్జెట్ చర్చల సమావేశంలో పాల్గొన్న ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, ఆర్థిక శాఖ సహాయ మంత్రి అనురాగ్ ఠాకుర్, అధికారులు

గుండెజబ్బులను ముందే గుర్తిస్తాం..!

- అబాట్‌తో జట్టుకట్టిన అపోలో
- కార్డియాక్ రిజిస్ట్రీకి సన్నాహాలు

ఈనాడు, హైదరాబాద్: బహుళ జాతి ఔషధ సంస్థ అబాట్‌తో కలిసి హృద్రోగ సమాచార పట్టిక (కార్డియాక్ రిజిస్ట్రీ)ను నిర్వహించేందుకు అపోలో హాస్పిటల్స్ సన్నాహాలు చేస్తోంది. ఇటువంటి ప్రయత్నం జరగటం దేశంలో ఇదే మొదటి సారి. మనదేశంలో హృద్రోగ బాధితుల సంఖ్య ఎంతో అధికంగా ఉంది. 25 ఏళ్ల నుంచి 69 ఏళ్ల మధ్య వయస్కుల్లో ఏటా 25 శాతం మంది పలు రకాల గుండె జబ్బులతో ప్రాణాలు కోల్పోతున్నారు. ఐరోపా దేశస్థులతో పోలిస్తే మనదేశంలో దాదాపు పదేళ్ల ముందుగానే ఈ వ్యాధులు ప్రజలను కబళిస్తున్నాయి. అందువల్ల గుండె జబ్బుల బారిన పడకుండా ముందు జాగ్రత్తలు తీసుకుండుకు అవసరమైన చర్యల్లో భాగంగా అబాట్, అపోలో హాస్పిటల్స్ చేతులు కలిపాయి. దీని ప్రకారం అపోలో హాస్పిటల్స్‌కు చికిత్స నిమిత్తం వచ్చే గుండె జబ్బు బాధితుల సమాచారాన్ని క్రోడీకరిస్తారు. అంతేగాక అబాట్‌కు చెందిన అత్యంత సున్నితమైన ట్రోపోనిన్-1 రక్త పరీక్ష నిర్వహించి రక్తంలో ట్రోపోనిన్ నిల్వలను లెక్కిస్తారు.

ఈ సమాచారాన్ని పరిశోధకులు విశ్లేషించి అసలు భారతీయుల్లో గుండె జబ్బులు అధికంగా రావటానికి కారణాలు ఏమిటో కనిపెట్టేందుకు ప్రయత్నిస్తారు. అంతేగాకుండా ఏ తరహా గుండెజబ్బులు అధికంగా వస్తున్నాయి..., వాటిని నివారించటానికి ఎటువంటి చర్యలు తీసుకోవాలి, చికిత్స విధానాలు ఏమిటి? అనే అధ్యయనం కూడా జరుగుతుంది.

'అమెరికన్ కార్డియాక్ అసోసియేషన్ ఎన్నో ఏళ్లుగా యూఎస్‌లో ఇటువంటి రిజిస్ట్రీని నిర్వహిస్తోంది. దీనివల్ల అక్కడ రోగులకు మెరుగైన చికిత్స అందేవిధంగా ఆస్పత్రులు, వైద్యులు జాగ్రత్త వహించే అవకాశం వచ్చింది. మనదేశంలో కూడా ఇటువంటి సానుకూలత ఏర్పడుతుందని అపోలో హాస్పిటల్స్ వర్గాలు పేర్కొంటున్నాయి. వ్యాధులను అదుపు చేయటంలో తగిన సమాచార సేకరణ తొలి అడుగు అని, హృద్రోగ బాధితుల సమాచారాన్ని సేకరించటం ద్వారా ఎన్నో విలువైన ప్రాణాలను కాపాడటానికి తమ ప్రయత్నం దోహదపడుతుందని అపోలో హాస్పిటల్స్ జాయింట్ ఎండీ సంగీతా రెడ్డి పేర్కొన్నారు.

అపోలో హాస్పిటల్స్‌కు హైదరాబాద్‌తో పాటు బెంగళూరు, ముంబయి, దిల్లీ, చెన్నై, కోల్‌కతా నగరాల్లో ఆస్పత్రులు ఉన్నాయి. 'కార్డియాక్ రిజిస్ట్రీ' సన్నాహాక చర్యల్లో భాగంగా గత కొంతకాలంగా పైలెట్ ప్రాదిపదికన ఈ ఆస్పత్రుల్లో పని చేసే నిబ్బందిపై వైద్య పరీక్షలు నిర్వహించి ఆ సమాచారాన్ని భద్రపరిచారు. ఇందులో 80 శాతం మంది 45 ఏళ్ల వయస్సు లోపు ఉన్న వారే. వారిలో కొంతమందికి గుండె జబ్బుల ముప్పు ఉన్న విషయం బయటపడింది. అబాట్‌కు చెందిన ట్రోపోనిన్ రక్త పరీక్షను సాధారణంగా 'హెల్త్ ఎమెర్జెన్సీ' ఉన్నప్పుడు మాత్రమే నిర్వహిస్తున్నారు. దీన్ని విష్వవాత్మకమైన సాంకేతిక పరిజ్ఞానంగా అబాట్‌కు చెందిన డయాగ్నోస్టిక్ సేవల విభాగం సీనియర్ మెడికల్ డైరెక్టర్ అజిమ్ బెషిరి పేర్కొన్నారు.

కొత్త ఉత్పత్తులను భారత్‌లో అభివృద్ధి చేస్తాం

- వాటిని అంతర్జాతీయ స్థాయికి తీసుకెళతాం
- జీ పేనే అందుకు ఉదాహరణ
- దేశ మార్కెట్ పరిమాణమే అందుకు కారణం
- గూగుల్ సీఈఓ సుందర్ పిచాయ్

వాషింగ్టన్: భారత మార్కెట్ పరిమాణం కారణంగా.. దేశంలో గూగుల్ కొత్త ఉత్పత్తులను అభివృద్ధి చేయడానికి వీలు కలుగుతోంద ఆ సంస్థ సీఈఓ, భారత సంతతి వ్యక్తి అయిన సుందర్ పిచాయ్ పేర్కొన్నారు. అలా తయారు చేసిన ఉత్పత్తులను అంతర్జాతీయ స్థాయికి తీసుకెళతామని యూఎస్ ఇండియా బిజినెస్ కౌన్సిల్(యూఎస్ఐబీసీ) నిర్వహించిన ఇండియా ఐడియాస్ సమ్మిట్‌లో పేర్కొన్నారు. ఆయన ఇక్కడ గ్లోబల్ లీడర్‌షిప్ అవార్డును అందుకున్నారు. అనంతరం ఆయన వివిధ అంశాలపై ఏమన్నారంటే..

గోప్యతపై..: గోప్యతకు మద్దతునిచ్చే వ్యవస్థల ప్రామాణీకరణ విషయంలో భారత్, అమెరికాలు ముందుండి నడుస్తాయి. తద్వారా గోప్యతకు భద్రత కల్పించడంతో పాటు డిజిటల్ ట్రేడింగ్ స్వేచ్ఛగా జరిగేలా చేస్తాయి. భారత్‌లో ఎప్పటి నుంచో గూగుల్ ఉంది. ఇపుడు భారత తయారీదార్లే మా ఉత్పత్తులను 'మేడ్ ఇన్ ఇండియా' ముద్రతో తయారు చేయవచ్చు. సాంకేతిక పరిజ్ఞానాన్ని అభివృద్ధి చేయడంలో భారత ప్రభుత్వం గొప్ప కృషి చేస్తోంది. తద్వారా పాలన, సామాజిక ఆర్థిక పరిస్థితులనూ మెరుగుపరచుకోవచ్చు. అందులో మేం భాగమైనందుకు గర్వంగా ఉంది.

ఫోన్ల తయారీపై..: ప్రతీ ఏడాది ఫోన్లను చౌకగా తయారు చేసే విషయంపై చాలా జాగ్రత్తలు తీసుకుంటున్నాం. దీని వల్ల ఎక్కువ మంది కొనుగోలు చేయడానికి, చేరువ కావడానికి వీలుంటుంది. 2004లో భారత్‌లో మహా అయితే ఇద్దరు స్థానిక తయారీదార్లుండేవారు. ఇపుడు ఆ సంఖ్య 200కు పైగా చేరింది. మా ఉత్పత్తులు సాధారణంగా వ్యవస్థాపక పాత్రను పోషిస్తున్నాయి. అయితే ఇపుడు భారత మార్కెట్ పరిమాణం.. మమ్మల్ని అక్కడ ఉత్పత్తులను అభివృద్ధి చేసి.. అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లేలా చేస్తోంది. గత మూడు నాలుగేళ్లుగా ఇదో ఆసక్తికర ధోరణిగా మారింది.

'జీ పే'పై..: భారత్ ఇపుడు డిజిటల్ చెల్లింపుల దిశగా పయనిస్తున్నందున మా చెల్లింపుల ఉత్పత్తి(జీ పే)కి భారత్ అత్యుత్తమ మార్కెట్ అని భావించాం. అక్కడ ప్రారంభించాం. విజయం సాధించాం. ఇపుడు ఆ చెల్లింపుల ఉత్పత్తిని అంతర్జాతీయ మార్కెట్‌కు పరిచయం చేస్తున్నాం. భారత్‌ను ఒక అవకాశంగానే కాకుండా.. అక్కడ ఉత్పత్తులను తయారు చేసి.. ప్రపంచానికి పరిచయం చేయాలని భావిస్తున్నాం. ఇదో అద్భుతమైన సమయం. (ప్రతీ భారతీయుడిని చేరుకోవడం కోసం గతేడాది గూగుల్ మూడు లక్ష్యాలను ప్రకటించిన సంగతి తెలిసిందే.)

ఇదైనా జరిగేనా?

ప్రపంచకప్‌లో ఈనాడు

ఇంగ్లాండ్ × వెస్టిండీస్

వేదిక: సౌథాంప్టన్

మధ్యాహ్నం 3 నుంచి స్టార్‌స్పోర్ట్స్‌లో

చాంపియన్

భారత్ × జపాన్

హాకీ సెమీఫైనల్ నేడు

ఎఫ్ఐహెచ్ సిరీస్ ఫైనల్స్ టోర్నీ

సాయంత్రం 5 నుంచి స్టార్‌స్పోర్ట్స్‌లో

వరుణుడే విజేత

భారత్-న్యూజిలాండ్ మ్యాచ్ కూడా వర్షార్పణం



అత్యుత్తమంగా ఆడతాం

పాకిస్థాన్‌తో పోరు తమ ఆటగాళ్లలో అత్యుత్తమ ఆటను వెలికితీస్తుందని టీమ్ ఇండియా కెప్టెన్ విరాట్ కోహ్లి అన్నాడు. న్యూజిలాండ్‌తో గురువారం జరగాల్సిన మ్యాచ్ ఒక్క బంతి కూడా పడకుండానే రద్దయిన తర్వాత కోహ్లి మాట్లాడాడు. "పాకిస్థాన్‌తో మ్యాచ్ అంటే చాలా పోటాపోటీగా సాగుతుంది. చాలా ఏళ్లుగా ఇది జరుగుతోంది. ఆ జట్టుతో పోరు మా అందరిలో అత్యుత్తమ ఆటను వెలికితీస్తుంది" అని కోహ్లి అన్నాడు.

అలాగేనా కప్పేది?

ప్రపంచంలోనే అత్యుత్తమ క్రికెట్ మైదానాలున్న దేశాల్లో ఇంగ్లాండ్ ఒకటి. అక్కడ ఇప్పుడు ప్రతిష్టాత్మక ప్రపంచకప్ జరుగుతోంది. కానీ వరుణుడు ముంచెత్తుతున్న సమయాల్లో మైదానాల్ని కవర్లతో కప్పలేకపోవడం తీవ్ర విమర్శలకు దారి తీస్తోంది. భారత్-న్యూజిలాండ్ మ్యాచ్‌కు వేదికైన నాటింగ్‌హామ్ మైదానంలో వర్షం పడుతున్నపుడు కేవలం పిచ్.. పక్కన కొంత భాగాన్ని మాత్రమే కప్పి ఉంచారు. వర్షం వెలిసినా బౌండరీల్లో చిత్తడిగా ఉండటంతో అసలు మ్యాచ్ నిర్వహణ సాధ్యం కాలేదు.

ఈనాడు క్రీడావిభాగం

వర్షం పడ్డ వెంటనే మ్యాచ్ నిర్వహించే అవకాశం ఉంటే.. వాన తగ్గగానే ఆటగాళ్లు మైదానంలోకి అడుగుపెడితే ఎంత బాగుంటుంది కదా? అలా జరగాలంటే ఒక మార్గం ఉంది. మైదానం మొత్తం కవర్లతో కప్పేయడమే. మొదట శ్రీలంక క్రికెట్ బోర్డు ఈ మార్గాన్ని అన్వేషిస్తే.. భారత్‌లోనూ కొన్ని మైదానాల్లో అమలుపరిచారు. పిచ్‌పై ముందు రబ్బర్‌తో చేసిన టార్పాలిన్‌ను కప్పి దానిపై మరో రెండు కవర్లు వేస్తారు. వర్షం మొదలైన నిమిషం లోపే ఈ పనిని పూర్తి చేస్తారు. అనంతరం వంద మందికి పైగా సిబ్బంది బృందాలుగా విడిపోయి పది నిమిషాల్లోపే మైదానం మొత్తాన్ని కవర్లతో నింపేస్తారు. దాంతో కుండపోత వర్షం పడ్డా ఎలాంటి ఇబ్బంది లేకుండా... వాన తగ్గిన తర్వాత కొద్దిసేపటికే మ్యాచ్ మొదలౌతుంది.

అందుకే అలా: మైదానాన్ని మొత్తం కవర్లతో కప్పేయాలన్న శ్రీలంక బోర్డు ఆలోచన వెనక ఓ బలమైన కారణం ఉంది. చుట్టూ నీరు ఉండడంతో వేసవి కాలంలో ఆ దేశంలో సిరీస్‌ల నిర్వహణకు వాతావరణం అనుకూలంగా ఉండదు. ఆ సమయంలో మిగతా జట్లు అక్కడ పర్యటించేందుకు ఆసక్తి చూపవు. అధిక వర్షాలు కురిసే జూన్ నుంచి సెప్టెంబర్ మధ్యలోనే ఆ దేశంలో ఎక్కువగా సిరీస్‌లు జరుగుతాయి. అప్పుడు మ్యాచ్‌లకు వరుణుడు అడ్డంగిగా మారే అవకాశాలు ఎక్కువ. వర్షం అంతరాయం కలగకుండా ఒక్క సిరీస్ కూడా సాఫీగా సాగిన దాఖలాలు లేవు. వర్షం పడ్డా కూడా మ్యాచ్‌లు నిర్వహించేందుకు వీలుగా ఆ దేశ క్రికెట్ బోర్డు.. మైదానాన్ని కవర్లతో కప్పే ఆలోచనకు రూపం పోసింది. గత నాలుగేళ్లలో అక్కడ జరిగిన 73 వన్డేల్లో కేవలం రెండు మ్యాచ్‌లు మాత్రమే ఫలితం తేలకుండా ముగిశాయి. 2014 తర్వాత ఒక్క టెస్టు కూడా వర్షం కారణంగా డ్రాగా ముగియలేదు. మైదానాన్ని పూర్తిగా కవర్లతో కప్పడం వల్ల వర్షం ఆగిన వెంటనే కవర్లను తీసేసి అరగంటలో మైదానాన్ని ఆటకు అనువుగా మార్చొచ్చు. కానీ ఇంగ్లాండ్‌లో కవర్లతో మైదానాల్ని పూర్తిగా కప్పకపోవడంతో వర్షం ఆగిన కొన్ని గంటలకు కూడా మ్యాచ్ మొదలు పెట్టలేని పరిస్థితి నెలకొంటోంది. గురువారం సైతం వర్షం ఆగినప్పటికీ మైదానాన్ని త్వరగా సిద్ధం చేసే వీలు లేకపోవడంతో మ్యాచ్ రద్దు చేయక తప్పలేదు.

పాక్‌తో మ్యాచ్ అయినా..

న్యూజిలాండ్‌తో మ్యాచ్ రద్దవడంతో ఇక అందరి దృష్టి ఆదివారం పాకిస్థాన్‌తో భారత్ పోరు మీదికి మళ్లింది. కివీస్‌తో మ్యాచ్ రద్దయినా మరీ ఎక్కువ బాధేమీ ఉండదు కానీ.. చిరకాల ప్రత్యర్థుల పోరులో ఇలా జరిగితే మాత్రం భారత్, పాక్ అభిమానులే కాదు.. ప్రపంచవ్యాప్తంగా క్రికెట ప్రేమికులు తీవ్ర నిరాశకు గురవుతారు. ఈ మ్యాచ్‌పై అంచనాలు ఏ స్థాయిలో ఉంటాయో ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. ఇతే ఈ మ్యాచ్‌కు వేదికైన మాంచెస్టర్‌లో ఆదివారం నాటికి వర్ష భయం లేదని అంటున్నారు. మ్యాచ్ సజావుగానే సాగొచ్చని అంచనా. అయితే ఆ రోజుకు పరిస్థితి ఎలా ఉంటుందో?

ఒక మ్యాచ్ రద్దయితే మామూలే అనుకున్నాం. రెండో మ్యాచ్ రద్దయితే.. ఇంగ్లాండ్ కదా అని సర్దుకున్నాం. కానీ మూడోది పోయింది. దానికే గగ్గోలు పెడుతుంటే.. ఇప్పుడు నాలుగో మ్యాచ్ వర్షార్పణం అయిపోయింది. ఒక ప్రపంచకప్‌లో వర్షం వల్ల గరిష్టంగా రద్దయిన మ్యాచ్‌లు రెండు. అలాంటిది ఈసారి టోర్నీలో మూడో వంతు పూర్తయ్యేసరికే నాలుగు మ్యాచ్‌లు వరుణుడి ఖాతాలో చేరిపోయాయి. ఇప్పటికే ఐదు జట్లు వర్షం వల్ల దెబ్బ తినగా.. తాజాగా ఆ జాబితాలోకి భారత్, న్యూజిలాండ్ చేరాయి. గురువారం ఈ రెండు జట్ల మధ్య మ్యాచ్ కోసం ఎంతో ఆసక్తిగా చూసిన అభిమానులకు వరుణుడు నిరాశనే మిగిల్చాడు. నాటింగ్‌హామ్ మైదానాన్ని వరుణుడు ముంచెత్తడంతో టాస్ కూడా పడకుండానే ఈ మ్యాచ్ రద్దయిపోయింది.

- టాస్ పడకుండానే మ్యాచ్ ఖతం
- ప్రపంచకప్‌లో రద్దయిన మ్యాచ్‌లు నాలుగు

క్రికెట్ అభిమానుల గగ్గోలు

నాటింగ్‌హామ్

ఓ పెనింగ్‌లో కేఎల్ రాహుల్ ఎలా ఆడతాడు? నాలుగో స్థానంలో ఎవరిని ఎంచుకుంటారు? మళ్లీ ఇద్దరు స్పిన్నర్లనే ఆడిస్తారా.. ఒకరిని తగ్గించుకుని షమిని ఆడిస్తారా? పేస్ పిచ్‌పై బుమ్రా, బౌల్ట్‌ల్లో ఎవరు పైచేయి సాధిస్తారు? విలియమ్సన్‌కు కళ్లెం వేసేదెవరు? కోహ్లి ఈ మ్యాచ్‌లో అయినా సెంచరీ కొడతాడా? రెండు జట్లలో తొలి ఓటమి చూసేది ఏది? ఇలా న్యూజిలాండ్‌తో భారత్ మ్యాచ్‌కు ముందు ఎన్నెన్నో విశ్లేషణలు.. ఎంతో చర్చ! కానీ తీరా ఆట మొదలవ్వాల్సిన సమయానికి మైదానంలో ఏమీ లేదు.. వరుణుడి ప్రతాపం తప్ప. మ్యాచ్‌కు వర్షం ముప్పు ఉంటుందన్న అంచనాలు వలించాయి. ఒక్క బంతీ వేయకుండా, కనీసం టాస్ కూడా పడకుండానే ఈ మ్యాచ్ రద్దయిపోయింది. వర్షం ఆగిన తర్వాత కూడా మైదానం ఆటకు సిద్ధంగా లేకపోవడంతో అంపైర్లు మ్యాచ్‌ను రద్దు చేస్తున్నట్లు ప్రకటించారు. దీంతో ఇరు జట్లకూ ఒక్కో పాయింట్ కేటాయించారు. న్యూజిలాండ్ ఇప్పటికే ఆడిన మూడు మ్యాచ్‌ల్లోనూ నెగ్గగా.. భారత్ ఆడిన రెండు మ్యాచ్‌ల్లోనూ గెలిచి, ఈ మ్యాచ్‌కు వచ్చింది. దీని కంటే ముందు పాకిస్థాన్-శ్రీలంక, దక్షిణాఫ్రికా-వెస్టిండీస్, శ్రీలంక-బంగ్లాదేశ్ మ్యాచ్‌లు వర్షం వల్ల రద్దయిన సంగతి తెలిసిందే.

వానదేవుడా.. మహారాష్ట్రకు పో!

నాటింగ్‌హామ్ మైదానంలో వరుణుడి ప్రతాపంతో మ్యాచ్‌కు అవకాశమే లేకపోవడంతో టీమ్‌ఇండియా ఆటగాళ్లు స్టేడియంలో సరదాగా గడిపారు. మధ్యలో మిడిలార్డర్ బ్యాట్స్‌మన్ కేదార్ జాదవ్ ఒక సరదా వీడియో తీసి సామాజిక మాధ్యమంలో పెట్టాడు. అతను మేమాల వైపు చూస్తూ.. వర్షం ఇక్కడి నుంచి మహారాష్ట్రకు వెళ్లాలని కోరాడు. జాదవ్ సొంత రాష్ట్రమైన మహారాష్ట్రలో సాధారణంగా వర్షపాతం చాలా తక్కువ. ఇప్పుడు అక్కడి జనాలు ఎండలతో అల్లాడిపోతుండటంతో నాటింగ్‌హామ్ నుంచి వరుణుడిని తన ప్రాంతానికి వెళ్లాలని జాదవ్ కోరాడు.

- ప్రస్తుత టోర్నీకి ముందు వరకు ప్రపంచకప్‌లో 402 మ్యాచ్‌లు జరిగితే.. అందులో టాస్ పడకుండా రద్దయిన మ్యాచ్‌లు రెండు మాత్రమే. కానీ ఈ టోర్నీలో ఇప్పటిదాకా గురువారానికి 18 మ్యాచ్‌లు పూర్తి కాగా.. అందులో మూడు టాస్ పడకుండానే రద్దయిపోయాయి. మరో మ్యాచ్ ఆట ఆరంభమైన కాసేపటికి ఆగిపోయింది.
- ఈ ప్రపంచకప్‌లో పోటీ పడుతున్న 10 జట్లలో ఏడు వరుణుడి దెబ్బను ఎదుర్కొన్నాయి. శ్రీలంక వర్షం వల్ల రెండు మ్యాచ్‌లు కోల్పోయింది. ఆతిథ్య ఇంగ్లాండ్‌తో పాటు ఆస్ట్రేలియా, ఆఫ్గానిస్థాన్‌లు ఇంకా వర్షం ప్రభావాన్ని ఎదుర్కోలేదు.

పాయింట్ల పట్టిక

జట్టు	మ్యా	గె	ఓ	టై/ర	పా	నె.రేట్
న్యూజిలాండ్	4	3	0	1	7	+2.163
ఆస్ట్రేలియా	4	3	1	0	6	+0.570
భారత్	3	2	0	1	5	+0.539
ఇంగ్లాండ్	3	2	1	0	4	+1.307
శ్రీలంక	4	1	1	2	4	−1.517
వెస్టిండీస్	3	1	1	1	3	+2.054
బంగ్లాదేశ్	4	1	2	1	3	−0.714
పాకిస్థాన్	4	1	2	1	3	−1.796
దక్షిణాఫ్రికా	4	0	3	1	1	−0.952
అఫ్గానిస్థాన్	3	0	3	0	0	−1.493

మ్యా: మ్యాచ్‌లు, గె: గెలిచినవి, పా: పాయింట్లు, నె: నెట్ రన్‌రేట్

వరుణుడిదే అగ్రస్థానం!

విజయాల పరంగా పతకాల పట్టిక స్పష్టిస్తే నాలుగు మ్యాచ్‌లతో వరుణుడే అగ్రస్థానంలో నిలుస్తాడు.

సామాజిక మాధ్యమాల్లో గోల గోల

ప్రస్తుత టోర్నీకి ముందు ఒక ప్రపంచకప్‌లో వర్షం వల్ల రద్దయిన గరిష్ట మ్యాచ్‌ల సంఖ్య 2. అయితే ఈ ప్రపంచకప్ సగం అయినా పూర్తి కాకముందే 4 మ్యాచ్‌లు రద్దయిపోయాయి. అందులోనూ నాలుగు రోజుల వ్యవధిలో మూడు మ్యాచ్‌లు రద్దవడం అంటే క్రికెట్ అభిమానులకు ఎంత ఆసహనం కలుగుతుందో చెప్పేదేముంది? దీంతో సామాజిక మాధ్యమాల్లో అభిమానులు ఐసీసీపై దుమ్మెత్తి పోస్తున్నారు. అసలు ఇంగ్లాండ్‌లో ప్రపంచకప్ ఎందుకు పెట్టారని కొందరంటే.. షెడ్యూల్ రూపొందించేటపుడు వాతావరణ పరిస్థితుల్ని దృష్టిలో ఉంచుకోలేదా అని ఇంకొందరు ప్రశ్నిస్తున్నారు. వాస్తవానికి ఇంగ్లాండ్‌లో ఇప్పుడు వేసవి కాలమే అన్న సంగతి తెలిసిందే. అయినా కూడా అకాల వర్షాలు అయితే సెమీస్, ఫైనల్‌లకు మాత్రమే కాకుండా లీగ్ మ్యాచ్‌లకూ రిజర్వ్ డే ఉండాల్సిందన్న అభిప్రాయాలు బలంగా వినిపిస్తున్నాయి. మరోవైపు మ్యాచ్‌లు వరుసగా రద్దవుతున్న నేపథ్యంలో సామాజిక మాధ్యమాల్లో కామెడీ మీమ్స్ బోలెడన్ని దర్శనమిస్తున్నాయి. ఐసీసీ ప్రపంచకప్ లోగోను మార్చేసినట్టు పేర్కొంటూ కప్పు మీద గొడుగు, దాని మీద వర్షపు జల్లులు పడుతున్నట్టుగా ఉన్న ఓ చిత్రం విస్తృతంగా కనిపిస్తోంది. అలాగే మరో మీమ్‌లో కోహ్లి, విలియమ్సన్ నీళ్లు నిండిన మైదానంలో టాస్ వేస్తున్న చిత్రాన్ని రూపొందించి.. టాస్ విలియమ్సన్ మొదట ఈదడానికి నిర్ణయించుకున్నట్లు వ్యాఖ్య జోడించడం విశేషం. క్రికెటర్లు నీటిలో ఆడుతున్న మీమ్స్‌కైతే లెక్కే లేదు. ప్రపంచకప్ పాయింట్ల పట్టికలో నాలుగు విజయాలతో (నాలుగు మ్యాచ్ రద్దుకు సూచికగా) అన్ని జట్లనూ వెనక్కి నెట్టి వరుణుడు అగ్రస్థానానికి చేరినట్లు ఉన్న మీమ్ కూడా ఆకట్టుకుంటోంది. ఎలాగూ మ్యాచ్ వినోదం లేకపోవడంతో ఇవే నెటిజన్లకు ఆనందాన్నిస్తున్నాయి.

వెస్టిండీస్‌కు కష్టమే!

గ్రేమ్ స్మిత్

ఇంగ్లాండ్ బౌలింగ్‌లో వైవిధ్యం ఉంది. ఫీల్డింగ్‌లోనూ బలంగా ఉంది. కాబట్టి విండీస్‌తో పోరులో ఆతిథ్య జట్టుదే పైచేయి కానుంది. వెస్టిండీస్ ఎక్కువగా కొత్తబంతిపై ఆధారపడి ఉంది. ఆరంభంలో వికెట్లు తీస్తే.. ఆ జట్టులో ఆత్మవిశ్వాసం పెరుగుతోంది. ఆ తర్వాత ప్రత్యర్థి జట్టుకు అవకాశమివ్వకుండా ఆడుతోంది. వికెట్లు తీయకపోతే మాత్రం విండీస్‌కు కష్టాలే. ఎందుకంటే మిడిల్ ఓవర్లలో ప్రభావం చూపే బౌలర్లు ఆ జట్టులో లేరు. ఇంగ్లాండ్‌కు అలా కాదు. ఆదిల్ రషీద్, జోఫ్రా ఆర్చర్ ఉన్నారు. ఆండ్రి రసెల్ మోకాలి గాయంతో ఇబ్బంది పడుతున్నాడు. ఈ నేపథ్యంలో విండీస్ టాప్ ఆర్డర్ రాణించాలి. ముఖ్యంగా క్రిస్‌గేల్ మంచి స్కోరు అందించాలి. విండీస్ భారీ స్కోరు చేయాలంటే పై హోప్ పరుగులు చేయాలి. హోప్ దూకుడుగా ఆడగలడు. అవసరమైతే రక్షణాత్మకంగానూ బ్యాటింగ్ చేయగలడు.

1టి మరియు 2లు తీసుకుంటు మంచి స్కోరు సాధించవచ్చు
డెట్‌ఫండ్స్‌తో కూడా ఆర్థిక లక్ష్యాలను సాధించవచ్చు
FRANKLIN TEMPLETON
9016340000 iPhone X

లీ చాంగ్ వీ వీడ్కోలు

పుత్రజయ (మలేసియా): మలేసియా దిగ్గజ బ్యాడ్మింటన్ క్రీడాకారుడు లీ చాంగ్ వీ ఆటకు వీడ్కోలు పలికాడు. ముక్కు క్యాన్సర్ బారిన పడి.. చికిత్స కోసం ఆటకు దూరమైన లీ మళ్లీ కోర్టులో అడుగుపెట్టలేకపోయాడు. ఇతే కొన్ని రోజుల క్రితం తిరిగి రాకెట్ పడతానని చెప్పిన లీ.. ఆనారోగ్య కారణాల వల్ల ఆటకే గుడ్‌బై చెప్పాల్సి వచ్చిందని గురువారం తెలిపాడు. 348 వారాల పాటు ప్రపంచ నంబర్‌వన్ ఆటగాడిగా కొనసాగిన లీ.. ప్రపంచ ఛాంపియన్‌షిప్, ఒలింపిక్స్‌ల్లో మూడేసి రజతాలు సొంతం చేసుకున్నాడు.

తుది పోరుకు భారత రికర్వ్ జట్టు

డెన్ బాష్ (నెదర్లాండ్స్): ఇప్పటికే 2020 టోక్యో ఒలింపిక్స్ బెర్తు ఖరారు చేసుకున్న భారత పురుషుల రికర్వ్ జట్టు ప్రపంచ ఆర్చరీ ఛాంపియన్‌షిప్‌లో ఫైనల్‌కు దూసుకెళ్లింది. గురువారం హోరాహోరీగా సాగిన సెమీఫైనల్లో తరుణ్‌దీప్ రాయ్, అతానుదాస్, పర్వీన్ జాదవ్‌లతో కూడిన భారత జట్టు 5-4తో పటిష్టమైన నెదర్లాండ్స్‌కు షాకిచ్చింది. 2005 తర్వాత ఈ టోర్నీలో ఫైనల్‌కు చేరడం భారతకు ఇదే తొలిసారి. మహిళల కాంపౌండ్ విభాగంలో భారత్ కాస్యం కోసం తలపడనుంది. జ్యోతి సురేఖ, ముస్కాన్ కిరార్, రాజ్ కౌర్‌లతో కూడిన భారత జట్టు సెమీస్‌లో 226-227తో యుఎస్ఏ చేతిలో ఓడింది.

ఫైనల్లో భారత్ × ఇంగ్లాండ్

వాషింగ్టన్: క్రికెట్ అంటే తనకు ఎంత ఇష్టమో గూగుల్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి సుందర్ పిచాయ్ చాలా సార్లే చెప్పాడు. ఇప్పుడు ప్రపంచకప్‌ను కూడా ఉత్సాహంగా అనుసరిస్తున్నాడు. "ప్రపంచకప్ ఫైనల్లో భారత్, ఇంగ్లాండ్ తలపడే అవకాశముంది. కానీ ఆస్ట్రేలియా, న్యూజిలాండ్ కూడా చాలా మంచి జట్లే" అని ఓ సదస్సు సందర్భంగా పిచాయ్ చెప్పాడు. ఆమెరికాకు వచ్చిన కొత్తలో బేస్‌బాల్‌కు అలవాటు పడేందుకు ప్రయత్నించానని, చాలా కష్టంగా అనిపించిందని ఆతడు చెప్పాడు. "ఇప్పుడు క్రికెట్ ప్రపంచకప్ జరుగుతోంది. చాలా గొప్ప టోర్నమెంట్. భారత్ గెలవాలని కోరుకుంటున్నా" అని పిచాయ్ అన్నాడు.

గుండె కోసం యోగా

ఈసారి ఇతివృత్తం ఇదే

రాంచీ: ప్రపంచ యోగా దినోత్సవాన్ని (జూన్ 21) పురస్కరించుకుని ఈ ఏడాది 'గుండె కోసం యోగా' అనే అంశాన్ని ప్రధాన ఇతివృత్తం (థీమ్)గా తీసుకున్నట్లు కేంద్ర ఆయుష్ శాఖ మంత్రి శ్రీపాద్ యసో నాయక్ తెలిపారు. ప్రధాని మోదీ కృషితో మొత్తం ప్రపంచం యోగా దినోత్సవాన్ని జరుపుకుంటోందన్నారు. రాంచీలోని ప్రభాత్ తార మైదానంలో నిర్వహించే ప్రధాన కార్యక్రమంలో మోదీ పాల్గొంటారన్నారు.

త్వరలో ఆధార్ కేంద్రాల పునఃప్రారంభం

దిల్లీ: గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు మరో వారం రోజుల్లో ఆధార్ కార్డు సంబంధిత సేవలు అందుబాటులోకి రానున్నాయి. ఈ సేవలను తిరిగి అందించటానికి భారత విశిష్ట గుర్తింపు ప్రాధికార సంస్థ(యుఐడీఏఐ) అనుమతించటంతో సాధారణ సేవా కేంద్రాలు(సీఎస్సీ) పునఃప్రారంభం కానున్నాయి. ఈ కేంద్రాల ద్వారా ఆధార్ కార్డుల్లో చిరునామాతో పాటు ఇతర వివరాల్లో మార్పులు, చేర్పులు చేసుకోవటానికి అవకాశం లభిస్తుంది. దీనికి నిర్ణీత రుసుములు చెల్లించాల్సి ఉంటుంది.

కార్యకర్తలు పనిచేయలేదు: ప్రియాంక

రాయ్‌బరేలి: లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ కార్యకర్తలు సరిగ్గా పనిచేయలేదని ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ వాద్రా వ్యాఖ్యానించారు. తల్లి సోనియా గాంధీతో కలిసి ఓటర్లకు కృతజ్ఞతలు తెలుపుతూ ఆమె గురువారం పార్టీ కార్యకర్తలతో కాస్త కటువుగానే మాట్లాడారు. పార్టీ కోసం పనిచేయని కార్యకర్తల పేర్లను తెలుసుకుంటానని అన్నారు. "నా హృదయం నుంచి వచ్చిన మాటలను చెబుతున్నా. మీరు ఎన్నికల్లో నిజాయతీగా పోరాడలేదు. ధైర్యంలేని వారు, రాజీపడేవారు, పార్టీ కోసం హృదయాన్ని ఇవ్వడానికి సిద్ధంగా లేనివారికి కాంగ్రెస్‌లో చోటు ఇవ్వలేం." అని అన్నారు.

'భారత్‌తో అత్యంత కనిష్ఠ స్థాయిలో సంబంధాలు'

విస్కెన్: భారతతో తమ సంబంధాలు ప్రస్తుతం అత్యంత కనిష్ఠ స్థాయిలో ఉన్నాయని పాకిస్తాన్ ప్రధాని ఇమ్రాన్ ఖాన్ అన్నారు. షాంఘై కోఆపరేషన్ ఆర్గనైజేషన్ సదస్సులో పాల్గొనడానికి వచ్చిన ఆయన రష్యా వార్తాసంస్థ స్పుత్నిక్‌కు ఇంటర్వ్యూ ఇచ్చారు. ప్రజలు ఇచ్చిన భారీ విజయాన్ని అవకాశంగా చేసుకొని సమస్యల పరిష్కారానికి భారత ప్రధాని నరేంద్ర మోదీ కృషి చేస్తారని ఆశిస్తున్నట్లు చెప్పారు. కశ్మీర్ సహా ఇతర సమస్యల పరిష్కారానికి ఎలాంటి మధ్యవర్తిత్వానికైనా తాము సిద్ధంగా ఉన్నామని అన్నారు. భారత దేశంతో ఉద్రిక్తతలు తగ్గితే తాము అయుధాలను కొనాల్సిన అవసరం ఉండదని, ఆ నిధులను మానవ వనరుల అభివృద్ధి కోసం ఖర్చు చేసుకోవచ్చని తెలిపారు. అయితే తాము రష్యా నుంచి ఆయుధాలు కొనుగోలు చేస్తామని, దీనిపై తమ సైనికాధికారులు చర్చలు జరుపుతున్నారని అన్నారు.

సంస్కృతం మాట్లాడేలా గ్రామాల అభివృద్ధి

దిల్లీ: మనదేశంలోను, విదేశాల్లోనూ సంస్కృతం భాషను ప్రచారం చేయడానికి, దాన్ని పరిరక్షించడానికి ప్రతి కేంద్రీయ సంస్థ సమీపాన సంస్కృతం మాట్లాడేలా రెండు గ్రామాలను అభివృద్ధి పరచాలని కేంద్ర మానవ వనరుల అభివృద్ధి మంత్రి డాక్టర్ రమేశ్ పోఖ్రియాల్ నిషాంక్ పేర్కొన్నారు. కేంద్రీయ భాషా సంస్థల అధ్యక్షులతో గురువారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ సూచన చేశారు.

మోదీ గెలుస్తారని మాకు తెలుసు: పాంపియో

వాషింగ్టన్: లోక్‌సభ ఎన్నికల్లో ప్రధాని నరేంద్ర మోదీ ఘన విజయం సాధించడం తనకేమీ ఆశ్చర్యం కలిగించలేదని అమెరికా విదేశాంగ మంత్రి మైక్ పాంపియో వ్యాఖ్యానించారు. బుధవారం ఇక్కడ జరిగిన 'భారత ఆలోచనల సదస్సు'లో ఆయన ప్రసంగించారు. "ఈ ఎన్నికల ఫలితాలు చాలా మందికి ఆశ్చర్యం కలిగించాయి. నాకు మాత్రం కాదు. ఎందుకంటే నేను, విదేశాంగ శాఖ బృందం ఈ ఎన్నికలను చాలా క్షుణ్ణంగా పరిశీలించాం. మోదీ మళ్లీ గెలుస్తారని మాకు ముందే తెలుసు. ఆయన భారత దేశానికి కొత్తతరహా నాయకుడు" అని వ్యాఖ్యానించారు.

రోదసిలో మన స్థావరం

కష్టాలు, వైఫల్యాలు ఎదురైనా వెరవక స్వయంశక్తితో భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) అనేక విజయాలు సాధిస్తోంది. 1963 నవంబర్ 21న కేరళలోని తుంబాలో ఉన్న ఈక్వెటోరియల్ రాకెట్ లాంచింగ్ కేంద్రం నుంచి సౌండింగ్ రాకెట్ ప్రయోగంతో ప్రారంభమైన ఈ సంస్థ ప్రస్థానం ఇప్పుడు ప్రపంచ స్థాయికి చేరుకుంది. వచ్చే నెలలో చంద్రుడి మీదకు ల్యాండర్, రోవర్‌ను పంపుతోంది. 2022 నాటికి ముగ్గురు వ్యోమగాములను అంతరిక్షంలోకి పంపడానికి (గగన్‌యాన్) సిద్ధమవుతోంది. ఇప్పుడు మరో అడుగు ముందుకేసి భూకక్ష్యలో అంతరిక్ష కేంద్రం ఏర్పాటు యోచనను ప్రకటించింది. ఇప్పటి వరకు మూడు దేశాలే సొంతంగా అంతరిక్ష కేంద్రాలను ఏర్పాటు చేసుకోగలిగాయి.

ఎందుకీ కేంద్రాలు?

అంతరిక్ష కేంద్రాలను నిర్మించి, నిర్వహించడానికి అనేక కారణాలున్నాయి. పరిశోధన, పారిశ్రామిక అవసరాలు, అంతరిక్ష అన్వేషణ, రోదసి పర్యాటకం వంటివి ఇందులో భాగం. భారరహిత స్థితి వల్ల మానవ శరీరంపై దీర్ఘకాలంలో పడే ప్రభావాలను అధ్యయనం చేయడానికి తొలితరం రోదసి కేంద్రాలను ఉద్దేశించారు. వ్యోమగాములు అంగారకుడు లేదా ఇతర గ్రహాల వద్దకు వెళ్లాలనుకుంటే నెలలు లేదా సంవత్సరాల పాటు సూక్ష్మగురుత్వాకర్షణ వాతావరణంలో గడపాల్సి ఉంటుంది. దీనివల్ల మన ఆరోగ్యంపై పడే ప్రభావాన్ని తెలుసుకోవడం చాలా అవసరం.

- రోదసిలోని సూక్ష్మ గురుత్వాకర్షణ వల్ల విస్పష్టమైన స్ఫటికాలు ఏర్పడతాయి. అవి మెరుగైన నేమీ కండక్టర్ల నుంచి వేగవంతమైన కంప్యూటర్లు, సమర్థ ఔషధాల ఉత్పత్తికి దోహదపడతాయి.
- భూ వాతావరణం, నేల తీరుతెన్నులు, అడవులు, సాగరాలు, పర్యావరణం గురించి అధ్యయనం చేయడానికి అంతరిక్ష కేంద్రాలు ఉపయోగపడతాయి.
- నేల మీద తలెత్తే వాతావరణ అవరోధాల ఇబ్బంది అంతరిక్ష కేంద్రాలకు ఉండదు. దీంతో ఆ కేంద్రాల్లో టెలిస్కోపులు ఏర్పాటు చేసి సుదూర విశ్వాన్ని స్పష్టంగా వీక్షించడానికి వీలవుతుంది.
- కక్ష్యలోని అంతరిక్ష కేంద్రాలు రోదసి హోటళ్లుగా కూడా ఉపయోగపడతాయి. వర్జిన్ గెలాక్టిక్ వంటి కంపెనీలు అక్కడికి పర్యాటకులను తీసుకెళ్లాలని భావిస్తున్నాయి.
- ఈ కేంద్రాలను స్పేస్‌పోర్టులుగా కూడా ఉపయోగించే వీలుంది. వేరే గ్రహాల వద్దకు వెళ్లడానికి, రోదసిలో కొత్త నగరాలు, కాలనీలను ఏర్పాటు చేసుకునే క్రమంలో ఇవి మజిలీలుగా ఉపయోగపడొచ్చు.

అంతరిక్ష కేంద్రాల నిర్మాణం ప్రారంభ దశలోనే ఉంది. ప్రస్తుత అంతరిక్ష కేంద్రాల్లో గురుత్వాకర్షణ శక్తి ఉండదు. భవిష్యత్ అంతరిక్ష కాలనీలకు కృత్రిమ గురుత్వాకర్షణ శక్తి అవసరం. అందుకోసం రాబోయే రోదసి కేంద్రాలకు భ్రమణ సామర్థ్యం ఉండాలి. దీని వల్ల కృత్రిమ గురుత్వాకర్షణ ఏర్పడుతుంది.

ఏమిటీ అంతరిక్ష కేంద్రం?

నిజానికి ఇదో భారీ వ్యోమనౌక. అది భూమి చుట్టూ నిర్దేశిత కక్ష్యలో తిరుగుతూ ఉంటుంది. అక్కడ వ్యోమగాములు బస చేయడానికి, పరిశోధనలు చేయడానికి ఏర్పాట్లు ఉంటాయి. అనేక బాగాలతో ఇది కూడి ఉంటుంది. భారీ సౌర ఫలకాల ద్వారా విద్యుత్ అందుతుంది.

ఏ వాహక నౌక?

భారత్ వద్ద ఉన్న జీఎస్ఎల్‌వీ మార్క్-3 రాకెట్‌కు 4 టన్నుల బరువును మోసుకెళ్లే సామర్థ్యం ఉంది. దీన్ని మరింత మెరుగుపరచేందుకు ఇస్రో ప్రయత్నిస్తోంది. చంద్రయాన్-2, గగన్‌యాన్‌కు ఈ వాహక నౌకనే ఉపయోగించనుంది. భారత అంతరిక్ష కేంద్ర నిర్మాణానికీ దీన్నే వాడే వీలుంది.

నిర్మాణం ఎలా?

అంతరిక్ష కేంద్రం మొత్తాన్నీ ఒక్కసారి తరలించలేం. రాకెట్ ద్వారా దశలవారీగా తరలించాలి. భూమి మీద నుంచే నియంత్రిస్తూ పరస్పరం అనుసంధానించాలి. కొన్ని దశల అనుసంధానానికి వ్యోమగాములను పంపాల్సి ఉంటుంది. పూర్తిగా సిద్ధమయ్యాక వ్యోమగాములు నివసించవచ్చు.

మూడేళ్లుగా కసరత్తు

అంతరిక్ష కేంద్రాల నిర్మాణం, నిర్వహణకు డాకింగ్ పరిజ్ఞానం చాలా కీలకం. దీనివల్ల కక్ష్యలోని రోదసి కేంద్రం లేదా దాని విడిభాగాలతో వాహకనౌకలు అనుసంధానం కావడానికి వీలవుతుంది. వ్యోమగాములను అంతరిక్ష కేంద్రంలోకి తీసుకెళ్లి, తిరిగి భూమికి తీసుకురావడానికి వీలవుతుంది. వారికి అవసరమైన సరకులు, ఆహారం, నీరును చేరవేయవచ్చు. ఈ సామర్థ్యాన్ని సమకూర్చుకునే దిశగా 'స్పేస్ డాకింగ్ ఎక్స్‌పెరిమెంట్ (స్పేడెక్స్) పేరిట మూడేళ్ల కిందట భారత్ ఒక ప్రాజెక్టును చేపట్టింది. ఈ డాకింగ్ ఆటోమేటిక్‌గా, రోబోటిక్ పరిజ్ఞానంతో సాగాలి. ఈ క్రమంలో వ్యోమనౌకలు ఢీ కొట్టుకోకుండా చూడాలి.

ఐఎస్ఎస్ విశేషాలు

నిర్మాణం ప్రారంభం	1998
నేల నుంచి ఎంత ఎత్తు	250 మైళ్లు
సందర్శించిన వ్యోమగాములు	230 మంది
బరువు	450 టన్నులు
తొలి వ్యోమగామి నివాసం	2000 నవంబర్
ఎంతమంది ఉండొచ్చు	6

అంతరిక్ష కేంద్రాల ప్రస్థానమిదీ..

మొట్టమొదటి రోదసి కేంద్రాన్ని సోవియట్ యూనియన్ 1971లో ప్రవేశపెట్టింది. సెల్యూట్-1 అనే ఈ కేంద్రం పొడవు 15 మీటర్లు.

- అమెరికా తొలి అంతరిక్ష కేంద్రం పేరు స్కైలాబ్. దీన్ని 1973లో ప్రయోగించారు. వినియోగం పూర్తయ్యాక 1979లో అది భూవాతావరణంలోకి ప్రవేశించి కాలిపోయింది.
- 1986లో రష్యా మిర్ అంతరిక్ష కేంద్రాన్ని ప్రయోగించింది. 2000 నవంబర్ 16న అది భూ వాతావరణంలోకి వచ్చి మండిపోయింది.

అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం (ఐఎస్ఎస్)

వివిధ దేశాల మధ్య సహకారంతో శాశ్వతంగా ఒక అంతరిక్ష కేంద్రాన్ని నిర్మించాలని 1984లో నాటి అమెరికా అధ్యక్షుడు రొనాల్డ్ రీగన్ ప్రతిపాదించారు. దీనికి రష్యా, ఐరోపా అంతరిక్ష సంస్థ, జపాన్, బ్రెజిల్, కెనడా సహా 18 దేశాలు చేతులు కలిపాయి. మానవ మేధస్సుకు, అంతర్జాతీయ సహకారానికి ఐఎస్ఎస్ ఒక వేదికగా నిలిచింది.

- 2011లో తియాంగాంగ్-1, 2016లో తియాంగాంగ్-2 అనే వ్యోమ నౌకలను ప్రయోగించడం ద్వారా సొంత అంతరిక్ష కేంద్రాలను కలిగిన మూడో దేశంగా చైనా అవతరించింది. 2017 సెప్టెంబర్‌లో తియాంగాంగ్-1 భూ వాతావరణంలోకి ప్రవేశించి మండిపోయింది.

ఐఎస్ఎస్‌తో అందిన ప్రయోజనాలు

- ఐఎస్ఎస్ కోసం అభివృద్ధి చేసిన నీటి శుద్ధి వ్యవస్థల ద్వారా అనేక దేశాల్లో సురక్షిత తాగునీటిని అందించొచ్చు.
- మానవ శరీరంలో లక్షకుపైగా ప్రొటీన్లు ఉంటాయి. ప్రతి ప్రొటీన్ లోనూ మన ఆరోగ్యానికి సంబంధించిన కీలక సమాచారం ఉంటుంది. సూక్ష్మ గురుత్వాకర్షణ వాతావరణంలో వీటి అధ్యయనం చాలా తేలిక. ప్రత్యేకమైన, సంక్లిష్టమైన ప్రొటీన్ స్ఫటికాల వృద్ధి సాధ్యమవుతుంది. ఉదాహరణకు హెమటోపోయిటిక్ ప్రొస్టాగ్లాండిన్ డి సింథేజ్ అనే ప్రొటీన్‌ను రోదసిలో రూపొందించారు. కండరాల క్షీణత వంటి రుగ్మతలకు ఔషధాల రూపకల్పనకు ఇది వీలు కల్పిస్తుంది.
- ఐఎస్ఎస్ వ్యోమగాములకు వేగంగా వైద్యం అందించడానికి అడ్వాన్స్‌డ్ దయగ్నోస్టిక్ అల్ట్రాసౌండ్ ఇన్ మైక్రోగ్రావిటీ ఇన్వెస్టిగేషన్ అనే వ్యవస్థను రూపొందించారు. ఇలాంటి ప్రత్యేక విధానాలు భూమి మీదున్న మారుమూల ప్రాంతాల్లో ఉండేవారికి సుదూరం నుంచి వైద్యం అందించడానికి వీలు కల్పిస్తాయి.
- ఐఎస్ఎస్‌లో ఆస్టియోపోరోసిస్‌పై జరిగిన పరిశోధనల వల్ల ప్రొలియా అనే ఔషధాన్ని రూపొందించగలిగారు.
- వేలాది మంది మరణాలకు కారణమవుతున్న సాల్మోనెల్లా ఇన్ఫెక్షన్‌పై ఐఎస్ఎస్‌లో జరిగిన పరిశోధన వల్ల ఈ రుగ్మతకు కొత్త టీకా సాకారమైంది.

ఐఎస్ఎస్‌కు వెళ్లిన భారత సంతతివారు:
- కల్పనా చావ్లా
- సునీతా విలియమ్స్

- ఈనాడు ప్రత్యేక విభాగం

పాక్ ప్రోద్బలంతోనే ఉగ్రవాదం

- జిన్‌పింగ్‌తో భేటీలో ప్రస్తావించిన మోదీ

బిష్కెక్

పాకిస్థాన్ ప్రభుత్వం ప్రోత్సాహంతో జరుగుతున్న ఉగ్రవాద చర్యలను ప్రధాని నరేంద్ర మోదీ.. చైనా అధ్యక్షుడు షి జిన్‌పింగ్ వద్ద ప్రస్తావించారు. ఇక్కడ జరుగుతున్న షాంఘై కోఆపరేషన్ ఆర్గనైజేషన్ (ఎస్సీఓ) సమావేశాల సందర్భంగా గురువారం ఆ ఇరువురు నేతలు భేటీ అయ్యారు. భారత్‌కు వ్యతిరేకంగా జరుగుతున్న ఉగ్రకుట్రలను అరికట్టడంలో పాకిస్థాన్ తగిన విధంగా వ్యవహరించడం లేదని అన్నారు. 'ఉగ్రవాద రహిత వాతావరణాన్ని పాకిస్థాన్ నెలకొల్పవలసి ఉండగా, అలా చేయడం లేదు. శాంతి కోసం మేం చేస్తున్న ప్రయత్నాలను వమ్ము చేసింది. ఉగ్రవాదం నిరోధంపై పాక్ తగిన చర్యలు తీసుకోవలసి ఉంది. పాక్ విషయంలో భారత్ వైఖరి స్పష్టంగానే ఉంది. ఆ దేశంతో శాంతియుత సంబంధాలనే కోరుకుంటున్నాం' అని తెలిపారు. ఈ సమావేశం వివరాలను విదేశాంగ కార్యదర్శి విజయ్ గోఖలే విలేకరులకు వివరించారు.

చర్చలు ఫలప్రదం: మోదీ

జిన్‌పింగ్‌తో 'చాలా ఫలప్రదమైన సమావేశం' జరిగినట్లు మోదీ పేర్కొన్నారు. వివిధ అంశాల్లో భారత్-చైనా సంబంధాలతో పాటు; ఆర్థిక, సాంస్కృతిక రంగాల్లో సహకారం మెరుగుపరచుకోవడంపై చర్చలు జరిపినట్లు ట్వీట్‌లో పేర్కొన్నారు. చైనాలోని వుహాన్‌లో శిఖరాగ్ర సమావేశం జరిగిన అనంతరం సంబంధాల్లో స్థిరత్వం పెరిగిందని, పలు అంశాలపై తరచూ వ్యూహాత్మక చర్చలు జరుగుతున్నాయని తెలిపారు. ఒకరి సమస్యలను మరొకరు అర్థం చేసుకోగలుగుతున్నారని, ఇది కొత్త రంగాల్లో సహకారానికి బాటిచ్చిందని వివరించారు. గత అయిదేళ్లలో ఇరువురు నేతలు దాదాపు పది సార్లు భేటీ అయ్యారు. రెండోసారి విజయం సాధించినందుకు మోదీకి జిన్‌పింగ్ అభినందనలు తెలపగా, ఈ నెల 15వ తేదీన పుట్టిన రోజును జరుపుకోనున్న జిన్‌పింగ్‌కు మోదీ శుభాకాంక్షలు తెలిపారు.

రష్యాతో బంధం బలోపేతం

రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌తో మోదీ సమావేశమయ్యారు. వ్యూహాత్మక ద్వైపాక్షిక సంబంధాలను బలోపేతం చేసుకోవడంపై చర్చలు జరిపారు. చమురు రంగంలో మరింతగా సహకరించుకోవాలని నిర్ణయించారు. రష్యాలోని తూర్పు ప్రాంతంలో భారతీయ నిపుణుల సేవలను వినియోగించడం, రక్షణ రంగంలో సంబంధాలపై చర్చలు జరిగాయి. అమేరీలో కలష్నికోవ్ రైఫిళ్ల తయారీ కర్మాగారం ఏర్పాటు చేస్తున్నందుకు పుతిన్‌కు మోదీ కృతజ్ఞతలు తెలిపారు. రష్యాలోని వ్లాదివొస్తోక్‌లో సెప్టెంబరులో జరగనున్న తూర్పు ఆర్థిక ఫోరం సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరుకావాలని మోదీని పుతిన్ ఆహ్వానించారు.

బిష్కెక్‌లో చైనా అధ్యక్షుడు షి జిన్‌పింగ్‌తో ప్రధాని నరేంద్ర మోదీ

కమల దళాధిపతి అమిత్ షానే!

ఈనాడు, దిల్లీ: భాజపా జాతీయ అధ్యక్షుడిగా ప్రస్తుతానికి అమిత్‌షానే కొనసాగించే అవకాశాలు ఉన్నాయి. ఈ ఏడాదే హరియాణా, జమ్ము-కశ్మీర్, మహారాష్ట్ర, ఝార్ఖండ్ రాష్ట్రాల అసెంబ్లీలకు ఎన్నికలు జరగనున్న దృష్ట్యా అవి పూర్తయ్యే వరకు ఆయనే పదవిలో ఉంటారని పార్టీ వర్గాలు తెలిపాయి. అంటే డిసెంబరు వరకు ఆయనే అధ్యక్షుడిగా ఉంటారని, వచ్చే ఏడాదే కొత్త అధ్యక్షుడి నియామకం ఉంటుందని పేర్కొన్నాయి. అమిత్ షా కేంద్ర హోం మంత్రిగా నియమితులు కావడంతో అధ్యక్ష పదవి నుంచి తప్పుకొంటారని ఊహాగానాలు వ్యాపించాయి. 2014లో రాజ్‌నాథ్ సింగ్‌ను హోం మంత్రిగా నియమించినప్పుడు ఆయన పార్టీ అధ్యక్ష బాధ్యతలను విడిచిపెట్టారు. ఒక వ్యక్తికి ఒకే పదవి అన్న పార్టీ విధానంలో భాగంగా అప్పుడు ఆ నిర్ణయం తీసుకున్నారు. ఇప్పుడు కూడా అదే సంప్రదాయాన్ని అనుసరిస్తారని అనుకున్నా, అసెంబ్లీ ఎన్నికల దృష్ట్యా కొత్త వారికి అవకాశం కల్పించలేదు. రాజ్‌నాథ్ స్థానంలో 2014 జులైలో అమిత్ షా వచ్చారు. రాజ్‌నాథ్ పదవీ కాలంలో మిగిలిన 18 నెలల పాటు అంటే 2016 జనవరి వరకు అమిత్ షా అధ్యక్షుడిగా ఉన్నారు. ఆ తరువాత 2016 జనవరిలో పూర్తి మూడేళ్ల కాలానికి షా అధ్యక్షునిగా ఎన్నికయ్యారు. ఆ పదవీ కాలం గత జనవరిలోనే పూర్తయినా లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో కొనసాగారు.

భాజపా ఇంకా శిఖరాగ్రానికి చేరుకోలేదు

లోక్‌సభ ఎన్నికల్లో మన విజయం సాధించినప్పటికీ భాజపా ఇంకా శిఖరాగ్రానికి చేరుకోలేదని అమిత్ షా అభిప్రాయపడ్డారు. కొత్త ప్రాంతాలకు విస్తరించి సమాజంలోని అన్నివర్గాల ఆదరణ పొందినప్పుడే సంపూర్ణ విజయం సాధించినట్టవుతుందని అన్నారు. కేరళ, పశ్చిమ బెంగాల్లాంటి రాష్ట్రాల్లో విజయం సాధించాల్సి ఉందని చెప్పారు. గురువారం పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యులు, రాష్ట్రాల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కార్యకర్తల కఠోర శ్రమ కారణంగానే 303 స్థానాలు లభించాయని ప్రశంసించారు. పార్టీ సంస్థాగత ఎన్నికల్లో భాగంగా సభ్యత్వ నమోదు కార్యక్రమంపై ఆయన సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా చేసిన ప్రసంగం వివరాలను పార్టీ ప్రధాన కార్యదర్శి భూపేంద్ర యాదవ్ విలేకరులకు వివరించారు. పార్టీ ఉపాధ్యక్షుడు, మధ్యప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. ప్రస్తుతం 11 కోట్ల మంది సభ్యులు ఉండగా, ఈ ఏడాది మరో 20 శాతం మందిని అదనంగా చేర్చుకోవాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు వివరించారు.

చమురు నౌకలపై దాడి

- ఒమన్ సముద్రంలో ఘటన
- భగ్గుమన్న బ్రెంట్ ముడి చమురు ధరలు

దుబాయ్: ఒమన్ తీరం సమీపంలోని హార్మూజ్ జలసంధి వద్ద రెండు చమురు నౌకలపై దాడి జరిగింది. వాటిలోని నావికులు సురక్షితంగా బయటపడ్డారు. భారత కాలమానం ప్రకారం గురువారం ఉదయం 9.50 గంటల సమయంలో తొలి 'ప్రమాదం' జరిగిందని ఇరాన్ అధికారిక వార్తాసంస్థ ఇర్నా తెలిపింది. గంట తర్వాత రెండో నౌకలోనూ మంటలొచ్చాయి. అమెరికా నౌకాదళం అక్కడకు చేరుకుని సాయం అందించింది. దాడి విషయం తెలియగానే బ్రెంట్ ముడిచమురు ధర 4% పెరిగింది. ఒకదశలో 62.64 డాలర్ల వరకు వెళ్లి.. చివరకు 61.41 డాలర్ల వద్ద స్థిరపడింది. బుధవారం ముగింపుతో పోల్చుకుంటే ఇది 1.44 డాలర్లు అధికం.

దాడికి గురైన నౌకలు ఇవీ..

నౌకలపై దాడి ఎలా జరిగిందన్న విషయాన్ని ఇంకా ఎవరూ ధ్రువీకరించడం లేదు. నార్వేకు చెందిన ముడి చమురు నౌక 'ఎంటీ ఫ్రంట్ ఆల్టైర్' ముందుగా దాడికి గురైనట్లు సముద్ర నిఘాసంస్థ డ్రయాడ్ గ్లోబల్ తెలిపింది. పేలుడు వల్లే మంటలు వచ్చాయని నౌకా నిర్వహణ సంస్థ చెప్పింది. అందులో ఉన్న 23మంది సిబ్బందిని హ్యుందయ్ దుబాయ్ నౌక రక్షించింది. సింగపూర్‌కు చెందిన 'కోకుకా కరేజియస్' కొద్దిగా పాడైందని, అందులోని 21మంది నావికులను ఖాళీ చేయించామని, ఒకరికి స్వల్పగాయాలయ్యాయని బీఏసీఎం నౌకాసంస్థ తెలిపింది. 44 మంది నావికులను దగ్గరలో ఉన్న ఇరాన్ ఓడరేవుకు తరలించినట్లు ఇరాన్ అధికారిక టీవీ ఛానల్ తెలిపింది. సింగపూర్ నౌక మెథనల్ లోడుతో సౌదీ అరేబియా నుంచి సింగపూర్‌కు బయల్దేరిందని, నార్వే నౌక ఇథనల్ లోడుతో ఖతార్ నుంచి తైవాన్ బయల్దేరిందని వివరించింది. ఉద్రిక్తతల నడుమ జపాన్ ప్రధాని షింజో అబె.. ఇరాన్ అధ్యక్షుడు ఆయాతొల్లా అలీ ఖమెనైతో సమావేశమయ్యారు. ఇద్దరి మధ్య చర్చల సారాంశమేంటన్నది తెలియలేదు. ఐరాస సెక్రటరీ జనరల్ అంటోనియో గుటెరెస్ ఈ ఘటనను ఖండించారు. సహనం పాటించాలని ఐరోపా సమాఖ్య పిలుపునిచ్చింది.

దాడులు అనుమానాస్పదం: ఇరాన్

జపాన్ ప్రధాని ఇరాన్‌తో చర్చలు ప్రారంభించ దానికి కొద్ది సమయం ముందే జపాన్ సరకులున్న నౌకలపై దాడులు జరగడం అనుమానాస్పదంగా ఉందని ఇరాన్ విదేశాంగ శాఖ మంత్రి మొహ్మద్ జవద్ జరీఫ్ ట్వీట్ చేశారు.

ఒమన్ దిశగా వాయు తుపాను

గుజరాత్‌లో భారీవర్షాలు

అహ్మదాబాద్/దిల్లీ: అతి తీవ్ర తుపానుగా మారిన 'వాయు' తన దిశను పూర్తిగా మార్చుకుంది. గుజరాత్‌ను వదిలిపెట్టి.. ఒమన్ వైపు వెళ్తోంది. అయినా రాష్ట్రంలోని తీరప్రాంతంలో మాత్రం పెనుగాలులు, భారీవర్షాలు కొనసాగుతున్నాయని అధికారులు తెలిపారు. తుపాను కేంద్రం భూభాగం నుంచి దూరంగా ఉన్నా.. దాని వెలుపలి భాగం తీరంపై ప్రభావం చూపుతోందన్నారు. భారీ వర్షాలు, కెరటాల తాకిడికి పోర్‌బందర్‌లోని 150 ఏళ్లనాటి భూతేశ్వర్ మహాదేవ్ ఆలయం కుప్పకూలింది. భారత వాతావరణ విభాగం (ఐఎండీ) తాజాగా విడుదల చేసిన బులెటిన్ ప్రకారం వాయు తుపాను ఒమన్‌వైపు వెళ్తున్నట్లు తెలిసిందని గుజరాత్ ముఖ్యమంత్రి విజయ్ రూపాణి చెప్పారు. ముందుజాగ్రత్త చర్యగా సౌరాష్ట్ర, కచ్ జిల్లాల్లోని పాఠశాలలను శుక్రవారం మూసి ఉంచుతున్నామన్నారు. వాయు తుపాను ప్రభావంతో తీరప్రాంతంలోని 12 తాలూకాలలో గురువారం 2.5 సెంటీమీటర్లకు పైగా వర్షపాతం నమోదైంది. తుపాను కారణంగా 86 రైళ్లను పూర్తిగా, మరో 37 రైళ్లను పాక్షికంగా రైల్వేశాఖ రద్దు చేసింది. కచ్, సౌరాష్ట్ర ప్రాంతాలలోని విమానాశ్రయాలను మూసేశారు. దీంతో అహ్మదాబాద్ మీదుగా వెళ్లాల్సిన పలు విమానాల రాకపోకలను రద్దుచేశారు.

మమత హెచ్చరికలు బేఖాతరు

- సమ్మెలోనే జూనియర్ వైద్యులు

కోల్‌కతా: పశ్చిమ బెంగాల్‌లో జూనియర్ వైద్యుల సమ్మె తీవ్రరూపం దాల్చింది. గురువారం మధ్యాహ్నం 2 గంటలకల్లా సమ్మెను విరమించి విధుల్లో చేరాలన్న ముఖ్యమంత్రి మమతా బెనర్జీ హెచ్చరికలను వారు బేఖాతరు చేశారు. గవర్నరు కేసరీనాథ్ త్రిపాఠిని కలసి వినతిపత్రం అందజేశారు. సాయుధులైన పోలీసులను ఆసుపత్రుల వద్ద నియమించాలని, జూనియర్ వైద్యులపై దాడి చేసినవారిపై కఠిన చర్యలు తీసుకునే వరకు తిరిగి విధుల్లో చేరేది లేదన్నారు. కోల్‌కతాలోని ఎన్ఆర్ఎస్ వైద్యకళాశాల, ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఓ రోగి సోమవారం రాత్రి చనిపోవడంతో అతని బంధువులు జరిపిన దాడిలో ఇద్దరు జూనియర్ వైద్యులు తీవ్రంగా గాయపడిన సంగతి తెలిసిందే. మంగళవారం నుంచి బెంగాల్‌లోని అన్ని ప్రభుత్వ వైద్యకళాశాలలు, ఆసుపత్రులతో పాటు కొన్ని ప్రైవేటు ఆసుపత్రుల్లోని జూనియర్ వైద్యులు సమ్మెకు దిగారు. మమతా బెనర్జీ గురువారం ఎస్ఎస్‌కేఎం ఆసుపత్రిని సందర్శించి మాట్లాడారు. అయినా వైద్యులు దిగి రాలేదు. సమ్మె వెనుక కుట్ర ఉందని.. భాజపా, సీపీఎం వెనుక ఉండి ప్రోత్సహిస్తున్నాయని ఆమె ఆరోపించారు. రోగులకు చికిత్స అందజేయాలని రాష్ట్రంలోని సీనియర్ వైద్యులకు ఆమె లేఖలు రాశారు. రోగులు-వైద్యుల మధ్య భాషా సంబంధమైన సమస్య ఉందని, స్థానిక విద్యార్థులకే వైద్యకళాశాలల్లో ఎక్కువ సీట్లు లభించేలా చట్టాల్లో మార్పులు చేస్తామన్నారు. దాడి చేసినవారు ఓ వర్గానికి చెందినవారని, వారి ఓట్ల కోసం మమత రాజకీయాలు చేస్తున్నారని భాజపా నాయకుడు ముకుల్‌రాయ్ ఆరోపించారు. రాష్ట్ర ఆరోగ్యమంత్రిగా మమత రాజీనామా చేయాలని భాజపా, సీపీఎం, కాంగ్రెస్ డిమాండు చేశాయి. మరోవైపు శుక్రవారం దేశవ్యాప్తంగా సమ్మె చేపట్టాలని ఎయిమ్స్ రెసిడెంట్ వైద్యుల సంఘం పిలుపునిచ్చింది. రాష్ట్రంలో జరుగుతున్న రాజకీయ హింసకు ముగింపు పలకడానికి టీఎంసీ, భాజపా, సీపీఎంలతో గవర్నరు అధ్యక్షతన నిర్వహించిన సమావేశం ఫలవంతం కాలేదు.

ఛత్తీస్‌గఢ్ ట్రాఫిక్ పోలీసులకు ఏసీ శిరస్త్రాణాలు!

రాయ్‌పుర్: ట్రాఫిక్ పోలీస్ ఉద్యోగమంటేనే నిలువు కాళ్ల కొలువు. ఎండైనా, వానైనా రహదారి కూడళ్లలో నిలబడి గంటల తరబడి

గ్రామస్థాయిలో మంత్రివర్గం ఏర్పాటు చేయాలి

- తద్వారా మెరుగైన అభివృద్ధి
- ఎన్ఆర్‌వీ ఇండియా సంస్థ సూచన

ఈనాడు, హైదరాబాద్: గ్రామాల్లోని అన్ని సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలకు సర్పంచ్‌ను ఒక్కడినే బాధ్యుడిని చేయడం మూలంగా పలు సమస్యలు ఉత్పన్నమవుతున్నాయని ఎన్ఆర్‌వీ ఇండియా సంస్థ అభిప్రాయపడింది. సర్పంచ్‌లకు పని భారం కారణంగా అనుకున్నంత మేర ఫలితాలు సాధించలేకపోతున్నారని పేర్కొంది. వార్డు సభ్యుల సేవలను వినియోగించుకోవడంలో విఫలం చెందుతున్నారంది. దీనికి పరిష్కారం గ్రామంలోని వివిధ అవసరాలు, బాధ్యతలను సమష్టి కృషితో నెరవేర్చేందుకు వివిధ శాఖలకు వార్డు సభ్యులను ఇన్‌చార్జీలుగా నియమిస్తూ గ్రామ మంత్రివర్గం (విలేజ్ కేబినెట్) ఏర్పాటు చేయాలని కోరింది. గ్రామాల్లో ఐక్యతను పెంపొందించడానికి సైతం ఇది దోహదపడుతుందని ఎన్ఆర్‌వీ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు నరసింహారాజు కేశిపెద్ది తెలిపారు. గ్రామ మంత్రివర్గ ఏర్పాటుకు చట్టబద్ధత కల్పించాలన్నారు.

ఉపాధి పనులకు రూ.126.51 కోట్లు

రాష్ట్రంలో ఉపాధి హామీ పనుల అమలు కోసం కేంద్ర ప్రభుత్వం రూ.126.51 కోట్లు విడుదల చేసింది. ఈ మేరకు ఆదేశాలు జారీ అయ్యాయి. 2019-20 ఆర్థిక సంవత్సరానికి ఇప్పటివరకు రూ.979.40 కోట్లు ఇచ్చింది.

ఆదివాసీల ఇళ్లు కూల్చివేత

- కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలో..
- కోర్టు ఆదేశాల మేరకే అంటున్న అటవీ అధికారులు

వేంపల్లి డిపోలో ఇంటి సామగ్రితో గిరిజన కుటుంబాలు

ఈనాడు డిజిటల్, ఆసిఫాబాద్, కాగజ్‌నగర్ గ్రామీణం, న్యూస్‌టుడే: రిజర్వు ఫారెస్టులో ఉంటున్నారనే కారణంతో కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలో ఆదివాసీల కుటుంబాలకు చెందిన 15 ఇళ్లను అటవీ అధికారులు నేలమట్టం చేశారు. గిరిజన గూడేలైన కొలాంగూడ, గోంది లో గిరిజన కుటుంబాలకు చెందిన ఇళ్లను బుధవారం సాయంత్రం జేసీబీలు, ట్రాక్టర్లతో కూల్చివేయించారు. పిల్లాపాపలు, వస్తు సామగ్రితో సహా వారిని వేంపల్లి కలప డిపోకు తరలించారు. అడవిలో తెలిసిన పని చేసుకుంటూ బతికే తమను ఇబ్బందులు పాలు చేశారని, ఇప్పుడు ఎక్కడ, ఎలా బతకాలని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నిబంధనలకు విరుద్ధంగా ఉంటే ఖాళీ చేయించాలని కోర్టు ఆదేశించిందని, ఆ మేరకు రెండు సార్లు నోటీసులు జారీ చేసి తాజాగా ఖాళీ చేయించామని డీఎఫ్‌వో రంజిత్‌నాయక్ తెలిపారు. ప్రస్తుతం వారిని కలప డిపోలో ఉంచి వసతి, భోజన సౌకర్యం కల్పించామన్నారు. వారికి శాశ్వత వసతి విషయంలో పాలనాధికారి రాజీవ్‌గాంధీ హనుమంతుతో చర్చిస్తున్నట్లు చెప్పారు.

ఇదీ నేపథ్యం..

గోంది, కొలాంగూడ గూడేల్లో 15 గృహాలు ఉండగా, 40 మంది వరకు గిరిజనులు నివసిస్తున్నారు. పోడు వ్యవసాయమే జీవనాధారంగా వీళ్లు బతుకుతున్నారు. రిజర్వు ఫారెస్టు పరిధిలో ఉంటున్నందున ఈ రెండు గ్రామాల ప్రజలను ఖాళీ చేయాలని అటవీ శాఖాధికారులు తరచూ నోటీసులు జారీ చేసి హెచ్చరిస్తున్నారు. ఈ నేపథ్యంలో గ్రామానికి చెందిన సిడాం పావు అనే రైతు 25 మార్చి2019న స్థానిక న్యాయవాది సహాయంతో హైకోర్టులో కేసు వేశారు. అటవీశాఖ అధికారులు జారీ చేసిన నోటీసులకు కోర్టు వివరణను కోరగా, అందుకు అనుగుణంగా అటవీ శాఖాధికారులు ఈ గ్రామాల్లో పోడు పేరుతో జరుగుతున్న వన మేధం, గ్రామస్థులపై పెట్టిన కేసుల వివరాలను కోర్టుకు సమర్పించారు. దాంతో అటవీ చట్టాల ప్రకారం నిబంధనలకు విరుద్ధంగా ఉంటే వెంటనే చర్యలు తీసుకోవాలని కోర్టు ఆదేశించిందని అటవీ అధికారులు పేర్కొన్నారు.

మరో తొమ్మిది గ్రామాలకు గండం...?

రిజర్వ్ అటవీ భూభాగం, కవ్వాల్ అభయారణ్యం టైగర్ బఫర్ జోన్‌లో ఉన్నాయనే కారణంతో మరో ఆరు గ్రామాలను తరలించడానికి అటవీ అధికారులు సిద్ధమవుతున్నారు. ఇందులో సిర్పూర్(యు) మండలంలోని మర్కలొద్ది, చింతలమానేపల్లిలోని డిండా, శివపల్లి, సిట్టం, కాగజ్‌నగర్ మండలంలోని కొత్త సర్సాలా, పాత సర్సాలా, రెబ్బెన మండలం శంకరాపురం, సిర్పూర్(టి) మండలంలోని ఇటికలపాహాడ్, పోసుగూడ గ్రామాలను సైతం ఖాళీ చేయడానికి అటవీ అధికారులు సమాయత్తమవుతున్నారు.

యాదాద్రి క్షేత్రంలో నిర్మితమవుతోన్న వేంచేపు మండపం

మూడునెలల్లో యాదాద్రి విస్తరణ పనులు పూర్తి

- ప్రత్యేక ప్రణాళికతో యాడా ముందుకు
- నిర్మాణంలో వేంచేపు మండపం

యాదగిరిగుట్ట, న్యూస్‌టుడే: శ్రీ లక్ష్మీనారసింహుడు స్వయంభువుడిగా కొలువై ఉన్న గర్భగుడిలో ఫ్లోరింగ్ పనులను చేపట్టారు. మరో మూడునెలల్లో యాదాద్రి విస్తరణ పనులను పూర్తి చేయాలని యాడా యత్నిస్తోంది. ప్రధాన ఆలయ మాడ వీధుల్లో చేపట్టిన పైపుల ఏర్పాటు పనులు ముగియడంతో మండపాల పనులను మళ్లీ చేపట్టారు. గర్భగుడిలో జరుగుతున్న ఫ్లోరింగ్ పనులపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నట్లు యాడా చెబుతోంది. ప్రధానాలయంలోని ముఖ మండపంలోనూ కృష్ణశిలతో రూపొందించే పనులు కొనసాగుతున్నందున స్పెషల్ పోలీస్ ఫోర్స్(ఎస్‌పీఎఫ్)తో ప్రత్యేక భద్రత కల్పించారు. కీలక పనుల దృశ్యాల సందర్శకులను అనుమతించడంలేదన్నారు. రామానుజ కూటమి, శయన మండపం, గర్భాలయ ద్వారంపై ఆధ్యాత్మిక చిహ్నాలు, గరుడ ఆళ్వారులు, ఆంజనేయస్వామి రూపాలకు మెరుగులు దిద్దుతున్నారు. గర్భగుడిలోని సహజ సిద్ధమైన గుహను ఉన్నది ఉన్నట్లే ఉంచి అడుగు భాగంలో లోతు చేసి ఫ్లోరింగ్ చేస్తున్నట్లు అధికారులు పేర్కొన్నారు. ప్రవేశ ద్వారం గుండా మెట్ల దారి పునర్నిర్మాణం జరుగుతోంది. ఆలయ పడమటి దిశలో వేంచేపు మండపం నిర్మితమవుతోంది. మహారాజగోపురం చెంత ఆధ్యాత్మిక నగిషీలతో సిద్ధమవుతోన్న వేంచేపు మండపం, శ్రీస్వామి అమ్మవారల సేవోత్సవాల సేవకు వినియోగిస్తారు. ప్రత్యేక ప్రణాళిక ద్వారా చేపట్టిన మండపం పైబీములు బిగించే పనులను గురువారం చేపట్టారు.

న్యాయశాఖ కార్యదర్శి పదవీ కాలం పొడిగింపు

ఈనాడు, హైదరాబాద్: రాష్ట్ర న్యాయశాఖ కార్యదర్శి నిరంజన్‌రావు పదవీ కాలాన్ని పొడిగిస్తూ ప్రభుత్వం గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. వచ్చే నెల 3వ తేదీతో ఆయన పదవీకాలం పూర్తికానున్న నేపథ్యంలో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. నిరంజన్‌రావు మరో ఏడాది పాటు పదవిలో కొనసాగుతారని ఉత్తర్వులో పేర్కొంది. తన పదవీ కాలాన్ని పొడిగించినందుకు రాష్ట్ర హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి, రామచేంద్ర సింగ్ హాన్, ముఖ్యమంత్రి కేసీఆర్‌లకు నిరంజన్‌రావు కృతజ్ఞతలు తెలిపారు.

భానుడి భగభగ... ఆకలికి తాళలేక

తీవ్ర వర్షాభావ పరిస్థితులకు తోడు సింగూరు ప్రాజెక్టు నుంచి జలాలను దిగువకు వదలడంతో మంజీరా నది పూర్తిగా వట్టిపోయింది. సంగారెడ్డి జిల్లాలోని నాగల్‌గిద్ద మండలంలో నది అంతర్భాగం పగుళ్లిచ్చింది. దాంతో మొసళ్లు బయటికి వస్తున్నాయి. 15 రోజుల క్రితం ఒక మొసలి పొలాల సమీపంలోకి వచ్చింది. దాన్ని పట్టుకోవడానికి ప్రయత్నించగా సాధ్యపడలేదని రైతులు తెలిపారు. అది ఆకలితో ఉండటంతో ఎప్పుడు తమపై దాడి చేస్తుందేమోననే భయంతో అటువైపు వెళ్లలేదన్నారు. చెరకు తోటకు నీరు పారించేందుకు నదిలో తవ్విన గుంత వద్దకు ఆరు రోజుల క్రితం వెళ్లగా దాని కళేబరం కనిపించిందన్నారు. బయటికి తీయడానికి ప్రయత్నించినా బరువు ఎక్కువగా ఉండటంతో వదిలేశామన్నారు. తాము కూడా విధి లేని పరిస్థితిలో అదే గుంతలో నీరు ఊరిన తర్వాత పొలాలకు పారిస్తున్నామన్నారు. -న్యూస్‌టుడే, నాగల్‌గిద్ద

దాసరి కుమారుడు ప్రభు కనిపించడం లేదంటూ ఫిర్యాదు

- చిత్తూరులో ఉన్నట్లు పోలీసుల అనుమానం

జూబ్లీహిల్స్, న్యూస్‌టుడే: సినీ ప్రముఖుడు దివంగత దాసరి నారాయణరావు కుమారుడు దాసరి తారక ప్రభు(43) కనిపించడం లేదంటూ ఆయన మామ సురేంద్రప్రసాద్ బుధవారం రాత్రి జూబ్లీహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసుల కథనం ప్రకారం.. ఈనెల 9వ తేదీన హైదరాబాద్ జూబ్లీహిల్స్ రోడ్డు నంబరు 46లోని తన కార్యాలయానికి వెళ్లిన ప్రభు అక్కడ పనులు చూసుకొని సాయంత్రం ఇంటికి రాకుండా ఆటోలో వెళ్లిపోయాడు. అదే రోజు సాయంత్రం 6 గంటలకు ఆయన భార్య పద్మావతి ఫోన్ చేసినా స్పందించలేదు. ఎంతకీ అతని జాడ తెలియకపోవడంతో బుధవారం రాత్రి సురేంద్రప్రసాద్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు, టాస్క్‌ఫోర్స్ పోలీసులు ఆరా తీశారు. అక్కడి ఆటోవాలాలను విచారించారు. ఆటోలో ఎంజీబీఎస్ వెళ్లినట్లు, ఆటో డ్రైవరు ఫోన్ నుంచే చిత్తూరుకు బస్సు టికెట్ బుక్ చేసుకొన్నట్లు తెలుసుకున్నారు. దీంతో అక్కడికి ఒక బృందాన్ని పంపారు. చిత్తూరులో ఉంటున్న పెద్ద భార్య వద్దకు ప్రభు వెళ్లి ఉంటారని పోలీసులు అనుమానిస్తున్నారు.

దొడ్డిదారిన బంగారం అక్రమరవాణా

- ఒకేరోజు శంషాబాద్‌లో రెండు ఘటనలు.. ఇద్దరి అరెస్టు

అధికారులు స్వాధీనం చేసుకున్న బంగారం క్యాప్సుల్స్

శంషాబాద్ గ్రామీణ, న్యూస్‌టుడే: వేర్వేరు ఘటనల్లో ఇద్దరు ప్రయాణికులు విదేశాల నుంచి బంగారం అక్రమంగా తీసుకొస్తూ శంషాబాద్ భద్రతాదికారులకు పట్టుబడ్డారు. నిందితులు సదరు బంగారాన్ని క్యాప్సుల్స్ రూపంలో ప్రమాదకరంగా మల ద్వారంలో పెట్టుకొని వచ్చినట్లు అధికారులు తెలిపారు. కస్టమ్స్ అధికారుల వివరాల ప్రకారం... మహారాష్ట్ర థానే జిల్లా ఉల్లాస్‌నగర్‌కు చెందిన ఓ వ్యక్తి గురువారం దుబాయి నుంచి హైదరాబాద్‌కు వస్తున్నాడు. ఈ క్రమంలో 538 గ్రాముల బంగారాన్ని (పేస్ట్ రూపంలో) పెద్ద క్యాప్సుల్స్‌లో నింపి వాటిని ప్రత్యేక శస్త్రచికిత్స ద్వారా మల ద్వారంలో పెట్టుకుని ఎయిర్‌ఇండియా విమానం ఎక్కి శంషాబాద్ విమానాశ్రయంలో దిగాడు. బయటకు వస్తుండగా అతని ప్రవర్తనపై అనుమానం వచ్చిన అధికారులు ఆరుషూలోకి తీసుకుని విచారించగా అక్రమ బంగారం రవాణా గుట్టురట్టయింది. ఆపుపత్రికి తరలించి మల ద్వారంలో ఉన్న మూడు క్యాప్సుల్స్‌ను బయటకు తీసి బంగారాన్ని స్వాధీనం చేసుకున్నారు. సదరు బంగారం విలువ రూ.17.56 లక్షలు ఉంటుందని అధికారులు తెలిపారు. మరో మటనలో అదే ప్రాంతానికి చెందిన మరోవ్యక్తి గురువారం షార్జా నుంచి ఇండిగో ఎయిర్‌లైన్స్ విమానంలో ప్రయాణించి శంషాబాద్ విమానాశ్రయంలో దిగాడు. అతని ప్రవర్తనపై అనుమానం వచ్చి విచారించగా బంగారం అక్రమరవాణా విషయం బయటపడింది. నిందితున్ని ఆసుపత్రికి తరలించి శస్త్రచికిత్స చేసి మల ద్వారం నుంచి రెండు క్యాప్సుల్స్ బయటకు తీసి 192 గ్రాముల బంగారాన్ని స్వాధీనం చేసుకున్నారు. దీని విలువ రూ.6.29 లక్షలు ఉంటుందని తెలిపారు. ఇద్దరు నిందితులు ఒకే ప్రాంతానికి చెందినవారు కావడంతో తెరవెనుక ఉన్న అసలు సూత్రధారులపై ఆరా తీస్తున్నామని, నిందితులను అరెస్టు చేసి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నట్లు అధికారులు తెలిపారు.

*షరతులు వర్తిస్తాయి. సరుకు ఉన్నంత వరకు మాత్రమే ఆఫర్ చెల్లుతుంది. ఆఫర్ కేవలం ఎంపిక చేయబడిన మర్చాండైజ్ పై మాత్రమే చెల్లుతుంది. కేవలం MRP విలువ పై మాత్రమే ఉచిత మర్చాండైజ్ జారీ చేయబడతాయి. ఈ ఆఫర్ లేకుండా కూడా మర్చాండైజ్ లభిస్తాయి. ఆఫర్ పొందడానికి 2 బిల్లులు/ఆఫర్లని కలపరాదు. కూపన్ల నియమ మరియు నిబంధనలు కూపన్‌లో పేర్కొనబడ్డాయి. తదుపరి వివరాల కోసం స్టోర్ సిబ్బందిని అడగండి.

Editor: Ramoji Rao, Printed and Published by him on behalf of Ushodaya Publications, a division of Ushodaya Enterprises Private Limited, and printed at Eenadu Press, Alugunoor, Karimnagar - 505 527, Telangana. Cell: 99590 21802, 99590 21803 RNI No. 52793/92, Regd. No. G/RN/KAR/48/2018-20 Eenadu, Karimnagar. Air surcharge extra. Mumbai, Kolkata, Goa. Re.1-00, Portblair Rs.10.00

కుర్రకారు గ్లాంజా

గ్లాంజా అనే జర్మన్ పదానికి అర్థం ఆకర్షణీయమైంది, మెరుపులాంటిదని. పేరుకు తగ్గట్టే ప్రీమియం హ్యాచ్‌బాక్ సెగ్మెంట్‌లో మెరుపులా దూసుకొచ్చింది గ్లాంజా. కుర్రకారే లక్ష్యంగా స్టైలిష్ డిజైన్‌తో, చెప్పుకోదగ్గ ఫీచర్లు జత చేశారు. మాన్యువల్, సీవీటీ సెగ్మెంట్లలో వచ్చిన కారులో నాలుగు రకాలున్నాయి. ఈ విభాగంలో టయోటాకి ఇదే తొలి మోడల్. కేఫ్ వైట్, స్పోర్టిన్ రెడ్, ఇనస్టా బ్లూ, గేమింగ్ గ్రే, ఎంటిసింగ్ సిల్వర్.. ఇలా ఐదు రంగుల్లో లభిస్తోంది.

నచ్చేలా డిజైన్

రూపం, పరిమాణంలో మారుతిసుజుకీ బ్యాలెనోని పోలి ఉంది. డీఆర్ఎల్ ఎల్ఈడీ ప్రొజెక్టర్ హెడ్‌ల్యాంప్‌లు, మసక వేళలో దారిచూపే ఫాగ్ ల్యాంప్‌లు, ఫ్రంట్ బంపర్ స్పాయిలర్లు, త్రికోణాకారంలో స్టైలిష్ బంపర్లు, ఫ్లోటింగ్ రూఫ్, క్రోమ్ డోర్ హ్యాండిళ్లు, రేయర్ వైపర్లు, వజ్రాకారపు 16 అంగుళాల అలాయ్ చక్రాలు.. బండి స్టైలిష్ డిజైన్‌కి ప్రతిరూపంగా ఉన్నాయి.

ఫీచర్లు భళా

హ్యాచ్‌బాక్ సెగ్మెంట్‌లో అత్యధిక ఫీచర్లున్న కారు మాదేనంటోంది టయోటా. యూబీ ప్రొటెక్షన్ గ్లాస్, ఇంజిన్ పుష్ స్టార్ట్/స్టాప్ బటన్, ఎలక్ట్రిక్ ఆటో అడ్జస్టబుల్ ఓఆర్ఎంలు, ఎలక్ట్రిక్ పవర్ స్టీరింగ్, స్మార్ట్‌ఫోన్‌తో అనుసంధానం చేసుకునే నావిగేషన్ చెప్పుకోదగ్గ ప్రత్యేకతలు. లోపల డ్యుయెల్ టోన్ ఫ్యాబ్రిక్ సీట్లు కళ్లకింపుగా ఉన్నాయి. హెడ్‌రూం, లెగ్‌రూం విశాలంగా ఉన్నాయి. టీఎఫ్‌టీ తాకే తెర, నాలుగు స్పీకర్లు, రెండు ట్వీటర్లు.. వినోదం పంచుతాయి. ఇది ఆండ్రాయిడ్ ఆటో, యాపిల్ కార్‌ప్లేలతో పని చేస్తుంది.

సాంకేతికంగా..

గ్లాంజా ఇంజిన్ బీఎస్-6తో ప్రమాణాలతో వచ్చింది. 1.2లీటర్ల, 4 సిలిండర్ కె సిరీస్ పెట్రోల్ ఇంజిన్‌తో పనిచేస్తుంది. 89.7పీహెచ్ సామర్థ్యం దీని సొంతం. బేస్ మోడళ్లో డ్రైవరు పక్కసీటు కింద లిథియం-ఆయాన్ బ్యాటరీ అమర్చారు. ఇది టార్క్ అసిస్ట్, ఐడల్ స్టార్ట్/స్టాప్, బ్రేక్ ఎనర్జీ రీ-జనరేషన్ కోసం పని చేస్తుంది. ముందు డిస్క్ బ్రేక్‌లు, వెనక డ్రమ్ బ్రేక్‌లు ఉన్నాయి.

భద్రతకి ప్రాధాన్యం

భద్రతా ఫీచర్లకి కొదవ లేదు. ముందు డ్రైవర్, ప్యాసింజర్ ఎయిర్‌బ్యాగ్‌లున్నాయి. చైల్డ్ సీటు బిగించే వెసులుబాటు, ఈబీడీతో కూడిన యాంటీ లాక్ బ్రేకింగ్ వ్యవస్థ (ఏబీఎస్), బ్రేక్ అసిస్టెన్స్.. ప్రమాదాల్లో రక్షణగా ఉంటాయి. రివర్స్ పార్కింగ్ కెమెరా, రివర్స్ పార్కింగ్ సెన్సర్లు, స్పీడ్ వార్నింగ్ అలారం ఇతర సేఫ్టీ ఫీచర్లు. టోటల్ ఎఫెక్టివ్ కంట్రోల్ టెక్నాలజీ (టెక్)తో పని చేస్తుంది. అంటే ఏదైనా ప్రమాదం జరిగినప్పుడు సాధారణంగా బాడీ మొత్తంపై ఆ ప్రభావం ఉంటుంది. కానీ ఈ టెక్నాలజీతో దెబ్బ తగిలినచోట మాత్రమే డ్యామేజీ అవుతుంది.

బూట్‌స్పేస్: 330లీటర్లు
మైలేజీ: 23.87కిమీ/లీ (మాన్యువల్), 19.56కిమీ/లీ (సీవీటీ)
పోటీదారులు: మారుతిసుజుకీ బ్యాలెనో, హ్యుందాయ్ ఐ20, హోండా జాజ్
ప్రత్యేకత: మూడేళ్ల/లక్ష కిలోమీటర్ల వారెంటీ ఇస్తున్నారు. పోటీదారులతో పోల్చుకుంటే ఇది దాదాపు రెట్టింపు సర్వీసు. గ్లాంజా కోసమే ప్రత్యేకంగా సర్వీస్ సెంటర్, టీం ఏర్పాటు చేశారు.
ధర: రూ.7.25లక్షల నుంచి రూ.8.95లక్షలు.

ధర పది లక్షల్లోపు.. లక్ష్యం ఎగువ మధ్యతరగతి, కుర్రకారు...
ఆకట్టుకునే హంగులతో వచ్చేసింది టయోటా గ్లాంజా!
అబ్బురమైన ఫీచర్లు.. విలాసాల అనుభూతి అందించడానికి దూసుకొచ్చింది లెక్సస్ ఈఎస్300హెచ్!
దిలాసా ప్రయాణం.. అదిరిపోయే సౌకర్యాలు కావాలనుకునే వారికిది ఛాయిస్...
ఏ విభాగంలో వచ్చినా కంపెనీల టార్గెట్ కొనుగోలుదారుల్ని ఆకట్టుకోవడమే...
ఈ రెండింటినీ ఆధునిక సొబగులతో.. అందరు మెచ్చేలా రూపొందించాం అంటున్నాయి కంపెనీలు...
ఆ ప్రత్యేకతల స్టీరింగ్ తిప్పేద్దాం రండి.

హంగుల హ్యాచ్‌బాక్.. విలాసాల లెక్సస్!

తెలివైన టెక్నాలజీతో..

మార్కెట్లో లగ్జరీ కార్లకు కొదవ లేదు. విలాసవంతమైన వాటితోపాటు అత్యాధునిక టెక్నాలజీ ఉన్నవి మాత్రం కొన్నే. ఈ మధ్య విడుదలైన లెక్సస్ ఈఎస్ 300హెచ్ అదే తరహా ఫీచర్లతో వచ్చింది.

● ఇది పెట్రోల్, విద్యుత్తు బ్యాటరీతో పనిచేసే హైబ్రిడ్ ఇంజిన్ కారు. ఈ సెగ్మెంట్‌లో హైబ్రిడ్ వాహనాలు తక్కువే. దీని ప్రత్యేకత ఏంటంటే.. కారు పెట్రోల్‌తో నడుస్తున్నపుడు ఆ వేగానికి, బ్రేక్ తొక్కినపుడు దాన్నుంచి వెలువడే శక్తితో బ్యాటరీ ఛార్జింగ్ అవుతుంది. మళ్లీ ప్రత్యేకంగా ఛార్జింగ్ చేయాల్సిన పన్లేదు. బండి వేగం తగ్గినప్పుడు పెట్రోల్‌కి బదులు బ్యాటరీ పవర్ తీసుకుంటుంది. ఇదంతా ఆటోమేటిగ్గా జరిగిపోతుంటుంది. అందుకే ఈ కారుని 'ఇంటెలిజెంట్ మెషిన్' అంటున్నారు ఆటోమొబైల్ నిపుణులు.

● కార్బన్ న్యూట్రల్, ఎమిషన్ ఫ్రీ కారు ఇది. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించడంతో కాలుష్య ఉద్గారాలు అతి తక్కువగా వెలువడతాయి. ఇంజిన్ ఆన్‌లో ఉన్నా, వేగంగా వెళ్తున్నా లోపలున్న వారికి అసలేం శబ్దం వినిపించదు. బీఎస్-6 ఇంజిన్‌తో నడుస్తుంది.

● ఈ కారుతోపాటు ఏటీఎం కార్డులాంటి చిన్న స్మార్ట్‌కార్డ్ ఇస్తారు. ఇది మన జేబులో ఉంటే చాలు. కారు దగ్గరికి వెళ్లి హ్యాండిల్ పట్టుకుంటే అన్‌లాక్/లాక్ అవుతుంది. డోర్ హ్యాండిళ్లలో ఉండే సెన్సర్ల ఆధారంగా కారు తాళం చెవి లేకుండా ఇలా పని చేస్తుంది.

● కారులో హెడ్‌అప్ డిస్‌ప్లే ఉంది. వాహన వేగం, ఏ ఇంధనంతో నడుస్తోంది, గమ్యస్థానం ఎంత దూరంలో ఉంది.. ఈ వివరాలన్నీ డ్రైవరుకి ఎదురుగా విండ్‌షీల్డ్ అద్దంపై కనిపిస్తుంటాయి. ఇన్‌బిల్ట్ శాటిలైట్ నావిగేషన్ ఉంది. వెళ్లాల్సిన గమ్యాన్ని సెట్ చేస్తే ఎదురుగా అద్దంపై మార్గం కనిపిస్తుంది.

● వైర్‌లెస్ ఛార్జింగ్ సిస్టమ్‌తో మన స్మార్ట్‌ఫోన్‌ని ఛార్జ్ చేసుకోవచ్చు. సాధారణంగా చల్లదనం కావాలంటే మనం ఏసీ ఆన్ చేసుకుంటాం. దీంట్లో మాత్రం సీట్లలోనే కూలర్లు, హీటర్లు రెండూ ఉంటాయి. మీట నొక్కితే చల్లదనం, వెచ్చదనం ఏది కావాలనుకున్నా సీట్లోంచే ఒంటికి తగులుతుంది.

● కారు నడిపేవాళ్లు ఇంట్లో ముగ్గురున్నారనుకోండి. వాళ్ల ఎత్తు, కూర్చునే విధానం ఆధారంగా నచ్చినట్టు స్టీరింగ్ అడ్జస్టమెంట్, సీటు జరుపుకోవడం, హెడ్‌అప్ తెర అడ్జస్టమెంట్ చేసుకుంటారు. వేరేవాళ్లు డ్రైవింగ్ సీట్లో కూర్చునే ప్రతిసారీ మార్చాలి. ఆ ఇబ్బంది లేకుండా మూడు రకాల పొజిషన్స్ మెమొరీలున్నాయి. ఒక్కొక్కరికి ఒక్కో నెంబర్ కేటాయిస్తే సరి. ఆ నెంబర్ నొక్కగానే అన్నీ మారిపోతాయి.

● ఈఎస్ 300హెచ్‌లో 13 అంగుళాల హెచ్‌డీ టచ్‌స్క్రీన్ డిస్‌ప్లే బారీ వినోదం పంచుతుంది. 17 స్పీకర్లతో కూడిన అత్యంత నాణ్యమైన మార్క్ లెవిన్సన్ ఆడియో సిస్టమ్‌తో హోంథియేటర్‌లో ఉన్న అనుభూతి కలుగుతుంది.

మెకానిక్ గురూ

ఆన్‌లైన్‌లో బీమా రెన్యువల్?

■ గతేడాది ఏప్రిల్లో ద్విచక్రవాహనం తీసుకున్నాను. అప్పుడు చేయించిన బీమా గడువు తీరింది. రెన్యువల్ చేసుకోవాలని ఇన్సూరెన్స్ కంపెనీ నుంచి ఫోన్లు, సందేశాలు వస్తున్నాయి. బండి కొన్నపుడు ఎంత మొత్తం ప్రీమియం చెల్లించానో గుర్తు లేదు. ఇప్పుడు రెన్యువల్ చేయించడానికి ఎంత కట్టాలి? ఆన్‌లైన్‌లో బీమా పునరుద్ధరించుకోవచ్చా? పూర్తి సమాచారం తెలుపగలరు.

- రవిసారథి, చింతలపూడి

మీ వాహనం ఇన్‌వాయిస్ కాపీతో బీమా కంపెనీ ప్రతినిధులను కలవండి. పూర్తి వివరాలు అందిస్తారు. రెన్యువల్ ఆన్‌లైన్‌లో కూడా చేసుకోవచ్చు. చాలా బీమా కంపెనీలు ఈ అవకాశం అందిస్తున్నాయి. ప్రస్తుతం భారత్‌లో ఉన్న నిబంధనల ప్రకారం బీమా చేయించడం, ముఖ్యంగా థర్డ్‌పార్టీ కవర్ ఆయ్యే ఇన్సూరెన్స్ తప్పనిసరి. ఆన్‌లైన్ ఆప్షన్ ఉన్న బీమా కంపెనీ వెబ్‌సైట్‌లోకి వెళ్లి బండి రిజిస్ట్రేషన్ నంబర్, గత పాలసీ నంబర్ నమోదు చేస్తే చాలు.. కాంప్రహెన్సివ్, థర్డ్‌పార్టీ, బంపర్ టు బంపర్.. ఇలా ప్రతి ప్రీమియానికి ఎంత చెల్లించాలో చూపిస్తాయి. డబ్బులు చెల్లించి పాలసీ కొనుక్కోవచ్చు. కొన్ని కంపెనీలు డిస్కౌంటు కూడా ఇస్తున్నాయి.

■ రూ.10 లక్షల బడ్జెట్‌లో కారు కొనాలనుకుంటున్నాను. నెలకు వెయ్యి కిలోమీటర్ల వరకు ప్రయాణిస్తాను. మంచి ప్రయాణ అనుభూతి, సౌకర్యవంతంగా ఉండే ఆటోమేటిక్ కారు సూచించండి. మాది నలుగురు సభ్యులున్న కుటుంబం.

- ఇంద్రసేనారెడ్డి, మిర్యాలగూడ

మీ అవసరాలరీత్యా ఆటోమేటిక్ ట్రాన్స్‌మిషన్ పెట్రోల్ కారు ఎంచుకుంటే బాగుంటుంది. వీటితో ప్రయాణం సాఫీగా ఉంటుంది. మారుతిసుజుకీ, టాటా మోటార్స్ ఈ విభాగంలో ఉన్నాయి. హోండా, హ్యుందాయ్, టాటా బ్రాండ్లు కంటిన్యుయెస్లీ వేరియేబుల్ ట్రాన్స్‌మిషన్ (సీవీటీ) అందిస్తున్నాయి. ఫోర్డ్, ఫోక్స్‌వాగన్ కార్లు డ్యుయెల్ క్లచ్ ఆటోమేటిక్ ట్రాన్స్‌మిషన్‌తో వస్తున్నాయి. వీటిలో మరింత ఆత్యాధునిక టెక్నాలజీ ఉపయోగిస్తారు. ధర కూడా కాస్త ఎక్కువే. ఏఎంటీ విభాగంలో మారుతిసుజుకీ స్విఫ్ట్, స్విఫ్ట్ డిజైర్ మంచి మైలేజీనిస్తున్నాయి. బ్యాలెనో సీవీటీ విభాగంలో వచ్చింది. ఇదే ధరలో టాటా నెక్సాన్, సుజుకీ విటారా బ్రెజ్జా, ఫోర్డ్ ఎకోస్పోర్ట్, మహీంద్రా ఎక్స్‌యూవీ100 లాంటి ఎస్‌యూవీలు కూడా అందుబాటులో ఉన్నాయి. ఇందులో డీజిల్‌వే ఎక్కువ. ఇవికాకుండా హోండా జాజ్, సుజుకీ బ్యాలెనో, హ్యుందాయ్ ఐ20, ఫోక్స్‌వాగన్ పోలోలాంటి ప్రీమియం హ్యచ్‌బాక్‌లు.. హోండా అమేజ్, సుజుకీ డిజైర్, హోండా ఎక్సెంట్‌లాంటి సెడాన్ కూడా మీరు అడిగిన బడ్జెట్‌లో దొరుకుతాయి.

- హర్షిన్ లాల్‌పేట్, ఆటోమొబైల్ నిపుణుడు

(మీకూ ఇలాంటి సందేహాలు, సమస్యలు ఉంటే రాసి పంపండి. నిపుణులతో సమాధానాలు ఇప్పిస్తాం)

వెరైటీ

డోమినర్ రికార్డు సాహసం

మూడు ఖండాలు.. 15 దేశాలు.. 99 రోజులపాటు ఎడతెరిపి లేకుండా 51 వేల కిలోమీటర్ల ప్రయాణం. వెరసి ప్రపంచ రికార్డు. ఈ భారీ టూర్‌కి చిరునామాగా నిలిచింది భారతీయ ఆటోమొబైల్ కంపెనీ బజాజ్ ఆటో. 'పోలార్ ఒడిస్సీ' పేరుతో ఈ సాహసోపేత యాత్రను సాగించిన బౌత్సాహిక రైడర్లు దీపక్ కామత్, అవినాష్ పీఎస్, దీపక్ గుప్తా ముగ్గురూ భారతీయులే. డోమినర్ మోడల్ మోటార్‌సైకిల్‌పై ప్రయాణించిన

ఈ దారిని ప్రపంచంలోనే రెండో అత్యంత కఠినమైన మార్గంగా పరిగణిస్తారు. ప్రమాదకర లోయలు, ఎడారులు, బండి ముందుకు కదలనంత మట్టిరోడ్లు, మంచు తుపాన్లు, చిట్టడవులు, గడ్డ కట్టించే మైనస్ 22 డిగ్రీల ఉష్ణోగ్రత, ప్రాణాలు తీసే 54 డిగ్రీల వేడి.. ఇలాంటి కఠిన సవాళ్లు ఎన్నింటినో ఎదుర్కొని మన రైడర్లు అర్జెంటీనా నుంచి అంటార్కిటికా వరకు యాత్ర విజయవంతంగా పూర్తి చేశారు. కెనడా నుంచి మొదలై అమెరికా, మెక్సికో, కోస్టారికా, పనామా, కొలంబియాల గుండా సాగి చివరికి అర్జెంటీనాలో ముగిసింది టూర్. బైకర్లు, లాంగ్ టూరర్లకు అనుభవ పాఠాలు అనదగ్గ ఈ యాత్ర వివరాలు బాగా ప్రాచుర్యం పొందాయి. యూట్యూబ్‌లో మీరూ వీక్షించవచ్చు.
youtu.be/TJgbYE7Gsb0

సెలెబ్రిటీ వెహికిల్

కలినాన్ వచ్చేసింది

రోల్స్‌రాయిస్ కలినాన్‌ని కదిలే రాజసౌధం అంటుంటారు. విలాసవంతమైన ఫీచర్లుండటంతో దీనికి ఆ పేరొచ్చింది. ఇది ప్రపంచంలోని అత్యంత ఖరీదైన ఎస్‌యూవీల్లో ఒకటి. అలాంటి ఈ కారుని సొంతం చేసుకున్న తొలి బాలీవుడ్ వ్యక్తిగా భూషణ్‌కుమార్ నిలిచారు. ఆయన టీ-సిరీస్ కంపెనీ అధినేత, నిర్మాత. భారత్‌లో ఇంతకుముందు దీనికి ఓనరైన వాళ్లలో వ్యాపార దిగ్గజం ముఖేష్ అంబానీ ఉన్నారు. ఖరీదు ఆన్‌రోడ్‌లో రూ.ఎనిమిది కోట్లు పైమాటే. 6.8 లీటర్ల వీ12 పెట్రోల్ ఇంజిన్, 560బీహెచ్‌పీ బారీ పవర్‌ని ఉత్పత్తి చేసే జంట టర్బోఛార్జర్లు.. ఐదు సెకన్లలో వంద కిలోమీటర్ల వేగం అందుకునే సామర్థ్యం, గంటకి 250 కిలోమీటర్ల ఆత్యధిక వేగంతో దూసుకెళ్లే సత్తా దీని సొంతం. విలాసాల కార్లని ఇష్టపడే భూషణ్‌కుమార్ గ్యారేజీలో మెర్సిడెస్ మేబాక్ ఎస్500, ఫెరారీ 458 ఇటాలియా స్పైడర్, బెంట్లీ ఫ్లైయింగ్ స్పర్‌లతో పాటు మరో మూడు వాహనాలు కొలువు ఉన్నాయి.

ఈనాడు సినిమా

ఈ వయసులో పెళ్లేంటి?



రకుల్‌ప్రీత్ సింగ్, నాగార్జున

ఏ వయసులో జరగాల్సిన ముచ్చట ఆ వయసులోనే జరగాలంటారు పెద్దలు. అయితే అతనికి మాత్రం వయసైపోయాక జ్ఞానోదయమైంది. యవ్వనంలో ఉన్నప్పుడు పెళ్లంటే చిరాకు పడ్డాడు. అది కాస్త కరిగిపోయాక... 'నాకూ ఓ పెళ్లాం కావాలి' అని ఆరాటపడ్డాడు. పిల్లల్ని కాలేజీలకు పంపాల్సిన వయసులో పెళ్లేంటి? అని ఇంట్లోవాళ్లు కంగారు పడ్డారు. మరి అతగాడికి పెళ్లయ్యిందా? పెళ్లి కోసం, మూడు ముళ్లూ వేయడం కోసం, తన జీవిత భాగస్వామిని ఎంచుకోవడం కోసం అతగాడేం చేశాడో తెలుసుకోవాలంటే 'మన్మథుడు 2' చూడాల్సిందే. నాగార్జున కథానాయకుడిగా నటిస్తున్న చిత్రమిది. రకుల్‌ప్రీత్ సింగ్ కథానాయిక. రాహుల్ రవీంద్రన్ దర్శకత్వం వహిస్తున్నారు. నాగార్జున, పి. కిరణ్ నిర్మాతలు. గురువారం టీజర్ విడుదలైంది. ఆగస్టు 9న ఈ చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తారు. "ఈ తరహా పాత్రలో నటించడం నాగార్జునకు ఇదే కొత్త. ఆయన పాత్రని మలిచిన విధానం ఆకట్టుకుంటుంద"ని చిత్రబృందం తెలిపింది.

నా సినిమాను ప్రశంసిస్తే భయమేస్తుంది

సల్మాన్ ఖాన్

ఏ నటుడైనా తను నటించిన సినిమాను విమర్శకులు ప్రశంసిస్తే, సంతోషపడతారు. కానీ సల్మాన్ ఖాన్‌కు మాత్రం అలాంటి ప్రశంసలు వింటే భయం వేస్తుందట. వినడానికి ఆశ్చర్యంగా అనిపిస్తోంది కదూ. ఆ సంగతి సల్మానే చెబుతున్నాడు. "ఓ సినిమా ఫలితాన్ని నేను బాక్సాఫీసు వసూళ్లతోనే బేరీజు వేస్తాను. వాటి ద్వారానే ప్రేక్షకులకు నచ్చిందా లేదా అన్నది తెలుస్తుంది. అంతే తప్ప ఎవరో (విమర్శకులు) మంచి రేటింగులు ఇచ్చినా, లేదా విమర్శించినా నేను పట్టించుకోను. విమర్శించడమే వారికి ఉపాధి. దేవుడి ఆశీర్వాదంతో వారికి ఇంకొంచెం ఎక్కువ ఆహారం దొరకాలనుకుంటా. ఒక వేళ వారు నా సినిమాలకు అద్భుతమైన రేటింగులిచ్చినా నాకు భయమేస్తుంది. ఎందుకంటే వారి ఆలోచన విధానం ప్రేక్షకుల అభిరుచితో ఎప్పటికీ సరిపోలదు. అందుకే వారు మెచ్చుకున్నారు కాబట్టి ఆ సినిమా అదదేమో అని అనుమానపడుతుంటాను. నా వరకూ ప్రేక్షకులు థియేటర్లో అడుగుపెట్టాక బయటి ప్రపంచాన్ని మర్చిపోయి సినిమాను ఆస్వాదించాలి. దాంతో పాటు ఆ కథలోని స్ఫూర్తిని అందిపుచ్చుకుని ఓ మంచి వ్యక్తిగా థియేటర్ బయటకు వెళ్లాలి. ఓ సినిమాను ఎంచుకునేటప్పుడు ఈ విషయాలనే దృష్టిలో పెట్టుకుంటాన"న్నారు సల్మాన్. ఆయన నటించిన 'భారత్' ఇటీవలే విడుదలై ఆకట్టుకుంటోంది.

కార్తీక్ ఆనంద్, డింపుల్ హయతి

ప్రేమ సందడి

కార్తీక్ ఆనంద్, షాలిని, మున్నా, డింపుల్ హయతి ప్రధాన పాత్రలు పోషించిన చిత్రం 'యురేకా'. కార్తీక్ ఆనంద్ దర్శకుడు. ప్రశాంత్ తాత నిర్మాత. చిత్రీకరణ పూర్తయింది. దర్శకుడు మాట్లాడుతూ "ఇదో అందమైన ప్రేమకథ. థ్రిల్లర్ నేపథ్యంలో సాగుతుంది. మలుపులు ఆకట్టుకుంటాయి. నటీనటులు కొత్తవాళ్లైనా రాణించారు. త్వరలోనే పాటల్ని విడుదల చేస్తాం. వీలైనంత త్వరగా ఈ చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తామ"న్నారు. సంగీతం: నరేష్ కుమరన్.

రంగుపై భన్సాలీ చిత్రం

సంజయ్ లీలా భన్సాలీ

నల్లగా ఉన్న అమ్మాయి తన రంగు గురించి చాలా నిరాశతో ఉంటుంది. తన రంగు కారణంగానే ఉద్యోగ అవకాశాలు రావడం లేదని చింతిస్తూ ఉండగా మా కంపెనీ క్రీమ్ వాడండి... మీ చర్మం రంగు తెల్లగా మారిపోతుందంటూ ఓ అందమైన సినిమా తార చెబుతుంది. ఆ క్రీమ్ వాడగానే నల్ల అమ్మాయి తెల్లగా మెరిసిపోవడమే కాదు మంచి ఉద్యోగం సంపాదిస్తుంది.... చర్మం రంగుకి సంబంధించి ఈ తరహా ప్రకటనలు చాలానే చూస్తుంటాం. ఈ మధ్య కాలంలో ఈ విషయంపై చాలామంది గళమెత్తారు. రంగుకీ, వ్యక్తిత్వానికి, విజయానికీ సంబంధం ఉండదు అంటూ చాలామంది నిరూపించారు కూడా. చర్మపు రంగు... సౌందర్య ఉత్పత్తుల పరిశ్రమలు... ఈ నేపథ్యంలో ఓ చిత్రాన్ని నిర్మించడానికి స్నాహాలు చేస్తున్నారు ప్రముఖ బాలీవుడ్ దర్శకుడు సంజయ్ లీలా భన్సాలీ. ఆయన ప్రస్తుతం సల్మాన్‌ఖాన్, ఆలియాభట్‌తో 'ఇన్‌షా అల్లా' తెరకెక్కించే పనిలో ఉన్నారు. ఈ చిత్రం తర్వాత కొత్త నటులతో ఈ కథను తీయాలనేది సంజయ్ ఆలోచన అని బాలీవుడ్ సమాచారం. పలువురి దర్శకుల్ని పరిశీలిస్తున్నారు. ప్రపంచవ్యాప్తంగా అందరికీ సంబంధించిన కథాంశం కాబట్టే ఈ కథను భన్సాలీ నిర్మించబోతున్నారని ఆయన సన్నిహిత వర్గాలు చెబుతున్నాయి.

మోహన్‌బాబు

సూర్య చిత్రంలో మోహన్‌బాబు

విలక్షణ నటుడిగా పేరు తెచ్చుకున్నారు మోహన్ బాబు. పాత్ర నచ్చితే మరో హీరో సినిమాలోనూ నటించడానికి రెడీ అంటున్నారు. ఎన్టీఆర్‌తో కలిసి 'యమదొంగ'లో నటించారు. ప్రభాస్ 'బుజ్జిగాడు'లోనూ మెరిశారు. ఇప్పుడు సూర్య చిత్రంలో ఓ కీలక పాత్ర పోషించడానికి అంగీకరించారు. సూర్య కథానాయకుడిగా తెలుగు, తమిళ భాషల్లో ఓ చిత్రం తెరకెక్కుతోంది. సుధా కొంగర దర్శకత్వం వహిస్తున్నారు. సూర్య నిర్మాత. ఈ చిత్రంలో మోహన్‌బాబు కూడా నటిస్తున్నారు. గురువారం చెన్నైలో ఆయనపై కొన్ని కీలక సన్నివేశాల్ని తెరకెక్కించారు. సుధ, మంచు లక్ష్మీ ప్రసన్న మంచి మిత్రులు. లక్ష్మీ ప్రసన్న చెప్పడం వల్లే, మోహన్‌బాబు ఈ సినిమాలో నటించడానికి ముందుకొచ్చారని, దాంతో పాటు ఆయనకు కథ బాగా నచ్చిందని చిత్రబృందం తెలిపింది.

సూర్య

బాలకృష్ణపై క్లాప్‌నిస్తున్న వి.వి.వినాయక్

'సింహా'గర్జన మొదలైంది

నందమూరి బాలకృష్ణ - కె.ఎస్.రవికుమార్ కలయికలో 'జై సింహా' వచ్చింది. గతేడాది సంక్రాంతి బరిలో నిలిచిన ఈ చిత్రం మంచి విజయాన్ని సాధించింది. ఇప్పుడు మరోసారి వీరిద్దరూ కలసి పనిచేస్తున్నారు. బాలకృష్ణ కథానాయకుడిగా హ్యాపీ మూవీస్ సంస్థ ఓ చిత్రాన్ని నిర్మిస్తోంది. కె.ఎస్.రవికుమార్ దర్శకుడు. సి.కల్యాణ్ నిర్మాత. గురువారం హైదరాబాద్‌లో లాంచనంగా ప్రారంభమైంది. తొలి సన్నివేశానికి ప్రముఖ దర్శకుడు వి.వి.వినాయక్ క్లాప్‌నిచ్చారు. బోయపాటి శ్రీను కెమెరా స్విచ్చాన్ చేశారు. కోదండరామిరెడ్డి గౌరవ దర్శకత్వం వహించారు. "ఈ చిత్రానికి ప్రముఖ దర్శకుడు పరుచూరి మురళి కథ అందించారు. వచ్చే నెలలో షూటింగ్ మొదలెడతాం. కథా నాయిక, మిగిలిన వివరాలు త్వరలో ప్రకటిస్తామ"న్నారు నిర్మాత. చిరంతన్ భట్ సంగీతం అందిస్తున్నారు. ఛాయాగ్రహణం: రాంప్రసాద్, కళ: చిన్నా, మాటలు: రత్నం.

ఇది నా జీవితమేనా!

రష్మిక

"జీవితాల్లో మార్పు సహజమని తెలుసు. కానీ అతి తక్కువ సమయంలోనే, నమ్మశక్యం కాని రీతిలో నా జీవితం మారిపోయిం"దని చెబుతోంది కథానాయిక రష్మిక మందన్న. తెలుగులో వరుసగా అగ్ర కథానాయకుల సరసన అవకాశాలు అందుకుంటూ బిజీగా గడుపుతోంది. కన్నడలో ప్రయాణం మొదలుపెట్టిన రష్మిక, తెలుగుతోపాటు తమిళంలోనూ నటిస్తోంది. అనుకోకుండా సినిమా లోకి వచ్చినా స్టార్ నాయికగా ఎదిగారు కదా, వెనక్కి తిరిగి చూసుకుంటే ఏమని పిస్తుందని అడిగితే "ఇది నా జీవితమేనా లేక, వేరొకరి జీవితం లోకి నేనొచ్చానా అనిపిస్తుంది. చిన్నప్పుడు మా ఊరు నుంచి బెంగళూరుకి రావడమే పెద్ద విషయం నాకు. అక్కడ చదువు కోవాలనేది నా కల. అది తీరడంతోపాటు అనుకోకుండా సినిమా అవకాశం కూడా లభించింది. స్టార్ అనే గుర్తింపుపై నమ్మకం లేదు కానీ.. ఇన్ని చిత్రాల్లో అవకాశాలు అందుకుంటూ బిజీగా గడపడం లాంటి విషయాలు గుర్తుకొచ్చిన ప్రతిసారీ ఆశ్చర్యంగా ఉంటుంది. మొదట్లో సినిమా నా జీవితంలో ఓ భాగం అనుకొనేదాన్ని. ఇప్పుడు సినిమానే జీవితం అనిపిస్తోంద"ని చెప్పింది రష్మిక.

ప్రియాంక చోప్రా

'స్కై ఈజ్ పింక్' ఓ అందమైన అనుభవం

ఈమధ్య హాలీవుడ్‌పై దృష్టిసారించిన ప్రియాంక చోప్రా మూడేళ్ల విరామం తర్వాత 'ది స్కై ఈజ్ పింక్'తో మళ్లీ బాలీవుడ్ ప్రేక్షకులను పలకరించబోతోంది. ప్రధాన పాత్రలో నటించడంతో పాటు ఈ సినిమా నిర్మాణంలోనూ పాలు పంచుకుందామె. సోనాలి బోస్ తెరకెక్కించిన ఈ చిత్రాన్ని రోనీ స్క్రూవాలా, సిద్ధార్థ్‌రాయ్ కపూర్‌లతో కలసి నిర్మించింది ప్రియాంక. ఆమె నిర్మిస్తున్న తొలి హిందీ చిత్రమిది. అరుదైన వ్యాధితో బాధ పడుతున్నా 15 ఏళ్లకే రచయిత్రిగా, మోటివేషనల్ స్పీకర్‌గా గుర్తింపు తెచ్చుకున్న అయిషా చౌధరీ జీవితం ఆధారంగా ఈ చిత్రం తెరకెక్కింది. ఫర్హాన్ అక్తర్, జైరా వాసిం కీలక పాత్రల్లో నటించిన ఈ సినిమా నిర్మాణానంతర కార్యక్రమాలు పూర్తయ్యాయి. ఈ సందర్భంగా ప్రియాంక ఓ భావోద్వేగభరితమైన పోస్టును పంచుకుంది. "ఈ సినిమా నాకు ఎన్నో విధాలుగా ప్రత్యేకమైంది. అందరికీ తెలియాల్సిన ఓ కథకు, పాత్రకు జీవం పోయడానికి నన్ను ఎంచుకున్నందుకు ధన్యవాదాలు. ఈ సినిమా సవాల్‌తో కూడిన ఓ అందమైన అనుభవం. సోనాలి నా మీద నమ్మకం ఉంచినందుకు గర్వంగా ఉంది. పది నెలలు శ్రమించి ఇంతటి అందమైన సినిమాను అందించిన చిత్రబృందానికి కృతజ్ఞతల"ని తెలిపింది ప్రియాంక. ఈ చిత్రం అక్టోబరు 11న విడుదలవుతోంది.

అంజలి ఆనందం

లక్ష్మీరాయ్

అంజలి, లక్ష్మీ రాయ్ ప్రధాన పాత్రలు పోషించిన చిత్రం 'ఆనంద భైరవి'. అదిత్ అరుణ్ కీలక పాత్రధారి. కర్రి బాలాజీ దర్శకుడు. రమేష్ రెడ్డి నిర్మాత. దర్శకుడు మాట్లాడుతూ "అంజలి, లక్ష్మీరాయ్ పాత్రలు పోటాపోటీగా ఉంటాయి. ఆనందిగా అంజలి నటన కట్టిపడేస్తుంది. విశాఖపట్నంలో ఓ సన్నివేశం తెరకెక్కిస్తున్నప్పుడు అంజలికి గాయమైంది. అయినా సరే, దాన్ని లెక్క చేయకుండా షూటింగ్‌లో పాల్గొంది. అంజలి, అదిత్‌ల కెమిస్ట్రీ ఆకట్టుకుంటుంది. త్వరలో లక్ష్మీ రాయ్‌పై ఓ యాక్షన్ సన్నివేశాన్ని తెరకెక్కించబోతున్నామ"న్నారు. సుమన్, బ్రహ్మాజీ, మురళీ శర్మ, జయప్రకాష్, కల్యాణి, ఆశిష్ విద్యార్థి తదితరులు నటిస్తున్నారు. సంగీతం: మణిశర్మ

కొంతకాలం నేలకొచ్చాం అతిథులై ఉండి వెళ్లగా
కోటలైనా కొంపలైనా ఏవీ స్థిరాస్తి కాదుగా
కాస్త స్నేహం కాస్త సహనం పంచుకోవచ్చు హాయిగా
అంతకన్నా సొంతమంటూ ప్రపంచ పటాన లేదుగా

గీతం: ముసుగు వెయ్యొద్దు మనసు మీద...
చిత్రం: ఖడ్గం
రచన: సిరివెన్నెల సీతారామశాస్త్రి

– పంపినవారు: వి.వేణుగోపాల్, జగ్గయ్యపేట

గీతోపదేశం

వసుంధర

శారీమణులు

పండగలైనా, వేడుకలైనా, సమావేశాలైనా... సందర్భానికి తగినట్లు చీరలు ఉంటేనే అందం. అలాంటివే ఇవి. మగువల మనసులు దోచి, పఠుందాతనాన్ని తెచ్చిపెట్టే ఈ చీరలు మహిళామణులకు ప్రత్యేకం.

ఫ్యాషన్ ఫ్యాషన్

సముద్ర నీలం రంగు చీరపై... చిన్న చిన్న సన్నటి గట్లు, పూల మొక్కల ప్రింట్లు... ఈ చీర ఎండల్లో చల్లదనాన్ని ఇస్తుందనడంలో సందేహం లేదు.

నారింజ రంగు చీరపై చిన్న చిన్న పూలబుటీలు, అదే రంగులో చారెడంత అంచు... చీర అందాన్ని రెట్టింపు చేస్తున్నాయి. అధికారిక సమావేశాలకు, సాయంకాల వేడుకలకు చక్కగా నప్పుతుంది.

తెలుపు, బంగారు రంగులకు... గులాబీ ఆకుపచ్చ వర్ణాలను జతచేసిన చీరిది. దీనిపై మొఘల్ బుటీల పనితనం... పసిడి రంగు అంచు. పండగ సందర్భాల్లో కట్టుకంటే ప్రత్యేకంగా కనిపించేలా చేస్తుంది.

నగలు, దుస్తులు: KALANJALI
www.kalanjali.com
www.facebook.com/kalanjaliworld

◆ ఈ చీరలు అన్ని కళాంజలి షోరూంలలో లభిస్తాయి.

ఏనుగు మోటిఫ్‌లతో ఒకటి... పూల ప్రింట్లతో మరొకటి... ఈ సీకో చీరలకు సాటి రాదేది.

మోడల్స్: కృతికా సింగ్ రాలోడ్, ప్రియా మూర్తి, శ్రావణి నిక్కి
ఫొటోలు: పాతూరి పద్మావతి

బంగారం వెండి

13న ముగింపు-క్రితం

తమిళనాడు (రూ. లలో)		
ఆర్నమెంట్ (గ్రా)	3,122	3,119
వెండి (గ్రా)	39.90	39.80

	హైదరాబాద్		విజయవాడ		ప్రొద్దుటూరు		రాజమహేంద్రవరం		విశాఖపట్నం	
బంగారం(24కె)	33,780	33,750	33,760	33,710	33,550	33,550	33,780	33,720	33,500	33,500
ఆర్నమెంట్	31,540	31,530	31,300	31,250	31,070	31,070	31,230	31,190	31,160	31,160
వెండి(కిలో)	37,860	37,800	38,000	38,000	37,800	37,900	37,900	37,800	38,000	38,000

కొత్తు చిల్లీ దోశ

అమ్మ చేత కమ్మగా

కావలిసినవి: దోశలు - అయిదు, నూనె - మూడు పెద్ద చెంచాలు, పెద్ద ఉల్లిపాయ - ఒకటి (సన్నగా తరగాలి), అల్లంవెల్లుల్లి ముద్ద - పెద్ద చెంచా, పెద్ద టొమాటో - ఒకటి (ముక్కలుగా కోసుకోవాలి), పచ్చిమిరపకాయలు - రెండు (చిన్నగా కోసుకోవాలి), ధనియాల పొడి - పెద్ద చెంచా, కారం - పెద్ద చెంచా, జీలకర్ర పొడి - అర చెంచా, పసుపు - పావు చెంచా, నిమ్మరసం - పెద్ద చెంచా, ఉప్పు - తగినంత, కొత్తిమీర తరుగు - అయిదు చెంచాలు.

తయారీ: దోశలను నచ్చిన ఆకారంలో ముక్కలుగా కోసి పక్కన పెట్టుకోవాలి. పొయ్యి వెలిగించి పాన్ పెట్టి నూనె వేసుకోవాలి. అది వేడయ్యాక ఉల్లిపాయలు వేసి లేత బంగారవర్ణం వచ్చేవరకు వేయించాలి. ఇప్పుడు అల్లంవెల్లుల్లి ముద్ద వేసి వాసన పోయేవరకు వేయించాలి. పచ్చిమిర్చి, టొమాటో ముక్కలు, కొత్తిమీర కలిపి మంట తగ్గించాలి. టొమాటో ముక్కలు మగ్గాక పసుపు, కారం, ఉప్పు, ధనియాలు, జీలకర్ర పొడులను వేసి బాగా కలపాలి. ఇది గ్రేవీలా తయారై... నూనె పైకి తేలేవరకు సన్నని మంటపై ఉంచాలి. కోసిపెట్టుకున్న దోశ ముక్కలను ఈ టొమాటో కూరలో కలిపి, కొత్తిమీరతో అలంకరించాలి. రెండు నిమిషాలాగి దింపేసి నిమ్మరసం పిండాలి. దీన్ని ఉల్లిపాయముక్కలతో వేడివేడిగా తినొచ్చు.

జుట్టు పొడిబారుతోంది... పరిష్కారం ఏంటి?

నాకు ముప్పై సంవత్సరాలు. నా జుట్టు రింగులు తిరిగి బాగా ఒత్తుగా ఉంటుంది. దాంతో తల్లో చెమటలు వస్తున్నాయి. తలస్నానం చేస్తే చాలు జుట్టు పొడిబారిపోతోంది. షాంపూలు వాడుతుంటే తల త్వరగా నెరుస్తుందేమోనని భయంగా ఉంది. నాకేదైనా సలహా ఇవ్వగలరు.

– ఓ సోదరి

డియర్ వసుంధర

డా. శైలజ సూరపనేని
బ్యూటీ స్పెషలిస్ట్ డర్మటాలజిస్ట్

మీ జుట్టు రింగులు తిరిగి ఒత్తుగా ఉందంటున్నారు. ఇలాంటప్పుడు వేసవిలో తల్లో చెమటలు పట్టడం సహజమే. తరచూ తలస్నానం చేయడం వల్ల ఈ సమస్య మరింతగా పెరుగుతుంది. వారానికి రెండు, మూడు సార్లు మాత్రమే తలస్నానం చేయాలి. కఠిన రసాయనాలున్న షాంపూలకు దూరంగా ఉండండి. మాడుపై సహజంగా నూనెలు తయారవుతాయి. అవి సరిపడనంతగా ఉత్పత్తి కానప్పుడు జుట్టు పొడిబారే సమస్య పెరుగుతుంది. హెయిర్‌డైలు, స్టైలింగ్ సౌందర్య ఉత్పత్తులను ఎక్కువగా వాడినప్పుడూ ఈ ఇబ్బంది కనిపిస్తుంది. పీహెచ్ శాతం 5 లేదా 5.5 శాతం ఉన్న షాంపూనే ఎంచుకోవాలి. స్టైలింగ్ ఉత్పత్తులు వాడేటప్పుడు ఆల్కహాల్‌లేని రకాల్ని ఉపయోగించాలి. షాంపూ, కండిషనర్ కలిసి ఉన్న రకాలు మార్కెట్‌లో లభిస్తున్నాయి. తలస్నానానికి ముందు జోజోబా, లావెండర్, టీట్రీ వంటి ఎసెన్షియల్ నూనెల్ని కొబ్బరినూనెతో కలిపి జుట్టుకి రాసి మర్దన చేసుకోవాలి. అరగంటాగి తలస్నానం చేయాలి. వేడివేడి నీళ్లతో తలస్నానం చేయడం సరికాదు. గోరువెచ్చని నీటిని ఉపయోగించినా సరే! చివర్లో చల్లటి నీటితో మరోసారి తలను కడగాలి. జుట్టు ఆరోగ్యంగా ఉండటానికి సరైన పోషకాహారం తీసుకోవడం కూడా ముఖ్యమే. పోలిక్‌యాసిడ్, మాంసకృత్తులు, యాంటీఆక్సిడెంట్లు, విటమిన్లు అందేలా చిలగడదుంప, గుమ్మడి, పాలకూర, బాదం, క్యాప్సికం, జామ, చేపలు, బాదం వంటివన్నీ తగు మోతాదులో తీసుకోవాలి. డ్రైరాయిడ్ సమస్య ఉన్నా మాడు పొడిబారుతుంది. తలస్నానం చేసినప్పుడు జుట్టు ఆరాకే చిక్కులు తీసుకోవాలి. ఇంట్లో ఉన్నప్పుడు మరీ బిగుతుగా జడ వేసుకోకుండా వదిలేయాలి. తలస్నానం చేశాక తప్పనిసరిగా కండిషనర్ ఉపయోగించాలి. హెయిర్ కండిషనింగ్ కోసం రెండు కోడిగుడ్డ తెల్లసొన తీసుకుని చెంచా పెరుగు, మరో చెంచా తేనె కలిపి తలకు పట్టించి షవర్ క్యాప్ పెట్టుకోవాలి. అరగంటయ్యాక తలస్నానం చేయాలి. సమపాళ్లలో కొబ్బరి నూనె, ఆముదం కలిపి మాడుకు మర్దన చేసి జుట్టుని శుభ్రం చేసుకున్నా మంచిదే. పొడిబారే సమస్య చాలామటుకూ తగ్గుతుంది.

– మీ సందేహాలను vasubeauty@eenadu.net కు పంపించగలరు.

పిల్లల హరివిల్లు

వానవిల్ అంటే తమిళంలో హరివిల్లు అని అర్థం. ఆ బడిపేరు అదే. అందులో చదువుకునే విద్యార్థులంతా ఒకప్పుడు యాచకులే. అలాంటి పిల్లల జీవితాలను హరివిల్లులా తీర్చిదిద్దేందుకే బడికి ఆ పేరు పెట్టింది దాన్ని ప్రారంభించిన రేవతి.

అది 2004. సునామీతో తమిళనాడులోని చాలా ప్రాంతాలు కకావికలం అయ్యాయి. అక్కడి నాగపట్టణం జిల్లాలో తుపాను దెబ్బకు ఎంతో మంది నిరాశ్రయులయ్యారు. తల్లిదండ్రుల నుంచి తప్పిపోయి ఎక్కడో శిబిరాల్లో ఉన్న పిల్లలు మానసికంగా కుంగిపోయారు. వారిని సాధారణ స్థితికి తీసుకురావడానికి వలంటీర్‌గా వెళ్లింది రేవతి. ఆటపాటలతో వారిని సాధారణ స్థితికి తీసుకురావడానికి ప్రయత్నించింది. అప్పుడే ఆ శిబిరం దగ్గరికి ఓ మహిళ... చిన్నారిని ఎత్తుకొని యాచనకు వచ్చింది. ఆ చిన్నారి బక్కచిక్కిపోయి చాలా బలహీనంగా కనిపిస్తోంది. బాధితులకు ప్రభుత్వం సాయం చేస్తోంది. అందరూ తినడానికి ఆహారం కూడా పుష్కలంగా సమకూరుస్తోంది. అయినా ఈ చిన్నారి ఇలా ఉండటానికి కారణం అన్వేషించింది రేవతి. వారు బూమ్ బూమ్ ముట్టుకారర్స్ జాతికి చెందిన వారని తెలుసుకుంది. వారు యాచిస్తూ సంచార జీవనం సాగిస్తారు. వారి సమూహంలో ఒక్కరి పేరు కూడా బాధితుల జాబితాలో లేదు. దీంతో చాలా ప్రయత్నించి వారిని తుపాను బాధితుల జాబితాలో చేర్పించింది ఆమె. ఆ చిన్నారికి చికిత్స చేయించినా దక్కలేదు. అప్పుడే ఆ వర్గం గురించి మరిన్ని విషయాలు తెలుసుకుంది. ఆ జాతికి చెందిన చాలా మంది పిల్లలు పోషకాహారలోపం, చదువు లేక యాచక వృత్తిలో మగ్గిపోతున్నారని తెలిసి వారి జీవితాల్లో మార్పు తేవాలనుకుంది.

ఆరు నెలలు ఉండాలని...

ముందుగా ఆ పిల్లల్ని బడి బాట పట్టించాలనే ఉద్దేశంతో రేవతి నాగపట్టణంలో ఆరు నెలలు ఉండాలనుకుంది. అక్కడ ఒక భవనం అద్దెకు తీసుకుంది. ఆ పిల్లల్ని బడిబాట పట్టించాలనుకుంది. వాళ్లకేమో చదువంటే ఆసక్తిలేదు. ఇంట్లో వాళ్లకే పిల్లల్ని బడికి పంపడం ఇష్టంలేదు. రేవతి బలవంతంగా పాఠశాలకు తీసుకెళ్లినా వారు అక్కడి నుంచి పారిపోయేవారు. భిక్షాటన చేయగా వచ్చిన డబ్బుతో సైకిల్ అద్దెకు తీసుకుని సరదాగా గడిపేవారు. సినిమాలకు వెళ్లేవారు. అలాంటి చిన్నారులు బలవంతంగా బడికి పంపినా తోటి విద్యార్థులతో సర్దుకోలేకపోయేవారు. బాల్య వివాహాలు, పోషకాహార లోపం, ఆరోగ్య సమస్యలు... ఇవన్నీ ఆమె ముందు ప్రధాన సవాళ్లుగా మారాయి. వీటిని అధిగమించాలంటే ఆరు నెలలు సరిపోవని ఆమెకు అర్థమైంది. సైకిళ్లు కొని వారికి అందుబాటులో ఉంచింది. ఏ సినిమా విడుదలైనా ఆ పిల్లల్ని మొదటి షోకే తీసుకెళ్లేది. వారి కోసం వానవిల్ పాఠశాల ప్రారంభించింది. వారికి ఆటపాటలు ఇతర సాంస్కృతిక కార్యక్రమాలపై ఆసక్తి ఉండేది. వారితో ఇలాంటివే చేయిస్తూ పాఠశాల అలవాటు చేసింది. మొదటి నెలలో 30 మంది పిల్లల్ని పాఠశాలలో చేర్పించింది. కొన్ని రోజులకు వారికి పోషకాహారం, ఆశ్రయం కల్పించడానికి ప్రత్యేకంగా వసతి గృహం ప్రారంభించింది. వానవిల్‌లో ఐదో తరగతి వరకు చదువుకోవచ్చు. ఆ తరువాత పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలకు పంపిస్తుంది. అదయ్యాక వసతి సదుపాయం ఉన్న కళాశాలలో చేర్పిస్తారు. అప్పుడే తల్లిదండ్రులు వాళ్లకు పెళ్లిళ్లు చేయరని అనుకుంది రేవతి. ఆ పిల్లలు చదువుకున్నంతవరకూ ఆర్థిక సహాయం చేయడానికి సిద్ధమైంది. మూడు పూటలా రుచికరమైన పోషకాహారం, దుస్తులు, స్నేహనరీ, చదువుకు కావాల్సిన ఆర్థికసాయం అందిస్తోంది. ఇప్పటివరకూ మొత్తం వెయ్యి మంది పిల్లల్ని యాచక వృత్తినుంచి బయట పడేలా చేసింది. ప్రస్తుతం ఇక్కడ 500 మంది పిల్లలుంటున్నారు. పెద్ద వాళ్లకు ఉపాధిమార్గాలు అందించేందుకు ప్రయత్నాలు చేస్తోంది.

చదువొస్తుందా అన్నారు...

మొదట్లో రేవతి ఆలోచనను చాలామంది విమర్శించారు. 'వాళ్లకు చదువొస్తుందా... ఆ పిల్లలు మారరు. సమయం వృథా' అని చెప్పేవారు. 'మా తలరాత ఇంతేనమ్మ, నువ్వేం చేస్తావులే' అని పిల్లల తల్లిదండ్రులు అనేవారు. ఎవరు ఎన్ని అన్నా రేవతి కష్టపడింది. బడిని నిర్వహించేందుకు అప్పు చేసింది. తెలిసినవారి సాయం తీసుకుంది. ఇప్పుడు 'నా దగ్గర చదువుకున్న పిల్లల్లో కొందరికి ఉద్యోగాలు వచ్చి స్థిరపడ్డారు. ఈ పిల్లలు పాఠశాలల టాపర్లుగా నిలుస్తున్నారు...' అని ఆనందంగా చెబుతుంది రేవతి. ఒకప్పుడు ఆమె డిగ్రీ తరువాత కొన్ని రోజులు పాత్రికేయురాలిగా చేసింది. ఆ తరువాత 'మర్షణ', 'ఏం మాయ చేశావే' సినిమాలకు అసోసియేట్ డైరెక్టర్‌గా పనిచేసింది. సినీ రంగాన్ని, వానవిల్‌ను సమన్వయం చేసుకోలేక చివరకు బడి నిర్వహణపైనే దృష్టి పెట్టింది.

ఈనాడు
కరీంనగర్
విహారి
శుక్రవారం 16
జూన్ 14, 2019

"అమ్మ కడుపు చల్లగా.."
అక్కడ ఉన్నంత కాలం అంతా ప్రశాంతమే!
గతం ఉండదు.. భవిష్యత్ గురించి ఆలోచన రాదు.
ధరణి గర్భంలో ఉన్న పాతాళ్‌కోట్ కూడా చల్లగా ఉంటుంది.
ఒక్కసారి అందులోకి తొంగిచూస్తే..
కల్మషం లేని మనుషులు కనిపిస్తారు.
కాలుష్యం అంటని ప్రకృతి పలకరిస్తుంది.
అరుదైన సంప్రదాయాలు ఎదురవుతాయి.
అసలైన ఆనందమేంటో తెలుస్తుంది.
చూసొద్దాం పదండి..



పదండి పాతాళానికి

మధ్యభారతాన్ని పచ్చగా ఉంచుతున్న ప్రకృతి సంపద సాత్పురా పర్వత శ్రేణులు. దట్టమైన అడవులు, విస్తృత జలవనరులతో అలరారే ప్రాంతమిది. ఈ గిరుల్లోనే ఉంటుంది పాతాళ్‌కోట్. మధ్యప్రదేశ్ చింద్వాడా జిల్లా తామియా శివారు నుంచి మొదలవుతుందీ లోయ. సముద్రమట్టానికి 3,000 అడుగుల ఎత్తులో.. భూతలానికి 1,700 అడుగుల లోతులో ఉంటుంది. గుర్రపునాడా ఆకారంలో దాదాపు 80 చదరపు కిలోమీటర్లు విస్తరించిన కనుమలో.. 12 గ్రామాలు, పది దాకా గూడేలున్నాయి. మూడువేలకు మించని జనాభా ఉంటుంది. అందులో గోండ్లు కొందరైతే, భారియా జాతీయులు ఇంకొందరు. లోకం పోకడ పూర్తిగా తెలియని మనుషులు వీళ్లు. వనదేవతను నమ్ముకొని బతుకుతున్నవాళ్లు.

దిగే కొద్దీ..

తామియా వ్యూ పాయింట్ నుంచి చూస్తే పచ్చని చెట్ల మధ్యనున్న అగాధం ఆశ్చర్యపరుస్తుంది. అందులో నుంచి తేరుకోకముందే.. ఓ మెట్ల మార్గం లోయలోకి దారితీస్తుంది. 1,700 అడుగులు కిందికి వెళ్లాలి. రెండు కిలోమీటర్లు ముందుకుసాగాలి. అప్పుడు గానీ అసలు సౌందర్యం మొదలవ్వదు. మెట్లు దిగుతున్న కొద్దీ వచ్చే ఆయాసం.. చుట్టూ ఉన్న వింతలను చూడటంతో మాయమైపోతుంది. కాసేపటికి కాళ్లు నొప్పులనిపిస్తాయి. నెత్తిమీద మూటలతో చకచకా పైకి వెళ్లిపోతున్న గిరిజనులను చూడగానే మళ్లీ ఉత్సాహం పుంజుకుంటుంది. మెట్ల దారే కాకుండా.. రహదారి మార్గం కూడా ఉంది. కానీ, చాలామంది పాతాళ సోపానాల అవరోహణకే ప్రాధాన్యం ఇస్తారు.

పక్కనే పచ్‌మఢీ

పాతాళ్‌కోట్ సమీపంలో ఉన్న మరో అద్భుతం పచ్‌మఢీ. తామియా నుంచి 50 కిలోమీటర్ల దూరంలో ఉంటుంది. బస్సులు, ట్యాక్సీల్లో వెళ్లొచ్చు. వనవాస కాలంలో పాండవులు పచ్‌మఢీలో కొన్నాళ్లున్నారని చెబుతారు. అద్భుత జలపాతాలు, అందమైన గుహలతో ఉన్న ఈ ప్రాంతం 'సాత్పురా కీ రాణి'గా ప్రసిద్ధి చెందింది. ఏడాది పొడవునా పర్యాటకులు ఇక్కడికి వస్తుంటారు.

పచ్‌మఢీలో చూడాల్సినవి..
పాండవ గుహలు
జటాశంకర గుహ
బడే మహాదేవ్ గుహ
రజత్ ప్రతాప్, అప్సర విహార్, బీ ఫాల్ జలపాతాలు
రాజేంద్రగిరి, దూప్‌గఢ్ పర్వతాలు



కొత్తతరం.. పాతదనం

1990 వరకు పాతాళ్‌కోట్ ప్రజలకు బాహ్య ప్రపంచంతో సంబంధం ఉండేది కాదు. ఔషధ మూలికల కోసం వచ్చే శాస్త్రజ్ఞులు, ఆదివాసీల గురించి తెలుసుకునేందుకు వచ్చే పరిశోధకులు తప్ప దీని గురించి ఎవరికీ అంతగా తెలియదు. మూడు దశాబ్దాల నుంచి వారి జీవితాల్లో మార్పులు చోటుచేసుకున్నాయి. బడులు వెలిశాయి. పైకి, కిందికి రాకపోకలు పెరిగాయి. వ్యాపార లావాదేవీలు మొదలయ్యాయి. ఇప్పుడిప్పుడే టీవీలు నడుస్తున్నాయి. లీలగా సెల్‌ఫోన్ సిగ్నల్స్ వస్తున్నాయి. ఈ తరం మనుషులు నవీనతను ఆహ్వానిస్తున్నా.. పాతదనాన్ని విడిచిపెట్టడం లేదు. సంప్రదాయాలను కఠినంగా పాటిస్తారు. దేవుళ్లు, నమ్మకాల విషయంలో భయభక్తులతో మెలుగుతారు. నేలతల్లి ఆరాధనలో ఆదర్శంగా నిలుస్తారు. వనదేవతకు రక్షకులుగా భావిస్తారు. అతిథి మర్యాదలోనూ అగ్రగాములే!

కొండపైన క్యాంప్

పాతాళ్‌కోట్‌కు మార్గం చూపే తామియాలో ఐస్ సౌకర్యం ఉంది. చాలా మంది ఉదయాన్నే లోయలోకి వెళ్లి సాయంత్రానికి మళ్లీ తామియాకు వచ్చేస్తారు. ఇక్కడ నైట్ క్యాంప్‌లు నిర్వహిస్తుంటారు. ట్రెక్కింగ్ ప్రియులు కలుసుకునే చోటూ ఇదే.

పౌరాణిక విశేషాలు..

పాతాళ్‌కోట్‌లో ఎన్నెన్నో జలపాతాలు ఉన్నాయి. ఒకటి ఐదడుగుల ఎత్తు నుంచి జాలువారితే.. ఇంకోటి పాతిక అడుగుల నుంచి దూకుతూ అలరిస్తుంది. లోయలో గుహలెన్నో! ప్రధాన గుహకు పౌరాణిక ప్రాశస్త్యమూ ఉంది. రావణాసురుడి కొడుకు మేఘనాథుడు ఈ గుహలో తపస్సు చేశాడని చెబుతారు. ఇక్కడి నుంచే పాతాళానికి వెళ్లాడంటారు. లోయలోని ఆదివాసీలు తాము మేఘనాథుడికి వారసులమని భావిస్తారు. ఏటా మేఘనాథుడికి మేళా నిర్వహిస్తారు. శివుడు, సూర్యుడు, శక్తికి ప్రత్యేక సందర్భాల్లో ఉత్సవాలు చేస్తారు. ఈ వేడుకలు చూసేందుకు ఎక్కడెక్కడి నుంచో పర్యాటకులు పాతాళ్‌కోట్ చేరుకుంటారు. లోయలోని గుహలు, ఇతర ఆలయాలు చూడడానికి స్థానికులను గైడ్‌గా తీసుకెళ్లడం మంచిది. పాతాళ్‌కోట్ పర్యటనలో పేరున్న కట్టడాలు కనిపించకపోవచ్చు. మరబొట్లలో షికార్లు ఉండకపోవచ్చు. కానీ, మరో ప్రపంచాన్ని చూడొచ్చు. వనంతో గిరిజనానికున్న అనుబంధాన్ని తెలుసుకోవచ్చు. మక్కరొట్టె రుచిని ఆస్వాదించవచ్చు. చరవాణితో అనుబంధానికి కొంత విరామం ఇవ్వొచ్చు. అన్నిటికీ మించి.. అన్నీ మరచి ప్రశాంతంగా ఉండొచ్చు.



నాగలి పట్టరు.. పండు కొట్టరు..

పాతాళ్‌కోట్‌లో సూర్యుడు పడకొండు దాటిన తర్వాత గానీ కనబడడు. సాయంత్రం నాలుగు గంటలకే కనుమరుగైపోతాడు. దీంతో పగటి పూటలో సింహభాగం కొండల నీడల మాటునే కరిగిపోతుంది. నిండుగా ఉన్న పచ్చదనం, పెద్దగా లేని సూర్యుని ప్రభావం వెరసి.. పాతాళ్‌కోట్ శీతల విడిదిగా పేరొందింది. వర్షాకాలంలో మేఘాలతో సాగే మేహాలు.. ఇక్కడి పచ్చదనాన్ని చూసి హర్షించి.. మనంగా వర్షిస్తాయి. వానల రాకతో లోయలోని దూదీనది ఉప్పొంగుతుంది. జలపాతాల దూకుడు మొదలవుతుంది. పొలం పనులు వేగవంతం అవుతాయి. జొన్న, మొక్కజొన్న, సజ్జలు ప్రధానంగా వీళ్లు పండించే పంటలు. వ్యవసాయం చేస్తున్నా.. చాలామంది ఇప్పటికీ నాగలి పట్టరు. చేతులతోనే విత్తనాలు విత్తుతాడు. లోయలో మామిడి చెట్లు, జామచెట్లు చాలా ఉంటాయి. ఈ చెట్లకు కాయలు విరగ్గాసినా.. కోయరు. పిల్లలు రాళ్లతో కొట్టరు. కాయ పండై.. నేల రాలితే గానీ ముట్టరు. ఆధునిక ప్రపంచంతో పరిచయం అయింది మొదలు.. వారిలో కొద్దిగా మార్పు వస్తున్నా.. ప్రకృతి దగ్గరికి వచ్చేసరికి పెద్దల మాటను పాటిస్తున్నారు.

చేరుకునేదిలా: హైదరాబాద్ నుంచి నాగ్‌పూర్‌కు నాన్‌స్టాప్ విమాన సర్వీసులు ఉన్నాయి. హైదరాబాద్, విజయవాడ, విశాఖపట్నం నుంచి నాగ్‌పూర్‌కు రైళ్లున్నాయి. అక్కడి నుంచి రోడ్డు మార్గంలో చింద్వాడా మీదుగా తామియా (185 కి.మీ) చేరుకోవాలి. చింద్వాడా నుంచి తామియాకు బస్సులు, ట్యాక్సీలు ఉంటాయి. తామియా నుంచి పాతాళ్‌కోట్ లోయలోకి వెళ్లాలి.

కొత్తగా

పొగలు లేకుండా..

ఈ సీజన్‌లో మనాలి వెళ్లే పర్యాటకుల అందరి దృష్టి రోహతంగ్ పాస్‌పైనే ఉంటుంది. కొండలు దాటుకుంటూ.. లోయల్లో విహరిస్తూ.. రోహతంగ్ పాస్ చేరుకుంటారు. ఈ మార్గంలో బైక్‌పై దూసుకెళ్లాలంటే ధైర్యం కావాలి. ట్యాక్సీ ఎక్కాలంటే పర్సు బరువుగా ఉండాలి. అందుకే తక్కువ ఖర్చులో రోహతంగ్ పాస్ అందాలు చూపించడానికి నడుం కట్టింది హిమాచల్‌ప్రదేశ్ ఆర్టీసీ. పర్యాటకుల కోసం

మూడు ఎలక్ట్రిక్ బస్సులకు పచ్చజెండా ఊపింది. పర్యావరణ పరిరక్షణలో భాగంగా ఈ బస్సులను రోడ్డెక్కించింది. ఇవి మనాలి నుంచి ఉదయం బయల్దేరతాయి. రెండు గంటల ప్రయాణం తర్వాత రోహతంగ్ చేరుకుంటాయి. రెండు గంటలు అక్కడే ఉంటాయి. మళ్లీ పర్యాటకులతో మధ్యాహ్నానికి మనాలి చేరుకుంటాయి. పొగలు లేకుండా.. శబ్దం రాకుండా.. పర్యటనను ఆసాంతం ఆస్వాదించవచ్చు. మనాలి నుంచి రోహతంగ్ రౌండ్‌ట్రిప్ టికెట్ ధర రూ.600 మాత్రమే. ఒక్కో బస్సులో సీట్ల సంఖ్య 25. హిమాచల్‌ప్రదేశ్ ఆర్టీసీ వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లోనూ టికెట్లు బుక్ చేసుకోవచ్చు.

కీటకాలకు షర్ట్‌సర్క్యూట్

విహారమన్నాక ఏ తీరానికో వెళ్లిపోతుంటాం. అడవిలో ఉండిపోతాం. పుణ్యక్షేత్రానికి చేరుకుంటాం. ఎక్కడికి వెళ్లినా.. అంతటా ఎదురయ్యే ఇబ్బంది దోమల బెడద. ఈ షర్ట్ వేసుకుంటే.. దోమలు మీ దగ్గరికి రావు. ఇందులోని ప్రత్యేకమైన ఫ్యాబ్రిక్ దోమలను మీ దరికి రానీయదు. దోమలే కాదు.. ఏ కీటకాలూ దగ్గరకు రావు. ఆన్‌లైన్ మార్కెట్‌లో మస్కిటో రిపెలెంట్ దుస్తుల డిజైన్లు అందుబాటులో ఉన్నాయి. వీటి ధర రూ.2,500 నుంచి మొదలవుతోంది. దుస్తులే కాదు.. మస్కిటో రిపెలెంట్ బాండ్లు, కీచెయిన్లు కూడా లభిస్తున్నాయి. వీటిని దగ్గరుంచుకున్నా.. కీటకాల ఆటలు సాగవిక.

దిక్సూచి

అంతా క్లియర్‌గా..

ప్రయాణాల్లో.. ఎప్పుడు వెళ్లేది, ఎప్పుడు వచ్చేది మన చేతుల్లో ఉండదు. యాత్రలు దారి తప్పేది ఈ విషయంలోనే! క్లియర్ ట్రిప్ (clear trip) తోడుంటే.. ప్రయాణం సాఫీగా సాగిపోతుంది. ప్రయాణ టికెట్ల బుకింగ్ నుంచి హోటల్ రూమ్ బుకింగ్ వరకూ అన్నీ ఇందులో చేసుకోవచ్చు. చౌకగా విమానం టికెట్లు పొందవచ్చు. దేశీయంగానే కాదు విదేశీ విహారాల్లోనూ బెస్ట్ డీలింగ్స్ పట్టేయొచ్చు. హోటల్ గదుల బుకింగ్స్‌లో వినియోగదారుల రివ్యూలు చదివి ముందడుగు వేయొచ్చు. ఈ యాప్ సాయంతో రైలు టికెట్లూ బుక్ చేయవచ్చు.

పెట్స్‌తో ఇలా వెళ్లండి

కారులో షికారుకు వెళ్తున్నప్పుడు పెంపుడు జంతువులను కూడా తీసుకెళ్లడం మామూలే! విమానయానంలో, విదేశీ విహారాల్లోనూ పెట్స్‌ని తోడుగా తీసుకెళ్లొచ్చు. అయితే కొన్ని నిబంధనలు పాటించాల్సి ఉంటుంది. అవేమిటంటే..

- కుక్కలు, పిల్లులు, పక్షులను విమానంలో వెంట తీసుకువెళ్లొచ్చు. వీటి బరువు 5 కిలోల లోపు ఉండాలి. క్యాబిన్ లగేజీతో అంటే ప్రయాణంలో మన వెంటే ఉంచుకోవచ్చన్నమాట.
- శునకం వయసు 3 నెలల కన్నా ఎక్కువుండాలి. పిల్లుల వయసు 12 నెలలు దాటాలి. జంతువులను ఉంచడానికి ప్రత్యేకమైన బ్యాగ్‌లు, పెట్టెలు ఉంటాయి. వీటి పరిమాణం 18x18x12 మించరాదు.
- ఒక వ్యక్తితో ఒకే జంతువును అనుమతిస్తారు. ఆ వ్యక్తికి విమానంలో చివరి సీటు కేటాయిస్తారు. ఇతర ప్రయాణికులకు ఇబ్బంది కలగకుండా చూడాల్సిన బాధ్యత యజమానిదే! పెట్స్ తీసుకెళ్లాలంటే అదనపు ఛార్జీలు చెల్లించాల్సి ఉంటుంది.
- ఐదు కిలోల కన్నా ఎక్కువ బరువున్న వాటిని కార్గోలో తరలించవచ్చు. కార్గోలో ఉంచినప్పుడు పెట్ బ్యాగ్‌లో వాటికి అవసరమైన ఆహారం అందుబాటులో ఉండాలి. అందుకు తగ్గట్టుగా వీటి నిర్మాణం ఉంటుంది.
- మన వెంట తీసుకెళ్తున్న జంతువులకు ఆరోగ్య ధ్రువీకరణ పత్రం తప్పనిసరి. రేబిస్, ఇతర వ్యాక్సినేషన్ వివరాలు ఇందులో ఉంటాయి. ఈ సర్టిఫికెట్‌ని ఏహ్యూసీఎస్ (యానిమల్ క్వారంటైన్ అండ్ సర్టిఫికేషన్ సర్వీసెస్) అందజేస్తుంది.
- హెల్త్ సర్టిఫికెట్‌పై జంతువు యజమాని పేరు, ప్రయాణికుడి పేరు ఒకటే ఉండాలి. చిరునామా ధ్రువీకరణ పత్రం కూడా జతచేయాల్సి ఉంటుంది.
- పెంపుడు జంతువులను తీసుకెళ్తున్న వ్యక్తి.. 'ఇది తమ పెంపుడు జంతువని, విక్రయించడానికి తీసుకెళ్లడం లేదని, ఇతర ఆర్థిక ప్రయోజనాల కోసం వీటిని ఉపయోగించబోమని హామీ పత్రం ఇవ్వాలి.
- పెట్స్‌తో వెళ్తున్నప్పుడు వారం ముందుగానే ప్రయాణ సన్నాహాలన్నీ పూర్తి చేసుకోవాలి.

– వాల్మీకి హరికిషన్,
వాల్మీకి టూరిజం నిర్వాహకులు

ఏ దేశమేగినా.. బేఫికర్!

రెక్కలు కట్టుకుని విదేశీ విహారానికి వెళ్తున్న ఆనందంలో ఎన్నో జాగ్రత్తలు తీసుకుంటాం. దుస్తులు, ఆహారం... డాక్యుమెంట్లూ ఇలా! మరి మీ ఫోన్‌ని కూడా అందుకు తగ్గట్టుగా సిద్ధం చేసుకున్నారా? అంటే ఛార్జింగ్ పెట్టుకోవడం కాదు మరెన్నో..

- విదేశాలకు వెళ్లినప్పుడు అయినవాళ్లతో కమ్యూనికేషన్ ఎంత కీలకమో తెలియంది కాదు. మీ ఫోన్‌కి అంతర్జాతీయ ఛార్జీలు పడకుండా ఉండాలంటే ముందుగా మీ ప్రొవైడర్ అందించే అంతర్జాతీయ ప్లాన్ వివరాల గురించి తెలుసుకోండి. లేదంటే... ఇంటర్నేషనల్ సిమ్‌లు, ఫోన్‌లు అద్దెకు దొరుకుతాయి. విహారం పూర్తయ్యే వరకు వాటిని వాడుకోవచ్చు.
- ఫోన్ ఛార్జింగ్ విషయంలో ఇబ్బందులు రాకుండా ఉండేందుకు యూనివర్సల్ అడాప్టర్లు, కన్వర్టర్లు ఉంటాయి. వాటిని కొనుగోలు చేస్తే ఛార్జింగ్ సమస్యలు రాకుండా ఉంటాయి.
- ఫేస్‌టైమ్, వాట్సాప్ వంటి యాప్స్ సాయంతో వాయిస్‌కాల్స్ చేసుకోవచ్చు. మెసేజ్‌లు పంపుకోవచ్చు. విదేశాల్లో మొబైల్ డాటాకు సంబంధించి పరిమితులు ఉంటాయి. చాలా హోటల్స్, రెస్టారెంట్లు ఉచిత వైఫై సౌకర్యం అందిస్తాయి. వాటిని వాడుకుంటే మంచిది.

Eenadu epaper